విద్యారత్నమ్ మహాధనమ్

# బండ్ల బాపయ్య విద్యా సంస్థలు, వేటపాలెం







## శతాబ్ది ఉత్సవాల సంచిక

2022 నవంబరు 5, 6 తేదీలు

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



## శ్రీ వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి గారు

వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ అడిషనల్ ట్రెజరర్,
వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్

## శ్రీ వెంకటేశ్వర క్యాష్యూ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ

క్వాలిటీ క్యాష్యూస్ ఎక్స్‌పోర్టర్స్ & ఇంపోర్టర్స్

సర్వోదయ కాలనీ, వేటపాలెం-523 187, బాపట్ల జిల్లా, ఏ.పి.





కుమారులు :

**వల్లంపట్ల సురేష్‌కుమార్, B.A.,**

**వల్లంపట్ల శ్రీనివాస్‌కుమార్, B.Sc.,**



Dr./Smt./Sri..............................................................

..............................................................................

..............................................................................

..............................................................................

*With Best Compliments from*



Bandla Bapaiah Vidya Samsthala Committee,
Bandla Bapaiah Vidya Samsthala Centenary Celebrations Committee,
Vetapalem.

విద్యారత్నమ్ మహాధనమ్

**BANDLA BAPAIAH HINDU HIGH SCHOOL**
**BANDLA BAPAIAH HINDU JUNIOR COLLEGE**
**BANDLA BAPAIAH HINDU DEGREE COLLEGE**

**VETAPALEM - 523 187,** Bapatla Dist., (A.P.)

Estd. : 1921

# CENTENARY CELEBRATIONS SOUVENIR

by

**BANDLA BAPAIAH VIDYA SAMSTHALA CENTENARY CELEBRATIONS COMMITTEE**

Managed by

**BANDLA BAPAIAH VIDYA SAMSTHALA COMMITTEE**

Vetapalem - 523 187, Bapatla Dist. A.P.

# SOUVENIR COMMITTEE

CONVENOR :

**SRI BATTA MOHANA RAO,**

Retd. School Asst., Telugu.

MEMBERS :

**SRI GUTHI VISWESWARA RAO**

Retd. Telugu Pandit

**SRI SAJJA VENKATESWARLU**

Writer

**SRI ALAPATI LAKSHMI NARAYANA**

Tag Line King

**SRI PINJALA PRASAD**

Retd. School Asst., Hindi.

Editor :

**Sri Batta Mohana Rao,** M.A., M.Phil

Retd. School Assistant, Telugu.

Member, Bandla Bapaiah Vidya Samsthala Committee, Vetapalem.


Printed :

**PADMA PRINTERS,**

JANDRAPET-523 165,

Chirala Mandal, Bapatla Dist., A.P.

Cell : **9948674141**

## వందేమాతరం
**బకిం చంద్ర ఛటర్జీ**

వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం...
వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందే మాతరం – వందే మాతరం

## సారే జహాఁ సె అచ్ఛా
**మహ్మద్ ఇఖ్బాల్**

సారే జహాఁసె అచ్ఛా హిందూస్తాఁ హమారా
హమ్ బుల్ బులేహైఁ ఇస్‌కే, యే గుల్ సితాఁ హమార హమారా ॥
పరబత్ వో సబ్ సే ఊంఛా హమ్‌సాయా ఆస్‌మాఁకా
వో సంతరీ హమారా ! వో పాస్‌బాఁ హమార హమారా ॥
గోదీమె ఖేల్‌తీహైఁ ఇస్‌కీ హజారోఁ నదియాఁ
గుల్‌షన్ హై జిన్ కే దమ్ సే రష్ కె జినాఁ హమార హమారా ॥
మజ్ హబ్ నహీఁ సిఖాతా ఆపస్‌మె బైర్ రఖ్‌నా
హిందీ హైఁ హమ్, హిందీ హైఁ హమ్
హిందీ హైఁ హమ్, వతన్ హైఁ హిందూస్తాఁ హమార హమారా ॥

## మా తెలుగు తల్లికి
**శంకరంబాడి సుందరాచారి**

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరులుతాయి.

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడునాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై నిఖిలమై నిలచియుండే దాక.

రుద్రమ్మ భుజశక్తి మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి,
మా చెవులు రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ !

# విషయ సూచిక


| Sl.No. | Name of the Article | Author | Page No. |
|---|---|---|---|
| 1. | బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటి | – | 01 - 02 |
| 2. | శతాబ్ది ఉత్సవాల నిర్వహణ కమిటి | – | 03 - 04 |
| 3. | రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి జీవిత చరిత్ర | శ్రీ బట్ట మోహనరావు | 05 - 09 |
| 4. | బండ్ల బాపయ్య విద్యా సంస్థల సంక్షిప్త చరిత్ర | Lt. Col. (Rtd.) బండ్ల అంకయ్య | 10 - 16 |
| 5. | సుకృత విశేషం – ఈ శతాబ్ది ఉత్సవం | శ్రీశ్రీశ్రీ విశ్వంభరానందగిరిస్వామి | 17 - 18 |
| 6. | మొదటి తరం ఉపాధ్యాయులు–వారి నిస్వార్థ సేవలు | డా॥ దంతం వెంకట సుబ్బారావు | 19 - 21 |
| 7. | నమ్యక్ వాక్కు | శ్రీ బట్ట గిరిజా మనోహర్ | 22 - 24 |
| 8. | సారస్వత నికేతనం | డా॥ సత్రం మల్లేశ్వరరావు | 25 - 33 |
| 9. | అన్నార్త విద్యార్థులకు అన్నపూర్ణ గొల్లపూడి వారి హాస్టల్ | శ్రీ గుత్తి విశ్వేశ్వరరావు | 34 - 36 |
| 10. | సంవత్సరంలో 365 రోజులు నేను బడికి వెళ్ళేవాడిని | శ్రీ బొడ్డు వీరమల్లు | 37 - 40 |
| 11. | చదువుకు తొలిమెట్టు బండ్ల బాపయ్య స్కూల్ | శ్రీ కట్టా గోపాలకృష్ణమూర్తి | 41 |
| 12. | నా జీవితాన్ని మలుపు తిప్పిన ముగ్గురు మహానుభావులు | శ్రీ బట్ట మోహనరావు | 42 - 43 |
| 13. | నా జీవితం – నా ప్రయాణం – నా గమ్యం | శ్రీ పింజల ప్రసాద్ | 44 - 46 |
| 14. | మరపురాని మధుర జ్ఞాపకాలు | శ్రీ ప్రత్తి వెంకట సుబ్బారావు | 47 - 48 |
| 15. | శత వసంతాల విద్యా ప్రదాత– బండ్ల బాపయ్యశెట్టి గారు | శ్రీ స్వర్ణ ప్రయాగరావు | 49 |
| 16. | How to balance between spiritual & Material Life | Prof. K. Sivasankara Rao | 50 - 52 |
| 17. | మధుర స్మృతులు | శ్రీ ఉమ్మిటి పమిడయ్య | 53 - 54 |
| 18. | బండ్ల బాపయ్య విద్యాసంస్థలు–భావి జీవితానికి పునాది | శ్రీ దోగుపర్తి వేదమూర్తి | 55 - 57 |
| 19. | నా సీటు కోసం కన్నీళ్ళు పెట్టుకున్నా | శ్రీ గొట్టుముక్కల శ్రీరాములు | 57 |
| 20. | నేను నా మాతృ భూమి నా ప్రయాణం | శ్రీమతి కట్టా నాగేశ్వరీభాస్కర్ | 58 |
| 21. | నాదొక మాట | Ln. కట్టా వినయ్‌కుమార్ | 59 - 60 |
| 22. | ఆంధ్ర దీప్తులు, జాతీయ జెండా | విద్వాన్ బండ్ల సుబ్రహ్మణ్యకవి, నాగండ్ల శివప్రసాదరావు | 61 |
| 23. | Down the Memory Lane | Sri Gollapudi Srinivasulu | 62 |
| 24. | విద్యా కల్పవృక్షం నీడలో 33 వసంతాలు | శ్రీ నీలకంఠం వెంకటేశ్వర్లు | 63 - 65 |
| 25. | నోరూరించే పసందైన జీడిపప్పు | శ్రీ బట్ట మోహనరావు | 66 - 67 |
| 26. | వందేళ్ళ విద్యా కల్పవృక్షం | డా॥ బీరం సుందరరావు | 68 |
| 27. | అడుగు పెడితే ఒళ్ళు పులకరించి పోతుంది | శ్రీ చెరుకూరి నాగేశ్వరరావు | 69 |
| 28. | ఘన నివాళి | శ్రీ అచ్యుతుని భుజంగరావు | 70 |
| 29. | పరుసవేది గురువులు | శ్రీ కొసనం సుధాకర్ | 71 - 72 |
| 30. | శత వసంతాల విద్యా సంస్థకు శతసహస్ర అభినందనలు | డా॥ సజ్జా మోహనరావు | 73 - 75 |

| Sl.No. | Name of the Article | Auther | Page No. |
|---|---|---|---|
| 31. | ఇంటికాడ గొడవ ఆపై చట్నీతో సమరం | శ్రీ వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి | 76 |
| 32. | చేనేత మగ్గం నుండి విదేశాల వరకు | శ్రీ పింజల బాలచంద్రరావు | 77 - 78 |
| 33. | ఈనాటి బాలలే రేపటి పౌరులు | శ్రీ కొల్లిపర సీతారామయ్య | 79 - 80 |
| 34. | గుర్తుకొస్తున్నాయి | శ్రీ చిలంకూరి వెంకట సత్య సూర్య ప్రకాష్ | 81 |
| 35. | మృగయాపురి ముఖ చిత్రం | శ్రీ సత్రం మల్లేశ్వరరావు | 82 - 83 |
| 36. | మాటలకందని భావాలు అక్షర రూపంలో | శ్రీ నన్నపనేని సునీల్ కుమార్ | 84 - 86 |
| 37. | నేటి విద్యార్థి, కర్షకా | శ్రీ పులి పాపయ్య, శ్రీ శీరాం సుబ్బరామగుప్త | 87 |
| 38. | గతమెంతో ఘనం | శ్రీ నాసిక భవానీ వర శివాజీ | 88 |
| 39. | మన బడి మరింత గొప్ప – ఎందుకంటే? | శ్రీ బుద్ధి యజ్ఞమూర్తి | 89 - 90 |
| 40. | పుణ్య పురుషునికి గీతాంజలి | శ్రీ యు. దక్షిణామూర్తి | 91 |
| 41. | బండ్ల బాపయ్య విద్యా వనాలు – విజ్ఞాన సౌగంధాలు | శ్రీ చుండూరి వెంకటేశ్వర్లు | 92 |
| 42. | నేటి ఎన్.సి.సి. క్యాడెట్లే రేపటి సైనికులు | శ్రీ బండ్ల బాపయ్యశెట్టి | 93 - 94 |
| 43. | వ్యాయామ విద్య – సాధించిన విజయాలు | శ్రీ పింజల వెంకటేశ్వరరావు | 95 |
| 44. | బి.బి.హెచ్. క్రీడలకు పుట్టినిల్లు | శ్రీ బండ్ల బాపయ్యశెట్టి | 96 - 97 |
| 45. | నేను నా స్కూలు నా అనుభవాలు | శ్రీ బట్ట మోహనరావు | 98 - 100 |
| 46. | రావుసాహెబ్ గారికి షట్పద సమర్పణం | శ్రీ ఆలపాటి లక్ష్మీనారాయణ | 101 |
| 47. | ఐదు తరాల ఆయుర్వేదం | డాక్టర్ భట్ట బదరీనాథ్ | 102 |
| 48. | విద్యార్థులు – ఆరోగ్యము – పర్యావరణము | శ్రీ యస్.ఎ. ఖాదర్‌సాహెబ్ | 103 |
| 49. | నేను నా గురువులు | శ్రీ కర్ణ దిలీప్ | 104 |
| 50. | విద్యా నిధులు – ఇంటర్మీడియట్ తరగతులు | – | 105 - 106 |
| 51. | విద్యా నిధులు – హైస్కూల్ తరగతులు | – | 107 - 108 |
| 52. | Recent Developments & Futur Plans Bandla Bapaih Vidya Samthalu, Vetapalem | Lt.Col.(Retd) Bandla Ankaiah | 109 - 112 |
| 53. | బండ్ల బాపయ్య డిగ్రీ కళాశాల క్రీడా దుంధుభి | శ్రీ జడ్. వి. నిరంజన్ | 113 |
| 54. | సంసర్గ వ్యవస్థలు | శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం | 114 |
| 55. | శతవసంతాల విద్యాసేవలో బాపయ్యగారి విద్యాసంస్థలు | శ్రీ సత్రం మల్లేశ్వరరావు | 115 - 116 |
| 56. | జింఖానా క్లబ్‌తో నా అనుబంధం | శ్రీ ముప్పన వీరభద్ర బాబూరావు | 117 |
| 57. | ఎన్నో తరాలకు దార్శనీకుడు బండ్ల బాపయ్యశెట్టి గారు | శ్రీ చుండూరి వెంకట రమణారావు | 118 |
| 58. | మహాదాత | శ్రీ పేరిశెట్ల శివకుమార్ | 119 |
| 59. | పరోపకారము | శ్రీ కొడకడ్ల శెల్వపిళ్ళాచార్యులు | 120 |
| 60. | తెలుగు లిపి, ఆగష్టు 15 | శ్రీ అబ్బరాజు సూర్యనారాయణ, శ్రీ బాపనపల్లి సుబ్రహ్మణ్యం | 121 - 122 |
| 61. | ఆత్మీయతకు ఆలవాలం బండ్ల బాపయ్య విద్యాలయం | శ్రీ యస్.బి.యస్. శర్మ | 123 |
| 62. | రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టిగారి దివ్యాశీస్సులు | శ్రీ రాజు శ్రీనివాసరెడ్డి | 124 |



# మనసులో మాట - ముందుమాట

"విద్యారత్నమ్ మహాధనమ్" స్ఫూర్తితో రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు వేటపాలెంలో విద్యాసంస్థను 1921లో నెలకొల్పారు. నేటికి నూరు వసంతాలు పూర్తి అయిన సందర్భంగా 2022 నవంబరు 5, 6 తేదీలలో శతాబ్ది వేడుకలను బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ, శతాబ్ది ఉత్సవాల కమిటీ వారి ఆధ్వర్యంలో, పూర్వ విద్యార్థుల సంపూర్ణ సహకారంతో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈ ఉత్సవాలను చూస్తుంటే ఒళ్ళు పులకరించిపోయింది. నేను తిరిగి జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి మరో వందేళ్ళ పండుగ వరకు కొనసాగితే బాగుంటుందన్న భావన నాకు కలిగింది. ఇది అత్యాశే కావచ్చు. ఉద్విగ్నమైన మనసులోని మాటను చెప్పాలనిపించింది. ప్రస్తుత పాలకవర్గం వారు, శతాబ్ది ఉత్సవాల కమిటీ వారు శత వసంతాలకు సంబంధించిన సంపూర్ణ విషయాలను శతాబ్ది ఉత్సవాల సంచికను ద్వారా అందించాలని నిర్ణయించారు. నన్ను సావనీర్‌కు కన్వీనర్‌గా, ఎడిటర్‌గా బాధ్యతలు అప్పగించారు. అందుకు నేను కృతజ్ఞుడను.

శతాబ్ది ఉత్సవాల సంచిక (సావనీర్) కు సందేశాల ద్వారా ఆశీస్సులు అందజేసిన భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి గౌరవనీయులు ముప్పవరపు వెంకయ్యనాయుడు గారికి, చీరాల శాసన సభ్యులు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారికి, ఉమ్మడి ప్రకాశం జిల్లా పూర్వ కలెక్టర్ శ్రీ ఎన్. జయప్రకాష్ నారాయణ్ గారికి, మాజీ సి. బి. ఐ. జాయింట్ డైరెక్టర్ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ గారికి, సినీనటులు శ్రీ తనికెళ్ళ భరణి గారికి, 108 సృష్టికర్త శ్రీ వెంకట్ చంగవల్లి గారికి, చీరాల మాజీ శాసన సభ్యులు శ్రీ ఆమంచి కృష్ణమోహన్ గారికి, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ ఆనువంశిక అధ్యక్షులు Lt.Col.(Rtd.) శ్రీ బండ్ల అంకయ్య గారికి, శ్రీశ్రీశ్రీ విశ్వంభరానందగిరి స్వామి వారికి నా ప్రత్యేక నమస్సుమాంజలులు.

ఈ మహా యజ్ఞానికి వెన్నుదన్నుగా నిలిచి రూపకల్పన చేసిన బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ ఆనువంశిక అధ్యక్షులు Lt.Col.(Rtd.) శ్రీ బండ్ల అంకయ్య గారికి, ఉపాధ్యక్షులు శ్రీ కోడూరు ఏకాంబరేశ్వరబాబు గారికి, సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ బండ్ల శరత్‌బాబు గారికి, సహాయ కార్యదర్శి కొసనం నాగమాంబ గారికి, శతాబ్ది ఉత్సవాల నిర్వహణా కమిటీ ఛైర్మన్ Rtn. గొల్లపూడి సీతారాం గారికి నా ప్రత్యేక ధన్యవాదములు.

సావనీర్‌కు ప్రధానంగా పూర్వ విద్యార్థులు అందించిన సహాయ సహకారములు ఎన్నటికీ మరువలేనివి. వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. సావనీర్‌కు ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులకు, ప్రకటన దారులకు, వ్యాస రచయితలకు నా ప్రణామములు.

ఈ మహత్తర కార్యక్రమానికి వెన్నుదన్నుగా నిలిచి, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సావనీర్‌ను అందంగా ముద్రించిన జాండ్రపేట పద్మ ప్రింటర్స్ ప్రొప్రయిటర్ శ్రీ రాజు శ్రీనివాసరెడ్డి గారికి, అందంగా వీడియో, ఛాయాచిత్రాలు తీసిన శ్రీ అందె ప్రసాద్, శ్రీ చింతం కోటివీరయ్యలకు నా అభినందనలు

ఇట్లు

**బట్ట మోహనరావు,** M.A., M.Phil.,
సావనీర్ కమిటీ కన్వీనర్ & ఎడిటర్
బండ్ల బాపయ్య విద్యా సంస్థల ఆనువంశిక సభ్యులు.
Cell : 9246461136

బండ్ల బాపయ్య విద్యాసంస్థల ఔన్నత్యాన్ని తెలియజేస్తూ
శ్రీ కొసనం సుధాకర్ గారు రూపొందించిన
ఆడియో, వీడియోను ఈ లింక్ ద్వారా చూడండి.
https://youtu.be/7x02AgkcqdM



**ముప్పవరపు వెంకయ్యనాయుడు**
1, త్యాగరాజ మార్గ్,
న్యూఢిల్లీ.

# సందేశము

శ్రీ బండ్ల బాపయ్య విద్యా సంస్థల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా యాజమాన్యానికి, విద్యార్థులకు హార్థిక శుభాకాంక్షలు. చేనేత పరిశ్రమ ప్రధాన వృత్తిగా ఉన్న వేటపాలెం లాంటి గ్రామీణ ప్రాంతంలో పేదల జీవితాల్లో విద్యా కాంతులు నింపేందుకు స్వర్గీయ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు తీసుకున్న చొరవ, ఈరోజు ఈ విద్యాసంస్థను చరిత్రలో నిలిపింది. వందేళ్ళ నుంచి వారి మూడు తరాల వారు ఈ సంస్థను ముందుకు తీసుకుపోతున్న తీరు అభినందనీయం.

నాటి బ్రిటీష్ పాలకుల నుంచి కూడా అభినందనలు అందుకోవటం, 1953లో గ్రాంట్-ఇన్-ఎయిడ్ రూపంలో ప్రభుత్వ సహకారం అందటం లాంటి ఈ విద్యాసంస్థల సేవానిరతికి నిదర్శనం. అదే విధంగా ఇక్కడ చదువుకునే పిల్లలకు నాటి నుంచి ఉచితంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న గొల్లపూడి వారికి కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.

వందేళ్ళుగా అద్భుతమైన గురువుల బోధనా పటిమతో రాణించి, ఎన్నో రంగాల్లో సేవలు అందిస్తున్న శ్రీ బండ్ల బాపయ్య విద్యాసంస్థల విద్యార్థుల్లో చాలా మంది నాకు సుపరిచితులే. క్రీడా మైదానం మొదలుకొని కంప్యూటర్ ల్యాబ్ వరకూ ఎప్పటికప్పుడు అధునాతన విద్యా విధానాలను అందిపుచ్చుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ఈ సంస్థ, భవిష్యత్ లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షిస్తూ, మరోసారి శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

(ముప్పవరపు వెంకయ్యనాయుడు)



**K. Balaramakrishna Murthy,**
M.L.A.
Chirala, Bapatla Dist., A.P.

Cell : 9849054954

Date 16-10-2022

# సందేశము

డబ్బు సంపాదించడం గొప్ప కాదు, డబ్బును సద్వినియోగం చేయడమే అత్యంత గొప్ప. స్వాతంత్ర్యం రాక పూర్వమే చేనేత వ్యాపారం చేసి వేలాది ఎకరాలు సంపాదించినా, ఇసుమంత గర్వం లేకుండా ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన మహనీయులు రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు. భావి తరాలకు విద్యాలయాన్ని, దేవాలయాన్ని, వైద్యాలయాన్ని స్థాపించిన మహోన్నతుడు. వారు స్థాపించిన విద్యాసంస్థలు నేడు శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం రాష్ట్ర చరిత్రలో ఒక అపూర్వ సంఘటన. ఆ మహనీయుని ఆశయ సాధనకోసం కృషి చేసిన పాలకవర్గం వారిని, అందుకు అండగా నిలుస్తున్న పూర్వ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

ముఖ్యంగా పాలకవర్గంలో రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కుమారులు, నాకు అత్యంత సన్నిహితులు, శ్రేయోభిలాషులైన బండ్ల వెంకటేశ్వరరావు గారు, బండ్ల చినబాపయ్య గారు గత కొన్ని దశాబ్దాలుగా వారితో ప్రత్యక్షంగా, పరోక్షంగా సత్సంబంధాలు ఉన్నాయి. అంతే కాకుండా రాజకీయాలతో సంబంధం లేకుండా పేదలకు విద్యను అందించాలన్న సత్సంకల్పంతో 1921లోనే మహనీయుడు బండ్ల బాపయ్యశెట్టి గారు స్థాపించిన విద్యా సంస్థలు ఎందరికో స్ఫూర్తిదాయకం. ఈ విద్యా సంస్థలు భవిష్యత్తులో కూడా ఉన్నత స్థితికి చేరాలని, పాలకవర్గం వారు పేదలకు అండగా నిలిచి, విద్యా సుగంధాల్ని నలుదిశలా వెదజల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా పాలకవర్గం వారికి, శతాబ్ది ఉత్సవాల కమిటీ వారికి, పూర్వ విద్యార్థులకు నా ప్రత్యేక అభినందనలు. సావనీర్ కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న నా మిత్రుడు, శ్రేయోభిలాషి బట్ట మోహనరావు గారికి నా ప్రత్యేక శుభాకాంక్షలు.

**కరణం బలరామకృష్ణమూర్తి**




## డాక్టర్ జయప్రకాష్ నారాయణ్

ప్రజాస్వామ్య పీఠం (ఎఫ్‌డీఆర్),

లోక్‌సత్తా వ్యవస్థాపకులు

Email : drjploksatta@gmail.com


LOKSATTA
*people power*

# బండ్ల బాపయ్య విద్యా సంస్థలు నిత్యనూతనంగా వికసిస్తుండాలి

నిత్య విద్యార్థిగా ఉండటమే జీవితంలో అసలైన విజయ రహస్యం. మార్పుకి తగ్గ రీతిలో స్పందించకుండా గత వైభవం మీదే కొనసాగాలనుకుంటే, క్రమంగా కాలప్రవాహంలో కొట్టుకుపోతాం. ఆధునిక సాంకేతిక యుగంలోనైతే కాలం చెల్లిన జాబితాలో చేరిపోవటానికి అట్టే సమయం కూడా పట్టదు. ఎంతో ఉదాత్తమైన ఆశయంతో ప్రారంభమైన సంస్థలు కూడా ఆ కారణం వల్లే మూడో తరం వచ్చేసరికి కనుమరుగవుతుంటాయి. కానీ నిత్య విద్యార్థిలా ఎప్పటికప్పుడు కాలానుగుణమైన మార్పులకనుగుణంగా కొత్త ఆలోచనలతో వెళ్లబట్టే గ్రామీణ వేటపాలెంలో వందేళ్ళ క్రితం బండ్ల బాపయ్యశెట్టి గారు స్థాపించిన విద్యాసంస్థ విస్తరించి ఇప్పటికీ నిత్య నూతనంగా కొనసాగుతోంది.

లాభాపేక్ష లేకుండా నిరుపేదలకు సైతం నాణ్యమైన విద్యను అందించేందుకు జాతీయోద్యమ కాలంలో వారు ఎంతో ముందుచూపుతో చేసిన ప్రయత్నం వల్ల అనేకమంది బిడ్డల శక్తిసామర్థ్యాలు వికసించాయి. వివిధ రంగాల్లో, దేశవిదేశాల్లో అనేకమంది అగ్రగాములుగా ఎదిగారు. 1933 నుంచి కూడా శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్యగారు ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయటం వల్ల పొరుగూళ్ళ నుంచి కూడా విద్యార్థులు వచ్చి చదువుకోగలిగారు. ఇలా ఎదిగిన పూర్వ విద్యార్థులు, దాతలు, ఇతర పెద్దల దిశానిర్దేశం, సహకారంతో విద్యా ప్రమాణాలు, నైపుణ్యాల పెంపు కోసం ప్రథమ్ ఫౌండేషన్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ సైన్స్ అండ్ మాథ్స్ లాబ్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవటం, రాబోయే వందేళ్ళ ప్రస్థానానికి తగిన రోడ్ మాప్‌తో ముందుకెళ్ళాలన్న ముందుచూపు ముదావహం.

జాతీయ నూతన విద్యా విధానం సక్రమంగా అమలవ్వాలంటే ఇలాంటి భాగస్వామ్యాలు, పౌర సమాజ చొరవ, దీర్ఘకాలిక దృష్టి అవసరం. బండ్ల బాపయ్య విద్యా సంస్థలు నిత్య నూతనంగా వికసిస్తూండాలని ఆశిస్తూ... ఈ కృషిలో భాగస్వాములైన వారందరికీ, విద్యార్థులకు విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాల శుభాభినందనలు.

6-3-678, Flat No. B 106, Pasha Court, Panjagutta, Hyderabad-500 082.

Tel : 91-40-23419949, Fax : 23419948 Email : info@fdrindia.org www.fdrindia.org

Join for Development

**రైతే రాజు - గ్రామ స్వరాజ్యమే ధ్యేయం**

V.V. Lakshmi Narayana, IPS
Addl. DGP (Retd.)
Chariman



**V.V. Lakshmi Narayana, IPS**
Addl. DGP (Retd.) & Former JD, CBI.
Chariman, Join for Development Foundation


# శుభాకాంక్షలు

ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణానికి దోహద పడేదే విద్య. ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని రూపొందించేది విద్యాసంస్థ. స్వాతంత్ర్యానికి పూర్వమే 1921 లో రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారిచే స్థాపించబడిన ఈ విద్యా సంస్థ వందేళ్ళు పూర్తి చేసుకున్న ఈ క్రమంలో ఎంతో మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా మార్చి సమాజానికి అందించింది. వారు ఈనాడు అన్ని రంగాల్లోనూ ఉత్తమ సేవలందిస్తున్నారు. విద్యార్థి సర్వతోముఖ వికాసానికి అవసరమైన మౌళిక సదుపాయాలన్నీ, ముఖ్యంగా క్రీడా మైదానం, సైన్స్ లాబ్, కంప్యూటర్ లాబ్స్ లాంటివి ఈ విద్యా సంస్థల్లో అందుబాటులో వున్నాయి. రాబోయే వందేళ్ళ రోడ్ మ్యాప్‌లో వృత్తి విద్యలకు పెద్ద పీట, చేనేత కేంద్రం ఏర్పాటు ద్వారా ఖాదీ ఉత్పత్తి, జాతిసేవ కోసం యువకులు సైన్యంలో చేరేందుకు ట్రైనర్ల ద్వారా శిక్షణనివ్వడం మొదలైనవన్నీ అక్షరాల అమలు జరిగి జాతి నిర్మాణంలో ఈ విద్యా సంస్థలు తమ మెరుగైన సేవలనందిస్థాయనడం నిర్వివాదాంశం. విద్యా సేవలో శతాబ్దిని పూర్తి చేసుకున్న ఈ విద్యా సంస్థలలోని పూర్వ, ప్రస్తుత విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి, మేనేజ్‌మెంటు వారికి నా శుభాకాంక్షలు.

V.V. Lakshmi Narayana

JOIN FOR DEVELOPMENT FOUNDATION
201, Sravanthi Apartments,
Road No. 12, MLA Colony,
Banjara Hills, Hyderabad-500034

for further queries contact :
(+91) 91002 82200
Email : jdfoundationhyd@gmail.com
Website : www.jdfoundation.in



**తనికెళ్ళ భరణి**

ప్రఖ్యాత రచయిత, సినీ నటులు, గాయకులు

# శతాబ్ది శారద !!

వేటపాలెం !

ఈ పేరు వినగానే లైబ్రరీ గుర్తొస్తుంది... ప్రపంచ ప్రఖ్యాతి చెందిన గ్రంథాలయం... వేల మంది రీసెర్చ్ స్కాలర్స్ ఆ గ్రంథాలయాన్ని ఉపయోగించుకున్నారు. అలాంటి సారస్వత నికేతనాన్ని దర్శించుకునే అదృష్టం నాక్కూడా కలిగింది. 'అది శారదాదేవి మందిరం', అక్కడ అడుగు పెట్టగానే కోటి వీణియలు మోగుతాయి. అంచేతనే జాతిపిత గూడా అక్కడ తన పాదం మోపి, సారస్వత నికేతనం కీర్తిని యావద్భారతదేశం విస్తరింప జేశారు.

అదే ప్రాంతంలోని మరో విశిష్టత బండ్ల బాపయ్య విద్యా సంస్థల ఆవిర్భావం. వందేళ్ళ క్రితం నాటిన ఈ మొక్క దినదినాభివృద్ధి చెంది, ఇవాల్టికి పెద్ద వట వృక్షమై ఫలాల్తోటి, పుష్పాలతోటి పరిమళాల్తోటి పరిభవిల్లుతోంది.

బాపయ్య గారి సంకల్పబలం అలాంటిది. గోదానం, భూదానం, సువర్ణదానం వంటివి చేసినా తృప్తి కలిగించవు. అన్నదానం ఆ పూట వరకూ, ఆ రోజు వరకూ పరిమితం.

కానీ విద్యాదానం ! జీవితాన్ని మార్చేస్తుంది. ఒక బాధ్యతగల పౌరుడిగా తీర్చిదిద్దుతుంది. అలా బాపయ్యగారి సంకల్పం, వారి పిల్లల ద్వారా, మనుమల ద్వారా, తరతరాలుగా అభివృద్ధి చెంది! ఇవాళ, శతాబ్ది ఉత్సవాలు జరుపుకునే స్థాయికి వచ్చింది.

విద్యతో పాటు, సంస్కారం కూడా నేర్పడం వల్లే, ఇవాళ, ఇక్కడ చదువుకున్న ఎంతో మంది వివిధ రంగాల్లో, ఉన్నతోన్నతమైన పదవుల్లో కొనసాగుతూ, తన దేశానికీ, రాష్ట్రానికీ, తాను చదువుకున్న విద్యాలయానికి కూడా ఎంతో కీర్తి ప్రతిష్టల్ని సంపాదించి పెడుతున్నారు.

బండ్ల బాపయ్య గారి స్కూల్ స్టూడెంట్స్ మి అని చెప్పకుంటున్నారు. వారి కళ్ళల్లో తొణికిసలాడుతున్న ఆనందం, కించిత్ గర్వం నేను గమనించా.

ఇలా ఎన్నో విద్యాసంస్థలకి ఆదర్శంగా నిలుస్తున్న బాపయ్యగారి విద్యాసంస్థలు వెయ్యేళ్ళపాటు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

ఆ సంస్థ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొనే అదృష్టం కలిగించిన కార్యనిర్వాహక వర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ...

శివోహం

**తనికెళ్ళ భరణి**



**చంగవల్లి వెంకట్**

డైరెక్టర్, NATCO ట్రస్ట్, హైదరాబాద్.

EMRI-108 సృష్టికర్త

# సందేశము

"విద్యారత్నం మహాధనమ్" అన్న గొప్ప నినాదంతో, శత వత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని, మరో శతాబ్దానికి అందమైన బాటలు వేసుకుంటున్న బండ్ల బాపయ్య విద్యా సంస్థలకు నా మనపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేస్తున్నాను.

1921లో కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు స్థాపించిన ఈ విద్యా వృక్షం దినదిన ప్రవర్థమానంగా వెలుగొందడానికి, నేపథ్యంలో ఎన్ని ప్రతిభావంతమైన కార్యనిర్వాహక సంఘాలు ఎంత అద్భుతంగా, స్వార్థరహితంగా అవిరళ కృషి సలిపి ఉంటాయో, నేను ఊహించుకోగలను. వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు.

ఏ పేరొందిన విద్యాసంస్థకైనా, వెన్నుముకగా నిలిచేది అచటి ఉపాధ్యాయ బృందం. తరతరాలకీ గుర్తుండిపోయేలా వారు బోధించిన తీరుతెన్నులు, తరువాత తరాలకి మార్గదర్శకాలౌతాయి. ఈ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులు కొందరు నాకు అతి సన్నిహితులు. వారు ఇప్పటికీ ఈ విద్యా సంస్థ గురించీ, అలనాటి వారి గురువుల గురించీ తఱచు ఎంతో ఆసక్తిగా నాతో ప్రస్తావించడం నన్నెంతో ముగ్ధుణ్ణి చేసింది. ఒక ఉపాధ్యాయుని తనయునిగా నేను అర్థంచేసుకోగలను. వారి మాటల వెనుక ఉన్నది ప్రేమ, అనుబంధం, గౌరవం.


పూర్వ విద్యార్థుల వైభవాన్ని బట్టి కూడా ఒక విద్యాసంస్థ గొప్పతనాన్ని అంచనా వేయవచ్చు. వందల మంది ప్రతిభావంతులైన ఇంజనీర్లనూ, డాక్టర్లనూ, ఉపాధ్యాయులనూ, కళాశాలలనూ తయారు చేయటంలో ఈ బండ్ల బాపయ్య విద్యాసంస్థలు వహించిన పాత్ర ఎంతో అభినందనీయం.

విద్యాబుద్ధులు నేర్పటంతో పాటు, ఈ విద్యాసంస్థల్లో ఆటల ఎడల, సాంస్కృతిక కళలలోనూ, ఎన్.సి.సి. పట్ల విద్యార్థులను ప్రోత్సహించిన విధానం కడు ప్రశంసనీయం.

Pratham Foundation తోటి ఈ మధ్య జరిగిన ఒప్పందం, విద్యార్థులకు Computer Education లో ఎంతగానో తోడ్పడగలదని నేను విశ్వసిస్తున్నాను. అదే విధంగా Agastya International Foundation తోటి ఒప్పందం కూడా బండ్ల బాపయ్య విద్యాసంస్థలకు Maths & Science Laboratories ప్రమాణాలు పెంచడంలో ఎంతగానో సహకరిస్తాయని నమ్ముతున్నాను.

పూర్వ విద్యార్థుల సంపూర్ణ సహకారంతో ముందుకు వెళ్ళాలనే మీ సంస్థ ఆశయం సరైనదని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను.

బండ్ల బాపయ్య విద్యాసంస్థల భవిష్యత్ కార్యకలాపాలకు నా వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. ఈ శతాబ్ది ఉత్సవాలు రంగరంగ వైభవంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాను.



(చెంగవల్లి వెంకట్)



**ఆమంచి కృష్ణమోహన్,**

మాజీ శాసన సభ్యులు, చీరాల.

గౌరవాధ్యక్షులు,
బండ్ల బాపయ్య విగ్రహ,
బాపయ్య నగర్ ముఖద్వార నిర్మాణ కమిటి, వేటపాలెం.


# సందేశము

వేటపాలెం పరిసర ప్రాంత ప్రజలకు విద్యా సుగంధాన్ని అందించాలన్న సంకల్పంతో రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు విద్యాసంస్థలు స్థాపించి నేటికి నూరు వసంతాలు పూర్తి చేసుకోవడం అభినందనీయం. ఒక విద్యాసంస్థ వందేళ్లలో ఇంతింతై వటుడింతై అన్న చందంగా అభివృద్ధి పథంలో దూసుకు పోయింది. ఆ విద్యా ఫలాలను అందుకొన్న విద్యార్థులు దేశ విదేశాలలో వివిధ రంగాల్లో రాణిస్తూ బండ్ల బాపయ్య విద్యా సంస్థలకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు చేకూర్చారు. ఆ కోవలో లెక్కింపదగినవారు వేలల్లో ఉంటారని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదు.

ఒక విద్యాసంస్థ సరైన పంథాలో నడవాలంటే అందుకు పాలకవర్గం, ఉపాధ్యాయ వర్గం ఒక ఎత్తైతే, విద్యను అభ్యసించే విద్యార్థులు ఒక ఎత్తు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు సంతృప్తికరమైన భోజనాన్ని అందించిన గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్టి గారి వారసులు గొల్లపూడి సీతారాం గారు కూడా అభినందనీయులే. విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ఉచిత మధ్యాహ్న భోజన హాస్టల్ ఎంతో దోహదపడింది.

రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి సంకల్ప బలం అమోఘం, అద్వితీయం, అనితర సాధ్యం. ఆ మహనీయుని ఆశయ సాధనకోసం వారి వారసులు, పాలకవర్గం వారు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది చేసిన కృషి నభూతో నభవిష్యతి.

శతాబ్ది ఉత్సవాలలో పాల్గొన్న పూర్వ విద్యార్థులకు, మేధావులకు, ప్రజలకు నా శుభాకాంక్షలు.



**(ఆమంచి కృష్ణమోహన్)**



**Lt.Col. (Retd.) బండ్ల అంకయ్య**

ఆనువంశిక అధ్యక్షులు,
బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటి, వేటపాలెం.

# మరో శతాబ్దికి ఆహ్వానం

కీర్తిశేషులు రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు ముందుచూపుతో లాభాపేక్ష లేకుండ నిరుపేదలకు సైతం నాణ్యమైన విద్యను అందించేందుకు, 1921 నవంబరు 4వ తేదిన మిడిల్ స్కూల్ ను స్థాపించారు.

మా తాతగారి అడుగుజాడలలో వారి పెద్ద కుమారుడు కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు గారు, వారి సోదరులు మరియు ప్రతిభావంతులైన కార్య నిర్వాహక వర్గాలు, స్వార్థ రహితంగా అవిరళ కృషి చేయడం వల్ల ఈ విద్యా వృక్షం దినదినాభివృద్ధి చెందినది. వారందరికీ మనం ఎంతో ఋణపడి ఉంటాము. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ఇక్కడ చదువుకునే పిల్లలకు 1933 నుంచే ఉచిత మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న గొల్లపూడి వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. వీరితో పాటు గత 100 సంవత్సరాల కాలంలో ఈ సంస్థలో పని చేసిన ఉపాధ్యాయ బృందం అవిరళ కృషివల్ల వేలమంది ప్రతిభావంతులైన ఇంజనీర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, కళాకారులు, క్రీడాకారులు, మిలిటరీ అధికారులుగా అభివృద్ధి చెందారు, చెందుతున్నారు. ఆ ఉపాధ్యాయులందరికీ నా ధన్యవాదాలు.

ఆధునిక సాంకేతిక యుగంలో కాలానుగుణమైన మార్పులకు అనుగుణంగా విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు పెంపొందించడం కోసం ప్రధమ్ ఫౌండేషన్, అగస్త్య ఫౌండేషన్ మరియు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో కంప్యూటర్ లాబ్, సైన్స్ లాబ్, మాథ్స్ లాబ్, 3D డిజిటల్ క్లాస్ రూమ్స్ స్థాపించగలిగాము. వీరందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.

వేటపాలెం పరిసర ప్రాంతాలలోని యువతకు ఉద్యోగ అవకాశాలు పెంపొందించుటకు "సాయుధ (Armed) / పోలీసు బలగాలు, ప్రభుత్వ మరియు బ్యాంక్ ఉద్యోగాల్లోకి రిక్రూట్‌మెంట్ పరీక్షలకు" ఉచిత శిక్షణ జనవరి 2023 నుండి నిర్వహించబోతున్నామని తెలుపుటకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. దీని నిర్వహణకు శ్రీమతి చిలంకూర రంగనాయకమ్మ మరియు శ్రీ చిలంకూరి శ్రీరాములు ఫౌండేషన్ వారు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. వారికి నా ధన్యవాదములు.

విద్యార్థులను All Rounders గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో Academics తో పాటుగా, Yoga, Arts & Crafts (Handloom Craft etc.), Cultural, NCC & Sports Activities కూడా Curriculum లో భాగంగా చేయడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. Digital World లో వస్తున్న మార్పులకు అనుగుణంగా, విద్యార్థుల, వారి తల్లిదండ్రుల మరియు ప్రభుత్వ అభిమతాలను దృష్టిలో ఉంచుకొని నూతన విద్యా విధానం (NEP-2020) కు అనుగుణంగా మా బండ్ల బాపయ్య విద్యాసంస్థలు Road Map ను రూపొందించినది. ఈ Road Map ను తయారు చేయుటలోను, అమలుపరుచుటలోను పూర్వ విద్యార్థుల సహకారంతో ముందుకు వెళ్ళగలమని విశ్వసిస్తున్నాను.

ఈ శతాబ్ది ఉత్సవాలు దిగ్విజయం చేయడానికి విద్యా సంస్థల కమిటీ, శతాబ్ది ఉత్సవాల కమిటీ మరియు పూర్వ విద్యార్థులు ఆర్థికంగా, హార్ధికంగా సహకరించారు. వారందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

B. Ankay..

Lt.Col. (Retd.) శ్రీ బండ్ల అంకయ్య



**Ravusaheb BANDLA BAPAIAH SETTY GARU**

Founder of the Educational Institutions

# RAVUSAHEB BANDLA BAPAIAH SETTY SONS

## Developpers of the Institutions



**BANDLA VENKATESWARA RAO GARU**
(DORA)



**BANDLA VISWANADHA RAO GARU**
(CHITTI)



**BANDLA CHINA BAPAIAH GARU**
(CHINNA)



Our Ex. President


**SRI BANDLA SUBBARAYUDU GARU**



Our Hereditary President

## SRI BANDLA VENKATESWARA RAO GARU

16-04-1951 To 27-07-1990




Our President

**Lt. Col. (Rtd.) BANDLA ANKAIAH GARU**



Our Vice - President

**SRI KODURI EKAMBARESWARA BABU GARU**



Our Secretary & Correspondent

**SRI BANDLA SARATH BABU GARU**



Our Joint Secretary

Kumari KOSANAM NAGAMAMBA GARU



Our Centenary Celebrations Chairman

**Rtn. GOLLAPUDI SEETHARAM GARU**



Our Centenary Celebrations Co-Chairman

**Dr. SATRAM MALLESWARA RAO GARU**



Our Centenary Celebrations Secretary

**SRI PRATHI VENKATA SUBBA RAO GARU**



Souvenir Committee Convener

**SRI BATTA MOHANA RAO GARU**

# SECRETARY & CORRESPONDENTS



Late Bandla Veeraswamy Setty,
1921 to 1928



Late Thota Seshadri Naidu,
1929 to 1936



Late Banda Sriramulu Panthulu,
1937 to 1947



Late Gutti Venkata Subbaiah,
1948 to 1950



Late Adusumalli Srinivasa Rao Panthulu,
1951 to 1956 - 1977 to 81



Late Gollapudi Radhakrishnaiah,
1957 to 1967 - 1974 to 76



Late Bandla China Bapaiah,
1968 to 1973 - 1990 to 1996



Late Dr. B.V. Prasada Rao,
1981 to 85



Late Gutti Venkata Subba Rao,
1985



Late B. Bala Venkateswarlu,
1986 to 90




Sri Karna Lakshmana Rao,
1997 to 99



Sri Rtn. G. Seetharam,
2000 to 2003



Late Bandla China Bapaiah,
2003 - 2010



Sri Bandla Sarath Babu,
2010 to till date

# OUR VICE PRESIDENTS



Late Koduri Satyanarayana Rao
Vice-President



Late Daggubati Venkateswarlu
Vice-President



Late Vutukuri Surya Narayana
Vice-President



Late Hazy Sayyed Zaffer Saheb
Vice-President



Late Cherukuri Nagabhushanam
Vice-President



Late Chunduri Ranganayakulu guptha
Vice-President



Late Chunduri Ramakrishna Rao
Vice-President



Sri Chunduri Siva Prasad
Vice-President



Sri Gollapudi Seetharam
Vice-President



Sri Koduri Ekambareswarababu
Vice-President

# OUR JOINT SECRETARIES

**Late Gutti Meera Prabhu**
1st Joint Secretary



Late Prathi Mallikharjuna Rao
Joint Secretary



Sri Bandla Sarath Babu
Joint Secretary



Late Pinjala Siva Prasad
Joint Secretary



Late Lella Venkateswarlu
Joint Secretary



Sri Bandla Bhaskar Rao
Joint Secretary



Kumari Kosanam Nagamamba
Joint Secretary







Ravusaheb Bandla Bapaiah Setty gari Statue in B.B.H. Junior College

# DEGREE COLLEGE PRINCIPALS



Late Pinjala Nageswara Rao



Late Veeramraju Venkateswarlu



Late Gunturu Venkateswarlu



Late G. Subrahmanyam



Dr. Satram Malleswara Rao



Sri Neelakantam Venkateswarlu



Sri Katta Sekhar Babu



Sri A.N.V. Bhadra Chary



Sri Z.V. Niranjan



Smt. Dasari Jayakumari





# HEAD MASTERS & JUNIOR PRINCIPALS



**Late M. Sreerama Sastry,**
Head Master - 1921 to 1945



**Late M. Seeta Ramaiah,**
Head Master - 1945 to 1947



**Late Nasika Mallikarjuna Rao,**
Head Master - 1947 to 1968



**Late T. Seeta Ramaiah,**
Principal - 1968 to 1972



**Sri L. Sreerama Murthy,**
Incharge Principal - 1972 to 1974



**Late J. Parvateeswara Sastry,**
Principal - 1974 to 1976



**Late P. Nageswara Rao,**
Principal - 1976 to 1993



**Late B.V.V. Raghavendra Rao,**
Principal (FAC) - 19936 to 1994



**Late T. Sankara Rao,**
Principal - 1994 to 2004



**Smt. K. Bramaramba Devi,**
Principal (FAC) - 2004 to 2010



**Sri P. Balasubrahmanyam,**
Principal - 20010 to Till Date



# DEGREE, JUNIOR COLLEGE & HIGH SCHOOL AIDED STAFF



Sri Bandla Bapaiah Setty,
Physical Director



Sri Bandla Jayalakshmi,
Jr. Assistant



Sri M. Gangadhara Rao,
JL in History



Sri B.S.B.G. Tilak,
JL in Maths



Sri Ch. Ashok Babu,
JL in English.



Smt. B. Sowjanya,
JL in Commerce



Smt. K. Usharani,
JL in Thelugu



Sri M. Vinod Babu,
JL in Chemistry



Sri B. Veera Bhadraiah,
School Asst.



Sri U. Dakshinamurthy,
School Asst.



Sri Ch. Balasubrahmanyam,
School Asst.



Sri P. Raveendran,
School Asst.



Sri M. Seshagiri,
School Asst.



Sri P. Venkateswara Rao,
Grade I P.E.T.



Smt. G. Pushpalatha,
Grade I Hindi Pandit



Sri G. Jogendra Babu,
Jr. Assistant



Sri M. Yesudasu,
Record Asst.



Sri B. Nagabhushanam,
Attender.



Sri B. Veera Gopal,
Asst.



Sri Batta Mallikharjuna Rao,
Attender

## UN - AIDED STAFF



Sri Ch. Ravi Kumar,
JL in Economics



Smt. Shaik Mahaboobi,
JL in Maths



K. Malasri,
JL in Physics



Sri G. Koteswara Rao,
JL in Maths



Sri G. Krishna Mohan,
JL in Maths



Sri P. Koteswara Rao,
JL in Sanskrit



Sri Ch. Sudhakara Rao,
JL in Physics



Sri G. Yesubabu,
School Asst.



Sri Ch. Subbarao,
Telugu Pandit



Sri P. Srinivasa Reddy,
School Asst.



Smt. K. Vijayalakshmi,
School Asst.



Sri Bheemavarapu Subba Rao,
School Asst.

# UNAIDED STAFF



Smt V. Madhavi,
Computer Operator



Smt. D. Jhansi Rani,
Computer Teacher



Smt P. Lavanya,
Computer Operator



G. Ganjimala Sucharita,
Teacher



Smt. T. Mery Jones,
Teacher



M. Basvamma,
Teacher



Smt. Boggula Jayaprada
Teacher



Sk. Rameeja
Teacher



Sri D. Subrahmanyam,
Watchmen



Smt. D. Vedullamma,
Sweeper

## ది. 24-10-2022 బండ్ల బాపయ్యశెట్టిగారి 94వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమాలు



రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టిగారి విగ్రహానికి
నివాళులు అర్పిస్తున్న పాలకవర్గం, గ్రామ పెద్దలు



బాపయ్యనగర్‌లో గల బాపయ్యశెట్టిగారి విగ్రహానికి
పూలమాలతో నివాళులర్పిస్తున్న పాలకవర్గం



రిటైర్డు హిందీ పండితులు పింజల ప్రసాద్ గారిని
సన్మానిస్తున్న బాపయ్యశెట్టి గారి కుటుంబ సభ్యులు



B.H.P.V. రిటైర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్
బొడ్డు శివప్రసాదరావుగారిని సన్మానిస్తున్న పాలకవర్గం

# బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటి, వేటపాలెం.

**దాతలు :**

1. శ్రీ గొల్లపూడి సీతారాం గారు
2. శ్రీ పి.యల్. ప్రసాదరావు గారు
3. M/s. కోరమాండల్ ఆగ్రో ప్రొడక్టు & ఆయిల్స్ లిమిటెడ్, జాండ్రపేట.
4. శ్రీ ఆర్. కృష్ణమూర్తి గారు
5. శ్రీ యన్. కృష్ణమూర్తి గారు

**ప్రముఖ పోషకులు :**

1. శ్రీ పి. సుబ్రహ్మణ్యం గారు — చెన్నై
2. శ్రీ పి. జి. కె. కుమారస్వామి గారు — చెన్నై
3. శ్రీ ఉమ్మిటి శివప్రసాదరావు గారు — చెన్నై
4. శ్రీ పి. బాలసుందరం గారు — చెన్నై
5. శ్రీ నాపా రామలింగం గారు — చెన్నై
6. శ్రీ ఎ. గణేష్ గారు — చెన్నై
7. M/s. భానుప్రకాశ్ (ఎక్స్‌పోర్టర్స్) — చెన్నై
8. శ్రీ ఎమ్. కాళప్పదేవర గారు — చెన్నై

**ముఖ్య పోషకులు :**

1. శ్రీ బండ్ల అంకయ్య గారు
2. శ్రీ బండ్ల బాలకృష్ణారావు గారు
3. శ్రీ యం. మురళీ గారు
4. శ్రీ యం.కె. శేఖర్ గారు
5. శ్రీ పి. వెంకటస్వామిగారు
6. శ్రీ యం. వెంకటకృష్ణయ్యగారు
7. శ్రీ కె.యస్. చంద్రమౌళి గారు
8. M/s. పాపులర్ ట్రేడింగ్ కంపెని
9. శ్రీ చల్లా జనార్ధనరావు గారు
10. శ్రీ కుర్మా రాహుల్జీ గారు
11. శ్రీ శవనం శ్రీనివాసరెడ్డి గారు
12. శ్రీ కోడూరి ఏకాంబరేశ్వరబాబు గారు
13. శ్రీ నాసిక వెంకట సుబ్బారావు గారు
14. శ్రీ లేళ్ళ నాగేశ్వరరావు గారు
15. M/s. ఎమ్.యస్.ఐ.యన్.టి. కనెక్షన్స్ శ్రీ జె. ఠాగూర్ బిక్షాని గారు
16. శ్రీ వి. వీరభద్రం గారు
17. శ్రీ పృథివి కోట సుబ్బారావు గారు
18. శ్రీ పన్నెం శివప్రసాదరావు గారు
19. శ్రీ బట్ట మోహనరావు గారు, S/o. సుబ్బారావు
20. శ్రీ భువనగిరి నాగలింగం గారు
21. శ్రీ భువనగిరి పాపారావు గారు
22. శ్రీ భువనగిరి లాల్‌చంద్ గారు
23. శ్రీ చుండూరి వెంకట రమణారావు
24. శ్రీ దేవన పూర్ణచంద్రరావు గారు
25. శ్రీ చీమకుర్తి పూర్ణచంద్రరావు గారు
26. శ్రీ యల్. వి. మోహనరావు గారు
27. శ్రీ పిచ్చుక శ్రీధర్ గారు
28. శ్రీ ఎమ్.వి. బాలమన్నార్ గారు

**సహాయకులు :**

1. శ్రీ బండ్ల చినవీర్రాజు గారు
2. శ్రీ చుండూరి శ్రీరామమూర్తి గారు

3. శ్రీ చుండూరి శివప్రసాద్ గారు
4. శ్రీ మేడూరి విద్యాసాగర్ గారు
5. శ్రీ కోడూరి వెంకట శివరామ ప్రసాద్ గారు
6. శ్రీ బూసం వెంకటేశ్వర్లు గారు
7. శ్రీ దేవన దుర్గాప్రసాద్ గారు
8. శ్రీ దేవన శివషణ్ముఖరావు గారు
9. శ్రీ నాసిక నీలకంఠం గారు
10. శ్రీ దేవన బాలసుబ్రహ్మణ్యం గారు
11. శ్రీ దేవన నాగానందం గారు
12. శ్రీ పింజల రవిశంకర్ గారు
13. శ్రీ ఆర్.యమ్. గురుస్వామి గారు
14. శ్రీ డి. చంగల్వరాయం గారు
15 శ్రీ పముజుల దశరథరామయ్య గారు
16. శ్రీ పముజుల రామశేషయ్య గారు
17. శ్రీ పముజుల సుబ్బయ్యగారు
18. శ్రీ పముజుల మల్లిఖార్జునరావు గారు
19. శ్రీ పముజుల వెంకట సుబ్బయ్య గారు
20. శ్రీ బండ్ల భాస్కరరావు గారు
21. శ్రీ పి.బి.యల్. మూర్తి గారు
22. శ్రీ పృథివి సదాశివరావు గారు
23. శ్రీ నాసిక కోటసుబ్బారావు గారు
24. శ్రీ జి. కృష్ణమూర్తి గారు
25. శ్రీ డి. సుబ్రహ్మణ్యం గారు
26. శ్రీ బుద్ధి నాగ బసవాచారి గారు
27. శ్రీ కె.వి.డి. మల్లిఖార్జునరావు గారు
28. శ్రీ పెనుగొండ సుబ్బారాయుడు గారు
29. శ్రీ గుత్తి హేరంబరరావు గారు
30. శ్రీ గుత్తి మీరాప్రభు గారు
31. శ్రీ మువ్వల శ్రీరంగనాథం గారు
32. శ్రీ కోడూరి హరనాధబాబు గారు
33. శ్రీ బండ్ల వెంకట సుబ్బారావు గారు
34. శ్రీ యారాసు మార్కండేయులు గారు
35. శ్రీ గుత్తి వెంకట సుబ్బారావు గారు
36. శ్రీ పన్నెం బాలగంగాధరరావు గారు
37. శ్రీ బొడ్డు వెంకటేశ్వర్లు గారు
38. శ్రీ పేర్నేటి నీలకంఠం గారు
39. శ్రీ బొడ్డు లక్ష్మణచంద్రరావు గారు
40. శ్రీ బండ్ల శరత్ బాబు గారు
41. శ్రీ బండారు మురళీమోహనరావు గారు
42. శ్రీ కర్న లక్ష్మణరావు గారు
43. శ్రీ ఉమ్మిటి ప్రభాకరరావు గారు
44. కుమారి కొసనం నాగమాంబ గారు
45. శ్రీ దంతం వెంకట సుబ్బారావు గారు
46. డా॥ పింజల మధుసూదనరావు గారు
47. శ్రీ పన్నెం మార్తాండ వరప్రసాదరావు గారు
48. శ్రీ గౌరాబత్తుని మృత్యుంజయుడు గారు
49. శ్రీ పన్నెం మోహనరావు
50. శ్రీ బి.యస్.వి. ప్రసాదరావు గారు

**అభిమానులు :**

1. వేటపాలెం లలిత కళాసమితి ప్రతినిధి
   శ్రీ వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి గారు

# బండ్ల బాపయ్య విద్యాసంస్థల
# శతాబ్ది ఉత్సవాల నిర్వహణ కమిటీ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఛైర్మన్ | : | | Rtn. **గొల్లపూడి సీతారాం గారు** |
| 2. | కో ఛైర్మన్ | : | **1.** | **డా॥ సత్రం మల్లేశ్వరరావు గారు** |
| | | | **2.** | **శ్రీ దంతం వెంకట సుబ్బారావు గారు** |
| 3. | జనరల్ సెక్రటరీ | : | **1.** | **శ్రీ పి. మల్లికార్జునబాబు గారు** |
| | | | **2.** | **శ్రీ బట్ట గిరిజా మనోహర్ గారు** |
| 4. | సెక్రటరీ | : | **1.** | **శ్రీ ప్రత్తి వెంకట సుబ్బారావు గారు** |
| | | | **2.** | **శ్రీ పొగడదండ రవికుమార్ గారు** |
| | | | **3.** | **శ్రీ దంతం మోహనరావు గారు** |
| 5. | జాయింట్ సెక్రటరీ | : | **1.** | **శ్రీ నున్నా శివప్రసాద్ గారు** |
| | | | **2.** | **డా॥ బట్ట బదరీనాథ్ గారు** |
| | | | **3.** | **శ్రీ గౌరాబత్తుని రవిబాబు గారు** |
| | | | **4.** | **శ్రీ పసుమర్తి మల్లికార్జునరావు గారు** |
| 6. | ట్రెజరర్ | : | | **శ్రీ సజ్జా గురుమూర్తి గారు** |
| 7. | గౌరవ సలహాదారులు | : | **1.** | **శ్రీ ఎ. యస్. మూర్తి గారు** |
| | | | **2.** | **శ్రీ షేక్ ఖాదర్ గారు** |
| | | | **3.** | **శ్రీ పింజల మల్లిఖార్జునరావు గారు** |
| | | | **4.** | **శ్రీ లేళ్ళ కృష్ణమూర్తి గారు** |
| | | | **5.** | **శ్రీ రమేష్‌రెడ్డి గారు** |
| | | | **6.** | **శ్రీ జాస్తి రంగారావు గారు** |
| | | | **7.** | **శ్రీ పెనుగొండ సుబ్బారాయుడు గారు** |

# సబ్ - కమిటీ

1. రిసెప్షన్ కమిటీ :
   1. శ్రీ స్వర్ణ ప్రయాగరావు గారు
   2. శ్రీ బీరక సుబ్రహ్మణ్యం గారు
   3. శ్రీ బండ్ల బాబు గారు
   4. శ్రీ ముత్తు కుమరన్ గారు
   5. శ్రీ ఐనాల నరసింహారావు గారు
   6. శ్రీ బూసం షణ్ముఖేశ్వరరావు గారు

2. ఫైనాన్స్ కమిటీ :
   1. శ్రీ చల్లా వాసుదేవరావు గారు
   2. శ్రీ సజ్జా కోటిలింగం గారు
   3. శ్రీ వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి గారు
   4. శ్రీ దోగుపర్తి ప్రసాదరావు గారు
   5. శ్రీ చుండూరి వెంకట రమణారావు గారు

3. రిజిస్ట్రేషన్ కమిటీ :
   1. శ్రీ జడ్. వి. నిరంజన్ గారు
   2. శ్రీ జి. రాజశేఖర్ బాబు గారు
   3. శ్రీ పింజల రామమోహనరావు గారు
   4. శ్రీ సజ్జా నాగభూషణం గారు
   5. శ్రీ పెండెం పోతురాజు గారు
   6. శ్రీ బొడ్డు వెంకట సుబ్బారావు గారు
   7. శ్రీ యారాసు అరుణ్‌బాబు గారు

4. ఫుడ్ కమిటీ :
   1. శ్రీ చల్లా బాలసుబ్రహ్మణ్యం గారు
   2. శ్రీ శీరాం గోవర్థన్ గారు
   3. శ్రీ నారాయణ గారు
   4. శ్రీ సి.హెచ్. సుబ్బారావు గారు
   5. శ్రీ సజ్జా శివశంకరరావు గారు
   6. శ్రీ పేరిశెట్ల కోటినాగేశ్వరరావు గారు
   7. శ్రీ పింజల ప్రసాద్ గారు
   8. శ్రీ కోడూరి రామకృష్ణ గారు

5. ఇన్విటేషన్ కమిటీ :
   1. శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం గారు
   2. శ్రీ బి. వీరభద్రయ్య గారు
   3. శ్రీ సి.హెచ్. అశోక్‌బాబు గారు
   4. శ్రీ బండారు మల్లికార్జునరావు గారు
   5. శ్రీ పింజల ప్రసాద్ గారు

6. సావనీర్ కమిటీ :
   1. శ్రీ బట్ట మోహనరావు గారు
   2. శ్రీ గుత్తి విశ్వేశ్వరరావు గారు
   3. శ్రీ సజ్జా వెంకటేశ్వర్లు గారు
   4. శ్రీ ఆలపాటి లక్ష్మీనారాయణ గారు
   5. శ్రీ పింజల ప్రసాద్ గారు

7. డెకరేషన్ కమిటీ :
   1. శ్రీ లేళ్ళ శ్రీధర్ గారు
   2. శ్రీ కొత్త శ్రీనివాసరావు గారు
   3. శ్రీ సప్రం సాంబశివరావు గారు
   4. శ్రీ సత్రం వెంకటేశ్వర్లు గారు
   5. శ్రీ గుత్తి కోటినాగేశ్వరరావు గారు
   6. శ్రీ మున్నంగి అరుణ్‌కుమార్ గారు

8. ట్రాన్స్‌పోర్టు కమిటీ :
   1. శ్రీ బి. బాపయ్యశెట్టి గారు
   2. శ్రీ పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు
   3. శ్రీ బండారు ఓంకారం గారు

9. కల్చరల్ ప్రోగ్రామ్స్ కమిటీ :
   1. డా॥ నరాలశెట్టి రవికుమార్ గారు
   2. శ్రీ పత్తిపాటి అజయ్ ఘోష్ గారు
   3. శ్రీ ఉమ్మిటి దక్షిణామూర్తి గారు
   4. శ్రీ జడా దేవాభిక్షం గారు
   5. శ్రీ వొలుకుల మోహనరావు గారు
   6. శ్రీ బొడ్డు సేనాని గారు
   7. శ్రీ ముద్దన శరత్ గారు
   8. శ్రీ ముప్పన వీరభద్ర బాబూరావుగారు
   9. శ్రీ బొడ్డు బసవశంకరరావు గారు
   10. శ్రీ కొసనం సుధాకర్ గారు
   11. శ్రీ కోడె శ్రీనివాసరావు గారు

10. ప్రెస్ రిలేషన్స్ & పబ్లికేషన్స్ కమిటీ :
    1. శ్రీ జి. శ్రీరాములు గారు
    2. శ్రీ చింతం కోటివీరయ్య గారు
    3. శ్రీ శ్రీధర్‌రెడ్డి గారు
    4. శ్రీ యు. నరసింహారావు గారు
    5. శ్రీ కంచి సాంబిరెడ్డి గారు

11. బిల్డింగ్స్ రిపైర్స్ & బ్యూటిఫికేషన్ కమిటీ :
    1. శ్రీ ఎల్. కృష్ణమూర్తి గారు
    2. శ్రీ పి. ధార్మారావు గారు
    3. శ్రీ పి. రామమోహనరావు గారు
    4. శ్రీ జి. శేఖర్‌బాబు గారు

12. ప్రోగ్రామ్ కమిటీ :
    1. శ్రీ సత్రం మల్లేశ్వరరావు గారు
    2. శ్రీ గుత్తి విశ్వేశ్వరరావు గారు
    3. శ్రీ గౌరాబత్తుని రవిబాబు గారు
    4. శ్రీ ఉమ్మిటి దక్షిణామూర్తి గారు
    5. శ్రీ ప్రత్తిపాటి అజయ్ ఘోష్ గారు
    6. శ్రీ బట్ట మోహనరావు గారు



# రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి జీవిత చరిత్ర

**బట్ట మోహనరావు,**
సావనీర్ కమిటీ కన్వీనర్

నిరుపేద చేనేత కుటుంబం నుండి ఒక కార్మికుని బిడ్డగా పుట్టిన రావుసాహెబ్ బండ్ల బాపయ్యగారు మోటుపల్లి వీరభద్రస్వామి అనుగ్రహాన్ని పొంది, అక్కడి శాసన శిలా స్థంభాలు విదేశీ వ్యాపారానికి ప్రేరణ కల్గించగా, ఆ కలలను నిజం చేసి, విదేశీ చేనేత వ్యాపారాన్ని చేశారు. వేలాది ఎకరాల భూమిని కొని, విద్యాలయాన్ని, వైద్యాలయాన్ని, దేవాలయాన్ని నెలకొల్పి, నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా, ఆపద్బాంధవుడుగా, మంచికి మారు పేరుగా నిలిచిన మానవతావాది రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు. ఇక ఆయన చేసిన దానధర్మాలు లెక్కించడం సాధ్యమే కాదు. వారి తిరుగులేని వజ్ర సంకల్పమే ఈనాటి శతాబ్ది మహోత్సవం.

ఆయన జీవిత చరిత్రను ఒక్కసారి చదివి పునీతులు కావలసిన అవసరం ఎంతైనా వున్నది.

బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన దేవాంగ సేనాధిపతి బండ్ల లక్ష్మయ్య-అక్కమాంబ దంపతులకు బసవయ్య, బాపయ్య అనే ఇద్దరు కుమారులు, ముత్తమాంబ, వీరమాంబ అనే ఇరువులు కుమార్తెలు జన్మించారు. బాపయ్య చిన్నతనం నుండి తండ్రికి చేదోడు వాదోడుగా వుంటూ చేనేత వృత్తి చేస్తూ కుటుంబానికి అండగా నిలిచేవారు. బాల్యం నుండే చదువు మీద అత్యంత శ్రద్ధ కలిగి క్రమం తప్పకుండా విద్యను నేర్చేవారు. ఆ గ్రామంలో ఉన్న చల్లా రామయ్య పంతులు గారి వద్ద తెలుగు సాహిత్యాన్ని అభ్యసించారు. తన సహచరునిగా వున్న పేరక శరభయ్యతో కలిసి అమరకోశం, ఆంధ్రనామ సంగ్రహం, వసుచరిత్ర, భగవద్గీత, రామాయణం, కవిత్రయం వారి శ్రీమదాంధ్ర మహాభారతం ఇత్యాది గ్రంథాలను చక్కగా అభ్యసించారు. యోగాభ్యాసం, దైవధ్యానం, వ్యాయామం క్రమం తప్పకుండా చేస్తూ ఆరోగ్యానికి ఆనవాలుగా నిలిచారు. ఈ క్రమంలో వేటపాలెం మండలం, రామన్నపేట పంచాయితీ రావూరిపేట వాస్తవ్యులైన బండ్ల వెంకయ్య-ఆదెమ్మ దంపతులకు సంతానం లేనందున దత్త పుత్రునిగా బాపయ్యను స్వీకరించారు.

### యువ పారిశ్రామికవేత్తగా :

బాపయ్య చదువుతో పాటు చేనేత వ్యాపారంపై దృష్టిని కూడా సారించారు. బాపయ్య అంది రావడంతో తల్లిదండ్రులకు కొంతమేర విశ్రాంతి లభించింది. అనుకోని పరిస్థితులలో బాపయ్యగారు ఒకసారి మద్రాసుకు చేనేత వస్త్రాల మూటలను తీసుకొని వెళ్ళడం జరిగింది. అప్పటికే చదువుకొని వున్న బాపయ్యగారు మద్రాసు వెళ్ళినా ఇంగ్లీషు ప్రావీణ్యంతో వ్యాపారానికి ఇబ్బందులు లేకుండా చేయగలిగారు. అయితే తమిళులకు బాషాభిమానం ఎక్కువగా వుండటంతో తమిళభాషను కూడా అతి త్వరగా నేర్చుకొన్నారు. దాంతో తెలుగు, తమిళం, ఇంగ్లీషు భాషలలో పట్టు సాధించగలిగారు. వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా చేసి అనతికాలంలోనే యువ పారిశ్రామికవేత్తగా గుర్తింపును గౌరవాన్ని పొందగలిగారు.

యుక్త వయసు వచ్చిన బాపయ్యగారికి తన పెద మేనమామ పింజల అమ్మయ్య గారి కుమార్తెను లక్ష్మీని వివాహం చేసుకున్నారు. వారి ఆదర్శ సంసార జీవితానికి ఆనవాలుగా నాగమ్మ అనే పాపకు జన్మనిచ్చారు. సంవత్సరం గడవకముందే తల్లి బిడ్డ ఇద్దరూ మృత్యువాత పడినారు. కలత చెందిన బాపయ్య ఒంటరితనంతో మనోవేదనకు గురయ్యారు. బాపయ్యకు ముఖ్య అనుచరులుగా వున్న తోట శేషాద్రినాయుడు, బందా శ్రీరాములు మరికొంతమంది చిన్ననాటి స్నేహితులు ఆయనకు ధైర్యాన్ని నూరిపోసి దైవికంగా జరిగిన దానికి చింతించాల్సిన పనిలేదని గుండె నిబ్బరం కలిగించే మాటలు చెప్పి ఆయనను ఓద్చారు. పెద్దలందరు బాపయ్యగారిని ఒప్పించి రెండవ మేనమామ కుమార్తె మాణిక్యాంబతో వివాహం జరిపించారు. ఆమె కూడా అనతికాలంలో మృత్యువాతతో కన్నుమూసింది.

**బాధాతప్త హృదయుడుగా :**

కాలాన్ని ఎదిరించే శక్తి ఎవరికీ లేదు, దానిని అనుసరించడమే మానవ ధర్మం. అప్పటికే మానసికంగా మనోవేదనకు గురిఅవుతున్న బాపయ్యగారికి వృద్ధ దంపతులయిన వెంకయ్య–ఆదెమ్మలు మరణించడంతో కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది. వ్యాపారంలో రాణించి తల్లిదండ్రులకు అండగా నిలిచి పేదలకు సహాయం చేయాలన్న ఆలోచనలో ఉన్న బాపయ్యకు ఈ వరుస మరణాలు హృదయాన్ని కలచి వేశాయి. ఈ విధంగా ఉండగానే జన్మనిచ్చిన తల్లిదండ్రులు లక్ష్మయ్య–అక్కమాంబలు కూడా కన్ను మూశారు. తనకు నా అనుకున్నవారే దూరమయ్యారు అనే భావనతో వున్న బాపయ్యగారికి మిత్రులు ఎంతో ఒదార్పును కలిగించే ఉపశమనపు మాటలు చెప్పేవారు. చివరకు బాపయ్యగారు మద్రాసు వెళ్ళి వ్యాపారాన్ని కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చారు. కివిలసారం, కంబాయి లుంగీలు, తోవరు తదితర సన్నరకం వస్త్రాలను తయారు చేయించేవారు. వాటిని పినాంగు, మలయా, సింగపూరు, సింహళం వంటి దేశాలకు ఎగుమతి చేసేవారు. దాంతో పేరుతోపాటు డబ్బును కూడా ఇబ్బడిముబ్బడిగా సంపాదించారు.

**శారదాంబతో వివాహం :**

బాపయ్యగారు తమిళనాడులోని పాత కడలూరుకు చెందిన మువల దొరస్వామిశెట్టి గారిని ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. వ్యాపార లావాదేవీలను ఆయన దగ్గరుండి స్వయంగా చూసుకునేవారు. ఒక ప్రక్క అత్యంత ధనవంతుడుగా వుండడం, మరోప్రక్క వ్యాపార సామ్రాజ్యాన్ని అన్ని విధాలుగా విస్తరించడం స్వయంగా గమనించిన దొరస్వామిశెట్టి గారు ఎలాగైనా బాపయ్యశెట్టి గారికి వివాహం చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఒకరోజు దొరస్వామిశెట్టిగారు తన గ్రామమైన పాతకడలూరుకు వచ్చి ఆతిథ్యం స్వీకరించమని కోరారు. దానికి బాపయ్యగారు అంగీకరించారు. అప్పటికే లండన్ నుంచి బాపయ్యగారు రెండు ఫోర్డు కారులను కొనుగోలు చేశారు. ఒక కారులో దొరస్వామిశెట్టి గారిని తీసుకొని పాతకడలూరుకు ప్రయాణమయ్యారు. అక్కడ అతిథి మర్యాదలను అత్యద్భుతంగా చేయడంలో దొరస్వామిశెట్టి గారి దంపతులు, కుమార్తె శారదాంబ బాపయ్యగారి మనస్సును సంతోషపెట్టగలిగారు. సమయం చూసుకొని దొరస్వామిశెట్టి గారు మీరు అంగీకరిస్తే నా కుమార్తె శారదాంబను యిచ్చి వివాహం చేస్తానని బాపయ్యగారితో చెప్పారు. అందుకు బాపయ్య సుముఖత వ్యక్తం చేయడంతో పాత కడలూరులోనే అంగరంగ వైభవంగా శారదాంబ బాపయ్యల వివాహం జరిగింది.

తమిళనాడులో వున్న కార్పోరేషన్ మేయర్ సర్ పిట్టి త్యాగరాయశెట్టి, మైసూరు మహారాజా, వెంకటగిరి రాజా, పానగల్లు రాజా, మీర్జాపూరు రాజా, పిఠాపురం రాజా వంటి ప్రముఖులతో కూడా బాపయ్యకు పరిచయం ఏర్పడింది. మద్రాసులో వున్న బాపయ్యగారి సంస్థానానికి అతిథులు, ప్రభుత్వ పెద్దలు, ప్రముఖులు నిత్యం రాకపోకలు సాగించడంతో బాపయ్యగారి కీర్తి ప్రతిష్టలు మరింత ఇనుమడించాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారులు బాపయ్య గారితో నిరంతరం వ్యాపార లావాదేవీలు కొనసాగించారు. బాపయ్యగారిపై వున్న నమ్మకంతో ఎక్కువ మొత్తంలో సరుకును అందజేసేవారు. అంత నమ్మకం వారికి ఏర్పడింది.

**వరించిన అదృష్టం :**

1914లో మొదటి ప్రపంచ యుద్ధం జరిగింది. జర్మనీ నియంత యెండెన్ నాయకత్వంలో పేల్చిన బాంబులకు చెన్నై నౌకాశ్రయం పూర్తిగా దెబ్బతిన్నది. అప్పటికే బాపయ్యగారు పలు రాష్ట్రాల నుండి కొంత నగదు, కొంత అరువుతో కొనుగోలు చేసి రెండు షిప్పుల నిండా నింపి సింగపూరుకు ఎక్స్‌పోర్టు చేసిన చేనేత సరుకు బేళ్ళన్నీ భస్మమయ్యాయనే వార్త దావానలంలా వ్యాపించింది. దాంతో ఆయన మానసికంగా కృంగిపోయారు. ఋణదాతలు ఊపిరి సలుపనీయలేదు. యుద్ధ వాతావరణం తగ్గిన తరువాత సింగపూరుకు వెళ్ళారు. చేనేత వస్త్ర నౌకలు క్షేమంగా చేరాయన్న వార్త తెలుసుకొని ఆనందంతో ఉప్పొంగిపోయారు. సింగపూరులో వుండగానే జావా మొదలగు దేశాలకు కూడా వ్యాపారాన్ని కొనసాగించి అత్యధిక ధనాన్ని సంపాదించి తిరిగి చెన్నైకు క్షేమంగా చేరుకున్నారు.

అక్కడి నుండి స్వస్థలమైన వేటపాలెం చేరుకున్నారు. ఋణదాతలను పిలిచి పట్టు వస్త్రాలను సమర్పించి, షడ్రషోపేతంగా భోజనాలు పెట్టి, అసలు వడ్డీతో ధనాన్ని అందజేశారు. శారదాంబా-బాపయ్య దంపతులకు వెంకటేశ్వరరావు, విశ్వనాధరావు, చినబాపయ్య అనే ముత్యాల్లాంటి ముగ్గురు కుమారులు, పుష్పవతి అనే కుమార్తె జన్మించారు.

### వజ్రకమలం బహూకరణ :

1918లో మద్రాసు గవర్నర్ వెల్లింగ్‌టన్ దొరగారి జన్మదిన వేడుకలు రాజ్‌భవన్‌లలో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. సమదర్శిని పత్రికాధిపతి పింజల సుబ్రహ్మణ్యం గారు వజ్ర వైడూర్యాలు పొదిగిన స్వర్ణ కమలాన్ని గవర్నరు గారికి బహుమతిగా అందించారు. ఆ కమలంలో పొదిగిన వజ్రాలతో బండ్ల బాపయ్య అనే అక్షరాలు కనిపించాయి. వెల్లింగ్‌టన్ దొరగారు ఆ వజ్ర కమలాన్ని పరి పరి విధాలుగా పరిశీలించారు. అనుకోకుండా చేయి జారి క్రింద పడిపోయింది. వజ్రాలన్నీ చిందర వందరగా పడిపోవడంతో గవర్నరు గారు వాటిని యధావిధిగా ఉంచేందుకు ప్రయత్నం చేశారు. అది సాధ్యం కాలేదు. ఆ సమయంలో పింజల సుబ్రహ్మణ్యం గారిని పిలిచి హలో హూ ఈజ్ దిస్ బండ్ల బాపయ్య అని అడుగగా, ఆయన వినమ్రతతో మేయర్ గారి బంధువు అయిన బాపయ్యగారికి తమ ఆహ్వానం అందనందువలన సభకు రాలేదని బహుమతిని మాత్రం నాచేత పంపించారని చెప్పారు. వెంటనే బాపయ్యను కారులో తీసుకొని రమ్మని గవర్నర్ ఆదేశించారు. ఆరడుగుల అందగాడయిన బాపయ్యగారు గంధపు బొట్టు,షేర్వాణి, బిళ్ళ మడత ఉత్తరీయం, మూడు పింజలు తీర్చిన మొలకట్టు ధోవతితో ప్రత్యక్షమయ్యారు. గవర్నరు గారు బాపయ్యగారికి షేక్ హాండ్ యిచ్చి నీ పేరుతో వున్న వజ్రాలు పొదిగిన స్వర్ణ కమలం క్రింద పడి చెల్లాచెదురైనదని దానిని యధా విధావిధిగా అమర్చండని చెప్పారు. వెనువెంటనే బాపయ్యగారు యధాస్థితికి తెచ్చి గవర్నరు గారికి అందించారు. ఆనాటి నుండి గవర్నరు గారితో బాపయ్యకు సన్నిహిత సంబంధాలు కొనసాగి స్నేహితుల స్థాయికి ఎదిగేవరకు వెళ్ళింది.

### గవర్నర్ రాక - పాఠశాల శంఖుస్థాపన :

బాపయ్య మిత్రులు బండ్ల భద్రయ్య గారు, బండ్ల వెంకయ్యగారు, తోట శేషాద్రినాయుడుగారు, పింజల సుబ్రహ్మణ్యం గారు మరి కొంతమంది స్నేహితులు, హితుల ప్రోత్సాహంతో 1921లో వేటపాలెంలో బండ్ల బాపయ్య మాధ్యమిక పాఠశాలను స్థాపించారు. 1922లో పాఠశాలకు ఒక అందమైన భవనాన్ని నిర్మించదలచి ఆనాటి మద్రాస్ గవర్నర్ లార్డ్ వెల్లింగ్‌టన్‌ను శంఖుస్థాపన చేసేందుకు స్వయంగా ఆహ్వానించారు. మద్రాస్ మేయర్ సర్ పిట్టి త్యాగరాయశెట్టి గారు, ఎమ్.ల్.సి. పింజల సుబ్రహ్మణ్యం గారు వెంట రాగా గవర్నర్ గారు సతీసమేతంగా వేటపాలెం విచ్చేశారు. వేటపాలెం రైల్వేస్టేషన్ నుండి పాఠశాల వరకు మల్లెపూవులు లాంటి మల్లు తానులను నేలపై పరిచారు. కవాతు ప్రదర్శనలతో, మంగళ వాద్యాలతో, స్వాగత సత్కారాలతో సతీసమేతంగా గవర్నరు గారిని పాఠశాలకు తీసుకొని వచ్చారు. గుత్తి వెంకట సుబ్బయ్యగారు, బట్ట కోటసుబ్బారాయుడు గార్ల పర్యవేక్షణలో వేలాదిమంది ప్రజా సమూహాన్ని బాలభటులు, రక్షకభటుల సహాయంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. ప్రజల జై జై నినాదాల మధ్య గవర్నర్ దంపతులు పాఠశాలకు శంఖుస్థాపన చేశారు. వ్యాపార ప్రముఖుడైన బాపయ్య గారు గవర్నర్‌ను శంఖుస్థాపనకు తీసుకు రావడంతో ఆయన ఘనతను వేనోళ్ళ కొనియాడారు. ఆనాడే 40 వేల రూపాయలు వెచ్చించి విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు.

### రావుసాహెబ్ బిరుదు :

1922 జనవరి నెలలో లండన్ నుండి వేల్స్ యువరాజు గారు భారతదేశానికి వచ్చారు. వేల్స్ యువరాజుకు స్వాగతం పలకడానికి, గవర్నర్ వెల్లింగ్‌టన్ దొర గారు దేశంలోని జమిందారులను, సంస్థానాధీశులను,

ఉన్నతాధికారులను, కలెక్టర్లను వెంట తీసుకొని విమానాశ్రయానికి వెళ్ళి స్వాగతం పలికారు. బాపయ్యగారిని, సర్ పిట్టి త్యాగరాయశెట్టి గారిని తన కారులో ఎక్కించుకొని వెళ్ళి విమానాశ్రయానికి చేరుకోగా తొలుతగా గవర్నర్ బాపయ్యగారిని, త్యాగరాయశెట్టి గారిని పరిచయం చేశారు. వేదికపై బాపయ్యగారిచే మిగిలిన ప్రముఖుల నందరినీ పరిచయం చేయించారు. ఆ సమయంలో బాపయ్యగారు ఇంగ్లీషులో, తమిళంలో చతురోక్తులు విసురుతూ అనర్గళంగా సంభాషించుతూ వుంటే వేల్స్ యువరాజు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆనాటి ప్రముఖుల సమక్షంలో బాపయ్య గారిని ఆహ్వానించి "రావుసాహెబ్" బిరుదును బండ్ల బాపయ్య గారికి ఇస్తున్నట్లు ప్రకటించారు. "రావుసాహెబ్" బిరుదును అందుకోవడం బాపయ్యగారి సేవాతత్పరతకు నిదర్శనంగా అందరూ భావించారు.

## శిల్పకళకు నిలయమైన స్వగృహం :

రావూరిపేటలో శారదాంబ బాపయ్య దంపతులు ఒక అందమైన గృహాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. ఆధ్యాత్మిక చింతనాతత్పరులు శ్రీ యారాసు నీలకంఠ స్వాములవారి ఆశీస్సులతో నూతన భవన నిర్మాణానికి ముహూర్తాన్ని నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా బాపయ్యగారు సింగపూరు శిల్పులతో చిత్రాలను శిల్పాలుగా చెక్కించి రంగూన్ కలపతో రమ్యమైన భవన నిర్మాణం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరమైన రీతిలో ఉన్న భవనంలోకి అడుగుపెడితే శిల్ప చాతుర్యం, కళాకృతులు దర్శనమిచ్చేలా నిర్మాణం చేపట్టారు. ఏ కాలంలోనైనా భవనంలోకి ప్రవేశిస్తే చల్లదనంగా ఉండటం ఒక ప్రత్యేకత. ఆనాటి గృహప్రవేశానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి వేలాది మంది విచ్చేయగా పంచభక్ష్య పరమాన్నములతో షడ్రసోపేతంగా భోజనాలు పెట్టారు. ఆ భోజనాల విషయం నేటికీ పెద్దలు చెప్పుకోవడం ఒక విశేషం.

## వైద్యాలయ, దేవాలయాల నిర్మాణ దాతగా :

బాపయ్యగారు తన తల్లి బండ్ల ఆదెమ్మ గారి పేరుతో బాపయ్యనగర్‌లో స్థలమును దానం చేసి 10 వేల రూపాయలతో వైద్యాలయ భవన నిర్మాణం చేశారు. అదే నేటి బండ్ల ఆదెమ్మ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా విరాజిల్లుతుంది. అంతటితో ఆగకుండా బాపయ్యగారు తన తాతయ్యగారు నిర్మించిన కాశీవిశ్వనాధాలయం జీర్ణావస్థలో ఉండటాన్ని గుర్తించి దానిని పునరుద్ధరించి, నిత్యనైవేద్య దీపారాధనకు, ఉత్సవాల నిర్వహణకు స్వచ్ఛందంగా మాగాణి భూములను మాన్యంగా వ్రాసి యిచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు బాపయ్యగారి కుటుంబ సభ్యులే ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

## పాఠశాల భవనం ప్రారంభం :

మద్రాస్ గవర్నర్ లార్డ్ వెల్లింగ్‌టన్ శంఖుస్థాపన చేసిన పాఠశాల భవనాన్ని అధిక ధనాన్ని వెచ్చించి అందంగా నిర్మించారు. ది. 6-02-1927 న నాటి మద్రాస్ మేయర్, హోమ్ మెంబర్, అంజుమాన్ పీఠాధిపతి రావుబహదూర్ మహమ్మద్ ఉస్మాన్ గారిని వేటపాలెం రప్పించి బండ్ల బాపయ్య మాధ్యమిక పాఠశాల భవన ప్రారంభోత్సవం గావించారు. ఆనాటి కార్యక్రమంలో సర్ పిట్టి త్యాగరాయశెట్టి గారు, పానగల్ మహారాజావారు, అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్, పురప్రముఖులు పాల్గొన్నారు.

## పంచాయితీ సర్పంచ్ గా :

ఆనాటి గ్రామ పెద్దలు కోరగా బాపయ్యగారు పంచాయితి సర్పంచ్‌గా ఎన్నికలలో పోటీ చేశారు. అఖండ మెజారిటీ గెలుపొంది పదవిని మిక్కిలి దక్షతతో నిర్వహించి, సాంఘిక సేవాతత్పరుడుగా మంచిపేరు తెచ్చుకున్నారు. వాడ వాడకు వెళ్ళి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారికి అప్పటికప్పుడే తగిన సహాయం చేసి దీనజన బాంధవుడుగా పేరుతెచ్చుకున్నారు. కొంతమంది పేదవారు పన్నులు చెల్లించకపోవడంతో యూనియన్ బోర్డు వారు వారి ఆస్తులను జప్తుచేయ సాగారు. దానశీలుడైన బాపయ్యగారు వారు కట్టవలసిన పన్నులను చెల్లించి వారి ఆస్తులను జప్తు

కాకుండా నిలిపివేయించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవసరమైన చోట్ల తగినన్ని బావులు త్రవ్వించారు. వీరు తాలూకా, జిల్లా బోర్డులలో సభ్యత్వాన్ని పొంది ఉన్నతోద్యోగుల గౌరవాన్ని, యోగ్యతాపత్రాలను అందుకున్నారు. బాపయ్యగారు కొంత ధనాన్నిచ్చి దేవాంగ విద్యానిధిని ఏర్పాటు చేసి పాఠశాలలో చదివే విద్యార్థులకు సగం జీతాలు కట్టేందుకు ఏర్పాటు చేశారు.

**శివైక్యం :**

రావుసాహెబ్ బండ్ల బాపయ్య శారదాంబ దంపతులు సేవాకార్యక్రమాలపై దృష్టి సారించారు. 1923 వ సం॥లో పండితులను ఆహ్వానించి వివిధ గ్రామాలలోని ఆలయాలలో భగవద్గీతా పారాయణాన్ని చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. అందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా శక్తివంచన లేకుండా అందించారు. శారదాంబ గారు స్త్రీ జనాభ్యుదయానికి తోడ్పడాలన్న సంకల్ప సిద్ధితో భర్తను ఒప్పించి బండ్ల శారదాంబ విద్యాలయాన్ని స్థాపించారు. చేనేత నూలు రేషనింగ్ మనిషిగా ఉద్యమంలో పాల్గొన్నారు. భర్తకు అన్ని విషయాలలో సహాయ సహకారాలందిస్తూ తన స్వగృహానికి వచ్చే అతిధులకు భోజనాది కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనీషినిగా పేరుతెచ్చుకున్నారు. గీతాపారాయణంలోను, యోగాభ్యాస కార్యక్రమాలలోను దంపతులిద్దరూ చురుకుగా పాల్గొంటున్న సమయంలో 1928 డిసెంబరు 15వ తేదీన బాపయ్యగారు శివైక్యం పొందారు.

చేనేత వ్యాపారస్తునిగా, విద్యా వైద్య సేవాతత్పరునిగా, స్నేహశీలిగా, బండ్ల బాపయ్య విద్యాసంస్థల వ్యవస్థాపకునిగా ఎనలేని కీర్తిని సంపాదించిన రావుసాహెబ్ శెట్టి గారు ఎన్నటికీ చిరంజీవియే. బాపయ్యశెట్టి గారికి అండగా నిలిచి అన్ని విషయాలలో చేదోడు వాదోడుగా ఉండి, అందరి మన్ననలను పొంది, ప్రజా హృదయాలను చూరగొన్న మహిళా శిరోమణి శ్రీమతి శారదాంబ కూడా ఎప్పటికీ చిరంజీవియే.

**తండ్రి బాటలో పయనించిన తనయులు :**

రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి కుమారులు తండ్రి బాటలో నడిచారు. మండల కాంప్లెక్స్‌లో గల 14 యకరాల భూమిని ప్రభుత్వం వారికి లిఖిత పూర్వకంగా అందజేశారు. బండ్ల వెంకటేశ్వరరావు గారు, కీ॥శే॥ బండ్ల విశ్వనాధంగారి సతీమణి పార్వతి గారు, బండ్ల చినబాపయ్య గారలు ఈ పవిత్ర కార్యాన్ని పూర్తిచేసి దానశీలురుగా గుర్తింపు తెచ్చుకున్నారు. అప్పటి పంచాయితీ సమితి అధ్యక్షులు ఉప్పాల వెంకటేశ్వర్లు గారి సహకారంతో ఆ ప్రాంతాన్ని బాపయ్య నగర్ గా నామకరణం చేయడం జరిగింది. కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావుగారు, కీ॥శే॥ బండ్ల చినబాపయ్యగారు గుర్తింపు పొందిన బాల్‌బాట్‌మింటన్ క్రీడాకారులు. ఆంధ్రా బాల్‌బాట్‌మింటన్ అసోసియేషన్‌లో కీలక పదవులు నిర్వహించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. బాపయ్య కుటుంబ సభ్యులు, బండ్ల బాపయ్య విద్యాసంస్థల వారు ప్రతి సంవత్సరం రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి వర్ధంతి సందర్భంగా ఆయన సమాధివద్ద నివాళులు అర్పిస్తారు. జూనియర్ కళాశాల నుండి విద్యార్థులతో ఆరామ క్షేత్రం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జూనియర్ కాలేజీ ఏర్పాటు చేసిన సభలో బాపయ్య జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజెప్పేందుకు ప్రముఖుల ఉపన్యాసాలతో పాటు పదవీ విరమణ చేసిన ఒక ఉపాధ్యాయునికి సన్మానం చేయుట ఆనవాయితి. అంతే కాకుండా బండ్ల బాపయ్య కాంస్య విగ్రహ, బాపయ్య నగర్ ముఖద్వార నిర్మాణ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండ్ల బాపయ్య కాంస్య విగ్రహానికి కూడా నివాళులు అర్పిస్తారు.

బండ్ల బాపయ్య జీవిత విశేషాలను ఈ ప్రాంత వాసులకే కాకుండా దేశ విదేశాలలో ఉన్న పూర్వ విద్యార్థులకు, మేధావులకు తెలియజెప్పేందుకు ప్రత్యేకంగా ఒక సావనీర్‌ను శతాబ్ది ఉత్సవాల కమిటీ పర్యవేక్షణలో విడుదల చేస్తున్నారు. వంద సంవత్సరాల పండుగను జరుపుకోవడం ఆంధ్రదేశ చరిత్రలో ఒక ప్రత్యేక సంఘటనగా మిగిలిపోతుంది.



# బండ్ల బాపయ్య విద్యా సంస్థల సంక్షిప్త చరిత్ర

Lt. Col. (Rtd.) **బండ్ల అంకయ్య,**
**అధ్యక్షులు, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటి**

## రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు

మాన్యులై, అసామాన్యులై, ధన్యులై వదాన్యమూర్ధన్యులైన రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి విశాల యశోభవనానికెత్తిన విజయ పతాకలు వారి వ్యాపార దక్షత్వం, ఉదార దాతృత్వం, నేత వలువకు విలువను పెంచి, చేనేత కళాప్రాభవాన్ని ప్రపంచం నలు చెరగుల ప్రసరింపజేసిన ప్రతిభామూర్తి వీరు. విద్యా ఉద్యానవనంలో విజ్ఞాన కుసుమాలు పూయించిన విఖ్యాత విద్యాదాత. నరంలేని కరంతో దీనులను కనికరించిన దాన రాధేయుడు. శంభుని చరణ చారణ చక్రవర్తి బండ్ల వెంకయ్య పట్టి బాపయ్యశెట్టి.

## దాతృత్వం బండ్లకెత్తిన బండ్ల వారు :

1920లో బండ్ల బాపయ్యశెట్టి గారు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కోసం వేటపాలెంలో 2 ఎకరాల స్థలాన్ని దానం చేయడమే గాక, అందులోని స్వంత భవనాలను కూడా నిర్మించారు. అందుకే వారి మాతృమూర్తి బండ్ల ఆదెమ్మ గారి పేరుతో నేటికీ బండ్ల ఆదెమ్మ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుతో సజావుగా నడుస్తూ ఉన్నది. రావూరిపేటలోని శ్రీ కాశీ విశ్వనాధస్వామి అన్నపూర్ణ దేవి ఆలయాన్ని పునరుద్ధరించడమే గాక, 5.31 ఎకరాల మాగాణి భూమిని మాన్యంగా ఇచ్చారు. బాపయ్యశెట్టి గారి కుమారులు శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు గారు, శ్రీ బండ్ల విశ్వనాధరావు గారు, శ్రీ బండ్ల చిన్న బాపయ్యశెట్టి గారు కలిసి 7 ఎకరాల భూమిని ప్రభుత్వ కార్యాలయాల కోసం ప్రభుత్వానికి దానం చేశారు. బాపయ్యనగర్ గా పిలువబడే ఈ ప్రాంతంలో బండ్ల బాపయ్య కాంస్య విగ్రహ–బాపయ్యనగర్ ముఖద్వార నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో రావుసాహెబ్ బాపయ్యశెట్టి గారి కాంస్య విగ్రహాన్ని, బాపయ్యనగర్ ముఖద్వారాన్ని ఏర్పాటు చేశారు.

నాడు గుంటూరు జిల్లా బోర్డు మెంబరుగా ఉన్న బాపయ్యగారు బోర్డు మీటింగులకు తన పంచకళ్యాణి గుర్రం మీద ప్రయాణం చేసేవారు. ఒకసారి బాపయ్య గారు గుంటూరు నుండి అమరావతికి దైవదర్శనం కోసం వెళ్ళారు. ఆ మార్గం ఇరువైపుల ఉన్న ముళ్ళచెట్లు, గుంతల రోడ్‌ను చూసి, తనకు సన్నిహితంగా ఉన్న నాటి మద్రాస్ గవర్నర్ సర్ లార్డ్ వెల్లింగ్టన్ గారి అనుమతితో గుంటూరు అమరావతి రోడ్ ను తన స్వంత నిధులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వీరు తన చేనేత వస్త్ర వ్యాపారం ద్వారా ఎంతో మంది అభాగ్యులను భాగ్యవంతులుగా తీర్చిదిద్దారు. ఎంతో మంది పేద విద్యార్థులను ఆర్థికముగా, హార్ధికముగా ఆదుకొని వారి విద్యాభివృద్ధికి దోహదపడ్డారు.

## "రావుసాహెబ్" బిరుద ప్రదానం :

1922 వ సంవత్సరం జనవరి నెలలో లండన్ నగరం నుంచి "వేల్స్" యువరాజుగారు భారతదేశ పర్యటనకు వచ్చారు. మద్రాస్ గవర్నర్ గారి ద్వారా వేల్స్ యువరాజు గారు బాపయ్యశెట్టి గారి దాతృత్వ గుణాన్ని, వ్యక్తిత్వాన్ని గురించి తెలుసుకొని, వేల్స్ యువరాజు గారు బాపయ్యశెట్టి గారిపై మిక్కిలి అభిమానంతో వారి విశిష్ఠ గుణాలను శ్లాఘిస్తూ, ఒక నిండు సభలో "రావుసాహెబ్ బండ్ల బాపయ్య" అని సంభోధించి వారికి "రావుసాహెబ్" బిరుదును ప్రదానం చేశారు.

## వేటపాలెం :

వారాసి ఒడిలో ఒదిగే శాంతికపోతం వేటపాలెం. నాడు (1921) గుంటూరు జిల్లాలో ఉన్న ఓ చిన్న గ్రామం. చేనేత కార్మికులు, మత్స్యకారులు, వ్యసాయేతర కూలీలు అధికంగా ఉన్న గ్రామం ఇది. ఒక్క మాటలో చెప్పాలంటే సహస్ర వృత్తుల సమస్త చిహ్నం ఈ గ్రామం. సరైన విద్యాలయాలు లేక విద్యావిదూరులై ప్రజలు నివసిస్తున్నారు. విద్యంటే మిక్కిలి అభిమానం కలిగిన రావుసాహెబ్ బాపయ్యశెట్టి గారికి వేటపాలెం మరియు దాని పరిసర ప్రాంత ప్రజలకు విద్యాసుగంధాలను వెదజల్లాలని దృఢ సంకల్పం కలిగింది. మిత్రులు ఆ సంకల్పాన్ని బలపరిచారు.

## బండ్ల బాపయ్య హిందూ మిడిల్ స్కూల్ స్థాపన :

రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు ఒక విద్యాలయాన్ని స్థాపించాలనే పవిత్ర సంకల్పానికి రూపకల్పనగా 1921 నవంబరు 4వ తేదీన "బండ్ల బాపయ్య హిందూ మిడిల్ స్కూల్" పేరుతో ఒక విద్యాలయాన్ని స్థాపించారు. దానికి 5 ఎకరాల భూమిని దానం చేశారు. తగిన మూలనిధిని ఏర్పాటు చేసి, ఫర్నీచర్ లాంటి అన్ని వసతులు కల్పించారు. ఈ స్కూలుకు ఒక దృఢమైన, సుందరమైన భవనాన్ని నిర్మించాలని తలపెట్టారు. తలపెట్టిందే తడవుగా 11-07-1922 నాటి మద్రాసు గవర్నరు గారైన "Sir H.E.F. థామస్ బారెన్ లార్డ్ వెల్లింగ్టన్" గారిని వేటపాలెం ఆహ్వానించి పాఠశాల భవనానికి భూమి పూజ చేయించారు. భవనాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించి 06-02-1927న మద్రాస్ హోమ్ మెంబర్ "జనాబ్ ఖాన్ బహదూర్" గారిని వేటపాలెం ఆహ్వానించి, వారి అమృత హస్తాలతో భవనాన్ని ప్రారంభింపజేసి, ఆ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, బాపయ్యశెట్టి గారు 1928లో తనువు చాలించి శివైక్యం చెందారు.

వారి మరణానంతరం వారి కుమారులు శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు (దొరగారు) గారు, శ్రీ బండ్ల విశ్వనాధరావు (చిట్టి) గారు, శ్రీ బండ్ల చిన బాపయ్య(చిన్న) గారు వారి నాన్న గారి పవిత్ర ఆశయాన్ని, సంకల్పాన్ని భుజానికెత్తుకొని విద్యాలయ అభివృద్ధికి అవిరళ కృషి సలిపారు. అభివృద్ధి మార్గంలో నడిపించారు. తరువాత వారి మనుమళ్ళు సంస్థల అభివృద్ధిని భుజానికెత్తుకున్నారు.

## దిన దిన ప్రవర్థమానమైన బాపయ్యగారి విద్యాలయం :

1921 లో స్థాపించబడిన రావుసాహెబ్ బండ్ల బాపయ్య హిందూ మిడిల్ స్కూల్ మంచి అభివృద్ధి పథంలో నడుస్తూ ఉండగా, సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ స్కూల్ కూడా స్థాపించి ఎంతో మంది ఉపాధ్యాయులను తయారుచేశారు. 1946వ సంవత్సరానికి ఈ పాఠశాల హైస్కూల్ స్థాయినందుకొన్నది. కమిటీ కృషి వల్ల 1953 నాటికీ ఈ సంస్థ గ్రాంట్-ఇన్-ఎయిడ్ లో ఎడ్మిట్ అయినది. 1961 వ సంవత్సరానికి హైయర్ సెకండరీ స్కూలుగా అభివృద్ధి చెంది, 1969 నాటికి జూనియర్ కళాశాలగా రూపొందింది. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ అభివృద్ధి చెందుతున్న క్రమంలో 1981 నాటికి బండ్ల బాపయ్య విద్యా సంస్థలు డిగ్రీ కళాశాల స్థాయినందుకొన్నాయి. ఆ క్రమంలో డి.ఇడి. కళాశాలను కూడా స్థాపించడం జరిగింది.

## అభివృద్ధికి చేయూత నందించిన ఆదర్శమూర్తులు :

బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీకి ప్రెసిడెంట్స్ గా బండ్ల సుబ్బారాయుడుగారు, బండ్ల వెంకటేశ్వరరావు గారు (ఆనువంశిక అధ్యక్షులు) సంస్థలకు ఎనలేని సేవలందించారు. సెక్రటరీ & కరస్పాండెంట్ హోదాలో 1) కీ॥శే॥ బండ్ల వీరాస్వామిగారు, 2) కీ॥శే॥ తోట శేషాద్రి నాయుడుగారు, 3) కీ॥శే॥ బందా శ్రీరాములు పంతులు గారు 4) కీ॥శే॥ గుత్తి వెంకట సుబ్బయ్య గారు 5) కీ॥శే॥ అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారు, 6) కీ॥శే॥ గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్ఠి గారు 7) కీ॥శే॥ బండ్ల చినబాపయ్య గారు 8) కీ॥శే॥ డా॥ బట్ట వీర

ప్రసాదరావు గారు (9) కీ॥శే॥ గుత్తి వెంకట సుబ్బారావు గారు (10) కీ॥శే॥ బండ్ల బాలవెంకటేశ్వర్లు గారు, (11) శ్రీ కర్న లక్ష్మణరావు గారు (12) Rtn. గొల్లపూడి సీతారాం గారు మరియు వారికి సహకారంగా వైస్ ప్రెసిడెంట్స్, జాయింట్ సెక్రటరీస్ మరియు కమిటీ సభ్యులు ఈ విద్యా సంస్థల అభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివి, మరపురానివి.

## ఉత్తమోత్తమ హెడ్మాష్టర్స్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది :

బండ్ల బాపయ్య విద్యా సంస్థలకు పనిచేసిన హెడ్మాష్టర్స్, ప్రిన్సిపాల్స్ నిబద్ధత, అంకితభావంతో క్రమశిక్షణ మార్గంలో విద్యా విలువలను పెంపొందిస్తూ, సంస్థలను ముందుకు నడిపించారు. దీనికి ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది సహకారం మరువలేనిది. ఈ సంస్థలలో పనిచేసిన గురువులు గురు శబ్ద సార్థకులు "విద్యారత్నమ్ మహాధనమ్" అన్న సంస్థల నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులను జాతి రత్నాలుగా తీర్చిదిద్దారు. అందరూ ఉదాత్త వ్యక్తిత్వం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులే. "గురువు జ్ఞానమై దీపించు విద్యార్థి హృదయమందు" అనే వాక్యానికి సార్థకంగా ఇక్కడ చదివిన విద్యార్థులందరూ తమ గురువులను జ్ఞాన దైవాలుగా తమ హృదయంలో ప్రతిష్టించుకున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ వైభవం :

ఈ విద్యా సంస్థలు మేధావుల ఉత్పత్తి కేంద్రాలు. ఇచట చదివిన చిగురుకొమ్మైన చేవ అన్న చందంగా, ఇక్కడ చదివిన విద్యార్థులు దేశదేశాంతరాలలో ఉన్నతోన్నత పదవులాక్రమించి ఆ సంస్థల కీర్తి పతాకాలను రెపరెపలాడిస్తున్నారు. ప్రసిద్ధి చెందిన పూర్వ విద్యార్థుల జాబితా ఇక్కడ ఉటంకించడం సాధ్యపడదు. ఎందుకంటే వారి సంఖ్య లెక్కకు మిక్కిలి. అయినా కొందరిని మననం చేసుకుందాం. రెండు సార్లు M.L.A. గా చీరాల నియోజకవర్గంలో 2 సార్లు విజయం సాధించిన డా॥ సజ్జా చంద్రమౌళి గారు, ప్రఖ్యాత ఆంగ్లవ్యాకరణ రచయిత Dr. N.D.V. ప్రసాద్ రావు గారు, విశ్వవిఖ్యాత కార్డియోథొరాసిక్ సర్జన్ డా॥ సజ్జా లోకేశ్వరరావు గారు, ప్రసిద్ధి చెందిన న్యూరో సర్జన్ డా॥ బట్ట సుబ్రహ్మణ్యం గారు, టెక్ మహేంద్ర CEO శ్రీ A.S. మూర్తి గారు, అనేక కెమికల్ లిమిటెడ్ కంపెనీలలో ఉన్నత పదవులు నిర్వహించిన శ్రీ పింజల మల్లికార్జున రావు గారు, మహారాష్ట్ర అంబేద్కర్ టెక్నలాజికల్ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ ఆచార్య పింజల వీర విజయ బాబు గారు, ప్రపంచ పర్యావరణ శాస్త్రవేత్త జనాబ్ షేక్ ఖాదర్ సాహెబ్ గారు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెటరన్ అథ్లెటిక్స్ లో బంగారు, వెండి పతకాలు సాధించిన శ్రీ ముద్దన రాజేంద్రప్రసాద్ గారు, రంజీ క్రికెట్ ప్లేయర్ శ్రీ ముద్దన శరత్ బాబు గారు, అనేక విజయాలు సాధించిన జాతీయ బాల్ బాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీ ముప్పన బాబూరావు గారు, వెటరన్ టెన్నిస్ లో జాతీయ స్థాయిలో విజయాలు సాధించిన లెఫ్టినెంట్ కల్నల్ శ్రీ బండ్ల అంకయ్య గారు, NDRF లో సీనియర్ కమాండెంట్ గా పని చేస్తున్న శ్రీ ఊటుకూరి ప్రసన్నకుమార్ గారు, అనేక నంది అవార్డులు సాధించిన పౌరాణిక నాటక కళాకారులు శ్రీ నరాలశెట్టి రవి కుమార్ గారు, హరిశ్చంద్ర పాత్రధారి D.V. సుబ్బారావు గారు, యక్షగాన సుధానిధి పేరిశెట్ల వెంకట సుబ్రహ్మణ్యం గారు, అంతర్జాతీయ జియాలజిస్టు ఊటుకూరి సత్యనారాయణ గారు (ఆస్ట్రేలియా), సినీ ఆర్టిస్ట్ అజయ్ ఘోష్ గారు, ట్యాగ్ లైన్ కింగ్ ఆలపాటిగారు, డెకథ్ లాన్ అధ్లెటిక్స్ లో యూనివర్శిటీ రికార్డులు నెలకొల్పిన A. శ్రీనివాసరావు గారు, B.Com పబ్లిక్ పరీక్షలలో యూనివర్సిటీ లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించిన మేడూరి అపర్ణ, ఢిల్లీ NCC పెరేడ్ లో పాల్గొని బహుమతులు సాధించి ఊటుకూరి సీతారామయ్య, యర్రవరపు ఆంజనేయులు, పవన్ కళ్యాణ్ గార్లు, లలిత కళారాధకులు లొల్లా శ్రీరామ మూర్తి గారు, బట్ట గిరిజామనోహర్ లాంటి జిల్లా జడ్జిలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ దేవన భాస్కరరావుగారు ఇలా ఎందరో మరెందరో ఆ అందరిలో కొందరిని మాత్రమే ఇక్కడ ఉదహరిస్తున్నాం.

**ఉచిత మధ్యాహ్న భోజన హాస్టల్ :**

గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్ఠి గారు 1933లో "గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్ఠి ఉచిత మధ్యాహ్న భోజన హాస్టల్"ను స్థాపించారు. బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో చదువుకునే పొరుగూరు విద్యార్థులకు మధ్యాహ్నం పూట ఈ హాస్టల్‌లో ఉచిత భోజనం లభిస్తుంది. షడ్రసోపేతమైన మధ్యాహ్న భోజనాన్ని పొరుగూరు విద్యార్థులకు నేటికీ అందిస్తూనే ఉన్నారు. బాపయ్య గారి సంస్థలలో చదువుకునే విద్యార్థులకు ఈ హాస్టల్ దోహదకారియై వారి విద్యాభివృద్ధికి ఎంతో సహకరిస్తుంది. ఇక్కడ మంచి భోజనంతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ లభిస్తుంది. ప్రస్తుతం ఈ హాస్టల్‌ను రాధాకృష్ణయ్యగారి కుమారులు మరియు పూర్వ విద్యార్థి Rtn. గొల్లపూడి సీతారాం గారు వీరి ధర్మపత్ని శ్రీమతి ఇందిర గారు సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడుతున్నారు.

**సారస్వతనికేతనం గ్రంథాలయం :**

రాష్ట్రంలో పేరెన్నికగన్న గొప్ప గ్రంథాలయం సారస్వత నికేతన గ్రంథాలయం. దీనిని 1918లో ఊటుకూరి సుబ్బరాయ శ్రేష్ఠిగారు స్థాపించారు. వేల సంఖ్యలో వివిధ విషయాలకు సంబంధించిన ఆంధ్ర, ఆంగ్ల, సంస్కృత, హిందీ గ్రంథాలు బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు జ్ఞాన ప్రసాదం అందిస్తున్నాయి.

**హైస్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలో వసతి సౌకర్యాలు :**

పై మూడు సంస్థలలో విద్యాబోధనకు విశాలమైన తరగతి గదులతో కూడిన పక్కా భవనాలు, సువిశాల క్రీడా మైదానాలు, అత్యాధునిక సాంకేతిక పరికరాలతో కూడిన ప్రయోగ శాలలు, గ్రంథాలయాలు, NCC మరియు ఉత్తమ విద్యాబోధన కోసం అర్హత గల అధ్యాపకులు ఈ విద్యాసంస్థల ప్రత్యేకతలు. ఈ సంస్థలన్నిటికి దాదాపు 20 ఎకరాల స్థలం యాజమాన్యం సమకూర్చడం జరిగింది. జూనియర్ కళాశాలలో "నాగవీడు మహల్" ప్రత్యేక ఆకర్షణ, అదేవిధంగా డిగ్రీ కళాశాలలో UGC వారి నిధులలో సుందరమైన భవనాలు నిర్మించబడ్డాయి.

**సంస్థల అభివృద్ధికి అవరోధాలు :**

హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఈ మూడు సంస్థలు కూడా ప్రభుత్వ గ్రాంటుతో నడిచే ఎయిడెడ్ విద్యాసంస్థలు. నిర్వహణ బాధ్యత యాజమాన్యం భరించినా, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి జీతాలు ప్రభుత్వం భరించేది. ఇప్పుడా పరిస్థితులు లేవు. గత 12 సంవత్సరాల నుంచి ప్రభుత్వం రిటైర్ అయిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది స్థానంలో కొత్త వారిని నియమించే విధానానికి 'బ్యాన్' పెట్టింది. ఫలితంగా కొత్తగా నియమించుకునే వారికి సంబంధించిన జీతాలు యాజమాన్యమే భరించవలసి వస్తుంది. ఇది యాజమాన్యానికి పెను భారమనే చెప్పవచ్చును.

దీనికితోడు గోరుచుట్టుపై రోకటిపోటులా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల ప్రభావం ఈ సంస్థలపై పడింది. ఈ సమస్యలన్నింటిని అధిగమిస్తూ, పూర్వవిద్యార్థులు మరియు జాతీయ అంతర్జాతీయ ఫౌండేషన్స్ సహకారంతో యాజమాన్యం సంస్థల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుంది. ఆర్థిక ఇబ్బందులు మాత్రం తప్పడంలేదు.

**సంస్థల అభివృద్ధికి నూతన ఆవిష్కరణలు :**

విద్యార్థులలో 'నాణ్యమైన విద్య' (quality education) పెంపొందించడానికి యాజమాన్యం జాతీయ అంతర్జాతీయ ఫౌండేషన్స్‌తో (foundations) సంప్రదింపులు జరిపి వారి సహాయ సహకారాలు అర్థించడం జరిగింది. వీరిలో ముఖ్యంగా ప్రెసిడెంట్ శ్రీ బండ్ల అంకయ్య (లెఫ్టినెంట్ కల్నల్) గారు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ కోడూరి ఏకాంబరేశ్వర బాబు గారు, సెక్రటరీ & కరెస్పాండెంట్ శ్రీ బండ్ల శరత్ బాబు గారు, సహాయ కార్యదర్శి కుమారి కొసనం నాగమాంబ గారు ఉన్నారు.

వీరి అభ్యర్థన మేరకు నాణ్యమైన విద్యను అందించడానికి తగిన వసతులు కల్పించడానికి Pratham Foundation, Agastya International Foundation, Vandemataram Foundation, Give India Foundation, Give Foundation USA, Give Foundation UK మొదలైనవి ముందుకు వచ్చాయి. సహాకారాన్ని అందిస్తున్నాయి. Give India Foundation మన బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటీని నాన్ ప్రాఫిట్ NGO గా గుర్తించి, మనతో కలిసి నిధులు సేకరించడానికి అంగీకరించింది. విదేశీ విరాళాల కోసం FCRA అక్కౌంట్ కూడా జూన్ 2021న ప్రారంభించడం జరిగింది.

### అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో - నాణ్యమైన విద్య :

కార్పొరేట్ విద్యా సంస్థల పోటీని తట్టుకొని మన సంస్థలను అభివృద్ధి పథంలో నడిపించడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించడానికి, నూతన సాంకేతిక పరికరాలను సమకూర్చడానికి ప్రెసిడెంట్, శ్రీ బండ్ల అంకయ్య గారి నాయకత్వంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీ కోడూరి ఏకాంబరేశ్వర బాబు గారు, సెక్రెటరీ & కరెస్పాండెంట్ శ్రీ బండ్ల శరత్‌బాబు గారు, జాయింట్ సెక్రెటరీ కుమారి కొసనం నాగమాంబ గారు తీవ్రమైన కృషి చేస్తున్నారు. అనేక ఫౌండేషన్ లతో సంప్రదింపులు జరిపి, వారి సహాయ సహకారాలను తీసుకొంటున్నారు. ఉదాహరణకు కొన్నింటిని ఈ క్రింద వివరించడం జరిగింది.

### హైస్కూల్‌లో కంప్యూటర్ విద్య :

ప్రథమ ఫౌండేషన్ వారు కంప్యూటర్ ల్యాబ్ కొరకు కంప్యూటర్స్‌ను ఉచితంగా అందించడమేగాకుండా, క్వాలిఫైడ్ టెక్నీషియన్ కూడా వారు ఫౌండేషన్ నుండి జీతం ఇస్తూ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు కంప్యూటర్ విద్య బోధించడం జరుగుతుంది. ఈ ల్యాబ్‌కు మన పూర్వ విద్యార్థి శ్రీ గాత్రం బాల సుబ్రహ్మణ్యం గారు కూడా కొన్ని కంప్యూటర్స్ దానం చేశారు.

### జూనియర్ కళాశాలలో కంప్యూటర్ విద్య :

M/S NetCracker Technology Solutions Pvt. Ltd. వారు CSR యాక్టివిటీ క్రింద 2020–21 లో ఇంటర్ మీడియట్ విద్యార్థులకు 24 కంప్యూటర్స్ బహూకరించారు. దీనికోసం ఒక ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సంస్థ వారే రెండు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు కూడా ఆర్థిక సహాయం అందించారు.

### డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ :

డిగ్రీ కళాశాలలో B.Sc. కోర్సు ఉన్నందున రెండు పెద్ద ల్యాబ్ లను యాజమాన్యంవారే 1999 నుండే ఏర్పాటు చేశారు.

### STEM - సైన్స్, టెక్నాలజి, ఇంజనీరింగ్ మరియు మ్యాథ్ మాటిక్స్ ఎడ్యుకేషన్ :

పూర్వవిద్యార్థుల సహకారంతో ఫిబ్రవరి 2020లో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు అగస్త్య సైన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. మన యాజమాన్యం వారు STEM ఎడ్యుకేషన్ కొరకు "ల్యాబ్ ఆన్ బైక్" ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బైక్ ల్యాబ్ ద్వారా వేటపాలెం పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు వారి వద్దకు వెళ్ళి STEM విద్య నందించెదరు. 2022లో మ్యాథ్‌మాటిక్స్ ల్యాబ్ ను కూడా ఏర్పాటు చేయడమైనది. వీటి కొరకు పూర్వ విద్యార్థులు అందించిన ఆర్థిక హార్దిక సహకారం మరువలేనిది.

M/S Butterfly fields వారు ఒక STEM సెంటర్‌ను మన పాఠశాలకు అందించారు. దీని ద్వారా కఠినతరంగా ఉన్న పాఠ్యాంశాలను సులభమైన రీతిలో ఆధునిక బోధన పద్ధతులను, బోధనా సామగ్రిని ఉపయోగించి బోధించడం. ఈ ప్రాజెక్ట్‌కు "ఆషా ఫౌండేషన్" న్యూజెర్సీ, USA వారు ఆర్థిక సహాయం అందించారు.

## డిజిటల్ క్లాస్ రూమ్స్ :

పూర్తి డిజిటల్ సామగ్రితో 2018లో 5 డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. డిజిటల్ క్లాసులు నిర్వహించుటకు ఉపాధ్యాయులకు అనుభవజ్ఞుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరిగింది. విద్యార్థుల అవగాహనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ డిజిటల్ క్లాస్‌లు బాగా ఉపయోగపడుతున్నాయి.

2022 ఆగష్టులో జాగాబత్తుని వేంకటేశ్వరరావు గారి ఆర్థిక సహకారంతో 3 Dimensional Digital Board ద్వారా latest technology తో విద్యాబోధన జరుగుతుంది.

## మ్యాథ్‌మేటిక్స్‌లో ప్రత్యేక శిక్షణ :

తెలంగాణాలో కల్వకుర్తిలో ఉన్న వందేమాతరం ఫౌండేషన్ వారి సహకారంతో 2018లో మ్యాథ్‌మేటిక్స్ కి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఒక నూతన పద్ధతిలో ఈ శిక్షణ రూపొందించబడింది. దీనివల్ల విద్యార్థులు మ్యాథ్‌మేటిక్స్‌లో తమ నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి అవకాశం లభిస్తుంది.

రెమిడియల్ తరగతులు (Special coaching for Weak Students) :

సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి కొరకు ప్రత్యేక తరగతులను నిర్వహించబడుచున్నవి. దీని కొరకు special work books, special work sheets ఏర్పాటు చేయడం జరిగింది.

## ఆంగ్ల భాషపై దృష్టి :

"Focus on English" అనే కార్యక్రమం చేపట్టబడింది. విద్యార్థులకు ఆంగ్లభాషా సామర్థ్యాన్ని పెంపొందించడానికి LSRW నైపుణ్యాలు అంటే ఆంగ్లభాషను వినడం (Listening), మాట్లాడడం (Speaking), చదవడం (Reading) మరియు వ్రాయడం (Writing) లో సాధన చేయించడం. దీనికోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అనుభవజ్ఞుల ద్వారా ఇప్పించడం జరిగింది. అలాగే ఆంగ్లంలో కథల పుస్తకాలను కూడా అందించడం జరిగింది.

## "గ్రంథనేస్తం - మినీ గ్రంథాలయం :

విద్యార్థులలో గ్రంథాలయానికి వెళ్ళి పుస్తకాలతో స్నేహించి, అధ్యయనం చేసే అలవాటును పెంపొందించడానికి ఒక మినీ గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగింది. దినపత్రికలు కూడా ఏర్పాటు చేసి అధ్యయనం మీద ఆసక్తిని విద్యార్థులలో పెంపొందించడం జరుగుతుంది. LSRW నైపుణ్యాలు పెంపొందించడానికి 500 స్టోరీ కార్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

## ప్రోజెక్టర్, ఇంటర్‌నెట్ వసతులతో సమావేశ మందిరం :

500 మంది విద్యార్థులు కూర్చోవడానికి అనుకూలంగా ఈ హాలు నిర్మించడం జరిగింది. ఆయా సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన ఇతర ప్రాంత అధ్యాపకులను ఆహ్వానించి, విద్యార్థులకు ఉపన్యాసాలిప్పించడానికి ఈ హాలు చాలా అనుకూలంగా ఉంటుంది. అలాగే ఈ హాలులో సెమినార్లు నిర్వహించడానికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ హాలును అన్ని హంగులతో తీర్చిదిద్దడానికి సహకరించిన దేశవిదేశాలలోని పూర్వ విద్యార్థులకు, దాతలకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు సమర్పించాలి. అదేవిధంగా డిజిటల్ క్లాస్ రూమ్స్, సెమినార్ హాల్, STEM సెంటర్, మినీ రోబోటిక్ సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ఉదార హృదయులందరికి ధన్యవాదములు.

**వర్చువల్ (Virtual) క్లాస్ రూమ్స్ :**

హైస్కూల్, జూనియర్, డిగ్రీ చదివే విద్యార్థులకు "Virtual Class Rooms" ఏర్పాటు చేయడం జరిగింది. ప్రపంచం నలుమూలల ఉన్న సబ్జెక్టు నిష్ణాతులతో 'ఆన్‌లైన్' క్లాస్‌లను విద్యార్థులకు సబ్జెక్టు బోధించడానికి ఈ క్లాసురూములు మిక్కిలి ఉపయోగకరంగా ఉన్నాయి. అంతే కాకుండా అనుభవజ్ఞుల ద్వారా career guidance, moral and motivational మొదలైన వాటిపై ఉపన్యాసాలిప్పించడానికి ఈ క్లాస్ రూమ్స్ బాగా ఉపయోగపడుతున్నాయి. అలాగే సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులకు Remedial classes (ప్రత్యేక తరగతులు) నిర్వహించబడుతున్నాయి.

**కోర్సు వివరాలు :**

డిగ్రీ కళాశాలలో, B.Sc. కంప్యూటర్ (EM), B.Com. కంప్యూటర్ (EM), B.Sc. MPC (EM), B.Sc. MPC (TM), B.A. (TM), B.Com. (TM), ప్రస్తుతము నిర్వహించబడుతున్నాయి.

జూనియర్ కళాశాలలో : MPC (EM) & (TM), Bi.P.C. (TM), C.E.C. (TM), H.E.C. (TM), గ్రూపులు నడుస్తున్నాయి.

**భవిష్యత్ ప్రణాళికలు :**

1. విద్యార్థులకు quality education అందించడానికి అనుభవజ్ఞులైన పూర్వవిద్యార్థులతో మరియు subject experts తో వినూత్న ప్రణాళికలను రూపొందించుట.
2. ఎయిడెడ్ ఉపాధ్యాయులు రిటైర్ అయిన తరువాత ప్రభుత్వం వారి స్థానంలో కొత్త ఉపాధ్యాయులను నియమించడాన్ని నిషేధించినందువల్ల, నిధులను సమకూర్చుకొని మంచి జీతములతో మంచి ఉపాధ్యాయులను నియమించి కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా సంస్థలను అభివృద్ధి చేయుట.
3. దూరప్రాంతముల నుండి వచ్చు విద్యార్థులకు బస్సు సౌకర్యము కల్పించుటకు ఒక బస్సును స్వంతముగా ఏర్పాటు చేసుకొనుట.
4. పూర్వ విద్యార్థుల కొరకు ఒక 'ALUMNI CENTENARY BHAVAN' నిర్మాణము చేసికొనుట.
5. ప్రసిద్ధి చెందిన ఇతర విద్యాసంస్థలకు వెళ్ళి, వారు అనుసరిస్తున్న విధానాలను (ఉదా: Teaching Learning పద్ధతులు, కళాశాల నిర్వహణా పద్ధతులను) అధ్యయనం చేసి SWAT ఎనాలసిస్ తో మన సంస్థలను బలోపేతం చేసుకొనుట.

**బండ్ల బాపయ్య విద్యా సంస్థల ప్రస్తుత కమిటీ :**

Lt. Col. **బండ్ల అంకయ్య**, ప్రెసిడెంట్

**శ్రీ కోడూరి ఏకాంబరేశ్వర బాబు**, వైస్ ప్రెసిడెంట్

**శ్రీ బండ్ల శరత్‌బాబు**, సెక్రెటరీ & కరెస్పాండెంట్

Kum. **కొసనం. నాగమాంబ**, జాయింట్ సెక్రెటరీ

**శతాబ్ది ఉత్సవాల కమిటీ :**

Rtn. **గొల్లపూడి సీతారాం**, చైర్మన్

**ప్రత్తి వెంకట సుబ్బారావు**, సెక్రెటరీ

Dr. **సత్రం మల్లేశ్వరరావు**, కో-చైర్మన్

**సజ్జా గురుమూర్తి**, కోశాధికారి

# TEACHING & NON TEACHING STAFF (OLD IS GOLD)


కీ॥శే॥ చల్లా పున్నయ్య


కీ॥శే॥బులుసు ఉమామహేశ్వరరావు


కీ॥శే॥ గంజాం సత్యనారాయణ


కీ॥శే॥ జగర్లపూడి వెంకటసుబ్బయ్య


కీ॥శే॥ పేరాల రామమూర్తి


కీ॥శే॥ వంగవోలు ఆదిశేషయ్య


కీ॥శే॥ వేమూరి సుబ్బారావు


కీ॥శే॥ దర్భా లక్ష్మీనారాయణ


కీ॥శే॥ బందా వీరయ్య


కీ॥శే॥ అచ్యుతుని శేషగిరిరావు


కీ॥శే॥ లేళ్ళ సాంబశివరావు


కీ॥శే॥ పింజల సోమశేఖరరావు


కీ॥శే॥ నాసిక సుబ్రహ్మణ్యం


కీ॥శే॥ అబ్బరాజు పూర్ణచంద్రరావు


కీ॥శే॥ బండ్ల సుబ్రహ్మణ్యం


కీ॥శే॥ నందుల శేషగిరిశర్మ

# TEACHING & NON TEACHING STAFF (OLD IS GOLD)



కీ॥శే॥ అచ్యుతుని వెంకటరావు



కీ॥శే॥ పరమాత్ముని వెంకట నరసింహారావు



కీ॥శే॥ కె.వి.జి. కృష్ణమాచార్యులు



కీ॥శే॥ బండారు వెంకట సుబ్బారావు



కీ॥శే॥ కె. సంపత్‌కుమారాచార్యులు



కీ॥శే॥ తోట హనుమంతరావు



కీ॥శే॥ బొజ్జా వెంకట సుబ్బయ్య



కీ॥శే॥ గుత్తి సుబ్బారావు



కీ॥శే॥ జడ్.వి. సుబ్బారావు



కీ॥శే॥ పింజల దక్షిణామూర్తి



కీ॥శే॥ బండ్ల వేణుగోపాల్



కీ॥శే॥ పింజల నాగేశ్వరరావు



కీ॥శే॥ బద్రిరాజు వెంకటరామయ్య



కీ॥శే॥ వల్లూరి గోపాలకృష్ణమూర్తి



కీ॥శే॥ బండ్ల అనీల్‌కుమార్



కీ॥శే॥ వి. శంకర్‌రెడ్డి

# TEACHING & NON TEACHING STAFF (OLD IS GOLD)


కీ॥శే॥ కొమ్మిరెడ్డిసూర్యనారాయణమూర్తి


కీ॥శే॥ చిన్ని శంకరయ్య


కీ॥శే॥ బొడ్డు నాగానందం


కీ॥శే॥ పలగాని వెంకటేశ్వర్లు


కీ॥శే॥ ఎ.వి.యల్. నరసింహారావు


కీ॥శే॥ ఆర్, రాధాకృష్ణమూర్తి


కీ॥శే॥ ఊటుకూరి సూర్యకుమారి


కీ॥శే॥ రావూరి దుర్గాప్రసాద్ శర్మ


కీ॥శే॥ ఆర్.వి. శేషగిరిరావు


కీ॥శే॥ పూసపాటి శివబ్రహ్మానందం


కీ॥శే॥ బుద్ధి శరభ ప్రసాదరావు


కీ॥శే॥ యర్రవరపు సుబ్బారావు


కీ॥శే॥ భీమవరపు బసవయ్య


కీ॥శే॥ మట్టిగుంట ప్రసన్నాంజనేయులు


కీ॥శే॥ జి.ఆర్.వి. ప్రసాదరావు


కీ॥శే॥ చుండూరి గురుమూర్తి

# TEACHING & NON TEACHING STAFF (OLD IS GOLD)


కీ॥శే॥ వేటపాలెం కోటేశ్వరరావు


కీ॥శే॥ వేటపాలెం వెంకటసుబ్బారావు


కీ॥శే॥ మాగులూరి రామకోటేశ్వరరావు


కీ॥శే॥ వి. వెంకటరత్నం


కీ॥శే॥ రేపూరి దేవ జయపాల్


కీ॥శే॥ బండారు పరమేశ్వరరావు


కీ॥శే॥ అమృతలూరి రత్నం


కీ॥శే॥ సానం జానకిరామయ్య


కీ॥శే॥ సి.హెచ్. కేశవరావు


కీ॥శే॥ పాగడదండ భాస్కరరావు


కీ॥శే॥ ఊట్ల వెంకటసుబ్బారావు


కీ॥శే॥ దండా రామిరెడ్డి


కీ॥శే॥ బావిరెడ్డి వెంకటరామారావు


కీ॥శే॥ అంజయ్యనాయుడు


కీ॥శే॥ కర్న వీరనాగేశ్వరరావు


కీ॥శే॥ వూటుకూరి వెంకటేశ్వర్లు

# TEACHING & NON TEACHING STAFF (OLD IS GOLD)


కీ॥శే॥ గుంటూరు వెంకటేశ్వర్లు


శ్రీ కడెం వెంకటసుబ్బారావు


కుమారి కొసనం నాగమాంబ


శ్రీ మేకల బాలసుబ్రహ్మణ్యం


శ్రీ కోడూరి రంగనాయకులు


శ్రీ కరణం వెంకటసుబ్బారావు


శ్రీమతి కరణం ప్రమీలాదేవి


శ్రీ కె.సి. భుజంగరావు


శ్రీ చిట్లా కోటేశ్వరరావు


శ్రీ జాగాబత్తుని వెంకటేశ్వరరావు


శ్రీ దోగుపర్తి బాలచంద్రమౌళి


శ్రీ దగ్గుబాటి బాలకృష్ణమూర్తి


శ్రీ చల్లా వాసుదేవరావు


శ్రీ సజ్జా గురుమూర్తి


శ్రీ నూతక్కి యేసుదాసు


శ్రీ గుత్తి శివకుమార్

# TEACHING & NON TEACHING STAFF (OLD IS GOLD)


డా॥ సత్రం మల్లేశ్వరరావు


శ్రీ ఎ.ఎన్.వి. భద్రాచారి


శ్రీ కట్టా శేఖర్‌బాబు


శ్రీ లేళ్ళ వీరబ్రహ్మం


శ్రీ నీలకంఠం వెంకటేశ్వర్లు


శ్రీ దేవినేని నాగమణి


శ్రీ ఆసాది రామకృష్ణారెడ్డి


శ్రీ లేళ్ళ బసవేశ్వరరావు


డా॥ పుప్పాల చిట్టిశాయిబాబు


శ్రీ జడ్.వి. నిరంజన్


శ్రీ బూసం షణ్ముఖేశ్వరరావు


శ్రీ బక్కా అక్కిరెడ్డి


శ్రీ చలిచం వెంకట సుబ్బయ్య


శ్రీ రావూరి స్వాములు


శ్రీ వాయల పోతయ్య


శ్రీ మార్పు దేవసహాయం

# TEACHING & NON TEACHING STAFF (OLD IS GOLD)


శ్రీ బట్ట మోహనరావు


శ్రీ పింజల ప్రసాద్


శ్రీ పింజల సాంబశివరావు


శ్రీ దేవన పూర్ణచంద్రరావు


శ్రీ ఎన్. రామస్వామిచౌదరి


శ్రీ సజ్జా బాలకృష్ణమూర్తి


శ్రీ పి. రామలింగేశ్వరరావు


శ్రీ రావూరి పిచ్చయ్య


శ్రీ భీమవరపు పిచ్చయ్య


శ్రీ బి. లక్కరాజు


శ్రీ జె.యల్.ఎన్. శాస్త్రి


శ్రీ ఇ. వెంకటేశ్వర్లు


శ్రీ బీరక సుబ్రహ్మణ్యం


శ్రీ పి. శివప్రసాద్


శ్రీ ఎన్. సుబ్బారావు


శ్రీ చంద్ర నాగేశ్వరి

# TEACHING & NON TEACHING STAFF (OLD IS GOLD)


శ్రీ బాలాబత్తుని వీరభద్రయ్య


శ్రీ ఎ. అనంతరెడ్డి


శ్రీ నార్ని శివరామ్ ప్రసాద్


శ్రీ పి. లక్ష్మీనారాయణ

## జూనియర్ కాలేజీ ఆవరణలో కొలువైన శ్రీ సరస్వతీదేవి



శ్లో॥ సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా ॥



# సుకృత విశేషం – ఈ శతాబ్ది ఉత్సవం

**శ్రీ.శ్రీ.శ్రీ విశ్వంభరానందగిరి స్వామి,**
శ్రీ వశిష్ఠ ఆశ్రమ ఉత్తర పీఠాధిపతులు, కారంచేడు.
శ్రీచక్రాలయ సర్వాధికార ప్రతినిధి, గుంటూరు.
ఇంటర్నేషనల్ శారదాపీఠం వ్యవస్థాపకులు, అధిపతి

వేటపాలెం శ్రీ బండ్ల బాపయ్య విద్యా సంస్థలు స్థాపించి నూరు వసంతాలు పూర్తయిన సందర్భంగా జరుగుచున్న ఈ గొప్ప పండుగ మహా సుకృత విశేషమని నా భావన.

సుకృతం అంటే చక్కగా చేయబడిన మహా సత్క్రతువని తాత్పర్యార్థం. సంక్షిప్తంగా "పుణ్యం" అని. ఆ పుణ్యం – ఆ సత్క్రతువు ఎవరికి చెందుతుంది. అప్పటి 1921వ సంవత్సరంలో ఈ సంస్థను శంఖుస్థాపన పూజలో పాల్గొన్న అందరికీ చెందుతుంది. అందులో విశేషంగా చుక్కల్లో చందమామ లాగా ఆనాటి క్రతువుకు సూత్రధారులు, పాత్రధారులు, అంతటా అన్నింటా తమ ప్రతిభా పాటవాలు మరియు విశేషంగా దైవభక్తి కలిగిన పుణ్యదంపతులు రావుసాహెబ్ శ్రీ బండ్ల బాపయ్య శారదాంబలకు ఆ గౌరవం పరిపూర్ణంగా లభిస్తుంది.

శ్రీమాన్ బండ్ల బాపయ్యశెట్టి గారంటే ఆనాడు వంద సంవత్సరాల క్రితం ఎంతటి మహోన్నత వ్యక్తియో, అతని శక్తి యెంతటిదో ఈనాటి యువతరం ఊహలకు అందని విషయం. పరిశోధనగా లోతైన అధ్యయనం చేసిన యువలోకం మాత్రమే వారిని గురించి కొంతగా తెలుసుకోగలదు.

చూసినవారు (అప్పటివారు) శ్రీ బాపయ్య గారిని గురించి తెలిసినవారిలో ఏ కొందరో ఇప్పటికి బ్రతికి ఉన్నారు. వారు ఆ పుణ్యాత్ముని చూసిన అదృష్ఠవంతులమని మురిసి పోతుంటారు. వారు నిజంగా కనపడని భగవంతుని ప్రత్యక్షంగా చూసిన వారే అని గట్టిగా చెప్పాలి.

**బాపయ్యగారి సుకృతం :**

బాపయ్యగారి గొప్పతనాన్ని వర్ణించాలంటే మహా మహా కవులే సతమతమవుతారు. పూర్వం ఒకానొక కాలంలో మైలమ భీముడని ఒక మహారాజు వున్నాడు. అతను సాక్షాత్ శ్రీమహా విష్ణువుగా కవులచేత వర్ణింపబడినాడు. అలాగే శ్రీ బాపయ్య గారు కూడా విశిష్టమయిన వారు.

1) బ్రహ్మదేవునిలో ఎంత సృష్టి నైపుణ్యమున్నదో వారు చేసిన చేనేత విదేశీ వస్త్ర వ్యాపార రంగంలో కూడా అంతటి సృజనా నైపుణ్యం వుంది.
2) తన నిర్మల తేజస్సు చేత ఇలకు దిగి వచ్చిన సూర్య భగవానుడే అయ్యాడు బాపయ్య గారు.
3) ఆకార సౌందర్యాదుల చేత అందరికీ కనబడే నవమన్మథుడయ్యాడు.
4) మహా ధనరాశులు, అసాధారణ సంపదల సృష్టి చేత వైకుంతము నుండి భూమికి దిగివచ్చిన బాపయ్య క్షీరోదక కన్య అయిన శ్రీ మహాలక్ష్మీపతి అయ్యాడు.
5) గంభీరతా గుణంలో సముద్రాన్ని తలపించాడు బాపయ్య.
6) సద్గుణముల పెంపుతో కుల పర్వతాల ఔన్నత్యాన్ని వారు ప్రదర్శించారు.
7) ఒక వారి సత్కీర్తి విశ్రాంతి అనేది కాక ఇప్పటికీ లోకాలోకాలన్నింటా పర్యటిస్తూనే వుంది.

పెద్దల మాటలు కొన్ని వున్నవి.

"ధీరోదార గుణంబులు కారణ జన్మునకు వేఱె గఱపగ వలెనా, ధారుణిలో టెంకాయకు నీళ్ళెవరు పోసిరయ్యా నిష్ఫల హరియా" అని చాటు పద్యం. టెంకాయలో నీళ్ళు పోసిందెవరు, అలాగే పుట్టుకతోనే ధీరగుణం, ఉదార గుణం గల ధీరోదాత్త నాయకుని జననం ఎవరి వలన సంభవం? అని ఆలోచనా పరంపరలలో నిగ్గుతేలే అంశం ఏమంటే దైవ బలం అని, దైవానుగ్ర విశేషం చేతనే ఇటువంటి కారణ జన్ములు పుడతారని ఆర్యుల వచనం.

శ్రీమాన్ బాపయ్య గారు కూడా కారణజన్ములు, దైవశక్తి, దైవభక్తి ఎంత గొప్పదో తెలియజెప్పిన మహామహుడు. వీరి జీవిత చరిత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేయగలిగినవారు పై మాటను తప్పక ఒప్పుకుంటారు.

**ఒక సత్క్రతువది చాలు :**

ఒక సామాన్య నిరుపేద చేనేత కార్మికుని బిడ్డడు భారతదేశం గర్వించతగిన మహోన్నత వ్యక్తిత్వంతో, ఊహాతీత సంపదతో శోభిల్లి, ఆనాడు బ్రిటీషు పాలకుల చేత మహాపురుషుడుగా, పుణ్యపురుషుడుగా, పరిపూర్ణ పురుషోత్తముడుగా పేరు పొందడం దైవానుగ్రహం. సంపూర్ణంగా కల మహా అదృష్టం చేతనే సాధ్యం. బాపయ్యగారు "పుణ్య పురుషుడుగా" ప్రఖ్యాతిని పొంది ఆనాడు ధర్మపత్ని శారదతో కలసి చేసిన శంఖుస్థాపన సత్క్రతువే ఈనాడు ఈ విద్యాసంస్థకు నూరు వసంతాల పండుగ చేసుకొనే భాగ్యాన్ని కల్గించిందని నా భావన.

**ఆనాట శంఖుస్థాపన సత్క్రతువు ఎలా జరిగిందో పరిశీలిస్తే – జాగూరుకతతో అధ్యయనం చేస్తే విజ్ఞులకు బోధపడే అంశాలు :**

1) మన భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు పెద్దపీట వేసి సిద్ధాంతులచే సుముహూర్త నిర్ణయం–శుభలగ్నం.

2) అపార ధనరాసులు చేతినిండా వుండి శంఖుస్థాపన క్రతువు నిర్వహించడం, మిడిల్ స్కూల్ భవనానికి ఆనాడు 5 1/2 ఎకరాలను దానం చేయడం.

3) బ్రిటీషు ప్రభుత్వం వారిచే నియమించబడిన ఆనాటి మద్రాసు గవర్నరు, ప్రథమ అధికారి 'లార్డ్ వెల్లింగ్‌టన్' అనే మహావ్యక్తిని సతీసమేతంగా ప్రత్యేక రైలులో మదరాసు నుండి వేటపాలెం గ్రామానికి తెప్పించగల్గడం, వారి చేత కూడా క్రతువు చేయించడం.

4) జిల్లాలోని ప్రముఖులందరితో పాటు ఆనాటి మదరాసు మహానగర ప్రథమ మేయర్ మహామానసీయ ధీరోదాత్త ప్రజానాయకుడు "సర్ పిట్టి త్యాగరాయశెట్టి" గారిని ఈ మహాక్రతువులో ప్రత్యేకంగా గౌరవించడం.

5) ఆనాడు 18 పేటల నుండి తరలివచ్చిన మహాప్రజకు కుల, మత, వర్గ, జాతి భేదం లేకుండా అందరికీ విందు భోజనం – అన్న సంతర్పణ చేయడం.

6) విశేషంగా విదేశీయులైన ఆంగ్ల ప్రభువులు ఈ మహా క్రతువును జూచి భారతీయులు ఎంత గొప్పవారు – బాపయ్యగారు ఎంతో శ్రద్ధగా మిడిల్ స్కూల్ భవన శంఖుస్థాపన క్రతువు చేసినారు. అని ప్రశంసలతో బాపయ్య దంపతులను సత్కరించడం.

ఇంకా ఎన్నో విశేషాలున్నాయి. కాని యిప్పటి వారికి చదివే తీరికా, ఓర్పు రెండూ తక్కువయ్యాయి. లుక్స్ తప్ప బుక్స్ చదవడం మానివేస్తున్నారు. అందుకే ఇంకా వ్రాయాలని వున్నా ఇంతటితో విరమిస్తున్నాను.

శతాబ్ది ఉత్సవాలు అనే ఒక్క సత్క్రతువది చాలు ఈ సంస్థకు మరొక వంద సంవత్సరాలు **"జీవేన శరదశ్శతం"** అంటూ వేదాశీస్సు అందిస్తున్నాను.

# శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు



కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు (దొర) గారు



Bandla Ankaiah, M. Siddharth, M. Shraavya, Bandla Indira (Wife), M. Naga Syamala (Daughter)



M. Sai Mahesh (Son-in-law), M. Siddharth (Grand Son), M. Shraavya (Grand Daughter), M. Naga Syamala (Daughter)



M. Siddharth, Bandla Ankaiah, Bandla Indira, M. Naga Syamala, Bandla Lakshmi Preethi (Daughter-in-law), Bandla Venkata Vishnu Bhanu Prakash (Son)

# అన్నదానం – మహాదానం

## గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్టి గారి ఉచిత మధ్యాహ్న భోజన హాస్టల్





అన్నోదకం సమం దానం బ్రహ్మాండే నాస్తికించన.
అన్నము, మంచినీటితో సమానమైన దానం ఈ బ్రహ్మాండంలో మరొకటి లేదని తాత్పర్యం. షోడశ మహాదానాల్లో ప్రతిగ్రహీతయైన వ్యక్తి ఇక చాలు అనేది ఈ రెండు విషయాలలోనే వున్నది.
అందుకే వీటితో సమానమైన దానం మరొకటి లేదని,
తీసుకున్న వారు తృప్తి పొందటం వీటి వల్లనే సాధ్యమని పెద్దల వచనం.
రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు 1921 నుండి విద్యా దాహార్తిని తీరిస్తే,
నిరతాన్న దాత గొల్లపూడి రాధాకృష్ణయ్యగారు వారి వారసులు రొటేరియన్ గొల్లపూడి సీతారాం గారు
1933 నుండి విద్యార్థి లోకానికి అన్నదానం చేసి ఆకలి బాధను తీరుస్తున్నారు. వీరు ధన్యజీవులే.



విద్యార్థినుల భోజనాన్ని పర్యవేక్షిస్తున్న శతాబ్ది ఉత్సవాల ఛైర్మన్ Rtn. గొల్లపూడి సీతారాం గారు



టోకెన్ల కోసం హాస్టల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కీ బోర్డు




టోకెన్ల వేసేందుకు హాస్టల్‌లో ఏర్పాటు చేసిన బాక్స్

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....





వేటపాలెం బండ్ల బాపయ్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు, కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి ద్వితీయ కుమారుడు

**కీ॥శే॥ బండ్ల విశ్వనాధరావు గారి ధర్మపత్ని శ్రీమతి బండ్ల పార్వతి గారు**




వేటపాలెం బండ్ల బాపయ్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు, కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి ద్వితీయ కుమారుడు **కీ॥శే॥ బండ్ల విశ్వనాధరావు గారి ధర్మపత్ని శ్రీమతి బండ్ల పార్వతి గారు వారి కుటుంబ సభ్యులు**, ప్రథమ కుమారుడు **బండ్ల బాలకృష్ణారావు ధ॥ సుజాత**, వారి అల్లుడు-ఏకైక కుమార్తె **అల్లాడ రాజశేఖర్ ధ॥ హిమబిందు**, వారి కుమార్తెలు **స్నిగ్ధ, సాన్వి**, ద్వితీయ కుమారుడు **బండ్ల చినవీర్రాజు ధ॥ స్వర్గీయ అన్నపూర్ణ**, వీరి అల్లుడు-కుమార్తె **ముప్పన అంకయ్య ధ॥ వినీత శిరీష**, వీరి కుమార్తెలు **ధృతిమహాన్విత, శృతిసమన్విత**, కుమారుడు **బండ్ల విశ్వనాధ్ ధ॥ జానకి** వీరి కుమార్తె **చరన్విత**, కుమారుడు **బలదేవ్** గార్లు.



# మొదటితరం ఉపాధ్యాయులు - వారి నిస్వార్థ విద్యాసేవలు

**డా॥ దంతం వెంకట సుబ్బారావు,** విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త,
ఉప సర్పంచ్, రామన్నపేట పంచాయితి, వేటపాలెం మండలం, బాపట్ల జిల్లా.

ఇది 67 వసంతాల క్రితం జరిగిన చరిత్ర. బండ్ల బాపయ్య ఉన్నత పాఠశాల యందు ఫస్ట్‌ఫారమ్ (6వ తరగతి) లో చేరిన విద్యార్థులు తగిన సంఖ్యలో లేకపోవుట వలన అదనపు విద్యార్థుల కొరకు 2వ సారి "దండోరా" వేయటమైనది. ఆ సమయమున ప్రవేశ పరీక్షలలో "సంస్కృతము" అను పదమును కరెక్ట్‌గా వ్రాసిన విద్యార్థులను, వారు చదువుచున్న తరగతులతో సంబంధం లేకుండా ఫస్ట్‌ఫారమ్‌లో చేర్పించుకొనటము జరిగినది. నాల్గవ తరగతి చదువుచున్న నేను అందులో ఒకడిని. ఆ రోజులలో బండ్ల బాపయ్య గారి పాఠశాలను "ఇంగ్లీష్ బడి" (English School) అని పిలిచేవారు. "మా పిల్లలు ఇంగ్లీష్ బడిలో చదువుచున్నారు" అని విద్యార్థుల తల్లిదండ్రులు గర్వముగా చెప్పుకునే రోజులవి.

నేను ఫస్ట్‌ఫారమ్‌లో (1955) ఉన్నప్పుడు చిన్ని శంకరయ్య మాస్టారు శిక్షణలో A.B.C.D. లు నేర్చుకొనుట జరిగినది. వారు విద్యార్థులను తమ పిల్లలవలె ఆదరించటమే గాకుండా, భయపెట్టి ఆంగ్ల భాషలో వారికి పునాదులు వేసినారు.

సెకండ్ ఫారమ్‌లో మా గురువులు అబ్బరాజు పూర్ణచంద్రరావు గారు, వల్లూరి గోపాలకృష్ణమూర్తి గారు. అబ్బరాజు గారి విధానం "పాఠం బోధించేటప్పుడు తేనెలొలికినట్లుగా – కొట్టేటప్పుడు చెమట కారినట్లుగా" ఉంటుందని ఆనాటి విద్యార్థుల అభిప్రాయము. బాలబాలికలకు విద్యాబోధనతో పాటుగా ఆరోగ్యపరమైన శుచి, శుభ్రతను తెలియజేయటం వల్లూరి గోపాలక్రిష్ణమూర్తి గారిలో ఉన్న ప్రత్యేకత.

మా బ్యాచ్ ఫోర్త్ ఫారంలో ఉన్నప్పుడు (1958–59) బి.ఇడి. పూర్తి చేసుకొని విద్యాసంస్థలో అడుగుపెట్టిన పింజల నాగేశ్వరరావు గారు తరగతి గదులలో సాంఘీక శాస్త్రమును బోధించుటయే గాక, రావూరిపేట గ్రామంలోని తన సమీప బంధువైన పింజల భీమలింగం గారి నివాసములో, కిరోసిన్ దీపము వెలుగులో ఉచితముగా రాత్రి పాఠశాలలను నిర్వహించి, విద్యార్థులతో పాటుగా వారి తల్లిదండ్రుల మన్ననలను పొందినారు.

మా బ్యాచ్‌మేట్స్ 1950–60 & 1960–61 సం॥లలో ఉన్నత తరగతులైన ఫిఫ్త్ ఫారం, యస్.యస్.యల్.సి. లలోకి ప్రవేశించడము జరిగింది. తెలుగులో పండితులైన అబ్బరాజు సూర్యనారాయణ గారి పాఠము వింటున్నప్పుడు వారి నాలుక మీదనే సరస్వతీదేవి స్థిరనివాసము ఏర్పరచుకున్నట్లుగా అనిపించేది. అలానే "బహు గ్రంథకర్త, ఉత్తమ కావ్య అవార్డు గ్రహీత, సువర్ణ ఘంటా కంకణ బిరుదాంకితులు" మహాకవి బండ్ల సుబ్రహ్మణ్యం గారు బోధించే వాచకములలోని పాఠములు ఆసక్తికరముగా, రసవంతముగా కొనసాగుతూ ఉండేవి.

ఎ.వి.యల్. నరసింహారావు గారు "సైన్స్" విభాగములో సుప్రసిద్ధ నిపుణులు. వారి విద్యాబోధన క్రమశిక్షణతో, ఉన్నత ప్రమాణాలు కలిగి ఉండేవి. కానీ వారి Question Paper, Evaluation కఠినతరము (Tough) గా ఉన్నందు వలన విద్యార్థులకు ఆశించిన మార్కులు రానప్పటికీ వారికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానము గణనీయంగా ఉండేది.

అచ్యుతుని వెంకటరావు (ఎ.వి.ఆర్.), అచ్చుతుని శేషగిరిరావు (ఎ.యస్.ఆర్.) గార్లు గణిత శాస్త్ర నిపుణులు. వీరి ఆధ్వర్యంలో అనేక మంది విద్యార్థులు యస్.యస్.యల్.సి. పబ్లిక్ పరీక్షలలో 100కి 90 నుండి 100 వరకు మార్కులు సాధించి ప్రఖ్యాత ఇంజనీర్లుగా మన దేశంలోనూ, విదేశములలోనూ స్థిరపడి మన బండ్ల బాపయ్య విద్యాసంస్థలకు ఔన్నత్యాన్ని మరింత పెంపొందించారు.

ఏ విషయమైనా తెలుసుకొనటానికి మూలమైనది, ఆ సబ్జక్టు మీద విద్యార్థికి ఉన్న ఆసక్తి, ఇష్టము. ఇవి రెండూ కలగడానికి ముఖ్యమైనవారు "గురువులు". అధ్యాపకుల యొక్క బోధనా విధానము, హావభావములు (బాడీ లాంగ్వేజ్), శిష్యులపై చూపే ఆప్యాయత మొదలగునవి విద్యార్థులపై అధిక ప్రభావము చూపటము జరుగుతుంది. ఈ సందర్భముగా, ఆంగ్ల భాషోపాధ్యాయులు నాకు ఇంగ్లీషు నేర్పిన గురువులు లొల్లా శ్రీరామమూర్తి (యల్.యస్.ఆర్.) గారిని, నాసిక మల్లిఖార్జునరావు (హెడ్ మాస్టర్) గారిని స్మరించుకొనుట నా అదృష్టముగా భావిస్తున్నాను.

యల్.యస్.ఆర్. గారు స్వతహాగా మృదు స్వభావులు. వారి ముఖము ఎల్లప్పుడూ చిరునవ్వు, ఆప్యాయతతో కూడిన పలకరింపుతో ఉండి, విద్యార్థులను ఆకర్షించేవారు. క్లాసు మధ్యలో సమయానుకూలముగా వారు వేసే హాస్య చతురోక్తులు కడుపుబ్బా నవ్వించేవి. తన ఆంగ్ల బోధనాచాతుర్యాన్ని, బుద్ధి కుశలతను జోడించి విద్యార్థులందరినీ మైమరపించేవారు. వారు చెప్పిన పాఠాలన్నీ హృదయాలకు హత్తుకుపోయేవి. సాంస్కృతిక పరంగా, యల్.యస్.ఆర్. గారు "లలిత కళాసమితి" అను సంస్థను స్థాపించి ప్రదర్శించిన నాటకములు విద్యార్థులలోను, ప్రజలలోను విజ్ఞాన వినోదములను కల్పించుటయే కాకుండా, క్లిష్టమయమైన జీవితంలో నాటక కళ ఇచ్చు ఆనందమును ప్రజలు అమృతము వలె గ్రోలుటకు అవకాశము కలిగించిన సరస హృదయులు వీరు.

నాసిక మల్లికార్జునరావు గారు ఆంగ్ల భాషాభిమాని. ఆ కారణముగానే, యస్.యస్.యల్.సి. చదివే విద్యార్థులకు ఆదివారములలో ఉదయం గం.9–00 ల నుండి గం.11–00 ల వరకు ప్రైవేట్ క్లాసులు నిర్వహించి ఆంగ్ల పాఠ్యాంశములను బోధించేవారు. వారు యస్.యస్.యల్.సి. సిలబస్‌లోని ఆంగ్ల పాఠ్యాంశములు, ముఖ్యముగా షేక్స్‌ఫియర్ రచించిన "జూలియస్ సీజర్" అను నాటకములోని "Soliloquy of Brutus" (ఏకాంతముగా మాట్లాడుతున్న బ్రూటస్) అను అంశము బోధించుటలో ప్రత్యేకమైన ఉత్సాహము, ప్రతిభను కనబరిచేవారు. ఆదేవిధముగా "Siddhardha Leaves Home" (గౌతమ బుద్ధుడు తన రాజ్యమును త్యజించుట) అను పాఠ్యాంశమును రావు గారు బోధిస్తూ.... సిద్ధార్థుడు అర్ధరాత్రి సమయములో గాఢ నిద్రలో ఉన్న తన భార్యాబిడ్డలను కడసారి దర్శించి, రాజసౌధములను వీడిన దృశ్యములను కళ్ళకు కట్టినట్లుగా వివరించేవారు.

విద్యాసంస్థలోని ఉపాధ్యాయులందరూ బోధనలో ఒకరిని మంచిన ఒకరు దిట్టలు. అతి తక్కువ జీతభత్యములైనా, (ఉదాహరణకు తెలుగు పండిట్ అబ్బరాజు సూర్యనారాయణ గారు రూ. 9/–లు, మరొక తెలుగు పండిట్ కడెము వెంకట సుబ్బారావు గారు రూ.15/–లు, స్కూల్ అసిస్టెంట్ శ్రీ లొల్లా శ్రీరామమూర్తి గారు రూ.99/–లు వారి తొలి నెల జీతభత్యములుగా స్వీకరించటము జరిగినది.) అంకిత భావముతో విద్యార్థి జీవితాలను తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమించేవారు. సమర్థులైన ఉపాధ్యాయులుగా నేటికీ కీర్తిని గడించినారు.

ప్రధానోపాధ్యాయులైన నాసిక మల్లికార్జునరావు గారు ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల మధ్య సమన్వయకర్తగా వ్యవహరించి వారిలో ఐకమత్యమును పెంపొందించి వారి సహకారముతో విద్యార్థులను బహుముఖముగా తీర్చిదిద్ది, విద్యాసంస్థను ఉన్నత స్థితికి చేర్చటము జరిగినది.

## ప్రశంసల జల్లు కురిపించిన ఉన్నతాధికారులు :

విద్యా సంస్థల పనితీరుపై తనిఖీ నిర్వహించి, వారి అభిప్రాయములను తెలియజేయటము ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమము. ఆ రోజులలో జిల్లా విద్యాధికారులైన రామలింగం గారు, రాఘవాచారి గారు తదితర గొప్ప గొప్ప అధికారులు బండ్ల బాపయ్య హిందూ ఉన్నత పాఠశాలలోని విద్య, క్రీడలు, సాహిత్య రంగముల ప్రగతిని క్షుణ్ణముగా పరిశీలించి విద్యాసంస్థ పనితీరుపై వారు ఇచ్చిన బహు సంతృప్తికరమైన వార్షిక నివేదికలలోని కొన్ని అంశములను దిగువ పొందుపరచబడినవి.

1. మంచి క్రమశిక్షణతో కూడిన విద్యా సంస్థ.
2. ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన సంస్థ.
3. ఉపాధ్యాయ బృందములో ఐకమత్యమును పెంపొందించిన హెడ్‌మాస్టర్.
4. బోధనారంగముతో సమానముగా అభివృద్ధి చెందిన క్రీడలు, సాంస్కృతిక రంగాలు ప్రమాణాలు.
5. విద్యాపరముగా సహకార సమన్వయకర్తగా గుంటూరు జిల్లాలో పేరు ప్రఖ్యాతులు గడించిన ప్రధానోపాధ్యాయుడు నాసిక మల్లికార్జునరావు గారు.

**వ్యాసము ముగించే ముందు నా స్వవిషయముల గురించి కొన్ని పలుకులు :**

యల్.యస్.ఆర్. గారు మరియు నాసిక మల్లిఖార్జునరావు గార్ల స్ఫూర్తితో నాకు ఆంగ్ల భాషపై మక్కువ ఏర్పడడం జరిగింది. ఆంగ్ల భాషను సాధన చేసినాను. అందువలన మా బ్యాచ్‌లో ఉన్న 150 మంది విద్యార్థులలో నేను ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లో సెకెండ్ లేదా థర్డ్ ర్యాంక్‌లో ఉండేవాడిని.

నేను యస్.యస్.యల్.సి. లో ఉత్తీర్ణత సాధించిన పిదప 1961 సం॥లో నాకు 14 సం॥ల వయస్సులో 12 కి.మీ. దూరంలో ఉన్న చీరాలలోని వి.ఆర్.యస్. & వై.ఆర్.యన్. కళాశాలలో పి.యు.సి. (బై.పి.సి. గ్రూప్) లో చేరినాను. ప్రతిరోజు సైకిల్ మీద ప్రయాణం చేసేవాడిని. సబ్జెక్ట్స్ అన్నీ ఇంగ్లీషు మీడియంలో ఉండుటవలన పాఠ్యాంశములన్నింటిని సులభముగా అర్థం చేసుకొనేవాడిని. నేను చేసిన కృషి ఫలితముగా, కాలము కలసివచ్చి పి.యు.సి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ నందు సైన్స్ సబ్జక్టులలో 73 మార్కులు వచ్చిన కారణముగా 1962 వ సం॥ములో గుంటూరు వైద్య కళాశాలలో యం.బి.బి.యస్. సీటు వచ్చినది. నాకు వయస్సు తక్కువగా ఉన్నదన్న కారణముగా అడ్మిషన్ క్యాన్సిల్ చేయటము జరిగినది.

అనంతరము నేను బాపట్ల వ్యవసాయ కళాశాలలో B.Sc., (Ag.), M.Sc. (Ag.) వరకు చదివి హైదరాబాద్‌లో పి.హెచ్‌డి. చేసిన పిదప ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో 33 సం॥లు ఉద్యోగ బాధ్యతలను నిర్వహించి, 2006 లో "ప్రధాన శాస్త్రవేత్త" (కీటక శాస్త్రము) గా పదవీ విరమణ చేయటం జరిగినది.

Finally I believe that "English is an International Language and it is the only medium to study the existing Science & Technology".

నేను పదవీ విరమణ చేసిన అనంతరము 2010 సం॥మున తెలుగు ఉపాధ్యాయులు బట్ట మోహనరావు గారి ప్రోత్సాహముతో జూనియర్ కళాశాలలో భవన నిర్మాణానికి మా మేనమామ కీ॥శే॥ దేవన నాగేశ్వరరావు గారి జ్ఞా॥ రు.5,00,000/–లు విరాళముగా అందజేయడము జరిగినది. ఇది నా జీవితంలో మరచిపోని, మరపురాని సంఘటన.

బండ్ల బాపయ్య కాంస్య విగ్రహ, బాపయ్యనగర్ ముఖద్వార నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో 14 లక్షల వ్యయంతో వేటపాలెం మండల కాంప్లెక్స్ ఆవరణలో కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కాంస్య విగ్రహమును మరియు బాపయ్య నగర్ ముఖ ద్వారమును నిర్మించి, ఆవిష్కరించడము జరిగినది. ఆ కమిటీకి అధ్యక్షులుగా చెరుకూరు నాగేశ్వరరావుగారు, కార్యదర్శిగా నేను, కోశాధికారిగా జాగాబత్తుని బాలసుబ్రహ్మణ్యం గారు మరికొంతమంది కమిటీ సభ్యులతో కలసి సత్కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములు అవడం జరిగింది.

నేడు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కాంప్లెక్స్‌లో గల రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కాంశ్య విగ్రహానికి, బాపయ్యనగర్ ముఖద్వారానికి రంగులు వేయించడం జరిగింది.



# సమ్యక్ వాక్కు

**బట్ట గిరిజా మనోహర్,**
విశ్రాంత జిల్లా న్యాయమూర్తి
ఇంటర్ మొదటి బ్యాచ్ 1969-71

వాడుక భాషలో మనం 'వాక్కు' ని 'మాట' అని అంటాము. ఆధునిక యుగంలో దీనిని 'conversation' అని, Dialogue అని కూడా చెప్పడం కద్దు మాటతో పాటు 'నోరు', 'నాలుక' లను కూడా అనుసంధానం చేయవచ్చు.

జ్ఞానేంద్రియాలలో (ముక్కు, నాలుక, కళ్ళు, చెవులు, శరీరం) నాలుక ఒకటి. అలాగే కర్మేంద్రియాలలో (వాక్కు, చేతులు, కళ్ళు, గుదము, జననేంద్రియం) 'వాక్కు' ఒకటి.

సృష్టి లోని 84 లక్షల కోట్ల జీవరాసులలో మాట్లాడగలిగే ఏకైక ప్రాణి 'మనిషి'.

మనిషి తన అందం ఇనుమడించడానికి లేదా అందంగా కనిపించడానికి అనేక భూషణాలు, ఆభరణాలు ఉపయోగిస్తాడు. కానీ అన్నీ ఆభరణాలలోకి "వాక్ భూషణ" ఉత్తమోత్తమం. పరదూషణ నిషిద్ధం మరియు 'పాపం' అని మన పురాణాలు వివరిస్తున్నాయి. అసలుసిసలైన సౌందర్యం 'వాక్ సౌందర్యం'. ఈ సౌందర్యం మనిషి సంస్కారాన్ని తెలుపుతుంది. ఒక మనిషి యొక్క ఆలోచన జీవిత విధానం అంతా 'మాటలో నిబిడీకృతం అయి ఉంటుంది. తాను ఏం మాట్లాడాలో తెలిసినవాడు 'తెలివైనవాడు' ఏం మాట్లాడ కూడదో తెలుసుకో గల్గిన వాడు 'వివేకవంతుడు'.

మనకు 'మాటలు' రాకముందు మనము ఏం చెబుతున్నామో అమ్మకు అర్థమయ్యేది. కానీ మనము 'మాటలు' నేర్చిన తర్వాత 'మాట' మాటకు ప్రతిసారి అమ్మా! నీకు అర్థం కాదులే అంటుంటాము. చిత్రంగా ఉంది కదూ!

పెద్దల మాట చద్దిమూట' అనేది తెలుగు సామెత. చద్ది అన్నం ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తుంది. పెద్దల మాట జీవితానికి నిచ్చెన వేస్తుంది. 'పెద్దలు' అంటే ఎంతో అనుభవం కలవారు. జీవిత సారాంశాన్ని ఒడిసి పట్టినవారు. ఒక విషయాన్ని వాళ్ళు అనుభవించి, దానిలోని సారాన్ని నీకు 'మాట' ద్వారా అందిస్తారు. అంటే నీవు మళ్ళీ ఆ విషయంలో ఎటువంటి కష్టం కలుగకుండా: వింటే సుఖపడతావు - వినకపోతే వెలికలాపడతావు.

నోరు మంచిదైతే - ఊరు మంచిదంటారు. అంటే నీ యొక్క మాట తీరుని బట్టి సమాజం నిన్ను గౌరవిస్తుంది. మాట్లాడే విధానాన్ని బట్టి అందరు నీకు మిత్రులవుతారు. అలగే మాటను బట్టి శత్రువులూ అవుతారు.

'మాట' 'తూటా' కాకూడదు. 'వాక్కు' చేవాక్కు కాకూడదు. ఒకసారి మాట నోట పలికిన తర్వాత దానిని వెనక్కి తీసుకోలేం. అందుకే మాట్లాడే ముందు ఆలోచించాలి. ఆలోచించి మాట్లాడే 'మాట' సున్నితంగా ఉంటుంది. హృదయాన్ని తాకుతుంది. మనసుకు హత్తుకుంటుంది. తద్వారా ఎదుటివారి ముందు నీ 'గౌరవం' పెరుగుతుంది.

**మాట ఎలా ఉండాలి?**

'మాట' ఎప్పుడూ సరళంగా ఉండాలి. సూటిగా ఉండాలి. సుస్పష్టంగా ఉండాలి. సుతిమెత్తగా ఉండాలి. సరళంగా ఉండాలి. సంశయ రహితంగా ఉండాలి. నీ భావన ఎదుటివారికి ప్రస్ఫుటంగా తెలిసేలా ఉండాలి. పొందికగా ఉండాలి. అందంగా ఉండాలి. క్లుప్తంగా ఉండాలి. సందర్భానుసహితంగా ఉండాలి. మెల్లగా ఉండాలి. మధురంగా ఉండాలి.

**ఎలా ఉండకూడదు?**

పరుషంగ ఉండకూడదు. కఠినంగా మాట్లాడకూడదు. తీవ్రస్వరంతో ఉండకూడదు. ఆవేశంతో కూడదు. ఆక్రోశంతో ఉండరాదు. ఎదుటివారిని బాధ పెట్టేదిలా ఉండకూడదు. అతిగా ఉండకూడదు. అస్పష్టతతో కూడదు. అసహ్యతతో ఉండరాదు. అన్యమనస్కంగా మాట్లాడరాదు. నిరాశ – నిస్పృహలతో ఉండకూడదు. అర్ధరహితంగా ఉండకూడదు. అనరాని మాట అనరాదు.

శరీరానికి ఒక దెబ్బతగిలితే కొంత సేపటికి నొప్పి తగ్గిపోతుంది. కానీ పరుషమైన మాట పదునైన బాణం వంటిది. నేరుగా హృదయానికి గుచ్చుకుంటుంది. బాధ పెడుతూనే ఉంటుంది.

మనకు ఎన్నో ఒత్తిళ్ళు, ఆవేశాలు, సమస్యలు ఉండవచ్చు. వాటన్నిటిని దాచుకొని మనం ఎదుటి వారితో చక్కగా మాట్లాడగాలి. 'మాట' మనుష్యుల మధ్య చుట్టరికాన్ని, స్నేహతత్వాన్ని సమకూరుస్తుంది. నిలకడ నేర్పుతుంది.

పని లేకుండా సోమరిగా ఉండే వారికి మాటలు ఎక్కువగా ఉంటాయి. వీళ్ళంతా విలువలులేని మనుష్యులుగా పరిగణింపబడతారు. అలాగే వారు ఉన్న ప్రదేశం విలువ లేని ప్రదేశంగా ఉంటుంది. ఒక్కొక్కసారి పరుషమైన మాటల వలన శతృత్వమే కాదు మృత్యువుని కూడా కొని తెచ్చుకోవచ్చు.

అందువలన ప్రియంగా సంభాషించు. మన్నన, గౌరవం పెంపొందించుకో. నీ సంభాషణ వినేల అవతలివారు ఎదురుచూడగలగాలి. నీ సాన్నిహిత్యాన్ని ఆకాంక్షించాలి. నాలుగు మంచి మాటల వలన నిరాశలో ఉన్న వారికి ఉపశమనం కల్గుతుంది. ఒక మంచి మాట, సలహా వలన సమస్య పరిష్కరించవచ్చు.

"బాలవాక్కు– బ్రహ్మవాక్కు" అనేది సామెత. బాలలు భగవత్ స్వరూపులు. నిష్కల్మషమైన వారు. అందుకే వారి నోటి మాట పరమేశ్వరుని ఉవాచ.

మాటలవలన ఎంతటి తీవ్ర పరిణామాలు జరుగుతాయో మనకు తెలియ చేసేది అయిదవ వేదమైన "భారతము". "యుధిష్టిరుడు" ధర్మబద్ధుడు. ప్రతి మాటలోనూ, ప్రతి కర్మలోనూ, ప్రతి ఆలోచనలోనూ, ప్రతి చర్యలోనూ ధర్మబద్ధంగా ఉంటుంది. అందుకే ఆయన చరిత్రలో 'ధర్మరాజు' గా నిలచిపోయాడు. యమధర్మరాజు అంతే ధర్మబద్ధుడు. అలాగే "విదురుడు" వీరినోటి నుండి వచ్చే ప్రతి మాట అనన్యసామాన్యము, చర్విత చరణం, మానవ జీవితానికి మార్గదర్శకాలు, ఆచరణీయాలు. వీళ్ళందరి వలన 'వాక్కు' ఎలా ఉండాలో తెలుస్తుంది.

ఇక దుర్యోధనుడు: ఇతని మాట పరుషం, కఠినం. తీవ్రస్వరపదజాలం. పెద్దలందరితోనూ, తండ్రితోనూ విభేదం. భీష్మాచార్యులు, కృపాచార్యులు, ద్రోణాచార్యులు, విదురులు, ఇలా ఎంతమంది ఎన్ని విధాలుగా చెప్పినా వారి మాట పెడచెవిన పెట్టాడు. "వినాశకాలే విపరీత బుద్ధి" రీతి అన్నట్లు తన మృత్యువును తానే తెచ్చుకొన్నాడు. కురుక్షేత్ర మహా సంగ్రామం ద్వారా, అంతేకాదు ఎన్నో వేల మంది అశువులు బాశారు. అందువలన 'మాట' ఎలా ఉండకూడదో మనకు ఈ దృష్టాంతం చెప్తుంది.

కాబట్టి మనం మాట్లాడేటప్పుడు జాగరూకత వహించాలి. మెదడు పంపుతున్న సంకేతాల్ని పెదవులమీద శబ్దతరంగాలుగా మార్చుకావడంలో మన నేర్పరితనం కనిపిస్తుంది. అదే సమ్యక్ వాక్కు. మంచి మాట. మనసుకి హాయినిచ్చే మాట. ఎదుట వారిని ఆనందపరచే మాట.

మనం తీసుకునే ఆహారాన్ని పళ్ళు (Teeth) నమలుతాయి. 'నాలుక' రుచులను ఆస్వాదించి పళ్ళ మధ్యకు తోస్తూ ఉంటుంది. అప్పుడు 'నాలుక' అన్నదట నేను మీకు ఎంతో ఉపకారం చేస్తున్నాను. మీరు నాకు ప్రత్యుపకారము ఏమి చేస్తారు అని. పళ్ళు ఇలా సమాధానం చెప్పాయట. నీవు మాట్లాడేటప్పుడు 'నాలుక' అదుపులో ఉంచుకో లేదంటే 32 పళ్ళు రాలతాయి అని మామీదకొస్తారు అని.

యోగులు, మహర్షులు, మహాపురుషుల ఆశీర్వాదం వలన అల్పాయుష్కుడు దీర్ఘాయుష్కుడు అవుతారట. అంటే వాళ్ళు పలికేదే సత్యము, వాళ్ళవాక్కే ఆశీర్వాదబలం. వాళ్ళ వాక్కు అంత శక్తివంతమైనది.

మాట్లాటడంలో అత్యంత నేర్పరి హనుమ. మొట్ట మొదట హనుమంతలవారు రామ లక్ష్మణులను కలసి సంభాషించినప్పుడు, ఆ సంభాషణ వలనే రాములవారు హనుమంతుని స్వీకరించారు. అలాగే లంకాదహనం చేసి తిరిగి సుగ్రీవాదులను కలసినప్పుడు అందరూ ఎంతో ఆత్రుతతో ఉన్నప్పుడు హనుమ సంభాషించిన తీరు నభూతో నభవిష్యతి. సీతాదేవి కనిపించిందా? లేదా? అనే ఆత్రుత. ఆ సమయంలో సందర్భానురీతిగా "దృష్టాయ సీత" అని చెప్పారట. అంటే 'దర్శించాను సీతమ్మ తల్లిని' అని ""సీతాదేవిని దర్శించాను" అని కాకుండా ముందుగా "దృష్టాయ" అని సంభాషించడం వలన అందరిలో ఉన్న నూన్యతను, నిరాశను, నిస్పృహను, ఆత్రుతను హనుమ పోగొట్టారు. అంతేకాదు. లంకా పట్టణంలో దింశుపా వృక్షము క్రింద సీతమ్మ వారిని మొట్టమొదట దర్శించే సమయానికి, సీతమ్మ తల్లి ఎంతో వేదనతో నిరాశ, నిస్పృహలతో ప్రాణత్యాగానికి సిద్ధమవుతారు. ఆ సందర్భంలో హనుమ పలికిన ప్రియమైన మాటల వలన ఎంతో ఊరటచెంది, ఉపశమనం పొంది, ఎక్కడాలేని ఉత్సాహాన్ని పొందారు. మొదటి దృష్టాంతలలో మితంగా, సూటిగా, స్పష్టంగా మాట్లాడారు. రెండవ దృష్టాంతంలో ప్రియమైన వాక్కుల వలన ఉపశమనం కల్గించారు. 'హనుమ'.

మంచి మాట – మనసుని ఆహ్లాదపరుస్తుంది
సరళమైనమాట – మంగళకరంగా ఉంటుంది
ప్రియమైనమాట – ఉపశమనం కల్గిస్తుంది
ఆశీర్వాద పూర్వక మాట – ఆయుష్షను పెంచుతుంది.
పెద్దల మాట – శిరోధార్యము అవుతుంది
పరుషమైన మాట – శతృత్వం పెంచుతుంది
మితమైనమాట – మిత్రత్వంతో ఉంటుంది
మహర్షుల మాట – మహిలో ఉన్నతమైనది
కఠినమైనమాట – కర్కశంగా ఉంటుంది
అనువుగానిచోట మాట – అవమానకరంగా ఉంటుంది
అవసరంలేని మాట – అతిగా ఉంటుంది
వెటకారపు మాట – వెగటు పుట్టిస్తుంది
అనాలోచిత మాట – అక్కరలేనిదిగా ఉంటుంది.

"మాటే మంత్రం" అయి – మనసా, వాచా, కర్మణా భగవాన్నామస్మరణ చేస్తూ, శేష జీవితాన్ని గడుపుకోవాలి. అదే మానవలోకానికి పరమార్థం. జీవిత యదార్థం.

-- సర్వే జనాసుఖినోభవంతు --

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



**బండ్ల రవీంద్రనాథ్,** పూర్వ విద్యార్థి (VII Form 1969)
ధర్మపత్ని **బండ్ల జయలక్ష్మి** Junior Asst.



**బండ్ల బాపయ్యశెట్టి,** M.Sc., M.Phil.,
ధర్మపత్ని **శైలజ,** B.Sc., B.Ed., Teacher,
కుమారుడు **నిఖిల్**



**డా॥ బండ్ల కిరణ్‌కుమార్,** B.V.Sc.,
ధర్మపత్ని **డా॥ భవాని,** B.A.M.S.,
కుమారుడు **హార్థిక్**



**బండ్ల రవీంద్రనాథ్, బండ్ల జయలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు**


శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో



# బండ్ల శరత్‌బాబు, లక్ష్మీ దంపతులు

దేశాయిపేట.

కుమారులు, కోడళ్ళు, మనుమలు, మనుమరాలు



బండ్ల విజయకుమార్, USA
బండ్ల ప్రవీణ,
బండ్ల దేవర్ష్,
బండ్ల కార్తీక



బండ్ల రంజిత్‌కుమార్,
బండ్ల సింధూరి,
బండ్ల ఉమేష్‌చంద్రసాయి

# దివ్య స్మృతులతో.....



ఎరువుల వ్యాపారి
కీ॥శే॥ బట్ట రుద్రముని
ధ॥ కీ॥శే॥ నాగరత్నమ్మ
దేవాంగపురి.



చేనేత వ్యాపారి,
బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ సభ్యులు
కీ॥శే॥ బట్ట సుబ్బారావు, ధ॥ కీ॥శే॥ బాలాంబ గార్లు
దేవాంగపురి.



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,
రిటైర్డు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు
కీ॥శే॥ సజ్జా నాగేశ్వరరావు, ధ॥ కీ॥శే॥ జ్ఞానాంబ గార్లు,
దేవాంగపురి.

ఇట్లు

## బట్ట మోహనరావు, పుష్పవల్లి ఛారిటబుల్ ట్రస్ట్,

**దేవాంగపురి,** చీరాల మండలం, బాపట్ల జిల్లా. సెల్ : 9246461136

దేవాంగపురిలోని (జాండ్రపేట), శ్రీ గంగాభ్రమరాంబ సమేత
నాగలింగేశ్వరస్వామి ఆలయప్రాంగణములో మంగళ, శనివారములు పేదలకు అన్నదానం.

**ది. 16-02-2021 నుండి**
**అన్నదాన కార్యక్రమం**
**జరుగుచున్నది.**

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో......




10-13, గొల్లపూడి వారి వీధి, S.B.I బ్రాంచి-2 ప్రక్కన, వేటపాలెం. Mail : vvnsrinivasarao@gmail.com

With Best Compliments from

# I.T.I

# SK BRAHAMANAIDU MEMORIAL I.T.I

EPURUPALEM-523166, Bapatla (Dist). AP

RUN BY SATTAR EDUCATION SOCIETY NO:314/2008

GMAIL : skbnmiti@gmail.com

Cell:9247869750 , 7013155596



ELECTRICIAN PRACTICAL LAB



ELECTRICIAN CLASS ROOM



CHAIRMAN
S.A SATTAR



FITTER PRACTICAL LAB



FITTER CLASS ROOM



PRINCIPAL
K.V.P SESHAIAH

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



అవర్ హోమ్స్, చీరాల వారి

# అజంతా శ్రీనివాసమ్

108 ఫ్లాట్లతో చీరాలలో మొట్టమొదటి గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్

DTCP అప్రూవల్‌తో ఫుల్ లగ్జరీస్ అపార్ట్‌మెంట్ -

**అజంతా శ్రీనివాసమ్.**

జిమ్, స్విమ్మింగ్ పూల్, సోలార్ లైటింగ్, కమ్యూనిటీ హాలు, సూపర్ మార్కెట్,

వాటర్ పొంటెన్స్‌తో కూడిన టాట్ లాట్ ఏరియా మరియు

ఫుల్ లగ్జరీస్ నిర్మాణముతో కూడిన ఫ్లాట్స్ అతి వేగముగా నిర్మించబడుతున్న

**మా అజంతా శ్రీనివాసమ్.**

బుకింగ్స్ ప్రారంభం - సంప్రదించండి :

**మద్దాల శరత్‌బాబు, పెనుగొండ సంధ్యారాణి, శ్రీరాం ప్రేమ్‌చంద్**


సెల్ : 9032035472, 9000030633


# బండ్ల బాపయ్య విద్యా సంస్థల
# భవన శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ శిలాఫలకాలు














# సారస్వత నికేతనం

డా॥ సత్రం మల్లేశ్వరరావు, M.A., PhD.,
కో-ఛైర్మన్, శతాబ్ది ఉత్సవాల కమిటి

అజ్ఞానముల నుండి విజ్ఞానము వైపు నడిపించేవి భౌతిక, ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదించి మనిషిని మనీషిగా తీర్చి దిద్దేవి గ్రంథాలు. దాదాపు లక్ష గ్రంథాలతో విలసిల్లే సారస్వత నికేతనం ఒక జ్ఞాన సాగరం. సరస్వతీదేవి కొలువున్న జ్ఞాన భాండాగారం. మహాత్ముని పాదస్పర్శతో పునీతమై, నూరేళ్ళ పైబడి పాఠకుల పాలిట, పరిశోధకుల పాలిట కల్ప వృక్షంగా జ్ఞాన ఫలాలను అందిస్తున్న పవిత్ర యాత్రాస్థలం సారస్వత నికేతనం. ఈ ఆదర్శ గ్రంథాలయం ఆంధ్రదేశానికే గర్వకారణం. అందుకే ఈ గ్రంథాలయం వేటపాలెం గ్రామప్రజల పూజాఫలం.

## వేటపాలెం (సంస్కృత నామం మృగయాపురి) :

ప్రాచీనాంధ్ర దేశానికి ఆభరణంగా, రేవు పట్టణాలలో అగ్రగామిగా ఇక్ష్వాకుల కాలంలో ఐశ్వర్యాన్ని పండించింది మోటుపల్లి. రత్నాలకు, రవసెల్లాలకు ప్రసిద్ధి చెంది ఇటలీ, రుమేనియా మొదలైన దేశాలలో ఆనాడే మోటుపల్లి నుండి వ్యాపారం సాగింది. 13వ శతాబ్దం చివర నుంచి దుష్టమండలీకుల దురాగతాలవల్ల క్రమక్రమంగా క్షీణించి ఇప్పటికీ చారిత్రక ప్రదేశంగా గుర్తింపబడుతుంది. ప్రకాశం జిల్లాలోని ఆ మోటుపల్లిలో అంతర్భాగమే వేటపాలెం. నాగరికి జీవన ఛాయలు రెండు శతాబ్దాల క్రితమే వేటపాలెంలో ఉన్నట్లు చారిత్రక ఆధారాలున్నాయి. 1785వ సంవత్సరములో డచ్ యాత్రీకుడు జాకబ్ హాఫ్నర్ తన దక్షణదేశ యాత్రలను వివరిస్తూ రాసిన పుస్తకంలో దాదాపు 20 పేజీలలో వేటపాలెం గురించి ఉంది.

ప్రకాశం జిల్లాకు విజ్ఞాన కేంద్రం వేటపాలెం. కవులు, పండితులు, సిద్ధాంతులు, కళాకారులు, విద్యావేత్తలతో అలరారుతుంటుంది ఈ గ్రామం. ఇక్కడి సారస్వత నికేతనం సరస్వతీదేవి విజ్ఞానాన్ని నిక్షిప్తం చేసిన భాండాగారం. ఇక్కడి బండ్ల బాపయ్య విద్యా సంస్థలు మేధావుల ఉత్పత్తి కేంద్రాలు. ఇక్కడి గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠి ఉచిత భోజన వసతి గృహం అన్నపూర్ణాదేవి స్వగృహం. ఖండాంతర వ్యాప్తిగాంచిన చేనేత బట్ట, జీడిపప్పు, అగరుబత్తి ప్రధాన వ్యాపారాలు. వ్యవసాయం చేనేత ప్రధాన వృత్తులు. లలిత కళారాధనలో వేలిగే అఖండ జ్యోతిగా, వారాసి ఒడిలో ఒదిగిన శాంతి కపోతం ఈ గ్రామం.

## గ్రంథాలయం ఆవిర్భావం :

వేటపాలెంలో దేశభక్తి, సమాజ సేవానురక్తి గల కొందరు యువకులు ప్రజలకు జ్ఞాన సంతర్పణం చేయాలనే తలంపుతో ది. 12-12-1911 న 5వ జార్జి పట్టాభిషేక మహోత్సవ సందర్భంగా ఆయన పేరు మీద గ్రంథాలయాన్ని స్థాపించాలని తలంచారు. దేశభక్తులు కొమ్మమూరి లక్ష్మీనారాయణ గారు వారి సంకల్పానికి రూపకల్పన చేసే క్రమంలో వారు ముందుండి "జార్జి కారినేషన్ రీడింగ్ రూమ్" అనే పేరుతో ఒక గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కాని నిర్వహణ కష్టతరమయింది. ఫలితంగా మూల పడింది.

1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమయినది. ప్రపంచం అల్లకల్లోలంగా ఉంది. యుద్ధ వార్తలు తెలుసుకోవాలని ప్రజలు కుతూహలంగా ఉన్న రోజులలో వేటపాలెంలో గ్రంథాలయం లేదు. యుద్ధ కాలంలో వేటపాలెంలో ఒక గ్రంథాలయాన్ని స్థాపించాలని, సమాజ సేవ చేయాలని కొందరు యువకులు ముందుకు వచ్చారు. వీరిని ఊటుకూరి వెంకట సుబ్బారాయశ్రేష్ఠి గారు ప్రోత్సహించారు. ఫలితంగా "హిందూ యువజన సంఘం" ఏర్పడింది. అధ్యక్షులుగా నల్లమల్లి వరదరాజశ్రేష్ఠి గారు, కార్యదర్శులుగా గుత్తి వెంకట సుబ్బయ్య గారు,

నార్ని వీరభద్రయ్య గారు, కోశాధికారిగా ఊటుకూరి వేంకట సుబ్బరాయశ్రేష్ఠి గారు, కార్యవర్గ సభ్యులుగా స్వర్ణ ప్రయాగరావు గారు, గొల్లపూడి రంగయ్యశ్రేష్ఠి గారు మొదలైన వారితో ఒక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో 15-10-1981న ఒక "ధర్మపఠన మందిరం" ఏర్పాటు చేయబడింది. అయితే మొదటి ప్రపంచయుద్ధం ముగాశాక, దాదాపు అయిదు సంవత్సరాలు గడిచాక సభ్యులలో పఠనాశక్తి సన్నగిల్లి, మందిరానికి వచ్చేవారి సంఖ్య తగ్గుముఖం పట్టింది. చందాలు వసూలు కాకపోవడంతో యువజనసంఘం రద్దు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. కాని దీక్ష సడలించని సుబ్బరాయశ్రేష్ఠి గారు పఠన మందిరాన్ని కొనసాగించుడానికి మంచి ప్రణాళికలతో ముందుకు వచ్చారు. వేటపాలెం నడిబొడ్డున ఉన్న సుబ్రాయ మహల్ అనే సొంత భవనాన్ని పఠన మందిరానికి దానం చేశారు. 1924 జనవరి 10వ తేదీన గాంధీజీ ముఖ్య అనుచరుడైన జమన్‌లాల్ బజాజ్ చేతుల మీదుగా దానిని ప్రారంభించారు. ఆ తరువాత పాత పఠన మందిరానికి సంబంధించిన 4000 రూపాయల అప్పు తీర్చివేసి, మూడు వేల రూపాయల మూలనిధితో, రెండువేల రూపాయల గ్రాంథాలను ఏర్పాటు చేసి 1924 సెప్టెంబరు 1న కొత్త పఠన మందిరానికి "సారస్వత నికేతనం" అని పేరు పెట్టారు.

**సుబ్రాయ మహల్ :**

శ్రీ ఊటుకూరి వెంకట సుబ్బారావు శ్రేష్ఠిగారి సేవలకు గుర్తింపుగా వారు దానం చేసిన భవనానికి "సుబ్రాయ మహల్" అని నామకరణం చేశారు. ఆనాటి నుండి ఈ గ్రంథాలయ నిర్వహణలో నూతన శకం ఆరంభమైనదని చెప్పవచ్చును. శ్రేష్ఠిగారు అత్యంత అమూల్య గ్రంథాలను సేకరించి గ్రంథ సంపదను పెంపొందించి, పాఠకులకు అత్యంత ప్రయోజనకరంగా ఈ గ్రంథాలయాన్ని తీర్చిదిద్దారు. ఇక్కడ లభ్యంకాని గ్రంథాలను ఇంటర్ లైబ్రరీ లోన్ పద్ధతిలో మద్రాస్ "కానెమిరా పబ్లిక్ లైబ్రరీ" నుండి తెప్పించి పాఠకులకు అందజేసేవారు. శ్రేష్ఠిగారు ఈ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడమే గాక, గ్రంథాలయోద్యమంలో కూడా చురుకుగా పాల్గొనేవారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి ఉపాధ్యక్షులుగా, గుంటూరు మండల గ్రంథాలయ సంఘ అధ్యక్షులుగా పనిచేసి తన యావచ్ఛక్తిని గ్రంథాలయోద్యమ వ్యాప్తికి వినియోగించారు. 1931లో సారస్వత నికేతనం గుంటూరు మండల కేంద్ర గ్రంథాలయంగా ఎంపికైనది.

**మహాత్ముని ఆగమనం :**

గ్రంథముల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటుగా ఈ గ్రంథాలయానికి ప్రజాదరణ విశేషంగా లభించింది. గ్రంథాలయ అభివృద్ధిలో భాగంగా పాఠకులకు పఠనానికి వసతి కొరకు మరొక భవనం నిర్మించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. వెంటనే శ్రేష్ఠిగారు స్పందించి మరొక భవన నిర్మాణానికి సంకల్పం చేశారు. ఆ సమయంలోనే ఆంధ్రదేశ పర్యటన నిమిత్తం అరుదెంచిన "జాతిపిత పూజ్య బాపూజీ" 18-04-1929 న తమ పవిత్ర హస్తాలతో ఈ నూతన భవనానికి శంఖుస్థాపన చేశారు. వెంటనే గ్రంథాలయ సందర్శకుల పుస్తకం (Visitors Book) లో తమ స్వహస్తాలతో "May the Library flourish in the new building that is being errectd" అని వ్రాసి వారి ఆశీస్సులందించారు. వారి చేతకర్ర నొకదానిని గుర్తుగా బహూకరించారు. ఈ చేతికర్రనే నేటికీ సారస్వత నికేతనంలో భద్రపరచ బడింది. గ్రంథాలయాన్ని దర్శించిన వారికి ఇది స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలుగజేస్తుంది. నూతనంగా నిర్మించిన భవనానికి శ్రేష్ఠిగారి సోదరులైన కోటిలింగం శ్రేష్ఠిగారి కుటుంబ సభ్యులు ధనసహాయం చేయడం వలన ఆ భవనానికి "ఊటుకూరి మీనాక్షమ్మ కోటిలింగంశ్రేష్ఠి స్మారక మందిరం" అని నామకరణం చేశారు. ఈ భవన ప్రవేశ మహోత్సవం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారిచే జరుపబడింది. 1935వ సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌గారు గ్రంథాలయాన్ని దర్శించారు. సారస్వత నికేతనాన్ని సరస్వతీదేవి దేవాలయంగా భావించి బాబూ రాజేంద్రప్రసాద్‌గారు ఒక స్థూపాన్ని కూడా స్థాపించారు.

## శ్రీ శ్రేష్ఠిగారి నిర్యాణం :

గ్రంథాలయాభివృద్ధికి మూలస్థంభంలా నిలిచి, నిరంతరం కృషిచేసి ఆర్థిక, హార్థిక సహకారాన్నందించిన శ్రీ శ్రేష్ఠిగారు 1935 మే నెల 6వ తేదీన పరమపదించారు. అప్పటికి వారి వయస్సు 41 సంవత్సరాలు. వారి మరణశాసనం ద్వారా గ్రంథాలయానికి 9 ఎకరాల మాగాణి భూమిని దానం చేయడం విశేషం.

## కమలాంబ స్మారక మందిరం :

శ్రేష్ఠిగారి మరణానంతరం వారి సతీమణి కమలాంబగారు సారస్వత నికేతన నిర్వహణ నిమిత్తం అవసరమైన ధనాన్ని విరాళమివ్వడమే కాకుండా, శ్రేష్ఠిగారు గ్రంథాలయానికి దానం చేసిన పెంకుటింటిని స్వంత నిధులతో చక్కని భవనముగా తీర్చిదిద్ది గ్రంథాలయాభివృద్ధికి సర్వవిధాలా సహాయ సహకారాలందించారు. ఈమె కూడా తక్కువ వయస్సులోనే 1956 అక్టోబరు 7వ తేదీన దివంగతులయ్యారు. వీరి తరువాత వీరి సోదరులు కాకరపర్తి జ్వాలా నరసింహం, కాకరపర్తి సుబ్బారావు గారలు వీరి సోదరి కమలాంబగారి జ్ఞాపకార్థం వారి ధనముతోను, ప్రభుత్వ సహాయంతోను చక్కటి భవనాన్ని సుబ్రాయ మహల్‌పై నిర్మించి "కమలాంబ స్మారక మందిరం" అని నామకరణం చేశారు. వీటికి తోడుగా శ్రీ సభనం రామసుబ్బారావుగారు సేకరించిన విరాళాలతోను, ప్రభుత్వ ఆర్థిక సహాయంతోను ఒక నూతన భవనాన్ని మీనాక్షమ్మ-కోటిలింగం స్మారక మందిరం పై భాగంలో నిర్మించి దానికి బాపూజీ స్మారక మందిరం అని నామకరణం చేశారు.

1986లో గ్రంథాలయ ప్రాంగణంలోనే డా॥ కె.వి. సుబ్బారావు గారు ధర్మపత్ని డా॥ వసుంధర గారి ద్రవ్య సహాయముతో మరొక నూతన భవనం నిర్మించడం జరిగింది. ఈ భవనానికి దాత కోరికపై "శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం" అని నామకరణం చేయడం జరిగింది. ఈ భవనం పై అంతస్తుకు శ్రీమతి అంత్యం శారదాదేవి గారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయం అందజేశారు. వీరి ఆర్థిక సహాయం మరియు రాజారామ్‌మోహన్‌రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ వారి రు. 50,000 ల గ్రాంటుతో పై అంతస్తును నిర్మించి, అంత్యం శారదాదేవి స్మారక మందిరంగా నామకరణం చేశారు. ప్రస్తుతం ఈ భవనం రిఫరెన్స్ విభాగంగా ఉపయోగపడుతుంది.

## పాలకవర్గం :

ఈ గ్రంథాలయ అభివృద్ధికి ప్రధాన కారణం పాలకవర్గం. పాలక వర్గం యొక్క నిస్వార్థ సేవ, అంకితభావం, తపన, తాపత్రయమే గ్రంథాలయం మూడు పువ్వులు ఆరు కాయలుగా దిన దిన ప్రవర్థమానమవడానికి కారణభూతమయింది. 1918 నుండి శ్రేష్ఠిగారు కొంతకాలం కోశాధికారిగా, కొంతకాలం కార్యదర్శిగా ఉండేవారు. 1924 నుండి మరణించే వరకు అనగా 1935 వరకు అధ్యక్షులుగా కొనసాగి ప్రధాన బాధ్యతలన్నీ తానే స్వయంగా నిర్వహించేవారు. శ్రేష్ఠిగారి తరువాత వారి ఆదేశానుసారం వారి సన్నిహిత బంధువు, సహృదయులు ఊటుకూరి జయరాందాసుగారు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. శ్రేష్ఠిగారి కోరికపై 1926 నుండి గ్రంథ పాలకులుగా చేరిన అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారు కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి గ్రంథాలయాన్ని ఉన్నతోన్నతంగా, ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దారు. జయరాందాసుగారు దివంగతులైన పిదప శ్రీ కె.వి.డి మల్లికార్జునరావుగారు అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారి మరణానంతరం వారి మనుమలు శ్రీ ఆర్.వి. శేషగిరిరావుగారు గౌరవ కార్యదర్శిగా పదవీబాధ్యతలు చేపట్టారు. వీరిద్దరు సదవగాహనతో, సేవాభావంతో గ్రంథాలయాన్ని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దుతున్నారు.

## గ్రంథాలయ రథసారథి అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారు :

గ్రంథాలయాన్ని స్థాపించడం ఒక ఎత్తైతే, ఆ గ్రంథాలయంలోని గ్రంథాలను క్రమపద్ధతిలో పాఠకులకు అందించడం మరొక ఎత్తు. సేవా ప్రవృత్తిగల అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారు గ్రంథ పాలకులుగా ఒక దశాబ్దకాలం పాటు పనిచేసి, గ్రంథాలయానికి ఒక ఔన్నత్యాన్ని కలిగించారు. త్రికరణ శుద్ధిగా గ్రంథాలయ అభివృద్ధికి పాటుబడ్డారు. గ్రంథాలయ అభివృద్ధికి నిరుపమాన సేవాభావంతో పనిచేసే వీరికి గౌరవ కార్యదర్శి పదవీబాధ్యతలు అప్పగించారు. ఈ గ్రంథాలయాన్ని గ్రంథాలు ఇచ్చిపుచ్చుకొనే కేంద్రగా కాక, ఒక సాంస్కృతిక నిలయంగా, విజ్ఞాన కేంద్రంగా, సాహిత్య వేదికగా తీర్చిదిద్దారు. వారి సేవలకు ఫలితంగా సారస్వత నికేతనం రాష్ట్రస్థాయిలో అగ్రగామి గ్రంథాలయంగా రూపుదిద్దుకుంది. తెలుగులో గ్రంథ ప్రచురణ ప్రారంభమయిన నాటి నుండి వెలువడిన ముఖ్య గ్రంథాలు అధిక సంఖ్యలో సేకరించడంలో పంతులుగారు కృతకృత్యులయ్యారు.

పంతులుగారు సేకరించిన నిధులతో నాయునిపల్లిలోని ఒక ఇంటిని గ్రంథాలయాన్ని ఒక స్థిరాస్థిగా ఏర్పరచినారు. ఇందులో శ్రీనివాస విద్యాలయం పేరుతో ఒక పాఠశాల కూడా నడిచింది. ఆ యింటిని గ్రంథాలయ నిర్వహణ నిమిత్తం రు. 25,000/-లకు విక్రయించి రిజర్వు ఫండులో చేర్చడమైనది. పంతులుగారు కార్యదర్శిగా నున్న కాలంలో సారస్వత నికేతనం దేశవిదేశాల్లో ప్రఖ్యాతి పొంది, గ్రంథాలయ చరిత్రలో ఒక విశిష్ఠ స్థానాన్ని సంతరించుకొని ఒక జాతీయ స్థాయి సంస్థగా రూపొందింది. వీరు 1974లో ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రథమ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి, సంస్థను ప్రగతిపథంలో నడిపించారు. సంస్థకు స్వంత భవనాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయ రంగంలో వీరి సేవలకు గుర్తింపుగా 1975వ సంవత్సరంలో హైదరాబాదు ప్రపంచ తెలుగు మహాసభలలో వీరిని ఘనంగా సత్కరించారు. ఇంచుమించు ఆరు దశాబ్దాలు వేటపాలెం గ్రామానికి వెలుగు నందిస్తూ, సారస్వత నికేతనాన్ని అత్యున్నత ప్రమాణాలతో ప్రగతిపథంలో నడిపించిన పంతులుగారు ది. 12-2-1981న పరమపదించారు.

## వృత్తికి గౌరవాన్నందించిన గ్రంథపాలకులు :

### శ్రీ మేడిశెట్టి కామయ్యగారు

దాదాపు సంస్థ ప్రారంభం నుండి గ్రంథ పాలకులుగా అతి స్వల్ప వేతనంతో అర్థశతాబ్దానికి పైగా ఎంతో నిస్వార్థంగా గ్రంథాలయ సేవచేసి తమ జీవితాన్ని అంకితం గావించిన ధన్యజీవి. వీరు చేసిన గ్రంథాలయ సేవకు గుర్తింపుగా 1981లో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు నాటి వైస్ ఛాన్సలర్ శ్రీ ఆవుల సాంబశివరావుగారి ద్వారా “అయ్యంకి” పురస్కారంతో వీరిని సత్కరించారు. వీరు 1982లో దివంగతులయ్యారు.

### శ్రీ మేళ్ళచెరువు ఆంజనేయశర్మ గారు

40 సంవత్సరాలు గ్రంథపాలుకులుగా అతిస్వల్ప జీతంతో గ్రంథాలయానికి సేవచేసి తమ జీవితాన్ని ధన్యత గావించుకున్నారు. వీరు గ్రంథాలయానికి చేసిన సేవలు మరువలేనివి, మరపురానివి.

### శ్రీ కొలిశెట్టి సుబ్రహ్మణ్యం గారు

వీరు 1954 లో గ్రంథపాలకులుగా పదవీబాధ్యతలు చేపట్టి ఇటీవల పదవీవిరమణ చేసేంతవరకు వారు గ్రంథాలయమునకు చేసిన సేవ అనిర్వచనీయము. పదవీబాధ్యతలను వృత్తిగాగాక సేవాప్రవృత్తిగా స్వీకరించి అతితక్కువ గౌరవ వేతనంతో గ్రంథాలయానికి విశేష సేవలందించారు. గ్రంథాలయానికి ।దీఖిలిని లేకపోయినప్పటికీ వీరే ఒక ।దీఖిలిని గా పనిచేశారు. వీరి సేవలను గుర్తించి 2001లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంవారు ప్రతిభాపురస్కారంతో గౌరవించారు.

**గ్రంథాలయ ప్రత్యేకతలు :**

1. ఈనాడు ఆంధ్రప్రదేలో నెలకొని వున్న గ్రంథాలయాలలో ఉత్తమ గ్రంథాలు సేకరించడంలోను, గ్రంథాలను భద్రపరచడంలోను సారస్వత నికేతనం ప్రథమస్థానంలో వున్నది.
2. తెలుగులో ముద్రణ ప్రారంభమైన నాటినుండి వెలువడిన ఉత్తమ గ్రంథాలలో చాలావరకు మొదటి, చివరి పేజీలతో సహా భద్రపరచబడి వున్నాయి.
3. బ్రిటీష్ పాలకులు నిషేధించిన ఉన్నవ లక్ష్మీనారాయణగారి నవల "మాలపల్లి" నాలుగు వాల్యూమ్‌లను, రామరాజు పుండరీకాక్షుడు రచించిన జాతీయోద్యమ నాటకాలను కూడా సారస్వత నికేతనం ప్రతిఘటనోద్యమ స్ఫూర్తితో నాడు పాఠకులకు అందించింది. దీనిపై గ్రంథాలయంపై పోలీసులదాడిజరగడం కూడా కద్దు.
4. 1931లో సారస్వత నికేతనం గుంటూరు మండల కేంద్ర గ్రంథాలయంగా ఎంపికైయింది.
5. వ్యవస్థాపకులైన సుబ్బరాయశ్రేష్ఠిగారు ఆంధ్ర భారతీ తీర్థ పరీక్షా మంత్రిగా సారస్వత నికేతనంలో పరీక్షలు నిర్వహించేవారు. విజయనగర మహారాజుల అజమాయిషీలో ఈ పరీక్షలు జరిగేవి.
6. 1933లో గ్రంథాలయంలో అంతర్జాతీయ సహకారోద్యమ సభలు జరిగాయి.
7. 1936లో గాడిచెర్ల హరి సర్వోత్తమరావుగారు సారస్వత నికేతనంలో వయోజన విద్యాకేంద్రం నిర్వహించారు.
8. 1948లో దక్షిణ భారతదేశ వయోజన విద్యాసదస్సును కూడా సారస్వత నికేతనంలోనే నిర్వహించారు.
9. 1950లో వావిలాల గోపాలకృష్ణయ్యగారి ఆధ్వర్యంలో జర్నలిజం శిక్షణా తరగతులు కొంతకాలం సారస్వత నికేతనంలో జరిగాయి.
10. శ్రీ సి.హెచ్. రంగస్వామి అనేవ్యక్తి సారస్వత నికేతనంలో ఒక హోమియో డిస్పెన్సరీ నిర్వహించారు.
11. హిందీ ప్రచారోద్యమంలో భాగంగా హిందీ ప్రేమ మండలి పేరిట 1956లో మహ్మద్ సుభానీ గారు ప్రారంభించిన హిందీ బోధనా కార్యక్రమం సారస్వత నికేతనంలో చాలా కాలం కొనసాగింది. శిక్షణ పొందిన విద్యార్థులు, హిందీ ఉపాధ్యాయులు అనేక పాఠశాలల్లో పనిచేశారు.
12. మహిళాభ్యుదయం కోసం సారస్వత నికేతన మహిళా మండలి రూపుదిద్దుకుంది. ఈ మండలి ఇప్పటికే కొనసాగుతూ అనేక అభ్యుదయ కార్యక్రమాలు నిర్వహిస్తూ వుంది.
13. 1950లో గ్రంథాలయం వారే ప్రింటింగ్ ప్రెస్‌ను స్థాపించారు. స్త్రీ విద్యను ప్రోత్సహించే, మద్యపానాన్ని వ్యతిరేకించే కరపత్రాలు, కనుపర్తి వరలక్ష్మమ్మ ఉపన్యాసాలు ప్రచురించి గ్రంథాలయం తరపున పంపిణీ చేశారు. ధన్వంతరీ వైద్యలహరి, శాంతిదూత, మాంచాల, వేమన వంటి పలు గ్రంథాలను కూడా ప్రచురించారు.
14. ఈ గ్రంథాలయంలో 1 లక్షకు పైబడి గ్రంథాలున్నాయి.

| | |
|---|---|
| ఎ) తెలుగు, సంస్కృతం | – 69,000 |
| బి) ఇంగ్లీషు | – 28,000 |
| సి) హిందీ | – 12,000 |
| డి) ఉర్దూ, ఇతర గ్రంథాలు | – 11,000 |

15. పత్రికల్ని భద్రపరచడంలో ఈ గ్రంథాలయం అగ్రగామి. ఇక్కడ వెయ్యి సంవత్సరాల కంటే పాతవైన తాళపత్ర

గ్రంథాలు, వివిధ అంశాలకు చెందిన అనేక రికార్డులు, పురాతన పత్రికలు వున్నాయి. సంస్కృతం, ఇంగ్లీషు, తెలుగు భాషల్లో వేదాలు, 1800 సంవత్సరానికి చెందిన ఆంధ్ర మహాభారతం, ఆముక్తమాల్యద, మనుచరిత్ర, తత్త్వచింతనం, హరిత సంహిత వంటి అరుదైన గ్రంథాలు ఇక్కడ లభ్యమౌతాయి.

16. 1935వ సంవత్సరానికి చెందిన పోర్ట్ సెయింట్ జార్జి గెజిట్స్, ఇంకా ఇతర రికార్డులు ఇక్కడ వున్నాయి.
17. ఇక పత్రికల విషయానికి వస్తే, 1942 నుండి ఆంధ్రపత్రిక, 1947 నుండి ఆంధ్రప్రభ, ప్రారంభం నుండి ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర, ఈనాడు దినపత్రికలు సంపుటాలుగా చేసి భద్రపరచబడ్డాయి. 1910 నుండి ఆంధ్రపత్రిక ఉగాది సంచికలు, భారతి, గృహలక్ష్మి, ఆంధ్రమహిళ, హిందూ సుందరి, స్వతంత్ర, కృష్ణాపత్రిక, ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక, ఆంగ్లంలో మోడరన్ రివ్యూ, ఇండియన్ రివ్యూ, స్వతంత్ర, స్వరాజ్యగోష్ఠి, గాంధీ మార్గ్, జర్నల్ ఆఫ్ ఇండియన్ హిస్టారికల్ రిసర్చి సొసైటీ, భవాన్స్ జర్నల్, మిర్రర్ లాంటి పత్రికలు సుమారు 6000 సంపుటాలు భద్రపరచబడ్డాయి. ప్రత్యేక సంచికలు ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బ్రిటానికా, జూనియర్ ఎన్‌సైక్లోపీడియా, వరల్డ్ బుక్ ఎన్‌సైక్లోపీడియా, నిఘంటువులు, విజ్ఞాన సర్వస్వ సంపుటాలు, శ్యామలశాస్త్రిగారి వాచ స్పత్యము, బ్రౌన్ ఇంగ్లీషు-తెలుగు, తెలుగు-ఇంగ్లీషు నిఘంటువు (1854 నాటి తొలి ప్రచురణ), అముద్రిత గ్రంథం చింతామణి, ఆంధ్ర విజ్ఞానం, ప్రసాదు భూపాలీయం 7 సంపుటాలు, 1911 నాటి ఇంపీరియల్ గెటిటీర్ 27 సంపుటాలు లాంటి అమూల్యమైన గ్రంథరాజాలు నేటికీ గ్రంథాలయంలో పదిలంగా వున్నాయి. అపురూపమైన ప్రాచీన పద్య కావ్యాలు, నాటకాలు, జీవిత చరిత్రలు, కథాకావ్యాలు, జ్యోతిష, వైద్య గ్రంథాలు, రామాయణ, భారత, భాగవత గ్రంథాలు అనేకం లభ్యమవుతాయి.

## పరిశోధనాకేంద్రం ఈ గ్రంథాలయం :

తెలుగుభాషా సాహిత్యాలపై పరిశోధన చేసేవారికి కొంగు బంగారం ఈ గ్రంథాలయం. దేశవిదేశాల నుండి కూడా ఎందరో పరిశోధకులు ఈ గ్రంథాలయానికి విచ్చేసి విషయసేకరణ చేసుకుంటారు. పరిశోధనా గ్రంథాలయంగా సారస్వత నికేతనం అనేక విశ్వవిద్యాలయాలకు తోడ్పడుతుంది. "అందరూ విజ్ఞాన సముపార్జనకు విశ్వవిద్యాలయాలకు పరుగెత్తుతుంటే, వారి నివారణకు ఆచార్యులు సారస్వత నికేతనాన్ని సందర్శిస్తున్నారని" నాటి తెలుగు విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య తూమాటి దోణప్పగారు ఒక సందర్భంలో ఈ గ్రంథాలయాన్ని ప్రశంసించారు.

**ఇతరత్రా లభ్యంకాని అనేక పాత పత్రికా సంపుటాలు, గ్రంథాలు ఈ గ్రంథాలయంలో లభ్యమవుతాయి. అందుకే దేశంలోని విశ్వవిద్యాలయాల నుండే గాక విదేశాల నుండి కూడా పరిశోధకులు సారస్వత నికేతనాన్ని సందర్శిస్తూ వుంటారు. ఈ గ్రంథాలయాన్ని సందర్శించి విషయ సేకరణ చేసుకున్న విదేశీ పరిశోధకులు :**

1. అమెరికాలోని విస్కాన్‌సిన్ యూనివర్శిటీకి చెందిన జాన్ లియోనార్డ్. వీరు కందుకూరి వీరేశలింగం గారి రచనలు సంఘ సంస్కరణోద్యమంపై పరిశోధనచేసి ఒక గ్రంథాన్ని వెలువరించారు.
2. ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రా యూనివర్శిటీకి చెందిన డా॥ అమరేశ్వర్‌గారు "Inscriptions in Andhra Pradesh" అనే విషయంపై పరిశోధన చేశారు.
3. జర్మనీ విశ్వవిద్యాలయంలో తెలుగు భాష బోధిస్తున్న ఆచార్య జెన్సునుప్పెల్ గారు కూడా ఇక్కడి గ్రంథాలను విశేషంగా ఉపయోగించుకున్నారు.
4. జపాన్‌కు చెందిన కేకో అనే విద్యార్థిని కూడా తెలుగులో పరిశోధన చేస్తూ, తమకు కావలసిన విషయ సేకరణ ఈ గ్రంథాలయంలో చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి విశ్వవిద్యాలయం నుంచి అనేకమంది పరిశోధకులు ఇక్కడకు వచ్చి విషయ సేకరణ చేసుకొని డాక్టరేట్, యం.ఫిల్ పట్టాలు పొందినవారు వేల సంఖ్యలో వునారని తెలియజేయడానికి గర్విస్తున్నాము. ప్రతిరోజు గ్రంథాలయానికి 100 నుండి 150 మంది పాఠకులు సందర్శిస్తూ వుంటారు. ప్రతి సంవత్సరం 50 మందికి తగ్గకుండా పరిశోధక విద్యార్థులు రిఫరెన్స్ నిమిత్తం గ్రంథాలయానికి వస్తూవుంటారు. ఎంతోమంది పొరుగు రాష్ట్రాల్లో వుండే స్కాలర్స్ కూడా వారికి కావలసిన రిఫరెన్స్ మెటీరియల్‌ను లేఖల ద్వారా, ఫోన్ల ద్వారా తెలిపి జెరాక్స్ కాపీలు తెప్పించుకుంటూ వుంటారు.

ఎందరో పరిశోధకులు, పండితులు తమ జీవిత చరిత్రలలో, వ్యాసాల్లో ఈ గ్రంథాలయం పేరును, ఇక్కడివారు సేకరించిన విషయాలను గురించి ప్రస్తావించడం విశేషం. బూదరాజు రాధాకృష్ణ గారికి ఈ గ్రంథాలయంతో జీవితాంతం అనుబంధం కొనసాగింది. వారి పరిశోధనకు ఇక్కడి అరుదైన గ్రంథాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆంధ్రా యూనివర్శిటీలో పనిచేసిన ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి గారికి ఈ గ్రంథాలయంతో అనుబంధం వుంది. వారు రాసిన తెలుగు సాహిత్య చరిత్రకు రిఫరెన్స్ గ్రంథాలు అనేకం ఇక్కడ లభ్యమయ్యాయి. హిస్టరీ ఆఫ్ తమిళ్ లిటరేచర్, హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియా, ఒడియా సాహిత్య చరిత్ర, కన్నడ సాహిత్య చరిత్ర, గాథాసప్తశతిసారం వంటి పుస్తకాల కోసం ఆయన సారస్వత నికేతనాన్ని ఆశ్రయించారు. ఈ విధంగా పరిశోధకుల పాలిట కల్పవృక్షమయ్యింది.

## గ్రంథాలయ అభివృద్ధికి ఊపిరినందించిన వదాన్యులు :

గ్రంథాలయ అభివృద్ధికి తగినంత ఆర్థిక వనరులు లేకపోయినా, 1981 వరకు ప్రభుత్వ సహాయం ఎంతమాత్రం లేకపోయినా, జ్ఞాన జిజ్ఞాస గల ఉదార హృదయములు వారివంతు సహాయ సహకారాలను అందించి ఈ గ్రంథాలయాన్ని అభివృద్ధిపథంలో నడిపించారు.

1. శ్రీ వి. జయరాందాసు మరియు శ్రీ కె. సుబ్బారావు కంపెనీవారు 1943 నుండి 1975 వరకు గ్రంథాలయ నిర్వహణకు ప్రతిఏటా ద్రవ్య సహాయం అందించారు.
2. కీ॥శే॥ కె.జె. నరసింహం గారు బాలల విభాగం నిమిత్తం 1985 నుండి 1993 వరకు ప్రతినెలా వారి పెన్షన్ నుండి రు.150/- చొప్పున సహాయం అందించారు.
3. శ్రీ కె.బి.యస్. ట్రస్ట్, శ్రీ కె.జె. నరసింహం ట్రస్ట్ నుండి డాక్టర్ కె.వి. సుబ్బారావుగారు ధ॥ప॥ డా॥ వసుంధరగారు అనువార్షికంగా ఇప్పటివరకు ఒక లక్షరూపాయల విరాళం అందజేశారు.
4. అమెరికాలో స్థిరపడ్డ ఐ. రంగనాయకులుగారి కుమార్తె డా॥ ఉమావిజయలక్ష్మి 30 వేల రూపాయలు విరాళం అందించారు.
5. వేటపాలెం వాస్తవ్యులు ప్రస్తుతం యు.కె. లో వుంటున్న డా॥ గురుప్రసాద్ గారు 15 వేల రూపాయలు సహాయం చేశారు.
6. అమెరికాలో స్థిరపడ్డ డా॥ పరిగి మదనమోహన్‌గారు 15వేల రూపాయలు విరాళం ఇచ్చారు.
7. ఊటుకూరి రాధాకృష్ణమూర్తి హేమలత ట్రస్ట్ వారు 15 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.
8. పుణ్యవతి, వెంకటేశ్వర్లు ట్రస్ట్ వారు 21 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.
9. నూతికట్టు ఆంజనేయులుగారి జ్ఞాపకార్థం వారి కుమారుడు 11వేల రూపాయలు విరాళం ఇచ్చారు.
10. అమెరికాలోని నాయని సుబ్బారావు సోదరులు పోకల రామారావుగారు 10వేల రూ॥లు విరాళం ఇచ్చారు.

ఈ విధంగా ఎందరో అభిమానులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా విరాళాలనిచ్చి గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడ్డారు.

## గ్రంథ సంపదను గ్రంథాలయానికి దానం చేసిన సరస్వతీ పుత్రులు :

అనేకమంది కవులు, సాహితీవేత్తలు, విద్యాభిమానులు అనేక విలువైన గ్రంథాలను సారస్వత నికేతనానికి బహూకరించి గ్రంథ సంపదను పెంపొందించడానికి తోడ్పడ్డారు. అట్టివారిలో ముఖ్యులు తల్లావఝుల శివశంకరశాస్త్రిగారు, భారతుల మార్కెండేయశర్మగారు, భావరాజు నరసింహారావుగారు (సంపాదకులు : త్రివేణి త్రైమాస పత్రిక), ఆచార్య కర్ణ రాజశేషగిరిరావుగారు, డాక్టర్ బూదరాజు రాధాకృష్ణగారు, కళాప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గారు, కె.వి. రమణారెడ్డిగారు, ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తిగారు, ఎస్.వి. భుజంగరాయశర్మగారు, శిష్టు వెంకట సుబ్బయ్యగారు, టేకుమళ్ళ రాజగోపాలరావుగారు, టి.టి.డి. దేవస్థానం వారు, డా॥ వెలగా వెంకటప్పయ్యగారు, తెలుగు విశ్వవిద్యాలయం వారు, దేవత వేణుగోపాలశెట్టిగారు, యస్.వి. సెంట్రల్ లైబ్రరీ వారు, డి.వి.యస్. శర్మగారు. ఈ విధంగా ఎందరో మహానుభావులు గ్రంథాలయానికి అమూల్య గ్రంథాలను బహూకరించి, అభివృద్ధికి బాటలు వేశారు.

## ప్రాచీన గ్రంథాల పరిరక్షణకు ప్రాకులాట :

ప్రాచీన గ్రంథాలను, పత్రికలను పరిరక్షించవలసిన బాధ్యత నిర్వాహకుల మీద వుంది. పరిరక్షణ బాధ్యత చేపట్టకపోతే గ్రంథ సంపద శిధిలమయ్యే పరిస్థితి వుంది. నిర్వాహకుల అభ్యర్థన మేరకు ప్రాచీన పత్రికల పరిరక్షణ ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీవారు సారస్వత నికేతనంలోని దాదాపు 10 లక్షల పేజీలను కంప్యూటరీకరించి పెట్టారు. ఆమెరికా లైబ్రరీ కాంగ్రెస్‌వారు 400 పుస్తకాలను మైక్రో ఫిల్మింగ్ చేశారు. రాజారెడ్డి ఫౌండేషన్ (తిరుపతి యూనివర్శిటీ) వారు 3 వేల పుస్తకాలను కంప్యూటరీకరించారు. అంతర్జాతీయ పరిశోధకుల సౌలభ్యం కొరకు జర్మనీకి చెందిన "కొలోన్" యూనివర్శిటీ వారు సారస్వతనికేతనంలోని గ్రంథాల క్యాటలాగ్ రూపొందించ తలంచారు.

## గ్రంథాలయానికి అరకొర ఆర్థిక వనరులు :

సారస్వత నికేతనానికి సరస్వతీ కటాక్షం పరిపూర్ణంగా వుంది. లక్ష్మీ కటాక్షం మాత్రం కొరవడింది. ఊటుకూరి వెంకటసుబ్బయ్య శ్రేష్టి గారు గ్రంథాలయానికి సంక్రమింపజేసిన పొలం అమ్మగా రు.50,000/- లు, ఆకుల రుక్మిణమ్మగారు సంక్రమింపజేసిన పొలం అమ్మగా మరో రు.30,000/-లు రిజర్వు ఫండులో చేర్చగా అన్నీ కలుపుకొని ఈనాటికి రిజర్వు ఫండ్ 4 లక్షల రూపాయలు మాత్రమే గ్రంథాలయానికి వుంది.

1981లో అప్పటి రవాణాశాఖామాత్యులు మాన్యశ్రీ కొణిజేటి రోశయ్యగారి కృషితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు.20,000/-ల వార్షిక గ్రాంట్ మంజూరు చేయడంతో గ్రంథాలయ నిర్వహణకు కొంత వెసులుబాటు లభించింది. ఆనాడు ఈ గ్రాంటు లభించకపోతే బహశా ఈ గ్రంథాలయం ఇంతవరకు నడిచేది కాదేమో.

2004వ సంవత్సరంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్‌గా వున్న శ్రీ జి.వి. సుబ్బారావుగారి చొరవతో ఈ గ్రాంట్ రు.50,000/-లకు పెంచబడింది. ఈమొత్తంలో 1/3వ వంతు అనగా రు.17,000/-లు మాత్రం సిబ్బంది జీతాలకు వాడుకోవచ్చును. నేటి కాలమాన పరిస్థితుల్లో గ్రంథాలయ నిర్వహణకు ఈ మొత్తం ఏ మాత్రం సరిపోదు. బ్యాంకుల వారు వడ్డీరేట్లు తగ్గించినందున మూలనిధి నుండి వచ్చు ఆదాయం అంతంతమాత్రంగానే వుంది. ఈ పరిస్థితులలో గ్రంథాలయ నిర్వహణ కత్తిమీద సాములా తయారయింది. నిధుల కొరత నిర్వాహకులను నిర్వీర్యం చేస్తూ, అడుగు ముందుకు పడడం లేదు.

## సమస్యల వలయంలో చిక్కుకున్న గ్రంథాలయానికి చేయూత నివ్వండి :

తొమ్మిది దశాబ్దాలుగా జాతి, మత, కుల, వర్ణ వివక్ష లేకుండా విజ్ఞాన సౌరభాలను దశదిశల వెదజల్లుతూ, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ చరిత్ర ప్రసిద్ధమైన ఈ గ్రంథాలయాన్ని పరిరక్షించి భావి

తరాలకు కూడా ఉపయోగపడే విధంగా రూపొందించవలసిన బాధ్యత ప్రస్తుత తరాలమీద వుంది. "నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చా" అన్న శ్రీశ్రీ వాక్యాన్ని గుర్తు చేసుకుంటూ ఈ జ్ఞాన మహాయజ్ఞానికి జ్ఞాన జిజ్ఞాసువులు సమిధలు సమర్పించవలసిన సమయం ఆసన్నమయింది.

1. 90 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిబ్బంది అతిస్వల్ప వేతనాలతో సేవలందించారు. ఇప్పుడున్న రేట్ల ప్రకారం కనీసం సిబ్బంది జీవించడానికి సరిపడ జీతాలు ఇచ్చినా, నిర్వహణతో కలిపి సాలుకు రెండు లక్షల రూపాయలు అవసరం వుంది.

2. ఇంత పెద్ద గ్రంథాలయానికి క్యాటలాగ్ (గ్రంథసూచి) లేకపోవడం పెద్ద కొరతని చెప్పవచ్చును. ఈ క్యాటలాగు ఏర్పాటుకు కనీసం 5 లక్షల రూపాయలు అవసరం.

3. Preservation of Books - కనీసం 20 వేల గ్రంథాలను వెంటనే పరిరక్షించవలసి వుంది. కొన్ని గ్రంథాలను ఫ్యూమిగేషన్ చేయించి, బైండింగ్ చేయించాలి. కొన్నింటిని స్కాన్ చేయించవలసి వున్నది. ఈ గ్రంథ పరిరక్షణకు తక్షణ చర్యగా 6 లక్షల రూపాయలు అవసరం వుంది.

4. ప్రస్తుతం వున్న గ్రంథాలకు భవనాలు గాని, ఫర్నిచర్ గాని సరిపోవడం లేదు. దీనికి గాను నూతన భవనం ఒకటి ఏర్పాటు చేసి, ఫర్నిచర్ కూడా ఏర్పాటు చేయవలసి వుంది. ఈ నూతన భవనానికి, ఫర్నిచర్ కు కనీసం 12 లక్షల రూపాయలు అవసరమై వున్నది.

ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొని వృద్ధిలోకి వచ్చి దేశ విదేశాలలో స్థిరపడ్డవారు అసంఖ్యాకంగా వున్నారు. ఒక జ్ఞాన భాండాగారాన్ని పరిరక్షించలి అన్న సంకల్పంతో ప్రతిఒక్కరు చేయూతనిస్తే, ఈ గ్రంథాలయం మళ్ళీ పునర్వైభవం చెంది, భావి తరాలకు జ్ఞాన కాంతులు వెదజల్లే లైట్‌హౌస్ అవుతుంది.

నేను ఈ వ్యాసం వ్రాసి 20 సంవత్సరాలు దాటింది. ఈ మధ్యకాలంలో గ్రంథాలయంలో చాలా మార్పులు సంతరించుకున్నాయి. కంప్యూటరీకరణ లాంటి సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నారు. 2019 అక్టోబరు 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. "వై.యస్.ఆర్. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్" అవార్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రంథాలయానికి అందించింది. 10 లక్షల రూపాయల నగదు కూడా అందించడం విశేషం. కార్యదర్శిగా గ్రంథాలయంలో విశేష సేవలందిస్తున్న ఆర్.వి. శేషగిరిరావుగారు కాలం చేశారు.

ప్రస్తుత పాలకవర్గం శ్రీ కె.వి.డి. మల్లికార్జునరావు గారు అధ్యక్షులు, శ్రీ పల్లపోలు వెంకటేశ్వరరావు గారు కార్యదర్శి, శ్రీ కాకరపర్తి చంద్రమోహన్ గారు సంయుక్త కార్యదర్శి, శ్రీ కాకరపర్తి శ్రీనివాసరావు గారు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్నారు.

శ్రీమతి దగ్గుబాటి శ్రీవల్లి గారు, కుమారి శ్రీరాం పద్మజ గారు, శ్రీ పింజల శాంతారాం గారు గ్రంథ పాలకులుగా గ్రంథాలయాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నారు.

సర్వేషామేవ దానానాం జ్ఞాన దానం పరం స్మృతం.



# అన్నార్త విద్యార్థులకు అన్నపూర్ణ గొల్లపూడి వారి హాస్టల్

**గుత్తి విశ్వేశ్వరరావు,**
విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు, దేశాయిపేట.
అధ్యక్షులు, అనాధ వృద్ధ శరణాలయ కమిటి, నీలకంఠపురం.

"విద్యారత్నం మహాధనమ్", "అన్నం పరబ్రహ్మ స్వరూపమ్" అన్నవి ఆర్యోక్తులు. వేటపాలెం పరిసర ప్రాంత ప్రజల పూర్వజన్మ సుకృతంగా ఇద్దరు మహాదాతల సత్సంకల్ప సదాశయ ఫలితంగా పై విద్యాన్న సంపదలను పొందే మహాభాగ్యం ఈ ప్రాంత విద్యార్థులకు మాత్రమే దక్కింది. మట్టిలో మాణిక్యాల్లా వున్న వేటపాలెం పరిసర ప్రాంతాల పిల్లల్ని వెలికి తీసి, వెన్నుతట్టి, సానపట్టి వారి చీకటి బ్రతుకుల్లో విద్యా వెలుగుల్ని నింపి ఆ వెలుగుల జిలుగులను ఖండ ఖండాంతరాల్లో ప్రసరింపజేయడం కోసం "రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టిగారు 1921లో వేటపాలెంలో విద్యాసంస్థను స్థాపిస్తే" ఆ విద్యా మహాధనాన్ని పొంది జ్ఞానైశ్వర్యులు కావాలనే తలంపుతో పరిసర ప్రాంతాల నుండి విద్యార్జనకు వచ్చే నిరుపేద బాలబ్రహ్మలకు పరబ్రహ్మ స్వరూపమైన అన్నాన్ని మధ్యాహ్న సమయంలో ఉచితంగా అందించి వారి కాలే కడుపులను చల్లబరచడం కోసం "దానగుణ శీలురు గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠిగారు 1933లో ఉచిత మధ్యాహ్న భోజన హాస్టల్‌ను స్థాపించారు". ఈ రెండు ధార్మిక సంస్థలు ఈ ప్రాంత విద్యార్థుల పాలిటి కల్పవృక్షంగా, కామధేనువుగా విరాజిల్లుతున్నాయి.

బండ్ల బాపయ్యశెట్టి గారి అమృత హస్తాలతో 1921లో మిడిల్ స్కూల్‌గా స్థాపించబడిన విద్యాలయం అంచెలంచెలుగా ఎదిగి 1946లో హైస్కూల్‌గా, 1961లో హయ్యర్ సెకండరీ స్కూల్‌గా, 1969లో జూనియర్ కళాశాలగా, 1980 నాటికి డిగ్రీ కాలేజీగా దినదిన ప్రవర్ధమానమై శతవసంతోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడానికి సర్వ సన్నాహాలతో సంసిద్ధమైంది. దేశ విదేశాలలో వున్న ఇక్కడ చదివిన విద్యార్థులు ఈ మహోత్సవాల్లో భాగస్వాములై మధుర స్మృతులను పంచుకోవాలనే ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు. వారిలో అధిక భాగం విద్యార్థులు గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠి గారి హాస్టల్‌ని మరువనివారు, ఆ భోజనం రుచి మరిగినవారే ఉన్నారనడం అతిశయోక్తి కాదు. నవరసభరితమైన భోజనాన్ని అందిస్తున్న ఈ హాస్టల్ నవదశాబ్దాలు పూర్తి చేసుకొని నిరతాన్న దానంతో నిరుపమానంగా వర్ధిల్లుచున్నది. ఈ విద్యాన్న దాతలిరువురూ అమరజీవులు, ఆదర్శమూర్తులు.

## రాధాకృష్ణయ్యగారి విద్యాభ్యాసం :

శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠిగారు సనాతన వైష్ణవ, ధార్మిక, పరోపకార పరాయణత్వ సంపన్న కుటుంబంలో జన్మించారు. వారి విద్యాభ్యాసం మద్రాసులోని హిందూ థియోసోఫిల్ స్కూల్లో జరిగింది. అక్కడ పొందిన శిక్షణ ద్వారా చదువుతోపాటు ఉన్నత సంస్కారాన్ని పుణికి పుచ్చుకున్నారు. ధార్మిక విద్యతోపాటు వినయ విధేయతల్ని, మానవతా విలువల్ని వంట పట్టించుకున్నారు. అక్కడ విద్యాభ్యాసం చేసే పేద విద్యార్థులు పడే యిబ్బందుల్ని గమనించారు. వాళ్ళకు చేతనైన సహాయం అందించారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో ఆ విద్యార్థులు భోజనం కోసం పడుతున్న పాట్లు శ్రేష్ఠిగారి మనసును కలచివేసేవి. అప్పటి ఆ ఆవేదన నుండి పుట్టకొచ్చిన ఆలోచనే శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠి ఉచిత మధ్యాహ్న భోజన హాస్టల్.

## శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్య మధ్యాహ్న భోజన హాస్టల్ :

మొట్టమొదటి ఈ హాస్టల్ నిర్వహణకోసం శ్రేష్ఠిగారు తన వ్యాపార సంస్థ నుండి నిధులను సమకూర్చారు. కాలక్రమంలో ఈ హాస్టల్ నిర్వహణకు ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి శాశ్వత ప్రాతిపదికన ఒక భవనమును నిర్మించి అందులో అన్ని వసతులను ఏర్పరచారు.

చుట్టుప్రక్కల గ్రామాలనుండి బండ్ల బాపయ్యగారి స్కూల్లో విద్యార్జనకు వచ్చే బడుగు బలహీన వర్గాలవారికి ముఖ్యంగా చేనేత కుటుంబాలు అధికంగా వున్న ఈ ప్రాంత చేనేత పిల్లలకు ఆకలి తీర్చిన అన్నపూర్ణ ఈ హాస్టల్. ఇక్కడ లభించే భోజనం ఎంత రుచిగా వుంటుందంటే చాలా మంది విద్యార్థులు ఇంటి భోజనం కంటే ఈ భోజనం కొరకే ఎదురుచూచేవారంటే అతిశయోక్తి కాదు. శ్రీ శ్రేష్ఠిగారు విద్యార్థులు భోజనం చేసే సమయంలో తరచుగా హాస్టల్‌కు వస్తూంటారు. నుదిటి నిండా తిరునామం దిద్దుకొని, హృదయం నిండా దయాపూరిత ప్రేమను నింపుకొని సుస్మిత వదనారవిందంతో విరాజిల్లే వారి రూపాన్ని దర్శించగానే విద్యార్థుల యెదదల్లో భక్తిప్రపూరిత కృతజ్ఞతాభావం పొంగి పొర్లేది. సాయంత్రాలు బడి నుండి ఇంటికి నడుచుకుంటూ వెళ్ళే విద్యార్థులకు ఒక్కోసారి శ్రేష్ఠిగారు చీరాల నుండి కారులో వస్తూ ఎదురుపడేవారు. ఎదురైన ప్రతి విద్యార్థి వారికి వినమ్రంతో నమస్కరిస్తుంటే వారు చిరునవ్వుతో పిల్లల్ని ఆశీర్వదిస్తూ దారి పొడవునా నీరాజనాలందుకునేవారు.

## రాధాకృష్ణయ్యగారి బాటలోనే పుత్రుడు సీతారామ్‌గారు :

శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠిగారు పరమపదించిన తర్వాత 1977 నుండి వారి కుమారుడు స్మితమితభాషి, దానగుణశీలి, సేవాతత్పరులు నిరతాన్నదాత Rtn. గొల్లపూడి సీతారామ్ గారు హాస్టల్ నిర్వహణా బాధ్యతలను స్వీకరించి ఈ హాస్టల్‌కు మరిన్ని హంగుల్ని చేకూర్చి సర్వతోముఖాభివృద్ధి గావించారు. బండ్ల బాపయ్యగారి విద్యాసంస్థలు హైస్కల్ నుండి జూనియర్, డిగ్రీ కాలేజీలుగా అంచెలంచెలుగా అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం 6వ తరగతి నుండి డిగ్రీ స్థాయి వరకు చదువుచున్న దూరప్రాంత పేద విద్యార్థులు రెండువందల మందికి ప్రతినిత్యం శ్రీ సీతారామ్‌గారు ఘృతసూపశాఖసమన్విత షడ్రసోపేతమైన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ, తండ్రిగారి కీర్తిప్రతిష్ఠలను యినుమడింపజేస్తూ నిరతాన్న దాత అని అందరిచేత కొనయాడబడుతున్నారు శ్రీ సీతారామ్‌గారు. తండ్రిగారి గుణగణాలను ఆకళింపు చేసుకోవడమేకాక ఎదుటివారి కడుపునింపి తాను తృప్తిపడే తత్వంగలవారు. ఈ ప్రాంతాల్లో జరిగే అన్న సంతర్పణలలో వారి చేయూత వుండటం పరిపాటి.

వేటపాలెంలో రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులుగా సేవలు ప్రారంభించి రోటరీ క్లబ్‌ను వేటపాలెంకు తెచ్చి అనేక సామాజిక సేవలందించారు. రోటరీ సమావేశాల్లో వీరి పసందైన విందు ఉండటం తప్పనసరి. సమీపంలో వున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకోసం అల్పాహారంగాని, భోజనంగాని తయారు చేయించుకొని వారివద్దకే కుటుంబ సమేతంగా వెళ్ళి వారికి స్వయంగా కొసరి కొసరి వడ్డించి వారితో కలిసి తిని వారి కళ్ళలోని ఆనందాన్ని తన కళ్ళలో నింపుకొనే దయార్ద్ర హృదయులు శ్రీ సీతారామ్‌గారు.

## కుటుంబ సభ్యులకూ సేవలలో భాగస్వామ్యం :

ప్రస్తుతం కాలానుగుణమైన ఆధునిక వసతులతోఈ హాస్టల్ అలరారుతున్నది. హైపవర్ గ్యాస్ కనెక్షన్, స్టీలు ఫర్నిచర్ వంటి సదుపాయాలెన్నో కల్పించి నేటికి శ్రీ సీతారామ్‌గారు ఈ హాస్టల్‌ను అభివృద్ధిపథంలో నడిపిస్తూనే వున్నారు. ఈ హాస్టల్ అభివృద్ధిలో వీరి ధర్మపత్ని ఇందిరగారు కుమారులు అందిస్తున్న సేవలు మరువరానివి. దివంగత రంగబాబు గారు ఈ హాస్టల్‌కు అవిరళమైన సేవలందించి అందరి హృదయాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. తమకున్న దానిని నలుగురికి పంచి ఆనందించే నిస్వార్థ సేవాతత్పరత ఈ కుటుంబ ఔన్నత్యానికి అద్దం పడుతుంది.

శ్రీ సీతారామ్‌గారు వైష్ణవ చక్రాంకితులు. రామకోటిని పూర్తిచేసి భద్రాద్రి రామునికి అంకితం చేశారు. రామేశ్వరం నుండి హిమాలయం వరకు గల భారతదేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలను దర్శించిన పునీతులు వీరు. వీరు పేద విద్యార్థులకు చేస్తున్న అన్నదానం ప్రపంచ చరిత్రలోనే అరుదైన విషయం. వీరు హాస్టల్ నిర్వహించే పద్ధతి శాస్త్రీయ సంగీతంలా నియమబద్ధంగా వుంటుంది.

## హాస్టల్ - నియమ నిబంధనలు :

ఈ హాస్టల్లో ప్రవేశం పొందడానికి కొన్ని నియమనబంధనలున్నాయి. విద్యార్థి వేటపాలెం నివాసియై వుండరాదు. పరిసర గ్రామాల నుండి వచ్చేవారై వుండాలి. ఆర్థిక పరిపుష్టి కలిగినవారై వుండరాదు. సనాతన సంప్రదాయతను గౌరవించే వారై వుండాలి. అలాంటివారికి మాత్రమే ఒక దరఖాస్తు యిస్తారు. ఈ దరఖాస్తులో కుటుంబ వివరములతోపాటు ఆ గ్రామంలోని యిద్దరు ప్రముఖుల సిఫారసు అవసరం వుంటుంది. దరఖాస్తుతోపాటు సర్వదేవతా స్తుతయుతమైన దైవనామ సంకీర్తనలు గల కొన్ని పద్యాలు గలిగిన కరపత్రాన్ని యిస్తారు. ఆ పద్యాలను కంఠస్థం చేసి ఒప్పజెప్పిన వారికి మాత్రమే ఈ హాస్టల్లో ప్రవేశం దొరుకుతుంది. చదువుపై శ్రద్ధగలిగిన వారికి మాత్రమే ఈ హాస్టల్లో ప్రవేశం లభిస్తుందన్నమాట. ఇలా ప్రవేశం పొందిన ప్రతిఒక్క విద్యార్థికి ఒక టోకెన్ (ఇత్తడి బిళ్ళ) యిస్తారు.

ఈ టోకెన్‌ను పొందిన విద్యార్థి ప్రతి ఉదయం విద్యాలయానికి వచ్చేటప్పుడు హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన టోకెన్ బాక్స్‌లో ఆ టోకెన్ వేసి వెళ్ళాలి. ఆ టోకెన్ల లెక్క ప్రకారం వంట చేయడం జరుగుతుంది. ఇందులో మరో గూఢార్థం కూడా వుంది. విద్యాలయంలో హాజరైన విద్యార్థికి మాత్రమే భోజనం ఏర్పాటు వుంటుంది. భోజనానికి వచ్చిన ప్రతి విద్యార్థి ముందుగా విభూది ధారణ చేయాలి. తర్వాత తన టోకెన్‌నెంరుగల కంచం గ్లాసు తీసుకొని వరుసక్రమంలో భోజనశాలలోకి ప్రవేశించాలి. ఒక బోర్డుపై ఆరోజు వడ్డించబోయే పదార్థాల పేర్లు వ్రాయబడి వుంటాయి. వడ్డన పూర్తయ్యేవరకు ఎవరూ భుజించరాదనే నియమం వుంది. వడ్డన సమయంలో కరపత్రంలోని దైవనామ సంకీర్తనం జరుగుతుంది. భుక్తికి ముందు భక్తి ముక్తి దాయకమైన దివ్యనామ కీర్తన చేయాలనేది ఆర్షధర్మం. ఆ ధర్మాన్నిక్కడ పాటించడం వల్ల విద్యార్థుల మనస్సులలో సనాతన సాంప్రదాయ విలువలు పెంపొందుతాయి. ప్రార్థనానంతరం అందరూ ఒకేసారి భోజనానికి ఉపక్రమిస్తారు.

శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠిగారి నుండి సీతారామ్ గారి వరకు పారంపర్యంగా ఘనంగా జరుపబడే "హాస్టల్‌డే" కి ఒక ప్రత్యేకత ఉంటుంది. ప్రతి విద్యా సంవత్సరం చివర్లో హాస్టల్‌డే ను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందిని కూడా ఆహ్వానిస్తారు. మంచి విందు ఏర్పాటు చేసి అందర్ని తృప్తిపరుస్తారు. ఈ కార్యక్రల్లో హాస్టల్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇక్కడ పొందే అనుభూతిని ఏ విద్యార్థి జీవితంలో మరచిపోడు. ఖండ ఖండాంతరాల్లో ఉద్యోగ వ్యాపారాల్లో వున్న ఈ హాస్టల్ విద్యార్థులు యిద్దరు కలిసినపుడు బండ్ల బాపయ్య విద్యాసంస్థల గురించి శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్య హాస్టల్ గురించి తలచుకోకుండా వుండరు. బహుశః ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి హాస్టల్ ఉండదేమో ? సూర్యచంద్రులున్నంత వరకు, కాలమున్నంత వరకు ఈ హాస్టల్ నిర్వాహకులైన గొల్లపూడి వారి వంశప్రతిష్ఠలు వుంటాయి.

అన్నాద్భవన్తి భూతాని పర్జన్యాదన్న సంభవః
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞకర్మసముద్భవః

అన్నదాతః ! సుఖీభవ !

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో

# శ్రీ చౌడేశ్వరి కళ్యాణమండపము, A/C.

Regd. No. 213/2021

మెయిన్‌రోడ్, దేవాంగపురి, చీరాల మం., బాపట్ల జిల్లా.








# శ్రీ చౌడేశ్వరి దేవాంగ సేవా సంఘం

వారి ఆధ్వర్యంలో నిర్మాణము జరుగుచున్నది దాతలు భూరి విరాళములొసంగి సహకరించ ప్రార్థన.

రు. 5,000/-లు ఆపై విరాళము ఇచ్చిన వారి పేర్లను శిలాఫలకముపై చెక్కబడును.
రు. 20,000/-లు ఆపైన విరాళము ఇచ్చిన వారి పేర్లను శిలాఫలకముపై చెక్కడంతో పాటు, వారి కుటుంబ సభ్యుల ఫోటో కళ్యాణమండపము నందు ఏర్పాటు చేయబడును.

దాతలు తమ విరాళములను బ్యాంకు అకౌంట్ నందు జమ చేయవచ్చును.

**Bank Account Name : SRI CHOWDESWARI DEVANGA SERVICE SOCIETY,**
**I.C.I.C.I. BANK, CHIRALA. A/C. No. 238601000776, IFSC Code : ICIC0002386**



అధ్యక్షులు :
**లేళ్ళ వెంకటేశ్వర్లు**
7815820209



ఉపాధ్యక్షులు :
**గుత్తి వెంకయ్య**
9290646343



ప్రధాన కార్యదర్శి :
**బట్ట మోహనరావు**
92464 61136



కార్యదర్శి :
**పన్నెం వెంకటేశ్వరరావు**
6281983567



స॥ కార్యదర్శి :
**డా॥ బట్ట సురేష్‌బాబు**
9848316662



కోశాధికారి :
**కర్ణ మోహనరావు**
9700775802

కార్యవర్గ సభ్యులు :

ఉమ్మిటి పాండురంగారావు, బొడ్డు మారుతీ వెంకట సుబ్బారావు, గొరాబత్తుని జయశంకరబాబు, నాసక కోటిలింగేశ్వరరావు, కూర్మా రాహుల్జీ, బూసం ప్రభాకరరావు, బండారు రేణుకాప్రసాద్, బండారు శ్రీనివాసరావు, యర్రా తారకరామారావు, బండారు రవికుమార్, కర్ణ హేరంబరరావు, పింజల వాసు


బండ్ల బాపయ్య విద్యా సంస్థల శతాబ్ది ఉత్సవాల
శుభాకాంక్షలతో
SAI RAMA HIGH SCHOOL
Estd : 1996 (Recognized by Govt of T.S) Cell : 9246534314
Near Flyover, Prem Nagar, New Hafeezpet - 500049
The first & the best High School in New Hafeezpet, Value Based Conceptual Curriculum and All-Round Development of the Students are Our mottos
SAI RAMA HIGH SCHOOL
DISTINCTIVE FEATURES OF SRHS
Inspiring academic excellence since 25 years in New Hafeezpet.
Tie-up with lead school (primary section) for good academic standards
Quality education at affordable fee structure
Qualified, Dedicated and inspiring faculty
A School without need of tuitions
Conducting various competitions to inculcate a Positive Attitude
"Well furnished Classrooms
NURSERY TO X CLASS

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....



## శ్రీ పింజల ప్రసాద్, విజయ దంపతులు

రిటైర్డు స్కూల్ అసిస్టెంట్ (హిందీ), బండ్ల బాపయ్య జూనియర్ కాలేజి, వేటపాలెం.






పెద్ద అల్లుడు-కుమార్తె
సత్రం వెంకట కిరణ్ - తులసి దంపతులతో
పింజల ప్రసాద్, విజయ దంపతులు

చిన్న అల్లుడు-కుమార్తె
బూసం సాంబశివరావు - పావని దంపతులతో
పింజల ప్రసాద్, విజయ దంపతులు









బండ్ల బాపయ్య విద్యాసంస్థల

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో...

# శ్రీ లేళ్ళ రఘునాధరావు

పూర్వ విద్యార్థి

**1965 - 70**

**(6వ తరగతి నుండి 10వ తరగతి)**

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో.....



**శ్రీ లేళ్ళ కృష్ణమూర్తి గారు**

Retd. Executive Engineer, Panchayat Raj

పూర్వ విద్యార్థి - 1968-75

(6th to Inter)

**శ్రీమతి లేళ్ళ గారి గారు**

పూర్వ విద్యార్థి - 1973-75

(Inter)



# సంవత్సరంలో 365 రోజులు నేను బడికి వెళ్ళేవాడిని

**VEERAMALLU BODDU,**
Ph.D., PE, BCEE, FAIC, FAIChE

**I express my sincere gratitude to BBHVS and describe some fond memories from my school days during 1968-75! I tried to be informative by telling actual incidents, but with subtle messages!**

**Gratitude:** I am so grateful for Sri Bandla Bapaiah Hindu Junior College! The proximity, and the free education made all my brothers and sisters educated through SSC/SSLC/HSSC! Our family is only one of the thousands of families who benefited from this magnificent institution! Certainly, my sisters would not have gone out of the village to pursue their high school. I am sure there were many other families in similar situation. The BBH Jr College and the ZP Girls' High School are blessings to Vetapalem and surrounding villages. The faculty were dedicated to teaching and cared for the welfare of the students and their families. The parents felt safe sending their children to the schools! They were confident that their children were getting good education, discipline, and human values! My family is so grateful to the visionary Late Ravu Saheb Sri Bandla Bapaiah garu, and the institution. He believed in education is the first step for social and economic uplift! He realized the need to educate the future generations of the village and realized the importance of having an accessible school in the village! He believed that education opens the doors to the world, economic freedom, and social elevation! I am sure he might have strived very hard with the logistics to establish the institution! Many of his peers have shared his vision and helped him realize his dream. He is certainly a Man with a Mission, "Karana Janmudu!" We shall pray for the Eternal Peace to the Great Soul! Om Tat Sat!

Ever since the original middle school was established, it grew leaps and bounds and became a degree college! The direct descendants of late Sri Bapaiah garu continued their dedication to the noble cause of educating the future generations and sustained the mission of the founders. All the committee members over the years served the institution with extraordinary dedication! The selfless service of the many over the century, must be recognized with reverence!

The current president of the BBHVS, Col. Sri Bandla Ankaiah Chetty garu, is a grandson of the Founder! His service, as a Colonel is well recognized and appreciated by his peers and colleagues! Even while in the service, he was associated with BBHVS and its growth and sustainability! Col. Ankaiah garu and the committees steered the institute through the years while keeping up with the technical advances and changing demands of the society. I express sincere gratitude for his dedicated service! Salutations Colonel Sir! We wholeheartedly appreciate your service and pray for your great health and happiness always! We pray for Eternity to our beloved Institute and every resource it needs to continue providing quality education to the future generations!

We should also sincerely recognize Late Sri Gollapudi Radhakrishnaiah Shreshti garu and his heirs for addressing the important need of feeding the students who come from surrounding villages! Late Sri Radhakrishnaiah Shreshti garu realized the need and started the free mid-day meals program, with his own resources! Heirs of Late Sri Radhakrishnaiah Shreshti garu, Rtn. Sri Gollapudi Sitaram garu continues the program with the same gist and enthusiasm! Thank you Sitharam garu! Due to your kindness and great service, many students can continue their studies and become productive members of the society! అన్నదాతా సుఖీభవ!, May God Bless you with great health and happiness, and bounties to continue with the free mid-day meals program!

Our teachers really enjoyed teaching the subject matter! They cared for students' wellbeing and provided us with complete education! We are lucky to receive సమగ్ర, సమతుల్యమయన **diverse** education with values! BBHVS and our teachers provided us with many aspects of education! లలిత కళలు, వ్యాయామము, NCC (Navy and Army), and crafts, and regular Drill classes! I hope BBHVS will be able to continue with such an

integrated education required for overall development of a student! BBHVS should be proud of its past and be a leader in educating the future generations!

My sincere appreciation and thanks to Sri Batta Mohana Rao garu, the convenor of the souvenir committee, and the members for their voluntary and enormous effort in bringing this excellent souvenir! This beautiful souvenir will stay as evidence (అక్షరసత్యం) in appreciation of the BBHVS service of a century! The centennial celebrations committee, led by Rtn. Sri Gollapudi Sitaram Shreshti garu as the chair and assisted by Dr. Satram Malleswara Rao garu, as vice chair, and several other active members. They well planned the celebrations and maintained the enthusiasm to get the attendee registered, raising funds, and planning the details of the events and associated logistics!

*No one wants to die, but everyone dies!*
*Even the one who wants to go to heaven, doesn't want to die-*
*But before you die, do something good, people will remember even after you die!*
*Ravu Saheb Bandla Bapaih garu will be remembered forever, because of his deeds!!*

**Some memorable events as I recall**:

Our house is just in front of the BBH. Jr College. I used to go to BBH Jr. college almost 365 days in a year! Sometimes it was just to play in the playground, or to watch others play. During the fruiting season mainly to gather and eat the Neredu pandlu! Sports like Volleyball. Kabaddi, Badminton, football, wall-ball, or just walking and running in the field is a yearlong pastime for many! I had the opportunity to watch the NCC cadets doing synchronized marching or just the kadam-taal (?)! BBHS provided a platform for learning Lalitha kalalu (fine arts), and hand crafts, as well! It provided me with valuable experience and opportunities to interact with people of different walks! I was able to interact freely the supporting staff as well as the principals! BBH Jr College and its committees managed the school well and unified the community to educate thousands of students for free!

**My education at BBH Jr. College, the early years!**

It all happened when I was just about nine years old! I was working hard on my skills of playing marbles game (గోలీల ఆట) in front of the BBH Junior College, near the south entrance of the Gollapudi vari Open Air Theater. I had the intent to become an expert in playing marbles game and represent Vetapalem at the Olympics గోలీల ఆట! Of course, my other favorite game was బిల్లంగోడు (aka గిల్లీదండి, కర్ర-బిల్లా)! It was late summer evening, about 5:30-6:30 PM, I heard a loud and succinct voice, "రేయ్ వీరమల్లూ, ఇటు రారా!" I knew the familiar voice and tone, Oh My God! (OMG!), it is Nandam annaiah! (I am "*Babu or Babulu*" for my friends and neighbors!) I just turned around, threw my marbles on the ground, and ran towards Nandam annaiah! I had mixed reactions, fear, and respect at the same time! Nandam annaiah, (Annaiah, yes, our grandfathers were brothers), said briskly, "నాన్నతో చెప్పు నేను చెప్పాననీ! రేపు ఉదయం 9 గంటలలోపు కాలేజ్ ఆఫీస్‌కి వెళ్లి, నీ పేరు చెప్పు, ప్రవేశ పరీక్ష తీసుకో! అన్నీ అక్కడకు వెళ్ళాక చెప్తారులే, again he emphasized, నాన్నతో చెప్పు నేను చెప్పాననీ!" He walked away without any other words! I didn't have any clue, but I heard the phrase ప్రవేశ పరీక్ష.

My mother woke me up at 5 AM, as usual, then I completed the usual bath, పూజ, తరువాత చద్ధిఅన్నం for breakfast, and off you go! So, I went to BBH Jr College by 9 AM and went to the office! I saw about 15-20 kids were to take the test. I met my first new high school friend, a friendly kid who talked to me, a Urdhwapundradhari, with a red niluvu namam, కొదమగుంట్ల మురళీగోపాలకృష్ణ (KMGK),( s/o శ్రీ సంపత్కుమారాచార్యులు మాస్టర్ గారు, BBH Jr College సంస్కృతాంధ్ర పండితులు.). (I like to mention that I admired శ్రీసంపత్కుమారాచార్యులు మాస్టర్ గారు a lot. శ్రీ సంపత్కుమారాచార్యులు మాస్టర్ గారు మరియు శ్రీ కృష్ణమాచార్యులు (drawing) మాస్టారు ఇద్దరు మాత్రమే ఎప్పుడూ నిలువు నామంతో ఉండేవారు. నేను రోజూ గంధం అడ్డబొట్లు (త్రిపుండ్రం) తో పాఠశాలకు వెళ్లేవాడిని). I heard for the first time విభక్తిప్రత్యయాలు, while KMGK was reading the విభక్తిప్రత్యయాలు out loud. I liked them, funny and like a rhyme! "డు. ము, వు, లు -ప్రథమ విభక్తి: నిన్, నన్, లన్, కూర్చి, గురించి - ద్వితీయ విభక్తి; చేతన్, చెన్, తోడన్, టన్,- తృతీయ విభక్తి; ... అందున్, నాన్- సప్తమి విభక్తి- మొదలైనవి." Guess what! On the test, the question was to write ప్రత్యయములు for the following two విభక్తులు, (1) తృతీయ మరియు (2) సప్తమి! Bingo! I could answer two questions correct by listening to others! (ఇదే సజ్జనసాంగత్యఫలమేమో!) I did not realize that I

could remember a lot just by listening to others! Other parts of the test were simple Math, Science, Social Studies, and English, very elementary topics! English was simple, such as write the English words for పిల్లి, కుక్క, రాముడు మంచి అబ్బాయి! and translate "Rama Killed Ravana," and similar! I felt that I was lucky!

Well, moving on with my entrance to BBH Jr College, the next day was a Sunday after the Entrance exam. I went to pick up some Neredu pandlu at the famous trees at BBH Jr college. At about 9 AM, a few guys who had taken the test the day before were looking at the ప్రవేశ పరీక్ష ఫలితాలు on a board right under the arch of విద్యారత్నం-మహాధనం of the main building! I was ranked No. 6. I was told by others present that they would admit at least the first ten rankers. During the following week, I was to register for the 6th class at the BBH! When I met Nandam annaiah, he took me to Sri chinna Z.V. master and asked him to help me with filling the form for the 6th class admission. It took less than 15 minutes, but it was a life-changing event for me. I was sad to leave all my 4th-class elementary school friends and teachers, but it was only for a few days! I met some new friends! I already knew most of the teachers at BBH Jr. College as I used to see them often while they enter or leave BBH Jr College, or when they stop by at our cycle shop and talk to my father (Late Sri Chenchunadam) or babai (Late Sri Surendranadam)! My class teacher during my 6th class was Sri Bandaru Subbarao Garu (Section A) for Science and English, Sri Banda Veeraiah master garu for Social Studies (the kindest of teachers I met in my life!).

**Prasnalu, prasnalu, vedhava prasnalu, and choppadantu presanalu…**

Why did you spank me sir?

Late Sri Bandaru Subbarao master garu was my class teacher during my 6th class (1968-'69). I was the section A topper. Used to get 25/25 in my science class tests. One day, I got only 23/25 in science, still it was the highest in the section. I received three spankings with a cane! Then I asked why he beat me? He said that I could score the maximum of 25, but I scored only 23. not 25/25! He said I was neglecting my studies, so the punishment! I very much appreciated his intent and the attention! Teachers took their students' performance very seriously!

Madam Kosanum Nagamamba garu: We were the first students in her the 8th class when madam Garu joined BBH Jr College. I was a frontbencher in the class. She was our new Social Science teacher! Her first question to the class was asking what we understood by Social Studies (if I recall correctly). As usual, I raised my hand and said, studying the history of societies and the study of social systems (Sanghams) and social organizations. Just paraphrasing, she smiled and was glad, at least I guessed, and tried to respond and get the conversation started. She always encouraged questions and discussions!

Sri K. Suryanarayana (KSN) Murthy garu asked "Can anybody tell me what I am thinking now?"

I guess it was during my eighth class, Sri KSN master after a brief lecture he asked a difficult question about a lecture he gave on a previous day? None of us responded to the question or said anything! Master garu was somewhat disappointed! After a few minutes, he simply asked, "guys, do you know what I am thinking?" Nobody said anything, again! Then I slowly said that you are wondering if anybody even attempt to answer your question sir! Then he said, to my surprise, "Exactly!", he also commented that "నువ్వు పైకి వస్తావురా బొడ్డోడా!" Those words gave me so much boost to my confidence, and to think differently, not just to answer a question! Thank you, Sri Kommireddi, master garu for your help!

Sri AVL Master Garu: చొప్పదంటు ప్రశ్నలు! AVL master garu was an excellent teacher! If you listen to his lectures, you never need to read the textbook again! I was lucky to have him as my physical science teacher from 8th class through Intermediate! However, I used to ask a lot of questions, generally any class! I firmly believed in if you ask a question, you may be looked upon as a stupid at that moment, but if you don't ask the question, you will have to remain stupid forever! I might have asked some silly question one day, AVL master garu said stop your చొప్పదంటు ప్రశ్నలు! I immediately asked, mastaru, "చొప్పదంటూ ప్రశ్న అంటే ఏమిటీ?" He realized that I was not reacting, but I was asking a genuine question and I was honestly ignorant! He answered my question, with patience! He explained "నీ బోటి వాడు, వొక ఆవు దూడ నోట్లో ఆరడుగుల చొప్పదంటుని పెట్టి, దాని వెనుకకు వెళ్లి, నేను ఆరు అడుగుల చొప్పదంటు ఈ మూడు అడుగుల దూడ నోట్లపెడితే ఇంకా బయటకు రాదే" అని అడిగాడు! "Thank you master garu, you clarified so many of my doubts, provided such a freedom to ask questions! I am forever grateful to you; your patience and tenacity has no comparison!

We had excellent teachers all along, they all put their souls to teach us! Some teachers had unique phrases or style they used in the classrooms! Recollecting (on the lighter side) those phrases really take us back to the good old school days! I am listing a few of them here, without any offense or showing disrespect!

Sri Ranganayakulu Gupta (Hindi master) garu, such a gentleman, used to read the Hindi sentences and translate them into Telugu "అంటే...... అన్నమాట". In the class some students used to count the total number of అన్నమాటలు! There were never తమ్ముడు మాటలు. If their numbers tally, they all were listing in the class! Chemistry Madam Karanam Pramila Devi (KPD) garu used to give lectures with a lot of focus and clarity, but often she used to use the phrase "ఎంత ధైర్యం అబ్బాయి నీకు? నా క్లాస్ లోనే అల్లరి, కబుర్లు , చెప్పేది విను."

Sri Lolla Sreerama Murthy (LSR) master garu- made learning English very simple! If we hear "Oh you, oh you fellow!" means that fellow was not behaving or listing to the lecture! Apart from being a great English lecturer, he is a great stage artist, and organizer, used to lead the annual వైజ్ఞానిక ప్రదర్శనలు! Many of you may know, that he has been the curator for the Lalitha Kalasamithi, Vetapalem, which is a famous organization promoting lalithakalalu, part of సమగ్ర విద్య! He provided free tuition and coaching to many deserving students! An all-round very nice and talented, and a kind human! He helped our family members with free tuition and advised us on so many occasions! We are forever grateful to LSR master garu! He and Sri Palagani master garu spent many hours identifying students and rehearsing with them to perfect the patalu, padyalu, and natikalu! Just by watching the rehearsals at Gollapudi vari Ashramam, Open Air Theater, and at College, I developed interest in fine arts. My first stage introduction was by Sri Palagani master with a Bhangra dance, during my seventh class. During my eighth class, I acted as Kantam, the heroine, in the playlet "Kantha Das, BA" (Directed by Sri Boddu Sanjeeva Rao master garu). These acting experiences helped me with getting rid of stage fear and gave me confidence in acting at IIT Kanpur, and at Urbana Civic Center, USA- (Acted, directed, and wrote playlets). The education I received at BBH Jr College is not just bookish, I was a cadet in NCC Navy which taught me to be disciplined and stay physically fit. Our education was multi-pronged, I call it సమగ్ర విద్య!

At school, I had some great role models! I tried to emulate Sri Pinjala Mallikarjuna Rao, son of Sri Pinjala Dakshina Murty master garu, Sri A. Sreenivasa Murthy garu, and Son of Sri AVL Master garu. I followed them all the way to REC (NIT) Warangal. Some of my classmates, from 6th class through B. Tech were Sri Pinjala Siva Nageswara Rao (PSN Rao) and Sri Lella Krishna Murthy (LKM) garu. BBH provided me few great life-long friends!

I had memorable experiences with so many of the teachers, lecturers, staff members! To list a few Sreeyuthulu Thota Sankara Rao (TSR) garu, Chital Koteswara Rao (CKR) garu (my math tuition master garu, who enforced that hard work is needed to be successful), Atchyutani Seshagiri Rao (ASR) garu (10th tuition). I had great Telugu Teachers Sri Pinjala Somasekara Rao garu, Sri Kadem Venkata Subbarao garu, Sri Sampathkumaracharyulu garu, and Sri BRV Rao garu. My Sanskrit teacher, Sri Nandula Seshagiri Sharma garu. My Hindi teachers were M/S Vutukuri Suryakumari garu and Chunduri Ranganayakulu Gupta garu.

**Briefly about me:** After my SSC and Intermediate at BBH Jr College, I attended REC Warangal to receive my B. Tech (1975-80), IIT Kanpur to get an M. Tech (1980-82), and the University of Missouri, USA to receive a Ph.D (1982-88), all in Chemical Engineering. I worked at the Univ. of Missouri, Univ. of Cincinnati, and the Univ. of Illinois at Urbana-Champaign, at various capacities, but mostly Research and Teaching. I worked for the US Army Corps Engineers, US Dept of Agriculture (Research Chemical Engineer and Director), and currently with the US Environmental Protection Agency. I have published about 95peer-reviewed journal articles, co-authored four books, five patents, and presented more than 100 conference presentations and papers in proceedings. I am grateful to the BBHVS, for providing an excellent free education to me and my family members: my brothers Sri B. Sivaprasada Rao (BE Mechanical), B. Nagalingam (B. Tech, Chemical, MS. Environmental, Canada/USA), B. Biksha Rao, and Late B. Dharma Rao. My sisters Smt. P. Atchamaba, Late Smt. Jagadamba, and Late Smt. V. Veeramamba. We all are lucky to have such a great educational institute next to our home in Vetapalem!

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....





బండ్ల బాపయ్య విద్యాసంస్థల మాజీ కమిటీ సభ్యులు

కీ॥శే॥ బండ్ల బసవ సుబ్బారావు ధ॥ ఆదెమ్మ గార్ల దివ్య ఆశీస్సులతో....

**బండ్ల బాపయ్యశెట్టి,**

పూర్వ విద్యార్థి : ఇంటర్ - 1985-87

**బండ్ల పార్వతీకుమారి**

పూర్వ విద్యార్థి : ఇంటర్ - 1989-91

**బండ్ల బాలసాయి రుత్విక్**

పందిళ్ళపల్లి.



Alumni from the family of

# KODURI RAMALINGAM

ANUMALLIPETA, VETAPALEM. Ph. : 9959598182



**Bapisetty**
1949 - 55
VI to SSLC



**Haranadha Babu**
1953 - 59
VI to SSLC



**Samrajya Lakshmi**
1958 - 60
IX & X Class



**Lalitha Maha Lakshmi**
1962 - 63
IX Class



**Ekambareswara Babu**
1960 - 66
VI to HSLC



**Rama Prasada Rao**
1966 - 73
VI to Inter



**Krishna Kumari**
1980 - 82
Inter



**Rekha Rani**
1984 - 86
VIII & IX Class



**Sudha Rani**
1992 - 95
B.Com.,



**Radha Rani**
1986 - 90
VI to IX Class



**Mahesh Babu**
1986 - 90
VI to IX Class




**Siva Sankar Babu**
1998 - 2001
B.Com.,



**HSLC 1965-66 Batch (A - Section)**

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....




# గుత్తి వారి వంశ వృక్షము, పందిళ్ళపల్లి

అది 1880వ సంవత్సరం, పందిళ్ళపల్లి గ్రామం,
ఆ గ్రామంలో **గుత్తి రామయ్య, పేరక (గుత్తి) ఆదెమ్మ** దంపతులకు 6గురు పుత్రులు జన్మించారు.
ఈ 6గురు పిల్లలు మరియు వారి పిల్లలు రావుసాహెబ్ బండ్ల బాపయ్యగారి స్కూలులో
చదువుకొని ఆపైన ఉన్నత విద్యను అభ్యసించి నేడు దేశ విదేశాలలో స్థిరపడ్డారు.
వీరందరి మధ్య సత్సంబంధాలు ఉన్నా
**అందరికి బంధుత్వాల గురించి తెలియజేయాలనే ఆకాంక్షతో**
శ్రీ గుత్తి భానుమూర్తి, శ్రీ కర్న దిలీప్, శ్రీ పేర్నేటి రాంప్రసాద్, శ్రీ సిరి పబ్లికేషన్-మచిలీపట్నం
వారి సహకారంతో ఈ సంవత్సరం (శుభకృతు నామ సంవత్సరం) అక్టోబరు నెల వరకు
దాదాపుగా 750 మంది పేర్లు వారి ఫొటోలతో ముద్రించేందుకు సిద్ధం చేయడమైనది.
దీనికి సహకరించిన వారందరికీ మా హృదయపూర్వక ధన్యవాదములు.

## శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో...




## 1992 S.S.C. BATCH

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో...

*Rama Rao Pallapolu* Cell : 09440067776, 09246201958

**ULTRON ELECTRONICS**

*Pioneers in Power Electronics*

Manufacturers of :

- D.C. Regulated Power Supplies
- ARC Lamp Power Supplies
- SMPS & DC to DC Convertors
- Electronic & Solar Inverters
- Automatic Battery Charges
- Frequency Converters
- Servo Stabilizers
- Solar Power Controllers




**Office Address :** # 1-8-31, North Kamala Nagar, Near Sub. Register Office, Kushaiguda, E.C.I.L. (Post), Hyderabad-500 062.
Ph. : 040-42025909, Email : Info@ultronelectronics.in Sales@ultronelectronics.in, www.ultronelectronics.in



# చదువుకు తొలి మెట్టు బండ్ల బాపయ్య స్కూల్

**డా॥ కట్టా గోపాలకృష్ణమూర్తి,** PhD.,
పూర్వ విద్యార్థి

మా స్వగ్రామం పందిళ్ళపల్లి. కట్టా నారాయణ స్వామి, ఆదిలక్ష్మీ దంపతులకు 1936లో జన్మించాను. నా చదువు బండ్ల బాపయ్య స్కూల్‌తో ప్రారంభమయ్యింది. ప్రతిరోజు స్కూల్‌కి వెళ్ళడానికి పందిళ్లపల్లి నుండి కాలినడకన బయలుదేరి వచ్చేవారం. బాపయ్యగారి స్కూలుకు వెళ్లాలంటే రెండు మైళ్ల దూరం కాలినడకన వెళ్ళాల్సిందే. ఉదయం వెళ్ళడం, సాయంత్రం రావడం పరిపాటిగా మారింది. కాలినడకన వెళ్ళే దారిలో బాటకు ఇరువైపులా జీడిమామిడి తోటలు, మర్రిచెట్లు ఇంకా ఎన్నో రకాల పెద్దచెట్లు ఉండేవి. స్కూల్ నుంచి తిరిగి ఇంటికి వెళ్ళేటప్పుడు అత్తి చెట్టు నుండి పళ్ళు కోసుకొని మా అమ్మకు ఇచ్చేవాడిని. ఆ పండ్లను చక్కగా వండి కూర చేసేది. స్కూల్ చదివే రోజులలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఎంతో స్ఫూర్తిని కలిగించాయి. ఆ చదువే ఇంజనీరింగ్‌లో చేరేందుకు తొలి మెట్టుగా నిలిచింది. బాపయ్యగారి స్కూల్‌లో చదువు మొదలు పెట్టడం నా గొప్ప అదృష్టం. నా ఉన్నత స్థితికి దోహద పడిన అప్పటి టీచర్లకు, కళాశాల యాజమాన్యానికి నా ధన్యవాదాలు.

నేను మద్రాసులో B.Sc., Honours Statistics చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాను. దాంతో కలకత్తాలో గల ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ అడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ స్టాటిస్టికల్ కోర్సులో రెండవ సంవత్సరంలో చేరాను. ప్రభుత్వం స్టైఫండ్ కూడా రావడం జరిగింది. యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో PhD., పూర్తి చేశాను.

బండ్ల బాపయ్యగారి స్కూల్ స్ఫూర్తితో నేను అంచలంచలుగా ఎదిగి నేను విదేశాలలో ప్రొఫెసర్ స్థాయికి చేరుకోగలిగాను. తెలుగన్నా, తెలుగు కవితలన్నా నాకెంతో ఇష్టం. అమ్మ జ్ఞాపకాలు అనే పుస్తకాన్ని నేను రచన చేయడం జరిగింది. దాన్ని కన్నడ, పోర్చుగీస్, ఉర్దూ, అరబిక్ భాషలలో కూడా అనువదించారు. బాపయ్యగారు పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యాపరిమళాన్ని అందించిన స్ఫూర్తితో నేను కూడా పందిళ్ళపల్లిలోని జడ్.పి. హైస్కూల్‌లో ప్రతి సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను 1960 నుండి అందజేస్తూనే ఉన్నాను. అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ మిచిగాన్‌లో Moorthy Prize పేరుతో కొన్ని దశాబ్దాలుగా విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్నాను.

పవిత్రమైన ఆశయంతో 1921లో బండ్ల బాపయ్యశెట్టి గారు స్థాపించిన స్కూల్ అంచలంచలుగా ఎదిగి ఉన్నత చదువులకు ఆలవాలంగా నిలిచి నేడు నూరు వసంతాలైన సందర్భంగా వేడుకను జరుపుకోవడం నాకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించాయి. ఆ వేడుకలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

### హాస్య గుళిక : నిమ్ము

ఒకతను నిమ్ముచేస్తే తన మిత్రునితో "నా నిమ్ము పోనిమ్ము" అని అన్నాడు.

ఆ మిత్రుని జవాబు "రమ్ము! రా! రమ్ము (Rum)". రమ్ము త్రాగితే నిమ్ము ఫట్.

రచన : **ఉమ్మిటి పమిడయ్య,** పూర్వ విద్యార్థి



# నా జీవితాన్ని మలుపు తిప్పిన ముగ్గురు మహానుభావులు

**బట్ట మోహనరావు,** M.A., M.Phil., భాషాప్రవీణ
సావనీర్ కమిటీ కన్వీనర్

నేను 1981లో బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో కొంతకాలం జూనియర్ తెలుగు లెక్చరర్ గా పని చేశాను. ఆ సమయంలో నా జీవితం మలుపు తిప్పేందుకు కృషి చేసిన మహనీయులు ముగ్గురే ముగ్గురు వున్నారు. వారిలో ప్రప్రథమంగా చెప్పుకోదగిన మహానుభావులు కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు గారు (దొర). నేను బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో పనిచేయడం అనుకోని పరిస్థితులలో జరిగింది. ఆ సమయంలోనే వేటపాలెం పంచాయితీ సమితి ఎన్నికలు జరిగాయి. మా తండ్రి గారు బట్ట సుబ్బారావు గారు, పిన తండ్రి బట్ట శంకరరావు గారు సమితి ఎన్నికలలో పోటీచేసిన ఉప్పాల వెంకటేశ్వర్లు గారికి మద్దతుగా ప్రచారం చేయడం, గెలుపులో కీలక పాత్ర పోషించడం జరిగింది. ఆ సమయంలో నేను కూడా ప్రసాద్ థియేటర్ పరిసర ప్రాంతాలలో ప్రచారం చేయడంతో పాటు ఓట్లు వేయించేందుకు కృషి చేశాను. గెలుపు అనంతరం ఉప్పాల వెంకటేశ్వర్లు గారు నా ఉద్యోగ అవకాశ విషయంలో ఎంతో కృషి చేశారు. ఆ సమయంలో నన్ను మా కుటుంబ సభ్యులను తీసుకొని వెళ్ళి అప్పటి బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటీ ఆనువంశిక అధ్యక్షులైన దొర గారికి ఉద్యోగ విషయం చెప్పడం జరిగింది. అప్పటికే తెలుగు పండిట్ ఉద్యోగానికి అనేక మంది ప్రయత్నాలు చేస్తున్నారు. తనకు జిల్లా విద్యాశాఖాధికారి నుంచి వత్తిడి వచ్చిందని దొరగారు నన్ను పిలిచి ఇంటర్వ్యూ బాగాచేసి ఉద్యోగం సంపాదించాలని చెప్పారు. మంచి మార్కులతో తెలుగు పండిట్‌కు అవసరమైన సర్టిఫికెట్లు నీకు వున్నాయి, తప్పకుండా ఉద్యోగం వస్తుందని ఆశీస్సులు అందజేశారు. ఆ ప్రయత్నంలో నేను కూడా సఫలీకృతుడనై దొరగారు చూపిన స్నేహానుబంధానికి చిహ్నంగా నిలిచి, ఉప్పాల వెంకటేశ్వర్లు గారి మాటను నిలబెట్టి నాకు ఉద్యోగాన్నివ్వడం నా జీవితం ఒక మలుపు తిరిగిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఆనాటి నుండి వారు పరమపదించేంత వరకు నా యెడల ప్రేమానురాగాలు చూపిస్తూ వృత్తి పట్ల అంకిత భావంతో వ్యవహరించాలని సమయానుకూలంగా సలహాలు సూచనలు అందజేసేవారు. నేను 14-7-1983న ఉద్యోగంలో చేరి 31-12-2013న ఉద్యోగ విరమణ చేశాను.

మరొక మహానుభావులు కీ॥శే॥ బండ్ల చినబాపయ్య గారు, కమిటీ ఉపాధ్యక్షులుగా, సెక్రటరీ & కరస్పాండెంట్‌గా బహుకాలం అంకితభావంతో పనిచేశారు. వారు ఎంతో అభిమానంతో, అనురాగంతో కళాశాలకు వచ్చినప్పుడల్లా నన్ను పిలిచి వృత్తి పరంగా చేయవలసిన పనులను, సేవా కార్యక్రమాలలో చొరవ చూపాల్సిన విషయాలను ఎప్పటికప్పుడు చెప్పేవారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని కళాశాల అభివృద్ధి విషయంలో నావంతు సహాయ సహకారములు అందించానని భావిస్తున్నాను. విద్యార్థులకు వ్రాత పుస్తకాలు అందజేయడం గాని, కొంత మంది విద్యార్థులను దత్తత తీసుకొని ఫీజులు చెల్లించడంగాని, పదవీ విరమణ రోజున జూనియర్ కళాశాలకు అవసరమైన బల్లలు కుర్చీలు చేయించి ఇవ్వడం జరిగింది. 2007వ సంవత్సరంలో బండ్ల బాపయ్య విద్యాసంస్థల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలన్న ఉద్దేశ్యంతో చిన బాపయ్య గారు ఇచ్చిన స్ఫూర్తితో సావనీర్‌కు రూపకల్పన చేసి విద్యాసంస్థ స్థాపించిన నాటి నుండి 2007 వరకు జరిగిన అభివృద్ధి పనులను, పాలకవర్గ సభ్యులు, సంస్థలో పనిచేసిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది చిత్రాలను నిక్షిప్తం చేయడంతో పాటు విద్యా సంస్థల వ్యవస్థాపకులు బండ్ల బాపయ్యశెట్టి గారి జీవిత చరిత్రను సరళమైన భాషలో వ్రాయడం, అనేక మంది పూర్వవిద్యార్థుల అభిప్రాయాలను, అనుభవాలను వ్యాసాల రూపంలో అందించి, అప్పటి ఆర్థిక శాఖామంత్రి మాన్యశ్రీ కొణిజేటి

రోశయ్య గారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయించడం జరిగింది. ఆ ఉత్సవాలలో కమిటీ అధ్యక్షులు విశ్రాంత లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్య గారు, ఉపాధ్యక్షులు గొల్లపూడి సీతారామ్ గారు, సెక్రటరీ & కరస్పాండెంట్ బండ్ల చినబాపయ్య గారు, సహాయ కార్యదర్శి బండ్ల భాస్కరరావు గారు నాకు ఎన్నో సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఆ సావనీర్ కు కన్వీనర్‌గా, ఎడిటర్‌గా నియమించి నా జీవితానికి ఒక వెలుగును నింపిన మహనీయులు చినబాపయ్యశెట్టి గారు.

మరో మహానుభావులు కీ॥శే॥ డాక్టర్ బట్ట వీరప్రసాదరావు గారు. వారు సెక్రటరీ & కరస్పాండెంట్ గా ఉన్న సమయంలోనే నేను ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఆనాడు డాక్టర్ గారు చెప్పిన మాటలు నా ఉద్యోగ పదవీ విరమణ వరకు తూచా తప్పకుండా పాటించాను. నీకు ఉద్యోగ అవకాశం కల్పించాము, నీకు మరియు విద్యాసంస్థకు మంచి పేరు వచ్చేలా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా కృషి చేయాలని ఇదే మాట నీ ఉద్యోగ పదవీ విరమణ వరకు పాటించాలని నాకు చెప్పిన మాటలు దృష్టిలో ఉంచుకొని నా శాయశక్తులా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశానని మనస్ఫూర్తిగా నమ్ముచున్నాను.

ఇక నేను చేసిన సేవా కార్యక్రమాలు, జూనియర్ కళాశాల అభివృద్ధిలో నావంతు కృషి చేయడం జరిగిందని గుర్తించిన నేటి బండ్ల బాపయ్య విద్యాసంస్థల అనువంశిక అధ్యక్షులు విశ్రాంత లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్యగారు, సెక్రటరీ & కరస్పాండెంట్ బండ్ల శరత్‌బాబు గారు గుర్తించి ఈనాడు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సావనీర్ కమిటీ కన్వీనర్‌గా, ఎడిటర్‌గా నియమించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. నేను పదవీ విరమణ రోజున కళాశాల అభివృద్ధికి ప్రతి సంవత్సరం పదివేల నూటపదహారు రూపాయలు ఇస్తానని వాగ్దానం చేయడం జరిగింది. ఆ వాగ్దానం మేరకు ఇప్పటివరకు 9 సార్లు ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించింది.

మా తండ్రి గారైన కీ॥శే॥ బట్ట సుబ్బారావు గారు విద్యా సంస్థల కమిటీ అనువంశిక సభ్యులుగా చేరడంతో ఆ విషయాన్ని గుర్తించిన పాలకవర్గం వారు నన్ను అనువంశిక కమిటీ సభ్యులుగా చేర్చుకోవడం విద్యా సంస్థల అభివృద్ధిలో పదవీ విరమణ తరువాత కూడా పాలుపంచుకునే అవకాశం కల్పించినందుకు వారికి సర్వదా కృతజ్ఞుడను.

## గురువులకు వందనం



రిటైర్డు ప్రిన్స్‌పాల్

**శ్రీ లొల్లా శ్రీరామమూర్తి** (LSR) **గారు**

ఆంగ్ల అధ్యాపకుడుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. 1952 లో లలిత కళాసమితిని స్థాపించి ఆర్ట్ ఈజ్ లాంగ్ – లైఫ్ ఈజ్ షార్ట్ అనే నినాదాన్ని నిజం చేశారు.

**సతీ సక్కుబాయి** నాటకంలో **కాశీపతిగా** నటించారు.

అంతే కాకుండా పలు సాంఘిక, పౌరాణిక, చారిత్రాత్మక నాటకాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



## నా జీవితం - నా ప్రయాణం - నా గమ్యం

**పింజల ప్రసాద్,** B.A., Vidwan, Sikshak,
Ex. N.C.C. Army Officer
**రిటైర్డ్ బి.ఇడి. అసిస్టెంట్ (హిందీ), ఇన్‌చార్జ్ హెచ్.ఎమ్.**

నేను 1985 అక్టోబరు 26న బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజి, హైస్కూల్ విభాగంలో జరుగుచున్న హిందీ పండిట్ ఉద్యోగానికి ఇంటర్వ్యూ నిమిత్తం హాజరైనాను. ఆ రోజు హాజరైన 10 మంది నిరుద్యోగులలో నేను ఒకడిని. ఇంటర్వ్యూ చాలా చక్కగా రెండు పూటలా జరిగింది. ఉదయం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, ఓరల్ ఇంటర్వ్యూ, మధ్యాహ్నం క్లాస్ రూమ్ టీచింగ్ నిర్వహించడం జరిగింది. ఆ విధంగా సెలెక్ట్ చేసి తెలుగు మాస్టారు బట్ట మోహనరావు గారి ద్వారా నాకు కబురు పంపి ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసినారు. ఈ విధంగా నా జీవితానికి మంచి బాటను చూపించిన కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు (దొర) గారికి , కీ॥శే॥ బండ్ల చినబాపయ్య గారికి, కీ॥శే॥ బండ్ల బాలవెంకటేశ్వర్లు గారికి నేను జీవితాంతం ఋణపడి వుంటాను.

ది. 02-11-1985 న హిందీ ఉపాధ్యాయుడిగా అడుగు పెట్టిన దగ్గర నుండి విద్యా సంస్థకు మంచి పేరు తెచ్చేందుకు నేను శాయశక్తులా కృషి చేశాను. మా స్టాఫ్ రూమ్ ఒక విజ్ఞాన ఘని. హైస్కూల్, జూనియర్ కాలేజి స్టాఫ్ అందరికీ ఒకే విశ్రాంతి గది ఉండేది. ఖాళీ సమయంలో అందరి మధ్య జరిగేటువంటి సంభాషణ చాలా విజ్ఞానవంతంగా, సరససల్లాపంగా, వినోదాత్మకంగా వుంటుంది. ప్రతి ఒక్కరూ తమ విధినిర్వహణలో బాధ్యతో వ్యవహరించేవారు. ఒకరినొకరు బాగా గౌరవించుకొనేవారు. హైస్కూల్, కాలేజి అనే భేదభావం లేకుండా అందరూ కలసి మెలిసి ఆహ్లాదకర వాతావరణంలో మెలిగే వారు.

ఆరోజులలో చదువుకునే విద్యార్థులు చదువుపై అత్యంత ఆసక్తి గలిగి విద్య పట్ల మక్కువను పెంచుకొని పోటీ తత్వాన్ని అలవరచుకోవడం పరిపాటిగా ఉండేది. సబ్జక్టులో ఏ సందేహం వచ్చినా ఉపాధ్యాయుని వద్దకు వచ్చి సందేహ నివృత్తి చేసుకొనేవారు. విద్యార్థినీ విద్యార్థులలో స్కూల్ ఫస్ట్ మార్క్సు తెచ్చుకోవాలనే గట్టి పోటీ వుండేది. కష్టపడి చదివే మనస్తత్వం ఉండేది. దీనికి తోడు స్టాఫ్, కమిటీ సభ్యుల పిల్లలు కూడా హైస్కూల్, జూనియర్ కాలేజిలోనే చదివేవారు. అందువలన విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండేవారు. ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్కుని తూచా తప్పకుండా పూర్తిచేసి చూపించేవారు. ఇలాంటి మంచి విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అందరితో నాకు మంచి అనుబంధం ఉండేది. నా సీనియర్ హిందీ ఉపాధ్యాయురాలు వి. సూర్యకుమారి గారి సలహాలు సూచనలు నాకు ఎంతో ఉపయోగపడ్డాయి. అలానే జూనియర్ కాలేజీ హిందీ లెక్చరర్ కోడూరి రంగనాయకులు గారు కూడా సబ్జక్టు విషయాలలో నాకు అనేక సందర్భాలలో సహకారం అందించారు. 7వ తరగతి కామన్ పరీక్షలు, పదవ తరగతి పరీక్షలలో నేనిచ్చిన విద్యాబోధన ద్వారా 90 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులు ఎక్కువ మంది ఉండటం నాకు సంతోషం కలిగించే విషయం.

1994లో ఎన్.సి.సి. ఆర్మీ వింగ్‌కు ఆఫీసర్‌గా భాధ్యతలు చేపట్టాను. నా సీనియర్ ఆఫీసర్ మేకల బాలసుబ్రహ్మణ్యం గారి తరువాత ఎన్.సి.సి. ఆర్మీ ఆఫీసర్‌గా ట్రైనింగ్ పూర్తిచేసి ఎ.ఎన్.ఓ. గా మరియు హిందీ ఉపాధ్యాయునిగా నా బాధ్యతలు మరింత పెరిగాయి. ఎన్.సి.సి. లో క్యాడెట్స్ కు ట్రైనింగ్ ఇచ్చి రిపబ్లిక్ డే పెరేడ్ (ఆర్.డి.సి.) కు పంపడానికి కృషి చేశాను. క్యాడెట్ ఎల్. వీరన్న, క్యాడెట్ జి. నాగమల్లేశ్వరరావు, ఆర్.డి.సి. పేరేడ్‌కు సెలెక్ట్ కావడం జరిగింది. ఫైరింగ్ విభాగంలో బేసిక్ లీడర్‌షిప్ క్యాంపుకు క్యాడెట్ వై. వేణు సెలక్టు అయ్యి ఢిల్లీకి పంపడం జరిగింది. ఎన్.సి.సి. క్యాడెట్స్ కు ఎన్.సి.సి. ఆర్మీ వింగ్ ద్వారా లభించే స్కాలర్‌షిప్ లకు

బెస్ట్ క్యాడెట్స్ ను తయారు చేయడం, దీని ద్వారా క్యాడెట్స్ కు రు. 2,000/–లు, రు. 1,200/–లు, రు. 600/–లు స్కాలర్‌షిప్ లను సాధించడం జరిగింది. నా ఎన్.సి.సి. ఆర్మీ కెరియర్‌లో 23 ఆంధ్రా బెటాలియన్ తరపున 2009 లో అప్పటి రవాణా శాఖా మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గారి చేతుల మీదుగా బెస్ట్ ఎ.ఎన్.ఓ. అవార్డు అందుకోవడం జరిగింది. ఈ ఎన్.సి.సి. ప్రయాణంలో నాకెంటే ముందుగా నావీ ఆఫీసర్ గా పనిచేసిన బట్ట మోహన్‌రావు మాస్టారు గారితో కలసి పనిచేయడం ఎంతో ఉల్లాసంగా ఉండేది. ఆ తరువాత నావీ ఆఫీసర్‌గా ఎన్. ఏసుదాసు మాస్టారు గారితో కలిసి ఎన్.సి.సి. ఆర్మీ, నావీ వింగ్‌లను నడిపించడం జరిగింది. ఇదే విధంగా ప్రతి సంవత్సరం జరిగే ఎన్.సి.సి. ఆర్మీ క్యాంప్స్ కు నన్ను, క్యాడెట్స్ ను క్రమం తప్పకుండా వెళ్ళడానికి పర్మిషన్ ఇచ్చిన మేనేజ్‌మెంట్‌కు, ప్రిన్సిపాల్స్‌కు మరియు నాతో సహకరించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు నేను సర్వదా కృతజ్ఞుడను. ఎన్.సి.సి. ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు శారీరకంగా, దృఢంగా తయారవడానికి సహకరించిన తల్లిదండ్రులకు నా అభినందనలు తెలుపుకుంటున్నాను. ప్రతి సంవత్సరం జరిగే ఆగష్టు 15, జనవరి 26 తేదీలలో జరిగే వేడుకలలో కాడెట్స్‌కు మేనేజ్‌మెంట్ ద్వారా ఎన్.సి.సి. సర్టిఫికెట్స్, గిఫ్ట్‌లు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చేది. కమిటీ సభ్యులు చుండూరి శివప్రసాదరావు గారు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిధిని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఈ గిఫ్ట్‌లు అందించడానికి సహకరించారు. వారికి ఎన్.సి.సి. తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. 2018 వరకు ఎన్.సి.సి. చీఫ్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించినాను.

బి.బి.హెచ్. జూనియర్ కాలేజీ వార్షికోత్సవ వేడుకలంటే వేటపాలెం ప్రజలకు, విద్యార్థులకు రెండు రోజుల పాటు పండుగ వాతావరణం నెలకొని ఉండేది. ఈ సందర్భంగా విద్యార్థులకు, స్టాఫ్‌కు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు మంచి ఆహ్లాదకర వాతావరణంలో జరిగేవి. నేను కాలేజీలో చేరినప్పటి నుండి ప్రతి సంవత్సరం జరిగే వార్షికోత్సవ వేడుకలకు ప్రిన్సిపాల్ గారు వేసిన కమిటీలలో నేను భాగస్వాములమై ప్రతి కార్యక్రమమును దిగ్విజయంగా పూర్తి చేశాను.

హైస్కూల్ ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్‌గా జూన్ 2019 నుండి 2020 అక్టోబర్ వరకు పనిచేసినాను. ఈ స్వల్ప వ్యవధిలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వము ద్వారా లభించే టెక్స్ట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, విద్యా కానుక కిట్స్ అందరికీ అందేవిధంగా కృషిచేసినాను. దీనికి సహకరించిన మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాసిక ఏకాంబరేశ్వరబాబు గారికి వారి సిబ్బందికి అవి తెచ్చి విద్యార్థినీ విద్యార్థులకు అందించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పేరు పేరునా ధన్యవాదములు తెలియజేయుచున్నాను. అంతేకాక కేంద్ర ప్రభుత్వంచే నిర్వహించబడే NMMS స్కాలర్‌షిప్‌కు 8వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిచ్చి వారిని ప్రోత్సహించుట జరిగినది. దీని వలన విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్ వరకు సంవత్సరమునకు రు. 6,000/–లు స్కాలర్‌షిప్ లభించినది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనము రుచికరముగా తయారు చేయించి ఎక్కువమంది విద్యార్థులు మధ్యాహ్న భోజనము చేసే విధముగా పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేశాను.

అంతేకాక 2019 మార్చి మరియు 2020 మార్చి నెలలో జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు డి.ఇ.ఓ. గారి ఆదేశానుసారము స్టడీ అవర్స్ ఉదయం సాయంత్రం నిర్వహించుట జరిగినది. సాయంత్రం నిర్వహించు స్టడీ అవర్స్‌కు దాతలైన మన కమిటీ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయముతో నెల రోజుల పాటు అల్పాహారము అందించాము.

2020 జనవరి 26 ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే క్యాంప్‌కు మన హైస్కూలు ఎన్.సి.సి. ఆర్మీ క్యాడెట్ పి. పవన్ కళ్యాణ్ 23వ బెటాలియన్ తరపున ఎన్నిక కాబడి మన జూనియర్ కాలేజి ఎన్.సి.సి. హైస్కూల్ విభాగానికి

మంచి గుర్తింపు తీసుకురావడం మరచిపోలేని తీపి గుర్తు. ఈ విద్యార్థి ఢిల్లీ క్యాంప్ సర్టిఫికెట్, ఎన్.సి.సి. ఆర్మీ 'ఎ' సర్టిఫికెట్ ద్వారా 10వ తరగతి పూర్తిచేసి నూజివీడు IIIT లో సీటు సంపాదించి తన చదువును కొనసాగిస్తున్నాడు. ఈ విద్యార్థి ని ప్రోత్సహించి తీర్చిదిద్దిన ఎన్.సి.సి. కేర్ టేకర్ ఎమ్. శేషగిరి మాస్టారు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, సహకరించిన మేనేజ్‌మెంట్ వారికి, కరస్పాండెంట్ బండ్ల శరత్‌బాబు గారికి, ప్రిన్సిపాల్ పి. బాలసుబ్రహ్మణ్యం గారికి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు నా నమస్సుమాంజలి.

నా ఈ 35 సంవత్సరముల సర్వీసులో వెన్నంటి ఉండి చేదోడుగా నిలిచిన తల్లిదండ్రులు కుమారస్వామి-వరలక్ష్మి, నా సతీమణి విజయ, అల్లుళ్ళు-కుమార్తెలు సత్రం వెంకట కిరణ్-తులసి, బూసం సాంబశివరావు-పావని మరియ నా కుటుంబ సభ్యులందరికి నా ధన్యవాదములు తెలియజేస్తూ................

## శతమానం భవతి

సారే జహాసే అచ్చా బండ్ల బాపయ్య విద్యాలయ్ హమారా ।
హమ్ చోటే బచ్చే హై ఇస్‌కీ జ్ఞాన్ పాయా హై యహా ॥
సబీ నే ఇస్ విద్యాలయ్ మే పఢా హై దాదా పర్‌దాదా హమారా ।
రాథాకృష్ణయ్య శ్రేష్ఠి కా దోపహర్ కా ఖానా ఖాయా, శరీర్ కో పుష్ట్ బనాయా ॥
సర్కార్ కీ నౌకరీ పాయా హై, అపనా పరివార్ సంభాలా ।
దేశ్ కో దిశా నిర్దేశ్ కర్నేమే అపనా హాత్ బడాయా ॥
దేశ్ విదేశ్ మే ఇస్ విద్యాలయ్ కా నామ్ ఫైలాయా ।
యహా పఢా పూర్వ విద్యార్థియోమ్ నే, లాఖోం సంఖ్యామే ॥
శత వసంత్ పూరా కియా అభీ బాపయ్య నే, ఇస్ సంస్థ కో స్థాపిత కర్కే
దేవతాఓం నే ఆశీర్వాద్ దియా హోగా, బాపయ్య కో శతమానం భవతి.



### గురువులకు వందనం

రిటైర్డు వ్యాయామ ఉపాధ్యాయులు

**కీ॥శే॥ పలగాని వెంకటేశ్వరరెడ్డి గారు**

తన క్రీడా నైపుణ్యంతో ఎందరో విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేశారు. జానపద కళాకారుడుగా గుర్తింపును పొందారు. పలు ప్రాంతాలతో పాటు బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో జరిగే వార్షికోత్సవ వేడుకలలో కూడా తన నటనా ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు.

**సీతారామ కళ్యాణం** నాటకంలో **జనక మహారాజుగా** నటించారు.



శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో...
అమూల్య నర్సింగ్ హోమ్
రంగా బొమ్మ ఎదురు, గుంటూరు రోడ్, నరసరావుపేట.
ఫోన్: 08647-223625, 228624
డా॥ చదలవాడ ఆర్.ఎస్.ఎస్. ఆదిత్య
M.S. (Ortho)
డా॥ చదలవాడ అరవిందబాబు
M.S. (Ortho) F.S.S
ఎముకలు, కీళ్ళు నరముల, పోలియో శస్త్ర వైద్య నిపుణులు
• జాయింట్ రీప్లేస్‌మెంట్, ఇలిజరేవ్ టెక్నిక్ ఆపరేషన్స్ (రష్య పద్ధతిలో), ఫిజియోథెరపి
• పోలియో, నరములకు అధునాతన చికిత్స
• అధునాతనమైన లామినార్ ఎయిర్‌ఫ్లో థియేటర్ సౌకర్యం
• అత్యాధునిక వైద్య పరికరాలతో వ్యాధి నివారణ మరియు చికిత్స
• సి.ఆర్మ్ ఇమేజర్ ఇంటర్ లాకింగ్ నెయిలింగ్
• ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల హెల్త్ కార్డ్స్ TPA లు మా హాస్పిటల్ నందు అంగీకరించబడును.
డా॥ వై.యస్.ఆర్. ఆరోగ్యశ్రీ & E.H.S., WJHS ఆరోగ్య రక్ష ద్వారా ఉచిత ఆపరేషన్లు, వైద్య సేవలు
24 గంటలకు పనిచేసే రక్త పరీక్ష, మెడికల్, ఎక్సరే యూనిట్.
24/7 Emergency Services
ఎమర్జెన్సీ యాక్సిడెంటల్ కేసుల 24 గంటలు చూడబడును
శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో...
గుంటూరు జిల్లా ఉత్తమ ప్రసూతి వైద్య నిపుణురాలుగా జిల్లా కలెక్టర్ ద్వారా "బెస్ట్ డాక్టర్ అవార్డు" గ్రహీత
డాక్టర్ డి.మాధవిలత గారు
గైనకాలజీ కన్సల్టెంట్
డా॥యస్.రాంప్రసాద్
M.B.B.S.,Dip.in Ultrsonography
Consultant Sonologist
Old Student 1978-1986
సప్రం శివనాగేశ్వరరావు
Old Student (1966 to 1970 (VI to X ) & 1970 to 1972 (Intermediate)
Ex. Electrical Supervisor - Naval Dockyard Gajuwaka - Vizag.
కోటమ్మ మెమోరియల్
AKSHARA NURSING HOME
and
ASWANI SCAN CENTRE
ప్రసూతి, స్త్రీల మరియు సంతాన సాఫల్యత కేంద్రము
Rajagari Kota, NARASARAOPET
Cell No.9849150540
గుంటూరు రోడ్డు,డా॥ అరవిందబాబు హాస్పిటల్ వెనుక, నిమ్మతోట,నరసరావుపేట
08647-225666, 8106 505 666
నార్మల్ డెలివరీస్ మా ప్రత్యేకత
డాక్టర్ డి.మాధవిలత
M.B.B.S., DGO Civil Asst. Surgeon
నార్మల్ డెలివరీ * అల్ట్రాసౌండ్ స్కానింగ్ * హైరిస్‌ప్రెగ్నెన్సీ * హై బి.పి * ఫిట్స్ * పచ్చకామెర్లు (జాండిస్) * ఎక్కువసార్లు కాన్పులు పోవడం * ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ
రికెనలైజేషన్ ఆపరేషన్ * వైట్ డిశార్జ్ * గర్భాశయము జారుట * మెనోపాజ్ ప్రోబ్లమ్స్ * హిస్టరెక్టమి * విజైనల్ హిస్టరెక్టమి * మిస్డ్ అబార్షన్
ఎం.టి.ఎ * హెర్నియా అపెండిసైటిస్ * రక్తస్రావం * పైల్స్ * రొమ్ము ఆపరేషన్లు
EMERGENCY 24 HOUR SERVICE

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



బొగ్గుల శ్రీనివాసరావు

పూర్వ విద్యార్థి : పదవ తరగతి - 1988-89

ప్రెసిడెంట్ :

హృదయ వెల్‌ఫేర్ అసోసియేషన్

రామానగర్, వేటపాలెం.

Cell : 9848279582

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



దోగుపర్తి మల్లిఖార్జునరావు

పూర్వ విద్యార్థి : పదవ తరగతి - 1988-89

సభ్యులు :

హృదయ వెల్‌ఫేర్ అసోసియేషన్

దేశాయిపేట, వేటపాలెం.

Cell : 9177596535

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



**D.V.R. నాగరాజు**
M.A., B.Ed.,
L.F.L. H.M.

పూర్వ విద్యార్థి : 1983-94
(6వ తరగతి నుండి డిగ్రీ)

Cell : 9949712705

*With best compliments from*



*P. Bhaskar Rao*
Old Student : 1986-91 (VI - X)

**ABHINAY REAL ESTATE**
CONSUTANCY

C.R.D.A. PLOTS, HOUSE PLOTS
H.M.D.A. PLOTS,
Crl., Ong., Gnt., Vyz., Hyd. Areas
D.No. 3-86, Ravur Raod, VETAPALEM.
Cell : 9885236590, 7989772891
Email : pathipatibhaskararao32960@gmail.com



శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....

## పింజల వెంకట సురేంద్రబాబు

పూర్వ విద్యార్థి : పదవ తరగతి - 1988-89

సభ్యులు :

**హృదయ వెల్ఫేర్ అసోసియేషన్**

ఆణుమల్లిపేట, వేటపాలెం.

Cell : 7780418022



శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....

## బొడ్డు శ్రీనివాసులు

పూర్వ విద్యార్థి : పదవ తరగతి - 1988-89

సభ్యులు :

**హృదయ వెల్ఫేర్ అసోసియేషన్**

నాయునిపల్లి, వేటపాలెం.

Cell : 8309300296




ముద్దుల మనుమడు

**ఋత్విక్‌సాయి,**

కుమార్తె **డా॥ సంధ్య,** B.D.S. తో

**సీతామహాలక్ష్మి** సమేత

**పసుమర్తి సోమశేఖరరావు,**

M.A., B.Ed., M.Phil

పూర్వ విద్యార్థి

6, 7 తరగతులు (1969 - 71)



శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో.....

**బండ్ల ఆదినారాయణ,**

B.Tech.,

పూర్వ విద్యార్థి (1974-76 ఇంటర్)

పందిళ్ళపల్లి.

Vice-President,

Mechanical Design, Power Projects Division

B.G.R. Energy Systems Ltd., Chennai

With Best Compliments from



**Bandla Raja Venkateswara Rao**

Old Student - Intermediat (1974-76)

IT Programe Manager,

District of Colombia Govt., U.S.A.

With Best Compliments from



## SAJJA KOTILINGAM

Old Student - HSLC (1965-66)

Rtd. Dy. Director,

A.P. K.V.I.B.

Vetapalem, Bapatla Dist.

With Best Compliments from



## SAJJA RAJESWARA RAO

Old Student - X Class (1988)

Associate Vice - President,

Monte Carlo Ltd.,

Ahamadabad.



# మరపురాని మధుర జ్ఞాపకాలు

**ప్రత్తి వెంకట సుబ్బారావు,** M.Com.,
అధ్యక్షులు, పట్టభద్రుల సంఘం, వేటపాలెం.
కార్యదర్శి, బండ్ల బాపయ్య శతాబ్ది ఉత్సవాల కమిటీ.

మరపురాని మధుర జ్ఞాపకాలకు నిలయంగా బండ్ల బాపయ్య విద్యా సంస్థలు ఉన్నాయి. నేను 1977 నుండి 1988 వరకు ఒకే కాంపస్‌లో 6వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆనాటి ఉపాధ్యాయులు బండారు సుబ్బారావు ఇంగ్లీషు బోధించేవారు. వారి ప్రేరణ నేటికీ నాకు ఉన్నదని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. దగ్గుబాటి బాలకృష్ణమూర్తి, చిన్ని శంకరయ్య తదితర ఉపాధ్యాయులు చతురతతో సంభాషించడం, కోప్పడే విధానం ద్వారా చదువుపై జిజ్ఞాస ఎంతో కలిగేది. ఇంటర్ చదివే రోజులలో ఆనాటి ప్రిన్సిపాల్ పింజల నాగేశ్వరరావు గారు నా ఎదుగుదలకు వారి క్రమశిక్షణా పద్ధతులు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. అధ్యాపకులు బందా రాఘవేంద్రరావు, కరణం ప్రమీలాదేవి, చిట్లా కోటేశ్వరరావు వంటి మేధావుల విద్యాబోధనతో తరించిపోయాను. అధ్యాపకులు ఎ.వి.యల్. నరసింహారావుగారు సుమధురమైన సైగలు చేస్తూ కోప్పడేవారు. తద్వారా కోపాన్ని ఎలా తగ్గించాలో కూడా అతి లాస్యంగా నేర్పారు. దానితో చదువుపై ఆసక్తి పెంపొందింది.

ఇంటర్ చదివే రోజులలోనే దశాబ్ద కాలం పాటు క్రీడలలో శిక్షణ ఇవ్వడంలో ఆరితేరిన దిట్టలు పలగాని వెంకటేశ్వర్లు గారు, పింజల దక్షిణామూర్తి గారు, బొద్దు నాగానందం గారు. స్నేహితులు ఉపాధ్యాయులను నిక్‌నేమ్‌తో, అబ్రివేషన్లతో పిలుచుకున్న జ్ఞాపకాలు, ఆయా రోజులలో నడిచిన నడకలు మరిచిపోలేనివి, మరపురానివిగా వున్నాయి. ఆంగ్ల అధ్యాపకులు లొల్లా శ్రీరామమూర్తి గారు (యల్.యస్.ఆర్.) కళాత్మక ధోరణితో చెప్పే పాఠాలు మనస్సుకు ఎంతో హత్తుకునేలా వుండేవి. హాస్యాన్ని పండించడంలో ఆయనకు ఆయనే సాటి. స్టాఫ్ రూమ్ ప్రక్కన మామిడి చెట్టు, మంచినీటి బావి ఉండేవి. ఆ మంచి నీరు కోసం గ్రామంలోని వారంతా బిందెలు తీసుకొని వచ్చి మంచినీరు తీసుకు వెళ్ళే వారు. ఒక్కొక్క సమయంలో ప్రేయర్ జరుగుచుండగా వారంతా గేటుకు అవతల నిలబడి ప్రతిరోజు జరుగుచున్న విషయాలను గమనించేవారు. ఆ మంచినీరు ఎంత స్వచ్ఛంగా ఉన్నవో అదే రీతిలో కాలేజి యాజమాన్యం కూడా స్వచ్ఛతతో, నిరాడంబరంగా, క్రమశిక్షణతో విద్యాసంస్థలను అభివృద్ధి పథంలో నడిపించారు. విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన బండ్ల బాపయ్య విద్యాసంస్థలను స్థాపించిన రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారికి ఈ ప్రాంత వాసులు ఎన్నటికీ ఋణపడే వుంటారు. విద్యారత్నమ్ మహాధనమ్ అనే సూక్తితో ఈ ప్రాంత వాసులు ఎదగటానికి ప్రేరణగా నిలిచినలోగో ఎంతోఉన్నతమైనది, ఉదాత్తమైనది. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల కమిటీ కార్యదర్శిగా నాకు బాధ్యతలు అప్పగించడం నా జీవితంలో మరచిపోలేని మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంది. ఉన్నతమైన భావాలతో ఉపాధ్యాయులు బోధించిన విద్య వలన మిత్రులందరు కలసికట్టుగా వుండేందుకు దోహదపడింది.

ఇంటర్ సీట్లు కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు రికమండేషన్ చేయించుకునే స్థాయిలో ధరఖాస్తులుండేవి. బోర్డులో సీట్ల లిస్టు ఎప్పుడు వేస్తారా అని ప్రతిరోజు ఎదురు చూసేవారు. అంత క్రమశిక్షణ కలిగిన కాలేజి అని చెప్పడానికి ఇదొక నిదర్శనం. ఎన్.సి.సి. ఆర్మీలో క్యాడెట్‌గా చేరినపుడు ఆనాటి ఎన్.సి.సి. ఆఫీసర్ మేకల బాలసుబ్రహ్మణ్యం గారు క్రమశిక్షణతో ఎలా మెలగాలో నేర్పిన విధానం ఈనాటికీ నాకు ఎంతో ఉపయోగపడింది.

డిగ్రీ చదివే రోజులలో అప్పటి ప్రిన్సిపాల్స్ కీ॥శే॥ గుంటూరు వెంకటేశ్వర్లుగారు, డా॥ సత్రం మల్లేశ్వరరావు గారు, ఎ. నాగ వీర భద్రాచారి గారి వద్ద విద్యనభ్యసించడం ఎంతో ఆనందంగా, ఆహ్లాదకరంగా వుండేది. ఆనాటి పాలకవర్గం అధ్యక్షులు కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు గారు, కీ॥శే॥ బండ్ల చినబాపయ్య లకు, మా నాన్న కీ॥శే॥ ప్రత్తి మల్లికార్జునరావు గారు కూడా తగిన సలహాలు అందించి కళాశాల అభివృద్ధికి నిరంతరం శ్రమించారు. అధ్యాపకులు సాయిబాబా గారి మాట తీరు ఎంతో హుందాగా వుండేది. అదేవిధంగా లెక్చరర్ లేళ్ళ వీరబ్రహ్మం గారు నెమ్మదైన విధానంతో చెప్పే మాటలు మమ్ములను ఎంతో ప్రభావితం చేశాయి. ఇన్‌కమ్‌టాక్స్, కామర్స్ సబ్జక్టుల బోధనా విధానంలో ఆయన చెప్పిన మెళుకువలు కర్తవ్య బోధకుడిగా, శిష్యుల ఉన్నతికి ఆరాటపడే మనస్తత్వం నాకు ప్రేరణ. డిగ్రీ చదివే రోజులలో వార్షికోత్సవ సందర్భంగా ఒక నాటికలో రాజకీయ నాయకుడు పాత్రను వేసి రాణించాను. అప్పుడే జూనియర్ కాలేజీలో ప్రవేశించి తెలుగు బోధన చేసిన మా గురువు బట్ట మోహనరావు గారు కనిపించితే కలిగే హృదయ స్పందన చెప్పేది కాదు. నేటికి పలు సందర్భాలలో వారి సలహాలు తీసుకుంటూనే వున్నాను.

బాపయ్యశెట్టి గారి విగ్రహంలో వున్న చిరు దరహాసం అప్పటి అధ్యక్షులుగా వున్న శ్రీ బండ్ల వెంకటేశ్వరరావుగారిలో ప్రవేశించి కాలేజీని నడిపిస్తున్నదా అనే భావం కలిగేది. అదే స్ఫూర్తిగా బండ్ల చినబాపయ్యశెట్టి గారు మా నాన్నగారి సాన్నిహిత్యంలో విద్యా సంస్థ అభివృద్ధికై చూపిన చొరవ ఎప్పటికీ మరువలేనిది.

హైస్కూల్‌లో చదివే రోజులలో నాగార్జున సాగర్ ప్రాంతాలకు విహార యాత్రలకు వెళ్ళాము. ఆ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నప్పుడల్లా నేటికీ శరీరం పులకరించిపోతుంది. మా మిత్ర బృందం రామకృష్ణ గాడు, పులిగాడు, ప్రకాష్‌గాడు, మువ్వలోడు, బాబుగాడు, హీరోగాడు, శివకోటిరెడ్డిగాడు అని సంబోధించుకునేవాళ్ళం. ఈరోజులలో కూడా వారు కన్పిస్తే అదే సంబోధనలతో పిలుచుకుంటాము. మిత్రులుగా ఆత్మీయులుగా ఆ సంబోధనలే మాకు ఆనందాన్ని కల్గిస్తుంటాయి. మిత్రులు కలిసినప్పుడల్లా చతురతతో సంభాషించుకోవడం, కుటుంబ విషయాలను ఒక్కసారి మనస్సు విప్పి మాట్లాడుకోవడం జరిగేది. జీవితాంతం స్నేహబంధాన్ని కొనసాగిస్తానని దృఢంగా నమ్ముతున్నాను.

బండ్ల బాపయ్య కాంస్య విగ్రహ, బాపయ్యనగర్ ముఖద్వార నిర్మాణ కమిటీకి అధ్యక్షులుగా చెరుకూరి నాగేశ్వరరావుగారు, కార్యదర్శిగా డాక్టర్ దంతం వెంకట సుబ్బారావు గారు, కోశాధికారిగా జాగాబత్తుని బాలసుబ్రహ్మణ్యం గారి నేతృత్వంలో రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టిగారి కాంశ్య విగ్రహాన్ని వేటపాలెం మండల కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలో నేను ఉపాధ్యక్షులుగా పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

పేద విద్యార్థులకు విద్యాగంథాన్ని అందించేందుకు బాపయ్యగారు విద్యాలయాన్ని స్థాపిస్తే దూరప్రాంతాల నుండి వచ్చి చదువుకునే విద్యార్థులకు గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠి గారు ఉచిత మధ్యాహ్న భోజన హాస్టల్ ను ఏర్పాటు చేసి చిరస్మరణీయులుగా కీర్తింపబడుతున్నారు. అదే బాటలో నేటికీ వారి దత్తపుత్రుడు గొల్లపూడి సీతారాం గారు అదే స్థాయిలో హాస్టల్ నిర్వహించడం ఆయన ఉదాత్త బుద్ధికి ఆదర్శంగా నిలుస్తుంది.

శతాబ్ది ఉత్సవాలకు విచ్చేస్తున్న అతిరథ మహారథులకు ఇవే నా స్వాగత సుమాంజలులు.



## శత వసంతాల విద్యా ప్రదాత - కీ॥శే॥ బండ్ల బాపయ్యశెట్టి గారు

**స్వర్ణ ప్రయాగరావు**
రిటైర్డు జాయింట్ డైరెక్టర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

సర్వేషా మేవ దానానాం విద్యాదానం పరం స్మృతం అన్నారు. వేటపాలెం పరిసర ప్రాంతాల విద్యార్థులకు విద్యావసరాలు తీర్చాలనే మహదాశయంతో కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు వంద సంవత్సరాల క్రితం భూరి విరాళం అందించి బండ్ల బాపయ్య హిందూ హైస్కూల్ నిర్మించారు. వారి వదాన్యత కొనియాడ తగినది. ఆ సంస్థ జూనియర్ కళాశాలగా, డిగ్రీ కళాశాలగా రూపాంతరం చెందింది. వేటపాలెం పరిసర ప్రాంతాల విద్యార్థులకు హైస్కూల్ విద్య, ఇంటర్మీడియట్ విద్య, డిగ్రీ విద్య అతి తక్కువ ఫీజులతో సమకూరుతున్నాయి. కీ॥శే॥ బండ్ల బాపయ్యశెట్టి గారి కలలు సాకారమయినాయి.

ఈ విద్యా సంస్థలు దిన దినాభివృద్ధికి ఎందరో మహనీయులు అధ్యక్ష కార్యదర్శులుగా కమిటీ సభ్యులుగా తమ విద్యుక్త ధర్మాలను నిర్వర్తించారు. వీరిలో కొందర్ని స్మరించుకోవడం ఎంతో ఆవశ్యకం. కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు గారు, కీ॥శే॥ అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారు, కీ॥శే॥ గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్ఠి గారు, కీ॥శే॥ బండ్ల చినబాపయ్యశెట్టి గారు. ప్రస్తుతం ఈ విద్యా సంస్థలను అభివృద్ధి పరచడంలో అనువంశిక అధ్యక్షులు రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్యశెట్టి గారు, ఉపాధ్యక్షులు రొటేరియన్ కోడూరి ఏకాంబరేశ్వరబాబు గారు, సెక్రటరీ & కరస్పాండెంట్ బండ్ల శరత్‌బాబు గారు, కోశాధికారి కుమారి కొసనం నాగమాంబ గారు చేస్తున్న కృషి శ్లాఘనీయం.

ఈ విద్యా సంస్థలో చదువుకున్నందుకు గర్వపడుతున్నాను. నేను చదువుకున్న విద్యా సంస్థకే నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించి కీ॥శే॥ బండ్ల చినబాపయ్యశెట్టి గారు, గొల్లపూడి సీతారాం గారు నన్ను 2004 సంవత్సరంలో గౌరవించి సన్మానించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా॥ సత్రం మల్లేశ్వరరావుగారు బండ్ల బాపయ్య డిగ్రీ కళాశాలకు నన్ను చాలా పర్యాయాలు ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు.

నా అదృష్ట విశేషం ఈ విద్యా సంస్థలో నాకు గురువు గారు కీ॥శే॥ గుంటూరు వెంకటేశ్వర్లు గారు కర్నూలు సిల్వర్ జూబిలీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో నాకు సహ లెక్చరర్‌గా వచ్చి పనిచేయడం. మరొక అదృష్ట విశేషం నేను చదువుకున్న విద్యా సంస్థల కమిటీ సభ్యునిగా, లలిత కళాసమితి ప్రతినిధిగా కొన్ని సంవత్సరాలు పనిచేయడం ఈ అవకాశం నాకు కల్పించిన శ్రీ లొల్లా శ్రీరామమూర్తి గారికి ధన్యవాదాలు.

ఎందరో మహనీయులు ఈ విద్యా సంస్థలో పనిచేశారు. వారిలో కొంతమందిని స్మరించుకోవడం నా కనీస కర్తవ్యం. కీ॥శే॥ నాసిక మల్లికార్జునరావు గారు, అచ్చుతుని శేషగిరిరావు గారు, అచ్చుతుని వెంకటరావు గారు, అచ్చుతుని వెంకట లక్ష్మీనరసింహారావుగారు, నందుల శేషగిరిశర్మగారు, బందా రాఘవేంద్రరావుగారు. కుటుంబ హాస్య కథారచయితగా పేరు గడించిన కీ॥శే॥ మునిమాణిక్యం నరసింహారావు గారు బండ్ల బాపయ్య విద్యా సంస్థలో బేసిక్ ట్రైనింగ్ తరగతులకు బోధించే ఉపాధ్యాయునిగా కొన్ని సంవత్సరాలు పనిచేయడం ఈ విద్యా సంస్థ పేరు ప్రతిష్టలను ఎంతో పెంచింది.

శత వార్షికోత్సవం జరుపుకుంటున్న మన బండ్ల బాపయ్య విద్యా సంస్థలు ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలని మన వేటపాలెం పరిసర ప్రాంతాల విద్యార్థులకు యింకా యింకా మేలు జరగాలని ఆకాంక్షిస్తున్నాను.

ఈ విద్యాసంస్థల అభివృద్ధికి అకుంఠిత దీక్షతో పనిచేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్యశెట్టి గారిని, కోడూరి ఏకాంబరేశ్వరబాబు గారిని, బండ్ల శరత్‌బాబు గారిని, కుమారి కొసనం నాగమాంబ గారిని, కమిటీ సభ్యులు, ఈ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, హెడ్‌మాస్టర్ లకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అందరినీ అభినందిస్తూ... విద్యార్థినీ విద్యార్థులు అందరికీ శుభాశీస్సులు తెలియజేస్తూ... శెలవు.



# HOW TO BALANCE BETWEEN SPIRITUAL AND MATERIAL LIFE

**Prof. K. Siva Sankara rao,**
Bhagavath Bhakthi Seva Trust, Jandrapet.

## Introduction :

Most of the ancient religious scriptures and saints deal with spiritual affairs[1] whereas science deals with material affairs[2]. Though the religious scriptures (For example Srimad Bhagavatam, Bhagavad Gita etc.,) contain both science and spirituality, the saints emphasize on the spiritual content of the religious scriptures. The saints teach how to get out of this material nature and reach the spiritual sky whereas the science helps us how to lead a comfortable life. Therefore, there is a contrast between the two divisions.

There is a saying that science without spirituality leads to blindness and spirituality without science leads to lame. Therefore, one has to balance between spirituality and science so that he will lead a comfortable life in material sense and a moral life in spiritual sense.

In the recent years, this trend has become more popular. For example, Bhakti Vedanta Institute (founded by AC Bhakti Vedanta Swami Prabhupada, Founder Acharya of ISKCON), has conducted many seminars and conferences on science and spirituality. Vivekananda also spoke about integration of science and spirituality.

## Science and Spiritual Subjects :


In the recent years, science and technology has shown a tremendous advancement. With the invention of internet, mobile communication, robotics and advanced transportation, one starts thinking that he can do anything. Similarly the ancient religious scriptures are also innumerable which promote a decent and cultured life style. The following table gives some examples of both science and spiritual subjects. It can be seen from the table that there are many subjects on science and spirituality.

| S.No. | Sience Subjects | Spiritual Subjects |
|---|---|---|
| 1. | SCIENCE - Physics, Chemistry, Mathematics etc., | BOOKS - Bhagavad Gita, Bible, Quran, Ramayanam etc., |
| 2. | ENGINEERING - Civil, Electrical, Mechanical etc., | VEDAS - Saama, Yajo, Adharvana and Rigvedas. |
| 3. | MEDICINE - Dentist, General Surgeon etc., | PURANAS - Siva Puranam, Vishnu Puranam, Brahma Puranam etc., |
| 4. | Biotechnology | UPANISHADS - Isopanishad, Brihad Aranyaka Upanishad etc., |
| 5. | Nano Technology | MAHA PURANAS - Srimat Bhagavatam, Maha Bharatam etc., |
| 6. | Etc., | Etc., |

## What we learn from Nature :

Nature teaches us everything. The individual depending on his taste (interest) chooses to adapt nature as per his convenience. An intelligent person knows what to accept and what to reject from the nature. The evaporation of water when it is heated is a well known phenomenon.

**The following graph shows what happens when we supply heat energy to the water.**




When water is heated with a constant supply of energy, two phenomena takes place namely rise in the temperature and rise in evaporation. The supplied energy partly increases the temperature and partly increases the evaporation. The above graph shows the differential increase of temperature and differential increase of evaporation as a function of time. This phenomenon can be applied to a person who is seeking to have a balanced life. Differential evaporation increase is referred to spiritual advancement whereas differential temperature increase can be referred to material advancement. X-axis can be referred to the Age of the person. The scales are arbitrary. Y-axis refers to constant supply of energy which is shared between temperature and evaporation.

It can be seen from the graph that from the beginning of heating, both evaporation and temperature start increasing. In the beginning, most of the energy is used for the temperature rise and remaining small portion of energy is used for evaporation. As the time increases, the energy used by temperature steadily decreases whereas evaporation process will steadily increase. At the boiling point, all the energy is utilised for evaporation only.

## Application of Water Phenomenon to the Life of a Person :

We can apply water phenomenon to our life. From the childhood, the children should learn moral stories from the parents. When the child starts going to school, he should put most of his energy for the material advancement and at the same time, he should not forget spiritual advancement. As the age increases, the preference to spiritual advancement should increase. When he comes to the age of 25, he should be sufficiently knowledgeable how to earn money and also how to use the money for everyone's benefit. That means he should know what is good and bad and how to lead a gentleman

life. He should also be knowledgeable to choose a life partner to lead a decent life and at the same time, advancement in spirituality. At this age, a common person's tendency is for sense gratification and so he can move in the wrong direction.

As the time passes, the person reaches an age of 65-70, he should renounce the material life completely and use his full energy for the spiritual advancement. Similar to the case of water, at 100 degree Celsius, the temperature will not increase anymore and the total supplied energy is used for evaporation. So this refers to the renunciation which leads to Moksha. There are five types of Mokshas namely Merging with the God (Saayujya), Living on the same planet of the God (Saalokya), Having same bodily features like God (Saaroopya), Being close to God (Saameepya) and Being friend to the God (Saakhya).

**Chaturvidha Purushardhas :**

Chaturvidha Purushardha means following the path of Dharma, Ardha, Kaama and Moksha. One should earn money following the principles of Dharma and enjoy the life controlling the senses. After that, one should move in the direction of liberation (Moksha). Thus life will be successful.

Vyas deva wrote many scriptures with the principle of following Chaturvidha Purushardhas. However, people are adapting upto Dharma, Ardha, Kaama only and not bothered about Moksha. Therefore, Vyas deva is not satisfied. On the advice of Narada Rishi, he wrote Srimat Bhagavatam which directly leads to Moksha. The water heating example given above refers to the examples given in Srimat Bhagavatam. For example, the life of Prahlad Maharaj, Dhruva Maharaj, Ambarisha Maharaj etc., are the examples of Water heating process.

## Conclusion :

It is possible to get Moksha in this very life itself if one adapts the process of heating the water. From the childhood, one should be exposed to both spiritual and material activities. After certain age, material activities should decrease and spiritual activities should increase in such a way that it should lead to attachment to God and total renunciation from material activities. This is the balanced way of life. If one adapts this, he will be more stable in emotions and feelings all through his life. Many examples of such cases are given in Srimat Bhagavatam.

## About Ashram :

Bhagavat Bhakti Seva Trust is located at Prabhupada Ashram, Krishna Mandiram, Jandrapeta, Chirala. It has many facets of activities such as Prasadam distribution, conducting summer camps for the students, conducting quiz for students, donating Bhagavad Gita, Ramayanam and Srimat Bhagavatam to all the schools, colleges and hospitals, organising festivals like Jagannath Rath Yatra, Sri Krishna Janmastami. Daily programs start from morning 4.30am with Mangala Harathi and end at 8.30pm with Sandhya Harathi followed by Pravachan and Prasadam.

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు ( 2022 నవంబరు 5, 6 తేదీలు)



గౌరవనీయులు భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారికి,
చీరాల శాసన సభ్యులు, గౌరవనీయులుశ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారికి
స్వాగతం పలుకుతున్న బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు Lt.Col.(Rtd.) శ్రీ బండ్ల అంకయ్య గారు తదితరులు




నూరు వసంతాల చిహ్నంగా రూపొందిచిన పైలాన్ ను ఆవిష్కరించిన భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు,
ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారు, శతాబ్ది ఉత్సవాల కమిటీ ఛైర్మన్ Rtn. గొల్లపూడి సీతారామ్ గారు,
కమిటీ కార్యదర్శి శ్రీ బండ్ల శరత్‌బాబు గారు, కమిటీ అధ్యక్షులు Lt.Col.(Rtd.) శ్రీ బండ్ల అంకయ్య గారు,
ఉత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ ప్రత్తి వెంకట సుబ్బారావు గారు, కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ కోడూరి ఏకాంబరేశ్వరబాబు గారు,
యువనాయకులు శ్రీ కరణం వెంకటేష్ గారు, పూర్వ విద్యార్థి శ్రీ పెనుగొండ సుబ్బారాయుడు గారు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)




బండ్ల బాపయ్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించిన
గౌరవనీయులు భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు గారు, సావనీర్ కమిటీ కన్వీనర్ శ్రీ బట్ట మోహనరావు,
కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ ఏకాంబరేశ్వరబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ Rtn. గొల్లపూడి సీతారామ్, పూర్వ విద్యార్థి శ్రీ పెనుగొండ సుబ్బారాయుడు,
ఎమ్మెల్యే శ్రీ కరణం బాలరామకృష్ణమూర్తి, కమిటీ అధ్యక్షులు శ్రీ బండ్ల అంకయ్య, కమిటీ కార్యదర్శి బండ్ల శరత్‌బాబు,
యువనాయకులు శ్రీ కరణం వెంకటేష్, శ్రీ ప్రత్తి వెంకట సుబ్బారావు, శ్రీ చుండూరి వెంకట రమణారావు, శ్రీ కొత్త శ్రీనివాసరావు (వాసు) గార్లు



శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా జ్యోతి ప్రజ్వలనం చేస్తున్న భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడుగారు,
ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారు, విద్యా సంస్థల కమిటీ కార్యదర్శి శ్రీ బండ్ల శరత్‌బాబు గారు, కమిటీ అధ్యక్షులు శ్రీ బండ్ల అంకయ్యగారు,
యువనాయకులు శ్రీ కరణం వెంకటేష్ గారు, చీరాల మునిసిపల్ చైర్మన్ శ్రీ జంజనం శ్రీనివాసరావు గారు.

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)





శతాబ్ది ఉత్సవాల సంచిక (సావనీర్) ను ఆవిష్కరించిన భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు,
కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీ దంతం మోహనరావు, శ్రీ ముద్దన శరత్‌బాబు, ఉత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ ప్రత్తి వెంకట సుబ్బారావు, ఉత్సవ కమిటీ కో-చైర్మన్ శ్రీ సత్రం మల్లేశ్వరరావు,
కమిటీ కార్యదర్శి శ్రీ బండ్ల శరత్‌బాబు, కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ కోడూరి ఏకాంబరేశ్వరబాబు, కమిటీ అధ్యక్షులు Lt.Col.(Rtd.) శ్రీ బండ్ల అంకయ్య, ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి,
ఆర్డిఓ శ్రీమతి సరోజిని, కమిటీ సహాయ కార్యదర్శి కుమారి కొసనం నాగమాంబ, ఉత్సవ కమిటీ చైర్మన్ Rtn. గొల్లపూడి సీతారామ్, సావనీర్ కమిటీ కన్వీనర్ శ్రీ బట్ట మోహనరావు,
యువనాయకులు శ్రీ కరణం వెంకటేష్, చీరాల మునిసిపల్ చైర్మన్ శ్రీ జంజనం శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థి-టాగ్ లైన్ కింగ్ శ్రీ ఆలపాటి లక్ష్మీనారాయణ గార్లు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)



గౌరవనీయులు భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారిని జీడిపప్పు మాలతో సత్కరిస్తున్న దృశ్యం.
ఈ చిత్రంలో జీడిపప్పు వ్యాపారవేత్త శ్రీ వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి, టాగ్‌లైన్ కింగ్ శ్రీ ఆలపాటి, ఉత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ ప్రత్తి వెంకట సుబ్బారావు, కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ కోడూరి ఏకాంబరేశ్వరబాబు, కమిటీ అధ్యక్షులు Lt.Col.(Rtd.) శ్రీ బండ్ల అంకయ్య, ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి, కమిటీ సభ్యులు శ్రీ చుండూరి వెంకటరమణారావు, శ్రీ కొత్త శ్రీనివాసరావు (వాసు), శ్రీ గొల్లపూడి రాధాబాబు, శ్రీ బండ్ల బాపయ్యశెట్టి గార్లు



చీరాల శాసన సభ్యులు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారిని సత్కరిస్తున్న పూర్వ విద్యార్థి శ్రీ ఆలపాటి లక్ష్మీనారాయణ, శ్రీ బండ్ల శరత్‌బాబు, శ్రీ కోడూరి ఏకాంబరేశ్వరబాబు, శ్రీ బండ్ల అంకయ్య, శ్రీ గొల్లపూడి రాధాబాబు, Rtn. గొల్లపూడి సీతారాం, శ్రీ చుండూరి వెంకట రమణారావు గార్లు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)




శ్రీ చిలంకూరి రంగనాయకమ్మ, శ్రీ చిలంకూరి శ్రీరాములు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన Free Coaching Centre for Govt. Exams for Armed/Police Forces, Govt. & Bank Jobs లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారు, శ్రీ చిలంకూరి వెంకట సత్యసూర్యప్రకాష్ గారు, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు Lt.Col.(Rtd.) శ్రీ బండ్ల అంకయ్య గారు తదితరులు



ఎమ్మెల్సీ శ్రీమతి పోతుల సునీత గారిని సత్కరిస్తున్న విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు శ్రీ బండ్ల అంకయ్య, కార్యదర్శి బండ్ల శరత్‌బాబు, ఉపాధ్యక్షులు శ్రీ కోడూరి ఏకాంబరేశ్వరబాబు, ఉత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ ప్రత్తి వెంకటసుబ్బారావు, కమిటీ సహాయ కార్యదర్శి కుమారి కొసనం నాగమాంబ, కమిటీ సభ్యులు శ్రీ చుండూరి వెంకట రమణారావు, సావనీర్ కన్వీనర్ శ్రీ బట్ట మోహనరావు గార్లు



టాగ్‌లైన్ కింగ్ శ్రీ ఆలపాటి రచించిన బండ్ల బాపయ్య విద్యాలయ గీతం ఆడియోని ఆవిష్కరించిన మాజీ సి.బి.ఐ. జాయింట్ డైరెక్టర్ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ గారు, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



డిజిటల్ క్లాస్ రూమ్ తరగతులను ప్రారంభిస్తున్న ఆధ్యాత్మికవేత్త, సినీ నటులు శ్రీ తనికెళ్ళ భరణి గారు, విద్యా సంస్థల కమిటీ అధ్యక్షులు శ్రీ బండ్ల అంకయ్య గారు, పూర్వ విద్యార్థి శ్రీ దంతం మోహనరావు గారు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)



శతాబ్ది ఉత్సవాల రెండవ రోజు ప్రసంగిస్తున్న
మాజీ సి.బి.ఐ. జాయింట్ డైరెక్టర్ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ గారు



శతాబ్ది ఉత్సవాల రెండవ రోజు ప్రసంగిస్తున్న
ప్రకాశం జిల్లా పూర్వ కలెక్టర్ శ్రీ ఎన్. జయప్రకాష్ నారాయణ గారు



మాజీ సి.బి.ఐ. జాయింట్ డైరెక్టర్ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణను
సత్కరిస్తున్న విద్యాసంస్థల కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



ప్రకాశం జిల్లా పూర్వ కలెక్టర్ శ్రీ ఎన్. జయప్రకాష్ నారాయణను
సత్కరిస్తున్న విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు శ్రీ బండ్ల అంకయ్య గారు



ప్రాసలతో హాస్యం పండించిన ప్రాసమణిని సత్కరిస్తున్న
శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ, విద్యాసంస్థల కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



108 సృష్టికర్త శ్రీ వెంకట్ చెంగవల్లి గారిని సత్కరిస్తున్న
విద్యా సంస్థల కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



సినీ నటులు శ్రీ తనికెళ్ల భరణీ గారిని సత్కరిస్తున్న కమిటీ అధ్యక్షులు
శ్రీ బండ్ల అంకయ్య, ఉత్సవ కమిటీ ఛైర్మన్ శ్రీ గొల్లపూడి సీతారామ్ తదితరులు



చీరాల ఆర్.డి.ఓ. శ్రీమతి సరోజిని గారిని సత్కరిస్తున్న
శ్రీ ముప్పన లక్ష్మీ గారు, ఎం.పి.డి.ఓ. శర్మ, తాహసిల్దార్ సంధ్యశ్రీ, బాబూరావు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు ( 2022 నవంబరు 5, 6 తేదీలు)



కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కుటుంబీకులైన
శ్రీ బండ్ల పార్వతి గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామ్ గారు



కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కుటుంబీకులైన
శ్రీ బండ్ల శరత్‌బాబు గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామ్ గారు



కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కుటుంబీకులైన
శ్రీ బండ్ల తారకేశ్వరి గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామ్ గారు



కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కుటుంబీకులైన
శ్రీ బండ్ల రవీంద్రనాధ్ గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామ్‌గారు



కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కుటుంబీకులైన
శ్రీ ముప్పన లక్ష్మి గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామ్ గారు



కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కుటుంబీకులైన
శ్రీ బండ్ల బాలకృష్ణారావు గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామ్‌గారు



కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి కుటుంబీకులైన
శ్రీ బండ్ల చినవీర్రాజు గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కరణం బలరామ్ గారు



వదాన్యులు శ్రీ అచ్యుతుని శ్రీనివాసమూర్తి, శ్రీ బొడ్డు శివప్రసాదరావు గార్లను
సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ చైర్మన్ గొల్లపూడి సీతారామ్ తదితరులు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)



ఉత్సవాల కమిటీ చైర్మన్ గొల్లపూడి సీతారామ్, ఇందిర దంపతులను సత్కరిస్తున్న
ఉత్సవ కమిటీ కో-చైర్మన్ శ్రీ సత్రం మల్లేశ్వరరావు, శ్రీ ముప్పన బాబూరావు గార్లు



విద్యాసంస్థల కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ కోడూరి ఏకాంబరేశ్వరబాబు గారిని
సత్కరిస్తున్న కమిటీ అధ్యక్షులు శ్రీ బండ్ల అంకయ్య, శ్రీ గొల్లపూడి సీతారామ్ గార్లు



విద్యాసంస్థల కమిటీ సహాయ కార్యదర్శి కొసనం నాగమాంబ గారిని
సత్కరిస్తున్న అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జాస్తి రంగారావుగారు తదితరులు



ఉత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ ప్రత్తి వెంకట సుబ్బారావు గారిని సన్మానిస్తున్న
శ్రీ బండ్ల అంకయ్య, శ్రీ గొల్లపూడి సీతారామ్ తదితరులు



రిటైర్డు డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జడ్.వి. నిరంజన్ గారిని సత్కరిస్తున్న
శ్రీ బండ్ల శరత్‌బాబు, శ్రీ ఏకాంబరేశ్వరబాబు, నాగమాంబ, బండ్ల అంకయ్య గార్లు



జీడిపప్పు వ్యాపారవేత్త శ్రీ శీరాం గోవర్ధనరావు గారిని సత్కరిస్తున్న
శ్రీ సత్రం మల్లేశ్వరరావు, శ్రీ గొల్లపూడి సీతారామ్, శ్రీ బండ్ల అంకయ్య గార్లు



విద్యాసంస్థల కమిటీ సభ్యులు శ్రీ చుండూరి వెంకట రమణారావు గారిని
సత్కరిస్తున్న శ్రీ గొల్లపూడి సీతారామ్, శ్రీ బండ్ల అంకయ్య, కొసనం నాగమాంబ గార్లు



రోటేరియన్ కొత్త శ్రీనివాసరావు (వాసు) గారిని సత్కరిస్తున్న శ్రీయుతులు
ఏకాంబరేశ్వరబాబు, సీతారామ్, శరత్‌బాబు, అంకయ్య, నాగమాంబ గార్లు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)



రిటైర్డు ఉపాధ్యాయులు శ్రీ దగ్గుబాటి బాలకృష్ణమూర్తి గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



రిటైర్డు ప్రిన్సిపాల్ శ్రీ లొల్లా శ్రీరామమూర్తి గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



రిటైర్డు ప్రిన్సిపాల్ శ్రీ సత్రం మల్లేశ్వరరావు గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



రిటైర్డు స్కూల్ అసిస్టెంట్ శ్రీ బట్ట మోహనరావు గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



రిటైర్డు లైబ్రేరియన్ శ్రీ సజ్జా గురుమూర్తి గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



రిటైర్డు సీనియర్ అసిస్టెంట్ శ్రీ చల్లా వాసుదేవరావు గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



రిటైర్డు హెడ్‌మాస్టర్ శ్రీ నూతక్కి యేసుదాసు గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



ఫిజికల్ డైరెక్టర్ శ్రీ బండ్ల బాపయ్యశెట్టి గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)



ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ శ్రీ ఉమ్మిటి దక్షిణామూర్తి గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



రిటైర్డు లెక్చరర్ శ్రీమతి కరణం ప్రమీలాదేవి గారిని సత్కరిస్తున్న కమిటీ అధ్యక్షులు
శ్రీ బండ్ల అంకయ్య, ఉత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ ప్రత్తి వెంకటసుబ్బారావు తదితరులు



వదాన్యులు సినీ మేకప్ ఆర్టిస్ట్ శ్రీ బుద్ధి ప్రసాద్ గారిని సత్కరిస్తునన
కమిటీ కార్యదర్శి బండ్ల శరత్‌బాబు, అధ్యక్షులు బండ్ల అంకయ్య తదితరులు



పూర్వ విద్యార్థి శ్రీ గౌరాబత్తుని రాజశేఖర్‌బాబు గారిని సన్మానిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర దేవాంగ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ బీరక సురేంద్ర,
డా॥ సప్రం రాంప్రసాద్, శ్రీ పసుమర్తి సోమశేఖర్, ప్రత్తి వెంకటసుబ్బారావు గార్లు



పూర్వ విద్యార్థి, సభా నిర్వాహకులు శ్రీ కొసనం సుధాకర్ గారిని
సన్మానిస్తున్న శ్రీ గొల్లపూడి సీతారామ్, శ్రీ బండ్ల అంకయ్య తదితరులు



బండ్ల బాపయ్య విద్యాసంస్థల
కమిటీ అధ్యక్షులు
Lt. Col. (Rtd) బండ్ల అంకయ్య గారితో
శతాబ్ది ఉత్సవాల పైలాన్ నిర్మాణానికి
సహకరించిన సాంకేతిక బృందం
శ్రీ లేళ్ళ కృష్ణమూర్తి గారు
శ్రీ పిచ్చుక ధర్మారావు గారు
శ్రీ పింజల రామ్మోహన్‌రావు గారు
శ్రీ గౌరాబత్తుని రాజశేఖర్‌బాబు గారు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)



ఆటా-పాటా సాంస్కృతిక కార్యక్రమంలో
సినీ నటులు శ్రీ అజయ్ ఘోష్ బృందం



విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు Lt. Col. (Rtd.) శ్రీ బండ్ల అంకయ్యగారితో
సినీ నటులు అజయ్‌ఘోష్ బృందం




సత్యహరిశ్చంద్ర పాత్రధారిగా
శ్రీ జూనియర్ డి.వి. సుబ్బారావు గారు




శతాబ్ది ఉత్సవాలలో
భరతనాట్య ప్రదర్శన చేస్తున్న చిరంజీవి ధాత్రి



శతాబ్ది ఉత్సవాలలో
భరతనాట్య ప్రదర్శన చేస్తున్న నవ్యశ్రీ



అల్లూరి సీతారామరాజుగా
ఉపాధ్యాయులు శ్రీ కోడె శ్రీనివాసరావు గారు



శతాబ్ది ఉత్సవాలలో
భరతనాట్య ప్రదర్శన చేస్తున్న ప్రణవి



కంప్యూటర్ ఆపరేటర్ శ్రీమతి పి. లావణ్య గారిని సత్కరిస్తున్న
విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు

# శతాబ్ది ఉత్సవాలు - ఛాయా చిత్రాలు (2022 నవంబరు 5, 6 తేదీలు)



బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసిన విద్యాసంస్థల కమిటీ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కొందరు పూర్వ విద్యార్థులు. ఈ చిత్రంలో శ్రీయుతులు బట్ట మోహనరావు, కొత్త శ్రీనివాసరావు (వాసు), సత్రం మల్లేశ్వరరావు, బండ్ల శరత్‌బాబు, కోడూరి ఏకాంబరేశ్వరబాబు, చల్లా వాసుదేవరావు, గొల్లపూడి సీతారాం, చుండూరి వెంకటరమణారావు, బండ్ల అంకయ్య, కొసనం నాగమాంబ, కొసనం సుధాకర్, ప్రత్తి వెంకట సుబ్బారావు, పింజల రామ్మోహనరావు, పిచ్చుక ధర్మారావు, గొల్లపూడి రాధాబాబు, సజ్జా గురుమూర్తి, బండ్ల బాపయ్యశెట్టి, గౌరాబత్తుని రాజశేఖర్‌బాబు, పి. లావణ్య తదితరులు.



బండ్ల బాపయ్య శతాబ్ది ఉత్సవాలకు హాజరైన పూర్వ విద్యార్థులు, మేధావులు, ప్రముఖులు



బండ్ల బాపయ్య శతాబ్ది ఉత్సవాలకు హాజరైన జన సందోహం



# మధుర స్మృతులు

ఉమ్మిటి ఏమిడయ్య పూర్వ విద్యార్థి,
విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్

రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు తన వదాన్యతను చూపించి, పాఠశాలకు పక్కా బిల్డింగు కట్టించి, అవసరమైన ఉపకరణములు చేకూర్చి, సర్వ వసతులు కల్పించి, కొంత మూలధనమునిచ్చి, 1921 సం॥లో "బండ్ల బాపయ్య హిందూ మిడిల్ స్కూల్" పేరుతో స్కూలును స్థాపించారు. వేటపాలెం పరిసర గ్రామ ప్రజల సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షించి, దైవదత్తమైన తన ధనాన్ని వెచ్చించి "విద్యారత్నమ్ మహాధనమ్" అని నమ్మి విద్యాలయాన్ని, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడితో ప్రభావితులై వైద్యశాలను కట్టించి, మానవ సేవయే మాధవ యని భావించి రావూరిపేటలో శివాలయ జీర్ణోద్ధరణ గావించి "పరోపకారార్థ మిదం శరీరం" ను ఆచరణలో పెట్టి పలు సేవాకార్యక్రమాలు, దానధర్మాలు చేసి తమ వదాన్యతను చాటిచెప్పి యశశ్శరీరులై తరతారాల వారిచే బాపయ్యశెట్టి వేనోళ్ళ పొగడబడుతున్నారు.

వేటపాలెం మండలం, రావూరిపేటలో 1939లో జన్మించాను. ఆరవ తరగతి బి సెక్షన్‌కు విద్వాన్ వంగవోలు అదిశేషయ్యగారు మాకు క్లాస్ టీచర్. 7వ తరగతి క్లాస్ టీచర్ గంజాం సత్యనారాయణగారు. 1950–51 సంవత్సరంలో 8వ తరగతి చదివాను. పేరాల రామ్మూర్తి గారు మా క్లాస్ టీచర్. వారు ఇంగ్లీషు బోధించేవారు. స్కూలు వార్షికోత్సవంలో Bribe అనే ఆంగ్ల నాటికలో ముఖ్యపాత్ర నాచేత ప్రదర్శింపజేశారు. బొజ్జా వెంకటసుబ్బయ్యగారు మాన్యువల్ ఇన్‌స్ట్రక్టర్‌గా క్లాసులో ఒక విద్యార్థి గోల చేస్తుంటే వరుసగా కూర్చున్నవారిని బెత్తంతో కొట్టడం జరిగింది. అందులో నేను కూడా బాధితుడనే. అది తలుచుకున్నప్పుడల్లా మరపురాని మధు స్మృతిగా గుర్తుకొస్తుంది. టి. అంజయ్య డ్రిల్ మాస్టారు. వి. గోపాలకృష్ణమూర్తి స్కౌట్ మాస్టరు.

6,7,8 తరగతులలో ఉన్నప్పుడు రాధాకృష్ణయ్యగారి ఉచిత మధ్యాహ్న భోజనాన్ని చేసేవాడిని. 8వ తరగతి వార్షిక పరీక్షలలో అందరికంటే ఎక్కువ మార్కులు నాకు వచ్చినందున రాధాకృష్ణయ్యగారు హాస్టల్‌లోని విద్యార్థుల సమక్షంలో బహుమతి అందజేశారు. అది నాకు ఎంతో స్ఫూర్తిని నింపింది. నేను IV Form చదివేటప్పుడు టి. కృత్తివాసతీర్థులు మా క్లాస్ టీచర్. అచ్యుతుని శేషగిరిరావు మాస్టరు గారు మాకు జనరల్ సైన్స్ బోధించారు. ఆ సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమంలో Indays gon by అనే ఇంగ్లీషు సాంగ్ కుండ వాయిద్యంతో పాడి స్టేజీ మీద కుండ అనుకోకుండా జారి పడి పగిలింది. అది చివరకు హాస్యభరితమైన కార్యక్రమంగా సాగింది.

1952–53 లో V Form చదివాను. నాసిక మల్లికార్జునరావు గారు ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయుల అబ్బరాజు సూర్యనారాయణగారు, బండ్ల సుబ్రహ్మణ్యంగారు, మాచిరాజ సీతారామయ్యగారు, తోట హనుమంతరావుగారు, గుంటూరు వెంకటేశ్వర్లు గారు, కర్న వీరనాగేశ్వరరావు గారు వివిధ పాఠ్యాంశాలు బోధించారు. 1953–54వ సంవత్సరంలో స్కూలుకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. ఇంట్లో నేత పనికి ఇబ్బంది కలగడంతో మా అన్నయ్య స్కూల్ మాన్పించాడు. స్కూలుకు పోతానంటే బద్దతో కొట్టాడు. చివరకు ఒకరోజు ఇష్టదైవమైన శివుని గూర్చి కొన్ని పద్యాలతో ప్రార్థన చేశాను.

చదువును మాన్పకుండ తమ శక్తిని నాపయి చూపుమయ్య నే
పదిలముగాను నెప్పుడును ప్రార్థన జేసెద భక్తితోడ మీ
హృదయము నందు నన్ను పరమేశ్వర భక్తునిగా గొనుమయ్య మీ
పదముల కన్న నాకిలను పాపము బోవగ దారి లేదయా

నిజముగ నిన్ను నమ్మితిని నిశ్చల భక్తిని నేను శంకరా
భజనలు ప్రార్థనల్ సలిపి భక్తిమెయిన్ నిను పూజ చేయుచున్
సుజనుల తోడ నెప్పుడును సుస్థిర సంగతి జేయగల్గి నే
ను జయము నంద గోరెదను నూత్నపు జన్మములేక పృథ్వినిన్

ఆ మరుసటి రోజు నా క్లాస్‌మేట్ స్వర్గీయ శాయని రోశయ్య మా ఇంటికి వచ్చి మా అమ్మను అన్నయ్యలను ఒప్పించి సెక్రటరీ గారు రమ్మన్నారని అబద్ధమాడి మరలా నేను VI Form క్లాస్‌లో అడుగుపెట్టుటకు కారకుడైనాడు. ఇదంతయూ దైవ కృపతోనే సాధ్యమైనది. బండ్ల బాపయ్య హిందూ హైస్కూల్‌లో అప్పటి నిష్ణాతులైన ఉపాధ్యాయులు బోధించిన పాఠాలు, నేర్పిన క్రమశిక్షణ, ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే ఇంటర్మీడియట్, బి.ఏ. హానర్స్, ఎం.ఏ. ఇంగ్లీషు తదితర కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేశాను. 1977లో పదవీ విరమణ చేశాను. SSLC 1953-54 బ్యాచ్ విద్యార్థులమైన మేము 2005లో జూనియర్ కాలేజిలో స్వర్ణోత్సవములను జరుపుకొన్నాం. జూనియర్ కళాశాలలో ఒక గది నిర్మాణానికిగాను రు.54,116/- లను విరాళముగా ఇచ్చినాము. ఆ సందర్భంగా సత్యసాంగత్యం అనే శీర్షికతో మిత్రుల నుద్దేశించి వ్రాయడం జరిగింది.

చిన్నతనమున చేసిన స్నేహమిపుడు
మిన్నయై పొందె నందరి మన్ననలను
చదువు, పదవియు, సచ్ఛీల సంపదలును
మమ్ము గలిపెను నేడది వమ్ముకాదు.

గడిచెనేబది వర్షాల కాలమిపుడు
చదివి ఆరవ ఫారమ్ము శ్రద్ధతోడ
బండ్ల బాపయ్య స్కూలులో ప్రతిభ జూపి
ధన్యులైతిమి ఒజ్జలు మాన్యులైరి.

హితులు సన్నిహితులును స్నేహితులముకద
మతులు మారని మమతల మతము మనది
నిత్యమన్యోన్య సాంగత్య కృత్యములను
గడిపినారము కాలమ్ము గమ్యమెరిగి

మనము మన జీవనమ్ము పావనము కాగ
రాజ యోగాన దైనిక ప్రగతి తోడ
శేష జీవిత మనుగడ శ్రేష్ఠమగును
ఎఱుక బయలును దెలియగ మరవకెపుడు

నాతోటి విద్యార్థులలలో కొద్ది మంది మాత్రమే బ్రతికి యున్నారు. అందరూ Octogenerians లే. (80 సంవత్సరాలు నిండినవారు) ఈ శతాబ్ది ఉత్సవాలకు వారంతా హాజరు కావాలని ఈ ఉత్సవాలు మరపురాని సంఘటనలుగా మిగిలిపోవాలని, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కీర్తి పూర్వ విద్యార్థుల ప్రతిభాపాటవాలతో నలుచెరగులా వ్యాపించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.



# బండ్ల బాపయ్య విద్యాసంస్థలు – భావి జీవితానికి పునాది

**దోగుపర్తి వేదమూర్తి, పూర్వ విద్యార్థి**
Dy. General Manager, NLC India Ltd., Neyveli.

"ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు". నూరు వసంతాలు పూర్తి చేసుకున్న బండ్ల బాపయ్య విద్యా సంస్థలు ఎంతోమంది జీవితాలకు బలమైన పునాది వేసింది. "బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీ" లో నేను మొదటి అడుగు పెట్టిన నాటి నుండి ఎన్నో మధురమైన మరపురాని దృశ్యాలను మీ ముందుంచడానికి కలిగిన ఈ భాగ్యానికి నేను సర్వదా కృతజ్ఞుడును.

పందిళ్ళపల్లిలో పదవ తరగతి చదివి, ఆ తరువాత ఇంటర్మీడియట్ కోర్సు (1980–82) కోసం మా బ్రదర్స్ ఇద్దరమూ సైకిల్‌పై వచ్చేవాళ్ళం. అప్పటి పరిస్థితులలో చదువు తప్ప మరి ఏ వ్యాపకమూ లేకుండా, మంచి ఇంజనీరింగ్ కాలేజీలో సీటు రావాలనే ధ్యేయంగా చదివాము. మధ్యాహ్నం కీ॥శే॥ గొల్లపూడి రాధాకృష్ణయ్య హాస్టల్‌లో భోజనం చేసి రెండు సంవత్సరాలు గడిపాము. అందరి దీవెనల వలన మంచి కాలేజీలో సీటు లభించి ఇద్దరమూ M.Tech., వరకూ చదివాము. ప్రస్తుతము నేను NLC India Ltd., అనే ఒక PSU (Neyveli, Tamilnadu) లో Deputy General Manager గా పదవిని కొనసాగిస్తున్నాను.

ఈ కాలేజీలో మొట్టమొదటిగా స్ఫూర్తి నిచ్చినది కాలేజీ లోగో. అందులో ఉన్న "విద్యారత్నమ్ మహాధనమ్" అనే క్యాప్షన్. ఆపైన ఉన్న ఉదయిస్తున్న సూర్యుని కిరణాలు, అందులో ఉన్న కలువలు, తామరలు. ఆ కలువలు, తామరలు ఇక్కడ చదివిన, చదువుచున్న విద్యార్థినీ, విద్యార్థులైతే, ఆ ఉదయ కిరణాలు ఈ కాలేజీ యాజమాన్యము మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందము మాత్రమే. అంతటి గొప్ప క్యాప్షన్ మరియు లోగోని రూపొందించిన ఆ మహానుభావులకు నా నమస్సుమాంజలులు. నూటికి నూరు పాళ్ళు నిజం. ఎందరో సీనియర్స్ వారి వారి చదువుల్లో ఎంతో గొప్ప శిఖరాలను తాకి, ఎంతో గొప్ప పదవులను అధిరోహించి ఆ పదవులకు శోభను తెచ్చారు. చాలా మంది విదేశాలలో సైతం గొప్ప గొప్ప విశ్వవిద్యాలయాలలో చదివి మంచి పేరును పొందారు. వాటిన్నిటికీ కారణం వారి లేత ప్రాయంలో వేయబడ్డ బలమైన పునాదులేనని చెప్పడంలో ఎంతమాత్రము అతిశయోక్తి కాదు.

B.B.H. Jr. College లో చదవిన ఎంతోమంది సీనియర్స్ తమ తరువాత వచ్చే బ్యాచ్‌లకు Inspiration గా ఉండే వుంటారు. అటువంటి వారిలో మాకు Inspiration మొట్టమొదటి Alumni - మా అన్నయ్య డాక్టర్ డి.కె. నాగేశ్వరరావు గారు. (1970-72 Intermediate). M.Tech., Chennai లోను Ph.D. Bombay IIT లోను చేసి ప్రస్తుతము ఇథియోపియాలో గవర్నమెంట్ కాలేజీలో ప్రొఫెసర్ గా వర్క్ చేస్తున్నారు. ఆ వయసులో ఫ్యామిలీ మెంబర్స్ యెక్క స్ట్రాంగ్ సపోర్టు ఒక ప్రక్క అయితే మరో ప్రక్క మంచి Mentors గా ఉండే అధ్యాపక బృందము. ఆ విషయంలో మేమిద్దరం అదృష్టవంతులమే అని చెప్పవచ్చు.

వేటపాలెంలో మాకు Inspiration ఇచ్చిన వారిలో మొట్టమొదటి వ్యక్తి మా సీనియర్ డా॥ కూరపాటి వెంకట నరసింహారావు గారు. Maths Olympiad లో Special Prize సాధించి, EAMCET లో గొప్ప ర్యాంక్ ను సొంతం చేసుకొని, ఆ తరువాత IISc, Bangalore లో M.Tech., & Ph.D. చేసి ప్రస్తుతము KLCE, Vijayawada లో DEAN గా ఉన్నారు. ఆ తరువాత Inspire చేసిన వాళ్లలో ముఖ్యమైన వారు కీ॥శే॥ బొద్దు చెంచునాధం గారి ముగ్గురు కుమారులు. శ్రీ శివప్రసాదరావు గారు, శ్రీ వీరమల్లు గారు, శ్రీ నాగలింగము గారు. ఇలా తెలిసిన వారు కొంతమంది అయితే, తెలియని వారు ఎంతోమంది. ఎంతెంతో ఉన్నతమైన స్థితులలో ఉన్నారు. అదంతా ఈ కాలేజీ యొక్క చలువే.

నా బ్యాచ్‌మేట్, బెంచ్‌మేట్ శ్రీ ముప్పన బాబూరావు (చిన్ని) (దొరగారి మనుమడు). ఆ రోజుల్లోనే బాల్‌బ్యాట్‌మింటన్ ప్లేయర్, మాకెంతో గర్వంగా వుండేది. ఈనాడు ఆయన నేతృత్వంలో ఎంతోమంది ప్లేయర్స్‌ని తయారు చేసి ఒక లెజండ్ గా నిలిచారు. అలాగే ఆనాడు అటు బుల్లి తెర మీద ఇటు సిల్వర్ స్క్రీన్ మీద జెండా ఎగురవేస్తున్న ప్రముఖ సినీయాక్టర్ అజయ్‌ఘోష్ గారు. నా క్లాస్‌మేట్ అంటే ఎంతో గర్వంగా ఉంది. అలాగే నా మరో క్లాస్‌మేట్ శ్రీ సిహెచ్. ధర్మకర్త గారు. విదేశాలలో సైతం ఫిలిం ప్రొడక్షన్స్ చేసి తమ సత్తా చాటుకున్నారు. ఈ B.B.H. Jr. College ఒక్క చదువుల్లోనే కాకుండా లలిత కళల్లో కూడా అనుభవజ్ఞులైన, ఉద్దండులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులను తయారుచేసింది అనడానికి పై ఉదాహరణలే సాక్షి. కీ॥శే॥ పింజల దక్షిణామూర్తి గారి నేపథ్యంలో కాలేజి స్పోర్ట్స్ & గేమ్స్ లో రాష్ట్రం దాటి జాతీయ స్థాయికి వెళ్ళింది. నా క్లాస్‌మేట్ అయిన శ్రీ నక్కల ఆంజనేయులు KHO-KHO లో National Player.

ఇక ముఖ్యమైన విషయానికి వస్తే – ఆనాడు చరిత్రలో శ్రీకృష్ణదేవరాయల కొలువులో అష్టదిక్కవులు, అష్ట దిగ్గజాలుగా ఉండి ఆయనకు ఎంత పేరు తెచ్చారో, ఈ కాలేజీకి కీ॥శే॥ పింజల నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలోను, మహా సమర్థులైన కవి శేఖరులు, జ్యోతిష పండితులు కీ॥శే॥ పింజల సోమశేఖరరావు గారు, కీ॥శే॥ బండ్ల సుబ్రహ్మణ్యం కవి గారు, లివింగ్ లెజెండ్ “కవిరాజు” కడెం వెంకట సుబ్బారావు గారు, వారి వారి రచనల ద్వారా ఈ కాలేజీకి ఎంతో గొప్ప పేరు తెచ్చారు. తెలుగు లెక్చరర్ కీ॥శే॥ శ్రీ బందా రాఘవేంద్రరావు గారి కంచు స్వరం ఎప్పటికీ మరచిపోలేము. ఆయన గాంభీర్యం, వైట్ & వైట్ డ్రస్‌లో స్వచ్ఛత, సమర్థత, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తారు. ఆయన క్లాసులో నిశ్శబ్దము తాండవిస్తుంది. ఆ తరువాత ఇంగ్లీషు మాస్టారు లివింగ్ లెజెండ్ శ్రీ లొల్లా శ్రీరామమూర్తి (యల్.యస్.ఆర్.) గారు. క్లాసులో పాఠములో లీనమై ముందుకూ, వెనుకకూ లయబద్ధంగా కదులుతూ దానికి తగ్గట్లుగా స్వర ఆరోహణ, అవరోహణలతో పాఠం చెబుతూ ఉంటే, క్లాస్ క్లాసంతా మరో లోకంలో విహరించి సార్‌ని మాత్రమే చూస్తూ వుండేవాళ్ళం. మాస్టారు సహజ నటులు. నేను చిన్న వయస్సులో సార్ నటించిన “సతీసక్కుబాయి” నాటకము చూసాను. ఆయన పాత్రలో జీవించారనే చెప్పవచ్చు. మాస్టారు దర్శకత్వంలో ప్రదర్శింపబడిన “కన్యాశుల్కం” నాటకంలో మా సీనియర్ శ్రీ కె.వి. నరసింహారావు Annual Function లో “గిరీశం” పాత్రకు జీవం పోశారనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి కాదు.

ఈ కాలేజీ ప్రాంగణంలో ఇటు చదువు మాత్రమే కాకుండా అటు ఆధ్యాత్మిక, సాహిత్య వేడుకలు కూడా జరిగాయి అనడానికి నిదర్శనం, ఆనాటి ప్రముఖులైన శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశనందగిరి స్వాముల వారి భగవద్గీత ఉపన్యాసాలు ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఆధ్యాత్మిక బీజాలు నాటాయి. అలాగే “రేడియో బ్రహ్మ” గా పేరు గాంచిన ప్రముఖ ఉపన్యాసకులు శ్రీ ఉషశ్రీ గారు కూడా ఈ కాలేజీకి విచ్చేసారు.

ఇక మా M.P.C. గ్రూపు విషయానికి వస్తే ముగ్గురు అతిరథ మహారథులే. శ్రీ చిట్లా కోటేశ్వరరావు గారు (CKR) కీ॥శే॥ AVL నరసింహారావు గారు (AVL), శ్రీమతి కరణం ప్రమీలాదేవి (KPD) మేడమ్ గారు. ఎప్పుడూ వారి పేర్లు షార్ట్‌కట్‌గా పిలుచుకోవడం జరిగేది. మా హృదయాల్లో ఎల్లవేళలా కొలువై వుంటారు.

శ్రీ CKR గారు ఆరోజుల్లో Maths లో Centum తెచ్చుకోవడమనేది ప్రతి విద్యార్థి ధ్యేయమనేవారు. 150/150 అనేది ప్రతి ఒక్కరు గోల్. ఆయన మాకు ఎంతో శ్రద్ధతో బోధించం వల్లనే ఆ గోల్‌కి దాదాపు దగ్గర వరకు వచ్చాము. కొంతమంది గోల్ చేసారు. శ్రీ AVL గారి ఫిజిక్స్ విషయానికొస్తే – అది మరపురాని జీవితానుభవం అని ఇప్పుడు అనిపిస్తుంది. ఆ లేత ప్రాయంలో Discipline & Accuracy కి ఆయన వేసిన బీజాలే. ఈరోజు జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకొన గలిగిన నేర్పు సామర్థ్యము అలవడినాయి అనడంలో ఎంత మాత్రము అతిశక్తియోక్తి కాదు. Lab లో ప్రయోగం చేస్తున్నప్పుడు చేసే చిన్న చిన్న తప్పులకు మాస్టారు నుండి

వచ్చే పరుష పదజాలము, ఈరోజు మాకు దీవెనలు. ఈరోజు జీవితంలో ఎన్నో సందర్భాలలో కీ॥శే॥ AVL గారు చిరస్మరణీయులు. స్టేజిమీద కెమిస్ట్రీ మేడమ్ గారిని చూస్తుంటే ఆ చదువుల తల్లి సరస్వతీదేవి మా ఎదురుగా ఉన్నట్లే ఉంటుంది. Chemistry & Organic Chemistry లో మేడమ్ గారు చెప్పిన పాఠాలు Eamcet కోచింగ్‌కు మాకు ఎంతో ఉపయోగపడింది.

ఆనాటి ప్రముఖులు కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు (దొరగారు) గారిని ఒకటి రెండు సందర్భాలలో కలవడం జరిగింది. ఆయన మృదుభాషణం, చిరునవ్వు ఎప్పటికీ మరువలేనివి. బయటి ఊర్ల నుండి వేటపాలెంకు వచ్చి చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోజులలో అన్ని పాఠ్యపుస్తకాలు ఇవ్వడానికి ఆయనగారు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ ఎన్నటికీ మరువరానిది. అలాగే లైబ్రేరియన్‌గా ఆనాడు వర్క్ చేసిన సజ్జా గురుమూర్తి గారి సేవలు ఎప్పటికీ మరువలేనివి.

Last but not Leat

ఈనాటి ఈ Centenary Celebration Committee Chairman శ్రీ గొల్లపూడి సీతారాం గారి ఎనలేని, విరామం లేని సేవ మా జీవితాంతము, మా తరువాతి తరాలు కూడా మరువలేరు. మధ్యాహ్నం భోజనం విషయంలో విద్యార్థినీ విద్యార్థుల కోసం ఆయన తీసుకున్న శ్రద్ధ అజరామరంగా ఉంటుంది. భోజనానికి ముందు దైవ ప్రార్థనతో ఆ చిన్నవయస్సులోనే దైవభక్తి బీజాలు నాటారు. వారు, వారి ఫ్యామిలీ మెంబర్స్ దశాబ్దాల తరబడి చేసే ఈ సేవకు ప్రత్యుపకారము ఏమి చేయగలము?

ఒక్క "అన్నదాత సుఖీభవ" అనడం తప్ప.

ఇలా ఎన్నో, ఎన్నెన్నో, ఇంకా మరెన్నో జ్ఞాపకాలతో.........



# సీటు కోసం కన్నీళ్ళు పెట్టుకున్నా

గొట్టుముక్కల శ్రీరాములు
పూర్వ విద్యార్థి

పదవ తరగతి వరకు నేను చిన్నగంజాంలో చదువుకున్నాను. సాధారణ మార్కులతో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన నేను బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో ఇంటర్మీడియట్ సీటు కోసం కన్నీళ్ళు పెట్టుకోవాల్సి వచ్చింది. సీట్లు ప్రకటించిన సమయంలో నాకు అడ్మిషన్ దొరకలేదు. ఆరోజులలో బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో చదువుకొనేందుకు అడ్మిషన్ సాధించడం చాలా కష్టం. దీనితో నాకు తెలిసిన వారిని తీసుకొని అప్పటి ప్రిన్సిపల్‌గా వున్న పింజల నాగేశ్వరరావు గారి ఇంటికి వెళ్ళాను. ఇంత తక్కువ మార్కులు వచ్చిన వారికి మా జూనియర్ కళాశాలలో సీటు రావడం కష్టమే అన్నారు. ఆ సమయంలో నేను కన్నీళ్ళు పెట్టుకొని బాగా చదువుకుంటాను, నాకు అడ్మిషన్ ఇవ్వవలసిందిగా వేడుకొన్నాను. చూద్దామని ఆయన చివరకు సి.ఇ.సి. సీటు ఇచ్చారు. చిన్నగంజాం నుండి అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి దాదాపు 35 మంది వరకు నిత్యం కళాశాలకు వచ్చేవాళ్ళం. రిజల్స్ వచ్చిన తరువాత అబ్బాయిలలో నేను ఒక్కడినే అన్ని సబ్జక్టులతో మంచి మార్కులతో పాసయ్యాను. దీనితో ప్రిన్సిపల్ పిలిచి నన్ను అభినందించారు. ఇది నాకు ఇప్పటికీ గుర్తుంది.



# నేను – నా మాతృభూమి – నా ప్రయాణం

**కట్టా నాగేశ్వరీ భాస్కర్,** M.Sc., (H.Sc.,)
SIVE Academic Cell, A.P.
Honourable President, Chirala School of Awareness Socio, Economic, Agricultural & Political Education.
W/o. **మహాసముద్రం భాస్కర్,** I.P.S. (D.G.P. Retd.), A.P.

"జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అన్నారు పెద్దలు. జన్మనిచ్చిన తల్లి, పుట్టిన ఊరు స్వర్గం కంటే గొప్పది. అట్టి గ్రామమే మా జాండ్రపేట. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు స్వర్గీయ కట్టా ఆశీర్వాదం–కృపమ్మలు. మా వూరిలో ఉన్నవారే కాదు, ఉన్నత భావాలు కలవారు, ఉన్నత విద్య చదివిన వారెందరో జనించి మాతృభూమి ఋణం తీర్చుకున్నారు. మానవ జన్మ ఉన్నత స్థితికి చేరాలంటే విద్య ఒక్కటే మార్గం. ఆ మార్గంలో నేను ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, ప్రయాణించి పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తిచేసిన తొలి మహిళగా గ్రామంలో నాకు గుర్తింపు, గౌరవం పలు సందర్భాలలో లభించింది. చీరాల గరల్స్ హైస్కూల్‌లో చదివే రోజులలో యాభైరెండు మంది యస్.యస్.యల్.సి. పరీక్షకు హాజరు కాగా ఇద్దరే ఇద్దరు ఉత్తీర్ణులైనాము. ఆ ఇద్దరిలో నేను ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలనై గ్రామానికి కీర్తి ప్రతిష్ఠలను కలిగించాను.

వేటపాలెం, జాండ్రపేట పరిసర గ్రామాల వారికి విద్యా సుగంధాల్ని అందించిన మహనీయులు రావుసాహెబ్ బాపయ్యశెట్టిగారు, బీరక నాగయ్య గారు. బండ్ల బాపయ్య విద్యాసంస్థలు స్థాపించి నూరు వసంతాలు పూర్తి చేసుకోవడం అంటే ఆ మహనీయుని సంకల్పసిద్ధి ఎంత మహోన్నతమైనదో చెప్పేందుకు మాటలు చాలవు. నూరు వసంతాలలో ఎందరో విద్యార్థులు విద్యనభ్యసించి, దేశ విదేశాలలో ఉద్యోగాలు చేస్తూ సంస్థ కీర్తి పతాకాలను పలు సందర్భాలలో ఎగురవేశారు. రావుసాహెబ్ బాపయ్యశెట్టి గారి కుటుంబం గురించి ఎంత చెప్పినా తక్కువే. విద్యాలయాన్ని, దేవాలయాన్ని వైద్యాలయాన్ని నెలకొల్పి, ఆచంద్రార్కం వారి పేరు చిరస్థాయిగా నిలబడిపోయింది. విద్యాసంస్థలను బాపయ్య గారు ఉన్నత ఆశయాలతో నెలకొల్పి తుదివరకూ ఆశయాల సాధనకోసం అహర్నిశలు శ్రమించి తనువు చాలించారు. వారి బాటలోనే వారి కుమారులు కీ॥శే॥ వెంకటేశ్వరరావు, కీ॥శే॥ విశ్వనాధరావు, కీ॥శే॥ చినబాపయ్యలు పయనించారు. వదాన్యతకు మారుపేరుగా నిలిచారు. మండల కాంప్లెక్స్‌లో గల 14 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అధికారికంగా స్వాధీనం చేయడం బండ్ల వంశస్తులకు మరింత గౌరవం చేకూరింది.

కీ॥శే॥ బండ్ల చినబాపయ్యగారు సెక్రటరీగా వున్న సమయంలో ఒక కార్యక్రమంలో రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం, విద్యాదాతను స్మరించుకోవడం నా పూర్వజన్మ సుకృతమని భావిస్తున్నాను.

ఎందరో మహనీయుల స్ఫూర్తితో, విద్య ద్వారా జీవితాన్ని ఉన్నత స్థితికి చేర్చుకోవాలన్న తలంపుతో పట్టుదలతో మద్రాసు S.I.T. విశ్వవిద్యాలయంలో M.Sc., (HS) పాసై గోల్డ్ మెడల్ సాధించాను. లెక్చరర్‌గా రీడర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన తరువాత కూడా సంఘసేవకే జీవితాన్ని అంకితం చేశాను.

మా స్వగ్రామం అంటే వల్లమాలిన పిచ్చి. చిన్నతనంలో వెన్నెల గుండ్లు, కోతికొమ్మచ్చి, దాగుడు మూతలు, అచ్చనగాయలు, పచ్చీసు, తొక్కుడుబిళ్ళ మొదలగు గ్రామీణ ఆటలు ఆడి తోటి స్నేహితురాండ్రతో ఎన్నో కబుర్లు చెప్పుకుంటూ కాలం గడిపాను. అంతే కాదు పండ్ల విషయం వస్తే మామిడికాయ, జీడికాయ, ఈతకాయ, పుల్లరేగడి పండ్లు, నేరేడు పండ్లు, కలేక్కాయలు, బాదంకాయలు తిని నవరసాలను ఆస్వాదించాను. బండ్ల బాపయ్య స్థాపించిన విద్యాసంస్థలు నూరు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆ సంస్థలలో అంకితభావంతో పనిచేసిన పాలకవర్గం వారికి, ఉపాధ్యాయులకు అధ్యాపకులకు మనస్ఫూర్తిగా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....

# Vetapalem Employees Welfare Association, Hyderabad.

Regd. No. 716/1990



**Gutti Balachandra Sekhar Rao**
President



**Boddu Rama Mohan Rao**
Vice - President



**S.A. Khader Saheb**
General Secretary



**Dantam Rama Mohan Rao**
Treasurer



**A. Srinivas Murthy**
Advisor



**P. Mallikarjuna Rao**
Advisor

బండ్ల బాపయ్య విద్యా సంస్థల పూర్వ విద్యార్థుల సంఘాన్ని పునరుద్ధరించి
విద్యాసంస్థలకు మరింత ఉజ్వల భవిష్యత్తును, మరో శత వత్సరాల సేవను ఆశిస్తూ
శుభాభినందనలు తెలియజేస్తున్నాము



## శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



రాష్ట్రపతి అవార్డు గ్రహీత (26-1-2000 రిపబ్లిక్ డే)

**కీ॥శే॥ భాస్కర్ మహాసముద్రం, I.P.S.**

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్.

మా ప్రియ పుత్రుడు

**కీ॥శే॥ మహాసముద్రం శ్రీజిత్ స్వరూప్**

## దివ్య స్మృతులతో...



కీ॥శే॥ మహాసముద్రం భాస్కర్, I.P.S.







సేవా తత్పరిణి బిరుద పురస్కార గ్రహీత

**ప్రొ॥ శ్రీమతి మహాసముద్రం (కట్టా) నాగేశ్వరీభాస్కర్,** M.Sc., (H.Sc.,)

SIVE Academic Cell, A.P.

Honourable President, Chirala School of Awareness Socio, Economic, Agricultural & Political Education.

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



కీ॥శే॥ డా॥ కట్టా మోహన్‌రావు, కీ॥శే॥ డా॥ విజయలక్ష్మీ దంపతులు



కీ॥శే॥ డా॥ కట్టా రత్నం, నేషనల్ రెజిలింగ్ & కబడ్డీ ఛాంపియన్



కీ॥శే॥ డా॥ కట్టా మోహన్‌రావు, శ్రీ కట్టా రాజ్‌వినయ్‌కుమార్, కీ॥శే॥ కట్టా రత్నం,
శ్రీమతి కొండా (కట్టా) శారద, శ్రీమతి మహాసముద్రం (కట్టా) నాగేశ్వరీ భాస్కర్,
కుమారి కట్టా జయమణి, శ్రీమతి పద్మనాభుని (కట్టా) మేరీరత్నం గార్లు



**Dr. PREMCHAND** M.B.B.S., Superintendent of Govt. Hospital, Tenali
**KIRAN KATTA,** I.R.S., Additional Commissioner, Income Tax
**Dr. SRIKANTH KATTA,** MBBS, M.D. NEWZEALAND
**Dr KALYAN KATTA,** B.D.S. M.S. USA

వేటపాలెం బండ్ల బాపయ్య విద్యా సంస్థల శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....




బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజి పూర్వ విద్యార్థుల సంఘం

1978 - 85



## నాదొక మాట

**కట్టా వినయ్‌కుమార్,** M.A., (Litt.)
Rt Asst Commissioner of Police, Hyd-A.P., Jandrapeta, Chirala.
Founder President, Chirala Sports & Cultural Association, Chirala.
**అధ్యక్షులు, జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ అసోసియేషన్స్, చీరాల.**

వేటపాలెం చరిత్రలో రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి విద్యావనములో ఎన్నో రకరకాల చెట్లు ఎదిగి మహా వృక్షాలై నూరు వసంతాలు గడిచాయి. ఆ కమనీయ రమణీయ ఉద్యానవన ఫలాలు స్వగ్రామం నుండి విదేశాల వరకు వెళ్ళి సుమధుర మాధుర్యాన్ని అందించాయి. ఫలించిన ఫలసాయం కాలచరిత్రలో ఒక మైలురాయి. బండ్ల బాపయ్యశెట్టి గారు విద్యాలయాన్ని స్థాపించారు. వారి కుటుంబ సభ్యుల సేవాతత్పరత, లెక్కింపలేనంత మహోన్నతమైనది. విద్యా, ఉద్యోగ, ఉపాధి, జ్ఞానాభివృద్ధిని కలుగజేసి పేరు గడించారు. చీరాల, వేటపాలెం ప్రాంతాలలో డాక్టర్లకు, ఇంజనీర్లకు, కవులకు, కళాకారులకు, క్రీడాకారులకు కొదువలేదని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. అది పచ్చి నిజం.

రాజకీయం రంగానికి వస్తే రష్యాలో 15 సం॥లు అంబాసిడర్‌గా చేసిన పేర్లీ రత్నంగారు (M.A. రత్నం), సలగల బెంజిమెన్ గారు మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గాను, నూతలపాటి జోసెఫ్ గారు రాజ్యసభ సభ్యులుగాను, రొండా నారపురెడ్డి గారు రాష్ట్ర మంత్రిగాను, రొండా రామస్వామిరెడ్డి గారు పంచాయితి సమితి ప్రెసిడెంట్ గాను, డాక్టర్ సజ్జా చంద్రమౌళిగారు ఎమ్మెల్యేగా, కరణం బలరాంగారు చీరాల ఎమ్మెల్యేగా ప్రజాసేవకు అంకితమైన వ్యక్తులే. ఆమంచి కృష్ణమోహన్ గారు ఎమ్మెల్యేగా, డా॥ పాలేటి రామారావు మంత్రిగా, ప్రగడ కోటయ్య గారు ఎమ్మెల్యే గానూ, వడ్డే నాగేశ్వరరావుగారు మంత్రిగాను, జాగర్లమూడి లక్ష్మి నారాయణ గారు ఎమ్మెల్యే గాను, దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు రాష్ట్ర మంత్రి గాను, దగ్గుబాటి పురందేశ్వరి గారు కేంద్ర మంత్రిగాను, పనబాక లక్ష్మీగారు కేంద్ర మంత్రి గాను, శ్రీ దగ్గుబాటి రామానాయుడుగారు ఎంపీ గాను, కీ॥శే॥ కొణిజేటి రోశయ్యగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మద్రాస్ గవర్నర్‌గాను చేసిన సేవలు ఈ ప్రాంత వాసులకు ఎప్పటికీ గుర్తు వుంటాయి.

బండ్ల బాపయ్య హిందూ హైస్కూల్ కు ప్రధానోపాధ్యాయులుగా నాసిక మల్లికార్జునరావుగారు, లొల్లా శ్రీరామమూర్తి గారు, పలగాని వెంకటేశ్వరరెడ్డి గారు, చిన Z.V. గార్లు అనేక రంగాలలో కళాకారులుగా ప్రోత్సాహకారులుగా, ఉపాధ్యాయులుగా పేరుగాంచిన వారే. ఈ ప్రాంత వాసులుగా గుర్తింపు పొందిన కళాకారులలో గానగంధర్వ పృధ్వి వెంకటేశ్వరరావు, డి.వి సుబ్బారావు, టి. శ్రీరాములు, నరాలశెట్టి రవికుమార్, జాగాబత్తుని వెంకటేశ్వర్లు (Z.V.), వొలుకుల సుబ్రహ్మణ్యం, బుద్ధి ప్రసాద్, జూనియర్ డి.వి. తదితరులు ఎందరో ఉన్నారు.

కుస్తీ, కర్రసాము, చెడుగుడు ఇతర క్రీడలలో పేరు గాంచిన వారిలో కట్టా ఆశీర్వాదం ప్రముఖులు. బాపయ్యశెట్టి గారికి వీరు సమకాలికులు. బ్రిటిష్ పరిపాలనలలో రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు, కట్టా ఆశీర్వాదం, చీరాల చిన్న సుబ్బారెడ్డి గార్లను లాండ్ లార్డ్‌లుగా గుర్తించి గన్ లైసెన్స్‌లు కూడా మంజూరు చేశారు. పహిల్వాన్‌లు కట్టా రత్నం, ఆయన సోదరుడు కట్టా రాజ్‌వినయ్‌కుమార్ గార్లు స్కూల్, కాలేజి, యూనివర్శిటీ స్థాయిలో క్రీడలలో బహుమతులను అందుకున్నారు. వేటపాలెంకు చెందిన పెదపోలిరెడ్డి, హుస్సేన్ సాహెబ్, మంకెన్ జాన్‌లు పహిల్వాన్లుగా మంచి పేరు పొందారు. చెడుగుడులో బొనిగల అశోక్ కుమార్ గారు, ఎరిచర్ల సాల్మన్ రాజు గారు, పేర్లి జాన్సన్ గారు, చెరుకూరి రామయ్య గారు, చెరుకూరి గజేంద్ర రావు గారు, సంగీత రావు, సర్జనరావు, కుంబా నాగేశ్వరరావు గారు, త్యాగరాజులు గార్లు రాష్ట్రస్థాయిలో పేరు పొందారు.

రీడర్ కట్టా నాగేశ్వరి భాస్కర్ గారు M.Sc. (H. Sci) (S.I.V.E. Hyd, AP) నరములేని కరముగల బహు దానశీలిగా పేరుగాంచిన గొప్ప వనిత. SSLC పరీక్షలలో 52 మందిలో ఇద్దరే పాస్ ఐన వారిలో స్కూల్ మొదటి స్థానంలో నిలిచిన ఘనత ఈమెదే. ఆనాటి కాలంలో ఓణి వేసిన ఆడపిల్లలను ఊరు దాటి వెళ్ళనివ్వని రోజుల్లో ఉన్నత చదువుల కొరకు ధైర్యంగా 7–8 కిలోమీటర్లు నడిచి వెళ్లి పోస్ట్ గ్రాడ్యుయేట్ పాసై గోల్డ్ మెడలిస్ట్ సాధించిన ధీశాలి కట్టా నాగేశ్వరి భాస్కర్. ఈమె స్ఫూర్తి కొనియాడదగినది. ఆమెను చదువుకునేందుకు పంపించిన తల్లితండ్రులు కట్టా ఆశీర్వాదం గారు, కట్టా కృపమ్మ గారు సోదర సోదరీమణులు కూడా అభినందనీయులే. అంతేకాక ఉభయ రాష్ట్రాల డిజిపి హోదాలో ఉద్యోగం చేసిన మహాసముద్రం భాస్కర్, డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ గారి సతీమణిగా ఎందరికో ఉద్యోగాలు ఇప్పించి సహాయ సహకారాలు అందించిన ఘనత ఈమెది. ఎందరో పేదలకు న్యాయ సహాయము కలుగజేసిన గొప్ప మహిళ. కరుణామయి. IAS, IPS, IRS మరియు గ్రూప్ 1 తదితర ప్రభుత్వ ఆఫీసర్ హోదా కలిగిన వారు ఈ కుటుంబం లోని వారే అవ్వటం ప్రత్యేకత.

ఇదే ప్రాంతం నుండి సూపర్ స్పెషలిటీ డాక్టర్లగా సజ్జా లోకేశ్వరరావు గారు, గుత్తి నాగ మల్లేశ్వరరావు గారు, పింజల రామకృష్ణ గారు, గుత్తి నాగేశ్వరరావు గారు, కాకినాడ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా బీరక షణ్ముఖేశ్వర రావు గారు, ఆయుర్వేద వైద్యంలో బీరక నాగయ్యగారు, గుత్తి నాగయ్యగారు, గుత్తి దానయ్యగారు, బట్ట వీరన్న గారు, బట్ట ప్రసాదరావుగారు, బట్ట బదరీనాథ్ గారు ఉన్నారు. వేటపాలెం వీరమ్మ నర్సింగ్ హోమ్ కు చెందిన వైద్యులు పక్షవాత నివారణలో దేశవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచారు. ఒక్క డోసుతో (Single Dose) పక్షవాతాన్ని నయం చేయగల ఆయుర్వేద వైద్య నిపుణులు డా॥ బట్ట బదరీనాథ్ గారు.

బండ్ల బాపయ్య విద్యాసంస్థలకు అనుబంధంగా దూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్ఠిగారు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని 1933 నుండి కొనసాగించారు. అదే బాటలో వారి దత్త పుత్రులు గొల్లపూడి సీతారామ్ గారు పయినిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతి గాంచిన సారస్వత నికేతనం గ్రంథాలయాన్ని ఊటుకూరి సుబ్బరాయశ్రేష్టి గారు నెలకొల్పారు. రంగస్థలం, సినిమా రంగాలలో గుర్తింపు పొందిన డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు గారు, విక్టరీ వెంకటేష్ గారు, దగ్గుబాటి సురేష్ గారు, దగ్గుబాటి రాణా గారు, స్టంట్ మాస్టర్ రాజు గారు, స్టంట్ మాస్టర్ రామ్‌లక్ష్మణ్‌గారు ఈ ప్రాంత వాసులే.

విద్యార్థుల ఔన్నత్యానికి పునాదులు వేసిన వేటపాలెం బండ్ల బాపయ్య విద్యాసంస్థలు, చీరాల యన్.ఆర్. & పి.యమ్. హైస్కూల్ వ్యవస్థాపకులను ఈ సందర్భంగా స్మరించుకోవడం మన కనీస ధర్మం. ఈ ప్రాంతంలో సుమారుగా 600 మంది డాక్టర్లు, 1000 మంది ఇంజనీర్లు వున్నారు. వీరు దేశ విదేశాలలో పనిచేస్తున్నారు. ఎందరో మహానుభావులను ప్రభావితం చేసిన బండ్ల బాపయ్యగారు, నూనె రంగనాయకులు అండ్ పానకాలు గారు, కస్తూరిబా గాంధి మునిసిపల్ హైస్కూల్, పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్స్‌ల ప్రభావం ఈ ప్రాంత వాసులపై ఎంతో ఉన్నది.

నూరు వసంతాలు వేడుకల సందర్భంగా మరో వందేళ్ళు బండ్ల బాపయ్యశెట్టి గారి విద్యాసంస్థలు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు దేశవిదేశాల నుండి విచ్చేస్తున్న పూర్వ విద్యార్థులకు ఇవే మా శుభాకాంక్షలు. సావనీర్ సమన్వయకర్త బట్ట మోహనరావు గారికి నా అభినందనలు.

## శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



కీ॥శే॥ కట్టా ఆశీర్వాదం, కృపమ్మ దంపతులు



కట్టా రాజ్‌వినయ్‌కుమార్, భానోదయి దంపతులు



**N. Subha Charan,** B.Tech., IIM (Kolkata)
**N. Chaitanya Krupa,** B.Tech., (Hyd.)
**Katta Asi Revanth,** M.A., (Pol. Sci.)
M.A., (Pub. Admin), M.Phill (IR)
**Katta Ajay,** MBA (Australia)
**Katta Vijay,** B.Tech., (Hyd.)





చి॥ కట్టా శ్రీజిత్ సియోన్
S/o. విజయ్–మైథిలి





శ్రీ కట్టా రాజ్‌వినయ్‌కుమార్‌గారు

**శ్రీ కట్టా రాజ్‌వినయ్‌కుమార్ గారు,** M.A., (Litt.),
Asst. Commissioner of Police (Rtd.)
Founder President, Chirala Sports & Cultural Association
అధ్యక్షులు, జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ అసోసియేషన్స్, చీరాల.
గౌరవాధ్యక్షులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, చీరాల.
అధ్యక్షులు, అంబేద్కర్ ఎంప్లాయీస్ అసోసియేషన్, చీరాల.
**శ్రీమతి కట్టా భానోదయి గారు,** B.Sc., జాండ్రపేట.

## *Wtith best compliments from*

# AIM For Seva
# GVKC Free Student Hostel




## About the Hostel

Gollapudi Venkata Krishnamma Charity (GVKC) is a family charity set up over 100 years ago.

The GVKC charity partnered with AIM for Seva in 2017 to build a free student hostel in Vetapalem.

- Located near a local school
- Accomodation, food, clothing, tuition, after-school support and erxtra curricular activites provided
- Managed by disciplines of Pujya Dayananda Saraswati thereby imparting culture and moral





## AIM For SEVA

Pujya Swami Dayananda Saraswati was a spiritual teacher and practitioner of Vedanta. Swamiji founded AIM for SEVA trust for societal transformation at grassroots level.

AIM for Seva Free student hostels provide complete care to children during the critical phase of growth, from class 4 to 12.

- 100+ free student hostels across india
- 1500 villages reached ever year
- More than 14,000 children from rural India benefitted



Give the world the best you have and the best will come back to you.

- Pujya Swami Dayananda Saraswati

***For Donations***

*Visit www.aimforseva.org*

*Or mail cheque to:*
*AIM For Seva*
*Srinidhi Apartments, 4 Desika Road,*
*Mylapore, Chennai 600 004*

Care . Innovate . Educate
AIM for SEVA

Chinna Bazar, Gollapudivari Street, Opp. State Bank, Vetapalem, Bapatla Dist.

# ఆంధ్రదీప్తులు




**విద్వాన్ బండ్ల సుబ్రహ్మణ్య కవి**

తిక్కన కందంబు తియ్యగా నుండును
శ్రీనాథు సీసంబు చెవులకింపు
సోమనాథు ద్విపద సొగసుగా నడయాడు
పెద్దనోత్పలమాల ముద్దుగుల్కు

రాయల పల్కులో రాళ్ళు రాపాడును
మూర్తి శార్దూలంబు బొబ్బరించు
వేమనతో నాటవెలది నృత్యము సేయుఁ
బోతన యన్నిటిం బోతపోయు

చేమకూరన్న పాకానఁ జిందురసము
సూరనార్యుని కల్పనా శుద్ధివేఱు
డీలుపడనట్టి తెలుఁగు జెట్టీలు వీర
లందఱకు నొక్క వందన మాచరింతు.

# జాతీయ జెండా



**నాగండ్ల శివప్రసాదరావు,** 5వ ఫారం (1951–52)

మూడు రంగుల జెండా – మనజెండా!
ముచ్చటయిన జెండా – మనజెండా!
సంతసమ్మొసగురును – మనజెండా!
శాంతి ప్రదాయియై – మనజెండా!
ఎంత త్యాగము చేసె – మనజెండా!
రామరాజ్యము తెచ్చె – మనజెండా!
గాంధీ అహింసయే – మనజెండా!
సత్యస్వరూపమే – మనజెండా!
అ య్యశోకుని ధర్మమె – మనజెండా!
లోకముల మేలుకే – మనజెండా!
అవతరించినదండి – మనజెండా!
మూడురంగులజెండా – మనజెండా!
ముచ్చటైనజెండా – మనజెండా!



# Down the Memory Lane - My association with the institution

**Gollapudi Srinivasulu**
Old Student

On a fine morning in early 1945, a nine-year-old boy dressed up eagerly and walked fast to his school, the Bandla Bapaiah Middle School in Vetapalem, not wanting to be late. It was the school anniversary day, and he was to present an elocution passage. The title of the elocution passage was 'Daiva Kripa and manava prayathnam' which in English translates to 'God's Grace and human effort (దైవ కృప, మానవ ప్రయత్నం) a topic that points to the question of which is the greater of the two, God's Grace or self-effort?

Standing on the semi-circular porch at the entrance to the school, which served as a stage, the boy went on to present his passage. The backbone of the passage was the story of a farmer who was taking to his home the year's produce on a bullock cart. The cart's wheel gets logged in mud and cart would not move. Being a bhakta he got down from the cart, kneeled and started praying. "Oh god, please save me, I have been a sincere devotee all my life. I must reach home before it rains, please give my bulls the strength to drag the cart out of the mud." He prayed and prayed but nothing happened, he was surprised that his prayers did not work.

One young man was passing by and understood the situation. He addressed the farmer and urged him to give a hand to raise the wheel out of the mud. The farmer did as was told and lo, by God's grace the bullocks were able to pull the cart to harder ground. Thus, the lesson of the passage is that both self-effort and God's grace are required for success.

That young boy is me, the writer, Gollapudi Srinivasulu, who studied in the Bandla Bapaiah school for 4 years from 1941 to 1945 during World War 2, now living in Canada. To this day I never forgot the episode nor the lesson of that story. I have always put full effort in whatever I did and kept full faith in God's grace. Thankfully, I can look back and say I have been a successful entrepreneur, who set-up a shipyard which built over 100 boats and small ships. I thank God and the school for teaching me this lesson.

For me there is yet another deeper association, my grandfather, Gollapudi Venkata Krishnamma Chetty was a contemporary of Bandla Bapaiah Garu and was involved in the preliminary planning and discussions for construction of this school in Vetapalem. However, he did not live long enough to see the construction of the school, he died in 1920 setting aside some amount as his contribution for the expected construction of the school.

My grandfather also set aside some land and amount for construction of a choultry which eventually was built and still exists to this day. Recently the family pooled in 60 lakhs from all its members and constructed a student's hostel in the open land of that property and leased it to AIM FOR SEVA organization of Swami Dayananda Saraswati. The hostel named, GVKC HOSTEL FOR BOYS, can accommodate around 50 students and provide lodging and boarding for students studying in nearby schools. I am happy to mention that some of the students of Bandla Bapaiah school are currently using this facility.

Further, even from 1933, a senior member of the family, Gollapudi Radhakrishnaiah had started a free midday meal for the schoolboys to encourage school going habits of the school.

Thus, as Bandla Bapaiah educational institution celebrate its 100 years, we cherish the family's 100 years of association with the institution.



# విద్యా కల్పవృక్షం నీడలో 33 వసంతాలు

**నీలకంఠం వెంకటేశ్వర్లు,** M.A., (Politics) & M.A., (Public Admn.)
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత 2014
**రిటైర్డు ప్రిన్సిపాల్, బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కాలేజి.**

అధ్యాపక వృత్తి ఎంతో పవిత్రమైనది. అంకితభావంతో వృత్తిని నిర్వహించి, విద్యార్థుల గుండెలలో చిరస్మరణీయులైన మహనీయులు ఎందరో మనకు ఉన్నారు.

సమాజ వికాసంలో అధ్యాపకుని పాత్ర కీలకమైనది. ఒక మంచి అధ్యాపకుడు మంచి సమాజ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషిస్తాడు. వేలాది మంది విద్యార్థులను తన బోధనతో ప్రభావితం చేసి, ప్రయోజకులుగా తీర్చి దిద్దుతాడు. అలాంటి అధ్యాపక వృత్తిలో 33 సం॥లు పనిచేసి పాఠ్యబోధన చేసే అవకాశం, అదృష్టం నాకు దక్కింది.

నేను చీరాలలోని పేరాలలో ఒక మధ్యతరగతి కుటుంబంలో నీలకంఠం సుబ్బారావు, సుందరమ్మ దంపతులకు జన్మించాను. మా కుటుంబంలో ఉన్నత విద్యావంతుడిని నేనే. డిగ్రీ వరకు చీరాలలోను, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆంధ్రాయూనివర్సిటి, విశాఖపట్టణంలో పూర్తిచేశాను. చీరాలలో ఇంటర్, డిగ్రీ చదివేటప్పుడు నాటి కళాశాల ప్రిన్సిపాల్ కీ॥శే॥ శ్రీ పోలవరపు జగదీశ్వరరావు, పాలిటిక్స్ లెక్చరర్ శ్రీ సి.వి. నరసయ్య, కీ॥శే॥ డాక్టర్ శ్రీ నీలకంఠం పిచ్చయ్య గార్ల ప్రభావం నామీద ఎక్కువగా ఉండేది. తరగతి గదులలో వారు పాఠాలు చెప్పే విధానం నాతోపాటు ఎందరో విద్యార్థులు అధ్యాపక వృత్తిలోనికి రావడానికి ప్రధాన కారణమైనది.

1981లో M.A. పూర్తయి ఇంటికి వచ్చాక ఉద్యోగాన్వేషణలో పడ్డాను. 1981–82 ప్రాంతాలలో చీరాల, పర్చూరు, వేటపాలెం, ఇంకొల్లు తదితర ప్రాంతాలలో కొత్తగా జూనియర్, డిగ్రీ కళాశాలు ప్రారంభిస్తున్న సమయం అది. వేటపాలెంలో బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటి ఆధ్వర్యంలో నూతనంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయుట జరిగి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంబంధించిన భర్తీ ప్రకటన వెలువడింది.

కళాశాలలో అధ్యాపకుల నియామకం యోగ్యతా ప్రాతిపదికపైననే నియామకం జరుగుతుందనే విషయం తెలిసి ఎంతో సంతోషంతో నేను దరఖాస్తు చేశాను. కళాశాల యాజమాన్యం నుండి ఇంటర్వ్యూకి ఆహ్వానం అందినది. నాతోపాటు అధ్యాపకులందరినీ యోగ్యతనే ప్రామాణికంగా తీసుకొని ఎంపిక చేయుట జరిగింది. ఆనాడు బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటి ఆనువంశిక అధ్యక్షులుగా కీ॥శే॥ శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు గారు, సెక్రటరీ & కరస్పాండెంట్ గా కీ॥శే॥ డాక్టర్ బి.వి. ప్రసాద్‌రావు గారు ఉన్నారు. శ్రీ బి.వి. ప్రసాద్‌రావు గారి అమృత హస్తాలతో నియామక పత్రాలు అందుకున్న తరువాత పాలకవర్గ పెద్దలు “మీరంతా బాగా పాఠాలు చెప్పి డిగ్రీ కాలేజీకి మంచి పేరు తీసుకొని రండి. కాలేజీ అభివృద్ధి మా పాలన కంటే, మీ ం బోధన మీదనే ఎక్కువగా ఆధారపడి ఉంది. ఈ ప్రాంగణాన్ని ఒక ఉత్తమ విద్యాకేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యత, ఈరోజు నుండి మీకు అప్పగిస్తున్నాము” అని అన్నారు. ఈ మాటలు యువకుడినైన నాలో విద్యుత్‌లా ప్రవహించి సరికొత్త ఉత్సాహాన్ని కలిగించాయి. ఇంటర్ చదివేటప్పటి నుంచి కళాశాల అధ్యాపకుణ్ణి కావాలన్న కోరిక నెరవేరిన క్షణంలో నాకు తెలియకుండానే నా కళ్ళనుండి ఆనందభాష్పాలు రాలాయి.

నేను 1982 నుండి 2014 మార్చి వరకు దాదాపు 33 సం॥లు బండ్ల బాపయ్య హిందూ కళాశాలలో ప్రభుత్వ పాలనాశాస్త్ర అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్‌గా చిత్తశుద్ధితో సేవలు అందించాను. ప్రయివేటు ప్రచురణకర్తల కోరిక మేరకు B.A. డిగ్రీ మరియు వివిధ యూనివర్సిటీల పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ప్రభుత్వ పాలనాశాస్త్రముపై

దాదాపు ఎనిమిది పుస్తకాలకు రచయితగా ఉన్నాను. అదేవిధంగా నాగార్జున యూనివర్సిటీ B.A. కరస్పాండెన్స్ కోర్సు ద్వారా 'ప్రభుత్వ పాలనా' శాస్త్రాన్ని అధ్యయనం చేసే విద్యార్థులకు కోర్సు మెటీరియల్ రైటర్‌గా కూడా పనిచేశాను.

పాఠం చెప్పడం ఒక కళ. మంచి రూపం, మంచి గళం, మంచి వ్యక్తిత్వం అధ్యాపకుడికి విద్యార్థులలో మంచి గుర్తింపుని ఇస్తాయి. ఆ అదృష్టానికి నేను నోచుకున్నాను. పాఠ్యాంశాలతో పాటుగా జాతీయ, అంతర్జాతీయ విశేషాలను కూడా సందర్భానుసారంగా చెప్పేవాడిని. మా డిగ్రీ కాలేజి కొంత కాలం పాటు బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల ప్రాంగణంలోనే ఉండటం జరిగింది. ఒక అధ్యాపకుడు సమర్థవంతంగా బోధిస్తే కళాశాలలో మంచి గుర్తింపు ఉంటుంది అనే విషయాన్ని అక్కడ జూనియర్ కాలేజిలో పనిచేసే ప్రిన్సిపాల్ కీ॥శే॥ శ్రీ పింజల నాగేశ్వరరావు గారు, కీ॥శే॥ శ్రీ ఎ.వి.యల్. గారు, శ్రీ లొల్లా శ్రీరామమూర్తి గారు, శ్రీ రాఘవేంద్రరావు గారు, ప్రస్తుత కమిటీ సహాయకార్యదర్శి కుమారి కె.నాగమాంబగారు మొదలగువారి నుండి నేను గ్రహించాను. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులుగా చేరి, అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా 25 సం॥లు పనిచేసి, కళాశాలకు మంచి గుర్తింపును, కీర్తిని తీసుకువచ్చిన డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు గారు 2012లో పదవీ విరమణ చేసిన తరువాత, కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసే అవకాశాన్ని కమిటీ పెద్దలు నాకు కల్పించారు. కళాశాల పాలనలో మల్లేశ్వరరావుగారు ఏర్పరచిన పాలనా పద్ధతులు, మార్గదర్శక సూత్రాలు, విద్యా ప్రమాణాలు, 2 సం॥లు పాటు ప్రిన్సిపాల్‌గా నేను సమర్థవంతంగా పనిచేయడానికి ప్రధాన కారణాలు అయినాయి.

ఉత్తమ అధ్యాపకుడు అంటే విద్యార్థుల చేత నిత్యం ప్రేమింపబడేవాడు, ఆత్మీయుడుగా ఆరాధింపబడేవాడు. మంచి అధ్యాపకుడిగా విద్యార్థుల గుండెలలో లభించే స్థానం కంటే ప్రభుత్వాలు, ఇతర సంస్థలు ఇచ్చే అవార్డులు గొప్పవి కావు. అయితే 2014లో నా ఉద్యోగ విరమణ అనంతరం ప్రభుత్వం నన్ను గుర్తించి రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారానికి ఎంపిక చేయుట నాకు అవధులు లేని ఆనందాన్ని కలిగించింది. సర్వీసులో ఉండగా లభించని గుర్తింపు రిటైర్ అయిన తరువాత లభించడం నాకు దక్కిన అరుదైన అదృష్టం. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి చేతుల మీదుగా ఆ అవార్డును స్వీకరించి, పులకించిపోయాను. అనంతరం కళాశాలలో కమిటీ పెద్దలు, అధ్యాపకులు నన్ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఇవన్నీ నా జీవితంలో తీపిగుర్తులు.

నేను డిగ్రీ కాలేజీలో పనిచేసిన 33 సం॥లలో నాటి ఆనువంశిక అధ్యక్షులు అయిన కీ॥శే॥ శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు గారి నుండి ప్రస్తుత ఆనువంశిక అధ్యక్షులైన శ్రీ బండ్ల అంకయ్యశెట్టి గారి వరకు మరియు నాటి సెక్రటరీ & కరస్పాండెంట్ కీ॥శే॥ డాక్టర్ బి.వి. ప్రసాద్‌రావుగారి దగ్గర నుండి ప్రస్తుత కార్యదర్శి శ్రీ బండ్ల శరత్ బాబు గారి వరకు మరియు ఇతర కమిటి పెద్దలు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ఇచ్చిన సహకారం మరువలేనిది. వారు మమ్ములందరినీ తమ కుటుంబ సభ్యులుగానే భావించి అన్నివిధాల ప్రోత్సహించేవారు. బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటి పాలకవర్గ సభ్యులకు గానీ, కమిటీ పెద్దలకు గాని, విద్యా సంస్థల అభివృద్ధి పట్ల గల అంకిత భావం వెలకట్టలేనిది.

వీరితో పాటుగా గౌరవనీయులు Rtn. శ్రీ గొల్లపూడి సీతారామ్ గారి గురించి రెండు మాటలు చెప్పటం సమంజసం. Rtn. గొల్లపూడి సీతారామ్ తండ్రిగారైన శ్రీ గొల్లపూడి రాధాక్రిష్ణయ్య శ్రేష్ఠిగారు బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో 6వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకుంటున్న బడుగు, బలహీనవర్గాల పేద విద్యార్థులకు మంచి రుచికరమైన మధ్యాహ్న భోజన వసతిని 1933 నుండి కల్పించి పేదవారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో సఫలీకృతులు అయినారు. వారు 1977లో మరణించిన పిదప వారి కుమారుడు Rtn. గొల్లపూడి సీతారామ్‌గారు

హాస్టల్ నిర్వహణను సమర్థవంతంగా ఇప్పటికీ కొనసాగించడం గొప్ప విశేషం. బహుశ దేశంలోనే దీనిని ఒక అరుదైన రికార్డుగా చెప్పవచ్చు.

వేటపాలెం అనగానే ప్రశస్థమైన జీడిపప్పు, దేశంలోనే పేరెన్నిక గన్న వందేళ్ళ గ్రంథాలయమైన సారశ్వత నికేతనము గుర్తొస్తుంది. వాటి సరసన బండ్ల బాపయ్య విద్యాసంస్థలు సముచిత స్థానాన్ని పొందడం, ఆ సంస్థలలో నేను పనిచేయడం ఈ జన్మకు లభించిన ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను.

నేను అధ్యాపకునిగా పనిచేసినంతకాలం నా దినచర్యలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్నివిధాల నాకు సహకరించిన నా జీవన సహచరి శ్రీమతి నీలకంఠం పద్మజ గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

'ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ఇక్కడే కలుసుకొన్నాము.' అనే సినిమా పాట ఈ సందర్భంగా నాకు గుర్తొస్తుంది. పేరాలలో పుట్టిన నేను సరస్వతీ నిలయముగా పేరొందిన బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో 33 సం॥లు ఉద్యోగం చేసి ఎంతో మంది పెద్దల, విద్యావేత్తల, ఆత్మీయుల, మిత్రుల సాన్నిహిత్యాన్ని సంపాదించుకొని, దానిని ఒక సంపదగా మిగుల్చుకున్నాను. నేను కష్టపడి సంపాదించుకున్న జ్ఞానం ఉద్యోగ రూపంలో నా జీవితాన్ని మలుపు తిప్పింది. పదవీ విరమణ చేసిన తరువాత కూడా సంతృప్తిగా జీవించడానికి ఒక సాధనంగా నిల్చింది.

నేను పనిచేసిన బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాలు 2022 నవంబర్ 5, 6 తేదీలలో జరుగుతుండటం, వాటిని ప్రత్యక్షంగా చూసే భాగ్యం కలగడం ఏ సంపదతోను కొలవలేని గొప్ప సంపద. ఈ ఉత్సవాలకు ఈ విద్యాసంస్థలలో చదివి, వివిధ రంగాలలో రాణించి, చిరస్మరణీయమైన కీర్తిని తీసుకొచ్చిన పూర్వ విద్యార్థులందరికీ నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను. ఈ సందర్భంగా బండ్ల బాపయ్య విద్యా సంస్థల ప్రధాన వ్యవస్థాపకులు, మహాదాత కీ॥శే॥ రావు సాహెబ్ బండ్ల బాపయ్య శెట్టి గారిని గుండె నిండుగా, నిండు మనసుతో స్మరించుకుంటున్నాను. ఎంతో ముందుచూపుతో 1921 సం॥లో వేటపాలెంలో ఆ మహనీయుడు నాటిన చిన్న మొక్క పెరిగి పెద్దదై శాఖోపశాఖలుగా విస్తరించి, ఒక విద్యా కల్పవృక్షంగా ఎదిగి, ఎందరికో ఉపాధి కల్పించడమే గాక, విద్యా పరిమళాలను వెదజల్లింది.

ఈ శుభ సందర్భంలో ప్రస్తుత బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ ఆనువంశిక అధ్యక్షులు శ్రీ బండ్ల అంకయ్య శెట్టి గారికి, ఉపాధ్యక్షులు శ్రీ కోడూరి ఏకాంబరేశ్వర బాబు గారికి, కార్యదర్శి శ్రీ బండ్ల శరత్ బాబు గారికి, సహాయ కార్యదర్శి కుమారి కొసనం నాగమాంబ గారికి, ఇతర కమిటీ సభ్యులకీ, విద్యా సంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి పేరుపేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.



## గురువులకు వందనం

వ్యాయామ అధ్యాపకులుగా

### శ్రీ నరాలశెట్టి రవికుమార్ గారు

ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించడం ఎంతో ఆనందాన్ని కలిగించే విషయం. ప్రవృత్తిగా నాటక రంగాన్ని ఎంచుకొని రాష్ట్ర ప్రభుత్వ నందిఅవార్డు గ్రహీతగా నిలిచారు. పలుచోట్ల వివిధ నాటకాల్లో ప్రదర్శనలిచ్చి ప్రేక్షకుల చేత శభాష్ అనిపించుకున్నారు. సత్యహరిశ్చంద్ర నాటకంలో హరిశ్చంద్రుడుగా నటించి ప్రేక్షకులచేత కొనియాడబడినారు.



# నోరూరించే పసందైన జీడిపప్పు

**బట్ట మోహనరావు,** M.A., M.Phil., భాషాప్రవీణ
సావనీర్ కమిటీ కన్వీనర్

జీడిపప్పులో పోషక పదార్థాలు ఎక్కువగా ఉండటంతో ఆబాలగోపాలం తనివితీరా తినేందుకు ఉత్సాహం చూపుతారు. అన్ని వర్గాల వారు నిత్యం స్మరిస్తూ ఇవి తింటే రుచికరంగా ఉంటాయని చెప్పేవే జీడిపప్పు. రుచిగా శుచిగా నోరూరిస్తూ వుండేవి పసందైన జీడిపప్పు. వేటపాలెం అనగానే మరో కోణంలో గుర్తుకు వచ్చేది జీడిపప్పు. బ్రెజిల్ దేశంలో పుట్టినా 4 శతాబ్దాల క్రితమే పోర్చుగీసు వారి పుణ్యమా అని మన భారతదేశానికి జీడిపప్పు పరిశ్రమ తరలి వచ్చింది. వేటపాలెంలో జీడిపప్పు పరిశ్రమ దిన దిన ప్రవర్థమానమై ప్రస్తుతం 40 జీడిపప్పు దుకాణాలు ఉండగా, డ్రమ్ రోస్టింగ్ ప్రాసెసింగ్ యూనిట్లు 5, స్టీమ్ ప్రాసెసింగ్ యూనిట్లు 20 వరకు ఉన్నాయి. జీడిమామిడి తోటలను కేరళ, కర్నాటక, ఆంధ్ర, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, గోవా, త్రిపుర ప్రాంతాలలో రైతులు సాగు చేస్తూవుంటారు. మన రాష్ట్రంలో ప్రకాశం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో జీడిమామిడి తోటల పెంపకం విరివిగా రైతులు సాగు చేస్తుంటారు. ప్రధానంగా కాశిబుగ్గ, వేటపాలెం, పలాస, తుని, రాజమండ్రి, మోరి మొదలగు ప్రాంతాలలో జీడిపప్పు తయారీ కేంద్రాలు వున్నాయి. మన దేశంలో జీడి మామిడి గింజలు ఉత్పత్తి తగ్గిన సమయంలో సౌత్ ఆఫ్రికా నుండి కొంత మంది వ్యాపారులు కంటైనర్ల ద్వారా దిగుమతి చేసుకుంటూ ఉంటారు. ఒక కంటైనర్ ద్వారా 24 టన్నుల జీడి గింజలను తీసుకురావడం జరుగుతుంది.

## జీడిపప్పు తయారీ విధానం :

**1) డ్రమ్ రోస్టింగ్ ప్రాసెస్ :** జీడిగింజలను డ్రమ్ రోస్టింగ్ విధానం ద్వారా గింజలను కాల్చడం, పెంకు కొట్టడం, రంగు వచ్చే విధంగా చేయడం జరుగుతుంది. తొలుత తోటల నుండి కొనుగోలు చేసిన పచ్చి గింజలను హాట్ ఛాంబర్‌లో వేడి చేస్తారు. రంధ్రాలున్న గొట్టములలోనికి జీడిగింజలు పంపి కావలసిన స్థాయిలో గింజలను కాల్చి వాటిని బయటికి తీస్తారు. తరువాత నూనెతో ఉన్న ఆ గింజలకు బూడిద పట్టిస్తారు. ఆ తరువాత చల్లారిన గింజలపై పెంకును పగులగొడతారు. గింజలను ట్రేలలో పోసి గాలి చొరబడని విధంగా వేడి చేస్తారు. ఆ తరువాత మహిళా కార్మికులకు చేత గింజలను ఒలిచి గ్రేడింగ్ చేస్తారు. గత 140 సంవత్సరాల క్రితమే జీడి పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లోని వేటపాలెమునకు రావడం జరిగింది. వేటపాలెంకు బకింగ్‌హామ్ కెనాల్ అనుసంధానంగా ఉండటంతో ఓడల రాకపోకలు జరిగేవి. పెదగంజాం-వేటపాలెం-దుగ్గిరాలకు చెన్నై పోర్టు ద్వారా దిగుమతి చేసుకొనేవారు. ఆ రోజులలో పెనుముపై కాల్చడం ద్వారా జీడిపప్పు తయారీ విధానాన్ని కొనసాగించారు. 1950లో డ్రమ్ రోస్టింగ్ విధానం అమలులోకి వచ్చింది. ప్రస్తుతం వేటపాలెం, పలాసల లో మాత్రమే అత్యధికంగా జీడిపప్పు తయారీ పరిశ్రమలు అందుబాటులో ఉన్నాయి. ఆధునిక యంత్రాలు వచ్చిన తరువాత తయారీ విధానం తేలికగ మారింది. 80 కేజీల గింజలకు గతంలో 5 కార్మికులు పనిచేసి యుండగా, ప్రస్తుతం యాంత్రీకరణ విధానం వలన ఒకరు మాత్రమే పనిచేస్తున్నారు.

**2) బాయిలింగ్ స్టీమ్ ప్రాసెస్ :** ఈ విధానం వచ్చిన తరువాత జీడిపప్పు తయారీ విధానం చాలా సులభతరమైనది. జీడి గింజను డ్రై చేసి ఎండబెట్టి, గింజను ఉడకబెట్టి ఆవిరి ద్వారా పై తొక్కను ఆటోమేటిక్ మిషన్ ద్వారా తొలగిస్తారు. ఆ తొలగించిన పప్పును బోర్మా ద్వారా హాట్ ఛాంబర్‌లో వేసి మిషన్ ద్వారా పొట్టు పప్పును వేరు చేస్తారు. వివిధ రకాల బ్రాండ్ల రూపంలో గ్రేడింగ్ చేయడం జరుగుతుంది.

ఇంటర్నేషనల్ గ్రేడింగ్ ఛార్టు ప్రకారం 25 రకాల గ్రేడింగులు చేయవచ్చు. ప్రస్తుతం వేటపాలెంలో 13 రకాల గ్రేడింగులు జరుగుచున్నాయి. వాటిలో ప్రధానంగా స్పెషల్ జంబో, జంబో, అమెరికన్ గుళ్ళు, బద్ద, ముక్క, అరగుండు తదితర రకాలుగా గ్రేడింగులు చేయడం జరుగుతుంది. గోవా ప్రాంతం స్పెషల్ జంబోకు పెట్టింది పేరు.

జీడిపప్పు తయారీలో వ్యర్థమైన పదార్థమేదీ వుండదు. పచ్చి గింజపై వుండే పెంకు నుంచి నూనె తీస్తారు. అంతే కాకుండా కాల్చిన పెంకుతో కూడా నూనె తీస్తారు. గ్రేడింగ్ సమయంలో వచ్చిన పొట్టును సైతం బూట్ పాలిష్ తయారీకి ఉపయోగిస్తారు. వన్నె తగ్గిన పప్పును వివిధ రకాల ఉత్పత్తులలో ఉపయోగించేందుకు విక్రయిస్తారు. పోటీ తత్వం వలన ఉత్పత్తి పెరిగినా అంతే స్థాయిలో డిమాండు కూడా పెరిగింది. జీడిపప్పు నాణ్యతా విధానం వలన వేటపాలెం జీడిపప్పు నోరూరించే విధంగా రుచికరంగా తయారవడం వలన ఎక్కువ డిమాండు పెరుగుతూ వస్తుంది. వేటపాలెంలో జీడిపప్పు పరిశ్రమపై ప్రత్యక్షంగా పరోక్షంగా మూడు వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు.

ఈ సందర్భంగా జీడిపప్పు పారిశ్రామికవేత్త వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి గారు మాట్లాడుతూ గతంలో స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీగా గుర్తించి ప్రభుత్వం అనేక రాయితీలు ఇచ్చిందని ప్రస్తుతం జీడిపప్పు తయారీ చేసేందుకు యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం క్రొత్తగా యూనిట్ నెలకొల్పేందుకు 20 శాతం సబ్సీడీ ఇవ్వాలని పలు రాష్ట్రాలలో యూనిట్ నెలకొల్పిన తరువాత 20 సంవత్సరాల టాక్స్ రిబేట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందుచేత యువకులు యూనిట్లను నెలకొల్పేందుకు ముందుకు రావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సబ్సీడీ విధానాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.

మరో పారిశ్రామికవేత్త, అనంత భారత్ కాష్యూ ప్రొడక్ట్సు అధినేత ప్రత్తి వెంకట సుబ్బారావు గారు కేరళలో జీడిగింజల కొనుగోలుపై పన్నులేదని అన్నారు. మన రాష్ట్రంలో జీడి పరిశ్రమపై అనేక సమస్యలు నెలకొన్నాయని, ప్రోత్సాహకాలు కరువైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరో పారిశ్రామికవేత్త విజయరామకృష్ణ క్యాష్యూస్ అధినేత చుండూరి వెంకట రమణారావు మాట్లాడుతూ యువపారిశ్రామిక వేత్తలు నూతనంగా పరిశ్రమను ఏర్పాటు చేసుకోవాలంటే ఆర్థిక వెసులుబాటు కల్పించాలన్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జీడిమామిడి తోటల పెంపకంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యానవనశాఖ ద్వారా తగిన సబ్సీడీలను అందజేస్తే తోటల పెంపకంపై రైతులు మొగ్గు చూపుతారని తెలిపారు. తద్వారా రైతులతో పాటు ప్రభుత్వాలకు పన్నుల ద్వారా ఆదాయం కూడా లభిస్తుందని వివరించారు.







# వందేళ్ళ విద్యా కల్పవృక్షం

**డాక్టర్ బీరం సుందరరావు,** M.A., PhD.,
రిటైర్డు లెక్చరర్, చీరాల.

**బాపట్ల జిల్లా వేటపాలెం లోని బండ్ల బాపయ్య విద్యా సంస్థల**
**వంద వసంతాల వేడుక సందర్భంగా చదువులమ్మకు సమర్పించిన అక్షరాంజలి.**

కాలమింకా కన్ను తెరవని
కాలమందున కాంచినాడు
ముందు చూపుతొ బాపయాఖ్యుడు
జ్ఞాన జ్యోతి వెలిగించినాడు

విద్య విలువను చాటి చెప్పగ
వేటపాలెం గ్రామమందు
వేగుచుక్కను పంపినవాడు
వెలుగు రేఖలు నింపినాడు

ఉన్న సొమ్మును పాదు చేసి
చిన్న మొక్కను నాటినాడు
చదువులమ్మ సేవలోన
బ్రతుకు విలువను చాటినాడు

మొక్క పెరిగి పెద్దదాయె
విస్తరించి వృక్షమాయె
కల్పవృక్షం కొమ్మ మీద
పక్షులెన్నో వచ్చి వాలె

కల్పవృక్షం నీడలోన
చదివినట్టి పిల్లలంత
ఎంచుకున్న రంగాల్లో
రాణించిరి, శోభించిరి

గదుల మధ్యన పరిమళించిన
గంధమంతయు వ్యాప్తి చెంది
జ్ఞాన తృష్ణను రగిలించెను
గుండె గదులను వెలిగించెను

బిడ్డ క్రమముగ ఎదిగి ఎదిగి
జ్ఞాన నిధిగా మారినటుల
పాఠశాల కాలక్రమమున
కళాశాలగ వృద్ధి చెందెను

డిగ్రీ తరగతుల బోధనతో
విద్యార్థుల సంఖ్య పెరిగెను
ప్రమాణాలు కలిగినట్టి
సంస్థగ బి.బి.హెచ్. కీర్తినందెను

పాఠాలను చెప్పినట్టి
పంతుళ్ళకు వందనాలు ।
మంచి నడత నేర్పినట్టి
మహనీయులకు మప్పిదాలు ॥

వందేళ్ళ చరిత కలుగు
ఆలయాలు రెండు కలవు
వేటపాలెం గ్రంథాలయం
బాపయ్య విద్యాలయం

ఈ రెండును మన ఊరికి
తరగనట్టి జ్ఞాన నిధులు
ఈ రెండూ మృగయాపురికి
పేరు నిలుపు పెన్నిధులు

బండ్ల బాపయ్యశెట్టి గారు
బండ్ల కెత్తెను జ్ఞానంబును
"రావుబహద్దూర్" బిరుదు నంది
దాతగ పొందె చిర యశంబును

వంద వసంతాల వేడుక వేళ
గుండెలందు సంతసాల హేల
మ్రొక్కుచుంటిమి మేమంతా
జ్ఞాన దాత బాపయ్య మ్రోల

అమ్మ ఒడిలో చదివినట్టి
అందరినీ కలిసినట్టి
ఈ పండుగ రమణీయం
ఈ వేడుక స్మరణీయం

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....



**బట్ట మోహనరావు,** M.A., M.Phil.,

విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు

సభ్యులు : బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటీ

కన్వీనర్ : శతాబ్ది ఉత్సవాల సావనీర్ కమిటీ

ప్రధానకార్యదర్శి : శ్రీ చౌడేశ్వరీ దేవాంగ సేవా సంఘం.

ఛైర్మన్ : బట్ట మోహనరావు-పుష్పవల్లి ఛారిటబుల్ ట్రస్ట్

సభ్యులు : శ్రీ షిరిడి సాయిబాబా మందిరం, దేవాంగపురి.

సభ్యులు : శ్రీ రామలింగ చౌడేశ్వరీ దేవస్థానం, దేవాంగపురి.

ధర్మపత్ని **పుష్పవల్లి,** B.A.,

గ్రేడ్ 1 సూపర్‌వైజర్, ఉమెన్ & చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్



కుమారుడు-కోడలు

**బట్ట రవివర్మ, ధ॥ హారిక,** U.K.

మనుమరాలు **నీహా**

కుమారుడు-కోడలు

**బట్ట రుద్రవర్మ, ధ॥ డా॥ క్రాంతి,** U.K.

మనుమలు

**బట్ట ఆశ్రిత్ కృష్ణమునివర్మ**

**బట్ట అక్షత్రామ్ మునివర్మ**

With Best Compliments from



## VEERAMMA NURSING HOME

VETAPALEM. Estd. : 1845.

***Dr. Batta Badrinath,***

MD ( Ay )D.Ac ,Panchakarma

Regd.No. 19876

Cell : 9849282399

Old Student - X Class 1978 - 79

Specialist in neurological disorders.

Single dose for paralysisAll chronic diseases,
Piles, fissure, fistula,( ano rectal diseases )
Joint pains, cervical and lumber spondylitis,
all types of skin diseases,
infertility migraine headaches,
acidity ,ulcers, cancer and AIDS diseases.

With Best Compliments from




## P.S.R. చెస్ట్ & డయాబెటిక్ క్లినిక్

***Dr. P. Sambasiva Rao,***

MD (Chest), Dip. DIAB

ఊపిరి తిత్తులు, ఛాతి మరియు షుగరు వైద్య నిపుణులు

గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్,
T.T.D. కళ్యాణమండపం ఎదురు, కొత్తపేటరోడ్, చీరాల.
సెల్ : 9440143968

ఎలర్జీ, బ్రాంకైటీస్, నెమ్ము, టి.బి., ఉబ్బసము మరియు
ఇస్నోఫీలియా మొ॥ వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేయబడును

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....



## పింజల బాలచంద్రరావు, ధ॥ లక్ష్మీరాజ్యం

రిటైర్డు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఏ.పి. హౌసింగ్ బోర్డు, విజయవాడ.





కుమారుడు-కోడలు

**పింజల మల్లికార్జునరావు-డా॥ అనూషాభార్గవి**

మనుమలు

**హర్షఆదిత్య, యస్విన్ వెంకట్**

అల్లుడు-కుమార్తె

**సజ్జా గిరిబాబు-తులసి**

మనుమలు

**సాయికిరణ్, వెంకట జగదీప్**

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....

# The Village Community Schools (V.C.S.)

## వినూత్న గ్రామ సామాజిక ప్రాథమిక పాఠశాలలు

## Life Foundation Centres in Villages for 21st Century Kids

**లక్ష్యాలు :**

1) ప్రపంచ విద్యను తక్కువ ఖర్చుతో గ్రామ సామాజిక కార్యకర్తలచే సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు అందించడం.
2) గ్రామంలో ఉన్న వనరులను, విద్యాధికులు, విశ్రాంత అధికారుల సేవలను ఉపయోగించుకొని ఈ మహత్తర కార్యక్రమం ద్వారా పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం.
3) లేత పూ మొగ్గల్లాంటి చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తి కలిగించడం.
4) చిన్నారులలో సృజనాత్మక, సమాచార నైపుణ్యాలను వెలికి తీయుటకు ఆటలు, సంగీతం, నాటకాలు, లలిత కళల ద్వారా భోదన
5) తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు, ట్రస్టు సభ్యులచే స్కూళ్ల నిర్వహణ.
6) ఎటువంటి ప్రయాణ సాధనాలు లేకుండా అవసరమున్న గ్రామాల్లో స్కూళ్ళ స్థాపన.
7) 21వ శాతాబ్దపు విద్యా నైపుణ్యాలను విద్యార్థులకు బోధించి, వారిని కాలేజి మరియు ఉన్నత విద్యకు అవకాశం కల్పించడం.
8) విద్యార్థులలో సమాచార, స్నేహ, సృజనాత్మకత, వినూత్న ఆలోచనలు కలింగించేలా విద్యా బోధన.
9) తరగతి గదిలో సబ్జెకు భోధనా విషయంలో మొదటి గ్రేడు నుండి అన్ని గ్రేడుల వరకు 21వ శతాబ్దపు నైపుణ్యాలైన సృజనాత్మక, క్రియాశీలక, గుణాత్మక, సమాచార నైపుణ్యాల ద్వారా సమస్యలను సాధించేందుకు శిక్షణ ఇవ్వడం.
10) గ్రామ సామాజిక పాఠశాలలో వినూత్న విషయ బోధనకు ప్రపంచ విజ్ఞానాన్ని తరగతులలో చెప్పించి విద్యార్థులలో పఠనాశక్తిని పెంపొందించి, పిల్లలను బడి మానివేయకుండా చేయడం.
11) వినూత్న కార్యక్రమాలలో పాల్గొనేలా చదువుకున్న యువత, విశ్రాంత అధికారుల అమూల్యమైన విషయ పరిజ్ఞానం ద్వారా వారిని కార్యక్రమాల్లో పాల్గొనేలా చైతన్యవంతులను చేయడం.
12) వినూత్న పాఠశాలలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు విద్యా బోధన శక్తి గలిగిన, అర్హత గలిగిన పట్టభద్రులకు అవకాశం కల్పించడం.



Founder,
**శ్రీ బట్ట కుమారస్వామి,** B.E., (USA)
Rtd. Senior Dy. General Manager,
E.C.I.L., Hyderabad. Cell : 9197990635
ధర్మపత్ని **కుమారి,**



గౌరవ సలహాదారు :
**పింజల శ్రీనివాసరావు,**
M.A., B.Ed.,
ఆమోదగిరిపట్న, దేశాయిపేట,
వేటపాలెం మండలం. బాపట్ల జిల్లా.
ఫోన్ : 8498814866



Founder, **Pinjala Siva Subrahmanyam,** M.E., II Sc.

* Distinguished scientist and former Director and Program Director (Combat aircraft) at Aeronautical Development Agency, Bangalore. Made significant contributions to the Missiles development program at DRDL .
* Responsible for the Development and induction of Indian fighter aircraft Tejas
* Received awards from former Prime Ministers Shri Bajpai, Manmohan singh, Narendra Modi for the outstanding contributions to the Defence research and development
* Currently Independent director, ICOMM of Megha Engineering infrastructure Ltd. Hyderabad.

Wife name: **Pinjala Prabhavati**

సలహాదారు : **బట్ట మోహనరావు,** M.A., M.Phil.,
దేవాంగపురి, చీరాల మండలం. ఫోన్ : 9246461136

With Best Compliments from



## D.C.V. Prasada Rao

Old Student
S.S.L.C.
1953-54 Batch

JANDRAPET.

With Best Compliments from



## Pinjala Lakshmana Rao

Old Student - 1968-75 Batch
VI Class to Intermediate

Retd. Bank Manager,
Vetapalem.

With Best Compliments from



## పుమ్మిటి పమిడయ్య

M.A., P.G.D.T.E
విశ్రాంత ప్రభుత్వ కళాశాల ప్రధానాచార్యులు

Old Student
S.S.L.C.
1953-54 Batch

With Best Compliments from



## Pinjala Rama Mohana Rao

Old Student - 1970-77 Batch
VI Class to Intermediate

Retd. Dy. Executive Engineer,
Housing Board, A.P.

With Best Compliments from



## G. Rajasekhar Babu

Old Student
VI Class to Intermediate
1970-77 Batch

VETAPALEM.



## కీ॥శే॥ గుత్తి దేవలశర్మ

M.R.O. Retd.

దివ్య స్మృతులతో...

ఇట్లు,
గుత్తి రామకృష్ణ ప్రసాద్ బ్రదర్స్
పందిళ్ళపల్లి.

With Best Compliments from



## KOLLIPARA SURYA NARAYANA

Old Student - Inter 1972-74
Retd. from The New India Assurance Co. Ltd.,
SPOUSE **RAJANI,** DAUGHTER **JAHNAVI**
SON-IN-LAW **CH. SATYANARAYANA,**
Manager K.V.B.
GRAND DAUGHTER **POOJITHA**
SON **CHANDRA MOULI,**
DAUGHTER-IN-LAW **RAVALI**



# అడుగు పెడితే ఒళ్ళు పులకరించిపోతుంది

**చెరుకూరి నాగేశ్వరరావు**
పూర్వ విద్యార్థి,
అధ్యక్షులు, బండ్ల బాపయ్య విగ్రహ, బాపయ్యనగర్ ముఖద్వార నిర్మాణ కమిటీ

నేను బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో 1954లో విద్యార్థిగా అడుగు పెట్టాను. 1957 వరకు లోయర్ ఫారమ్ చదివాను. ఆ స్కూల్ వాతావరణం ప్రకృతిని తలపించేలా వుంటుంది. ఆ స్కూల్లో నేటికి అడుగుపెడితే ఒళ్ళంత పులకరించిపోయి గతకాలపు జ్ఞాపకాలు ఒక్కసారి జ్ఞప్తికి వస్తాయి. 1956 మే 31వ తేదీన మా పెద్దన్నయ్య చెరుకూరి వెంకటేశ్వర్లు మా అక్క అన్నపూర్ణమ్మ ల వివాహాల సందర్భంగా ముగ్గురు మహనీయులు మా గ్రామానికి వచ్చి శుభాశీస్సులను అందజేసి భోజనం చేసి వెళ్ళారు. ఆనాటి బండ్ల బాపయ్య విద్యాసంస్థల ఆనువంశిక అధ్యక్షులు బండ్ల వెంకటేశ్వరరావు గారు, ప్రధానోపాధ్యాయులు నాసిక మల్లికార్జునరావు గారు, ఉపాధ్యాయులు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి గారు వివాహ కార్యక్రమానికి హాజరై నట్టింట్లో దుప్పట్లు పరచగా సుఖాశీనులై భోజన కార్యక్రమాన్ని ముగించారు. ఆ విషయాన్ని తలుచుకుంటే ఆ మహనీయులు అడుగు పెట్టిన వేళావిశేషం అన్నీ శుభకార్యాల పరంపరకు నాందిగా మిగిలింది.

ఇక లోయర్ ఫారంలో బందా వీరయ్య గారు, వల్లూరి గోపాలకృష్ణయ్య గారు, పరమాత్ముని నరసింహారావు గారు, చల్లా పున్నయ్య గారు, గుత్తి వెంకటసుబ్బయ్య గారు, కడెం వెంకట సుబ్బారావు గారు, పింజల దక్షిణామూర్తి గారు, పలగాని వెంకటేశ్వర్లు గారు తదితరులు చెప్పిన భోధనావిధానం ఎంతో ఆకట్టుకునేది. పలగాని మాస్టారు, దక్షిణామూర్తి మాస్టారు ప్రత్యేకంగా కబడ్డీ అట విషయంలో ప్రత్యేక శిక్షణ యిచ్చేవారు. మా మిత్రులు బండ్ల కోటనాగేశ్వరరావు, దేవన దయానంద సరస్వతి, సాతులూరి వెంకటేశ్వర్లు, దారా నాగేశ్వరరావు, జాగాబత్తుని వెంకటేశ్వర్లు (జడ్.వి.), ఒక జట్టుగా ఏర్పడి స్కూలు పక్షాన కబడ్డీ పోటీలకు వెళ్ళేవారము. జిల్లా స్థాయిలో ఎన్నో షీల్డులు సాధించి స్కూల్ ఔన్నత్యానికి మా వంతు గుర్తింపును కలిగించాము. క్రీడా మైదానంలో మూడు బాట్మింట్ కోర్టులు, రెండు వాలీబాల్ కోర్టులు, ఒక బాస్కెట్‌బాల్ కోర్టు, ఒక ఫుట్‌బాల్ కోర్టు ప్రత్యేకంగా సాఫ్ట్ బాల్, కోకో కోర్టులు వుండేవి. సాయంత్రం అయితే చాలు విద్యార్థులు మైదానంలోకి వచ్చి తమకు నచ్చిన ఆటలాడుతూ ఆరోగ్యానికి ఆనవాలుగా నిలిచేవారు.

ప్రధానాపాధ్యాయులుగా వున్న నాసిక మల్లికార్జునరావు గారు స్కూల్లో తరగతి గదులను పర్యవేక్షించే సమయంలో నిశ్శబ్దం తాండవించేది. ఆయన క్రమశిక్షణకు మారుపేరు. ఒక్క పొల్లెత్తు మాట కూడా ఎవరినీ అనేవారు కాదు. ఆయన విగ్రహాన్ని చూస్తే విద్యార్థులందరూ భయము, భక్తి భావాల్ని ప్రదర్శించేవారు. క్లాస్ టీచర్‌గా వున్న లొల్లా శ్రీరామమూర్తి గారు (యల్.యస్.ఆర్.) శక్తివంచన లేకుండా విద్యాబోధన చేస్తూ, హాస్య చతురోక్తులు విసురుతూ ఆద్యంతం పాఠాలను రక్తికట్టించేవారు. కథారూపంలో పాఠాన్ని బోధించేటప్పుడు ఎవరైన అల్లరి చిల్లరగా వుంటే బెత్తం పైకెత్తేవారే గాని కొట్టేవారు కాదు. ఆ సమయంలో నీతో ఎట్లా సచ్చేదెట్టారా అని అంటారే గాని ఆలనగా, విద్యార్థులను లాలించి కుటుంబ సభ్యుల మాదిరిగా కుదుట పడేలా చేసేవారు.

బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో పనిచేసిన పాలకవర్గం వారు, ఉపాధ్యాయులు అకుంఠిత దీక్షాదక్షతలతో విద్యాసంస్థల పురోభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ఆ మహనీయుడు రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేసి తరించినవారే. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు.



# ఘన నివాళి

**అచ్యుతుని భుజంగరావు,**
**పూర్వ విద్యార్థి (1971-78)**

వేటపాలెం విద్యార్థులను అనర్ఘ విద్యారత్నాలుగా మలిచి
విరివిగా పంచిన వితరణశీలివయ్యా, మా బండ్ల బాపయ్యా

చుట్టుప్రక్క పల్లెటూళ్ళ అభివృద్ధికి ఊతమిస్తూ అక్కడున్న బాలబాలికలకు సైతం
మీ విద్యాసంస్థలో చోటు కల్పించిన విశాల హృదయం నీదయ్యా

వేలకొలది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారల సమగ్ర విద్యాపారంగతులజేసి
జీవనపథ గమనానికి దిశానిర్దేశం చేసి వారి భవితకు బంగరు బాటలు వేసిన విశిష్ట వ్యక్తిత్వం నీదయ్యా

మీ సర్వశక్తులు ధారపోసి, నిస్వార్థ సేవ చేసి గ్రామస్థుల గుండెగుడిలో దీపమై భాసించావయ్యా
కళాశాల పురోభివృద్ధికి అహరహం కృషిచేసి 'బడి'కి పర్యాయపదంగా మారిన బండ్ల బాపయ్యా
మహామనీషివయ్యా, మాదొడ్డ మారాజువయ్యా, మనసున్న మారాజువయ్యా

నీతోటలో విరబూసిన విద్యాకుసుమాలు విశ్వవ్యాప్తంగా పరిమళాలు వెదజల్లుతున్నాయి.
నీ కీర్తిపతాకను దశదిశలా నిరాటంకంగా ఎగురవేస్తున్నాయి

నా స్మృతిపథంలో నిత్యనూతనంగా మెరిసే ఈ బండ్ల బాపయ్య బడి సరస్వతీమాత చల్లని ఒడి,
ప్రేమాభిమానాల గుడి, బోధనా విధానంలో సృష్టించింది నూత్న ఒరవడి
క్రమశిక్షణకు మారుపేరుగా నిల్చిన మహోత్కృష్ట విలువలచావడి
విద్యార్థుల శీలనిర్మాణానికీ, వ్యక్తిత్వ వికాసానికీ పట్టుకొమ్మై విలసిల్లిన దృఢమైన కట్టుబడి

మీ ఘనవారసత్వ గుణసంపద పుణికిపుచ్చుకున్న 'బండ్ల'వారి సేవాదళం
కొనసాగిస్తున్న నిరంతర విద్యాసేద్యం అమోఘం, అమేయం, నిరుపమానం, అనితరసాధ్యం

పేదవిద్యార్థులకు నిరంతరం క్షుద్బాధ తీరుస్తూ, త్యాగస్ఫూర్తికీ,
సేవానిరతికీ నిలువుటద్దంలా నిలిచి, మహనీయ మానవతామూర్తిగా ఖ్యాతిగాంచి
అజరామరంగా వెల్గుతున్న రాధాకృష్ణయ్య శ్రేష్ఠిగారు నెలకొల్పిన ఉదాత్త సేవా సాంప్రదాయం
అదే స్ఫూర్తితో నిర్వహిస్తున్న శీతారామ్ శ్రేష్ఠిగారి మహనీయ వ్యక్తిత్వం
కడుశ్లాఘనీయం, ఆచరణయోగ్యం, ముందు తరాలకు స్ఫూర్తిదాయకం

ఈ నిత్య శ్రామికుల నిఖార్సైన కృషికి తార్కాణమే బాపయ్యగారు స్థాపించిన విద్యాసంస్థ నేడు చేరుకున్న ఈ తొలిశతాబ్ది మైలురాయి. ఈ నూరేళ్ళ సుదీర్ఘ ప్రస్థానం నిరంతరం అవిచ్ఛిన్నంగా సాగాలనీ, శతాబ్దోత్సవశోభాకాంతులు భావిపథగమనానికి దివిటీలై దారి చూపాలనీ, స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలనీ, వదాన్యుల ఆర్థిక సహకారం వెన్నుదన్నుగా కలకాలం తోడుండాలనీ, బండ్ల బాపయ్య విద్యాసంస్థలు అభివృద్ధి పథంలో దూసుకెళ్ళాలనీ త్రికరణ శుద్ధిగా ఆకాంక్షిస్తున్నాను.



# పరుసవేది గురువులు

**కొసనం సుధాకర్,** M.A., P.G.D.A.,
Dy.Secy(Retd}.Board of Intermediate Education, A.P.

ప్రస్తుత కాలంలో విద్యాబోధనకు సంబంధించి అనేక సాంకేతికతలు అందుబాటు లోకి వస్తున్నాయి. రకరకాల సంస్థలు వివిధ పేర్లతో తమ బ్రాండు పేరును ఉద్దీపింప చేస్తూ మార్కెట్ లో పుంఖానుపుంఖాలుగా సమాచారాన్ని విక్రయిస్తున్నాయి. ఇటువంటివి ఏమీ లేని కాలం లో శతాబ్దం క్రిందట విద్యావ్యాప్తే ధ్యేయంగా స్థాపించిన బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో అనర్ఘ రత్నాల్లాంటి గురువులు తమ అద్భుత బోధన స్పర్శతో తాము తాకిన విద్యార్థులను బంగారం గా మార్చి తమకు తాము పరసువేది గా ప్రకాశించారు. తను తాకిన లోహాన్ని బంగారం గా మార్చడం పరసువేది లక్షణం.

కంప్యూటర్ ల ద్వారా, గూగుల్ ద్వారా మనం పొందేది కేవలం సమాచారం. కానీ మన ఉపాధ్యాయులు మనకు ఇచ్చింది జ్ఞానం. కళా, సాహిత్య రంగాలలో ప్రకాశించే వారి జీవితంలో ఎక్కువ శాతం మందిపై వారికి భాషాబోధన చేసిన గురువుల ప్రభావం వుంటుంది. ఎందుకంటే విద్యార్థి లోని జ్ఞాన తృష్ణను, సృజనాత్మకతను వెలికితీసేవారే భాషాపండితులు. నాకు తెలిసి మహాకవి బండ్ల సుబ్రహ్మణ్యం గారు, పింజల సోమశేఖర రావు గారు, కడెం వేంకటసుబ్బారావు గారు, బందా రాఘవేంద్ర రావు గారు ఇటువంటి మహా గురువులు.

మాది కృష్ణాజిల్లా పెడన గ్రామం. మా అక్క గారు కొసనం నాగమాంబ గారు. ఈ కళాశాలలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు. శ్రీ బండ్ల చినబాపయ్యశెట్టి గారు కరస్పాండెంట్ గా వున్న కాలంలో 1970 లో ఆమె ఇక్కడ ఉద్యోగంలో చేరారు. 1974లో నా పదవ తరగతి పెడనలో పూర్తయిన తర్వాత మా అక్క గారు నన్ను ఈ కళాశాలలో ఇంటర్ బై.పి.సి.గ్రూప్ లో చేర్చారు. ఆమె కఠోర క్రమశిక్షణ, ఆలనా పాలనలోనే నా చదువు సాగింది.

ఈ కళాశాలలో వున్న జ్ఞానమూర్తులైన అధ్యాపకులను చూసి నేను విస్మయపడుతుండేవాడిని. ఎక్కడయినా తెలుగు సబ్జెక్టు అంటే కొంచెం యథాలాపంగా వుండేది. కానీ ఇక్కడ తెలుగు క్లాసు అంటే చాలా గంభీరం. తెలుగు మాస్టారు వస్తున్నారంటేనే క్లాసులన్నీ నిశ్శబ్దంగా మారిపోయేవి. భయ భక్తులతో ఆ మాస్టారినే చూస్తూ ఉండేవి. క్లాస్ రూమ్ లో ఆయన స్వరం విప్పితే వీనుల విందే. జ్ఞాన రసగంగా ప్రవాహమే. ప్రసన్న గాంభీర్యం అంటే ఎలా వుంటుందో ఆయనను చూసి తెలుసుకోవచ్చు. ధవళవస్త్రాన్వితుడైన ఆ జ్ఞానమూర్తి క్లాసుకు రాగానే మొత్తం క్లాసును ఒక్కసారి పరికించి పరిశీలనగా చూసేవారు. ఆ చూపుల్లో ఏమి శాసనముందో గానీ అందరూ తల కూడా త్రిప్పకుండా ఆయన పాఠాన్ని శ్రద్ధగా వినేవారు. ఆ ఆచార్యుని పేరే రాఘవేంద్రరావు గారు.

ఒకరోజు ఆయన ఛందస్సును బోధిస్తున్నారు. గురువులు, లఘువుల గురించి యతిప్రాసల గురించి పూర్వ కవుల ప్రయోగాల గురించి విపులంగా చెప్పారు.

"అందరికీ అర్థమైందా" అడిగారాయన

"అర్థమైందండీ" విద్యార్థులందరూ తలూపారు

"సరే అయితే మీలో ఎవరైనా చందోబద్ధమైన పద్యం గాని, పద్యపాదం గానీ స్వంతంగా ఒక్కటి చెప్పండి" అడిగారాయన. తన శైలిలో క్లాసంతా పరికించి చూశారు.

అందరికీ గొంతులో పచ్చి వెలక్కాయ పడింది.

"అదిగో, అక్కడ బల్లలు చాలా వున్నాయి కదా, వాటి మీద ఒక చందోబద్ధ పద్యపాదం చెప్పండి చాలు"అన్నారు

నేను చెయ్యి ఎత్తాను

మాస్టారు నా వైపు చూసి "ఊ..చెప్పు" అన్నారు

"బారులు తీరి ఉన్నవట పెద్దల వాంఛిత ఆసనమ్ములు"అన్నాను. "ఉత్పలమాల పద్యపాదం. భరనభభరవ"అని కూడా చెప్పాను

"అలాగా, ఒక చోట సంధి కుదరలేదు కానీ ప్రయత్నించావు. నీ పేరు?"

"సుధాకర్"

"మంచిది సుధాకర్, ఇలాగే సాధన చేస్తూండు. "శుభం" అని ఆశీర్వదించారాయన.

మరుసటి రోజు నన్ను లైబ్రరీకి పిలిచి శతకమంజరి పుస్తకాన్ని ఇచ్చి సీసము, ఆటవెలది, తేటగీతి, కందము మొదలైన పద్యాలకు గణ విభజన, పద్య లక్షణాలు చెప్పారు.

ఒక వారం రోజుల తర్వాత నన్ను పిలిచి నాయునిపల్లిలోని ఒక స్కూలులో తాను నిర్వహిస్తున్న మనోవికాసినీ సమితి, Shakespearan club సంస్థల కార్యక్రమాల గురించి చెప్పారు. అక్కడ సాహిత్య, నాటక రంగాల గురించి పెద్దలు సమావేశమై విపులంగా చర్చించేవారు. నాటక ప్రదర్శనలూ జరుగుతుండేవి. 1975లోనే గురజాడ జయంతి సందర్భంగా ఆయన ప్రదర్శింప చేసిన "కన్యాశుల్కం" నాటకంలో గిరీశం పాత్రను నాతో నటింపజేశారు. అందులో శిష్యుడు వెంకటేశం పాత్రను శ్రీ కొలిశెట్టి ప్రసాద్ గారు వేశారు. గిరీశం పాత్రకు సంభాషణలు చెప్పటం కోసం లెక్కల మాస్టారు వై .యం.శర్మ గారితో శిక్షణ ఇప్పించారు. ప్రదర్శన బాగా వచ్చింది. తెలుగు భాష, సాహిత్యాలలో మౌలికాంశాల గురించి వీలున్నపుడల్లా చెప్పారు. ప్రతీ ఉగాదికి పోస్ట్ కార్డు మీద చక్కని ఆశీస్సులతో ఒక పద్యం వ్రాసి చాలా కాలం పంపారు.

మా అక్కగారి ప్రోత్సాహంతో ఇంగ్లీష్ వ్యాకరణం కోసం రాధామాస్టారు గారి దగ్గర చేరాను. మిత్రులు ఖాదర్ అక్కడ నా సహాధ్యాయి. రాధామాస్టారు wren and martin, డేవిడ్ గ్రీన్ గ్రామర్ పుస్తకాలను బోధించారు. రాధామాస్టారు జూలియస్ సీజర్ పాత్రను గొప్పగా పోషించేవారు. ఆ సందర్భం గా అంటోనీ పాత్రకు సంభాషణలు ఎలా చెప్పాలో నేర్పించారు.

మేము ఫిజిక్స్‌లో తలతన్యత ప్రయోగం చేస్తుండగా గమనించిన AVL నరసింహారావు మాస్టారు మా అక్కను పిలిచి "అమ్మా, వీడికి షార్ట్ సైట్ వుంది, వెంటనే డాక్టర్ కు చూపించి అద్దాలు వేయించు" అని చెప్పారు.

ఇలా బండ్ల బాపయ్య విద్యాసంస్థల లోని అధ్యాపకులు తమ ఉన్నతమైన వ్యక్తిత్వంతో విద్యార్థి యొక్క సమగ్ర వికాసానికి తోడ్పడే వారు. జ్ఞానమూర్తులైన అటువంటి గురువులు అవ్యాజమైన శిష్య వాత్సల్యంతో చెప్పిన చదువుల వలన, మా అక్క ఆశీర్వాదం వలన తదనంతర కాలంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖలో అధికారిగా, ఆకాశవాణిలో అనౌన్సర్ గా డబ్బింగ్ ఆర్టిస్ట్ గా వివిధ జీవన రంగాలను స్పృశించగలిగాను.

ఇంటర్ బోర్డ్ లో అధికారిగా ఇటీవల వరకు ఎన్నో కాలేజీ లను దర్శించాను. గానీ బండ్ల బాపయ్య విద్యాసంస్థ లాంటి మంచి సంస్థ వుండటం చాలా అరుదు. ఈ ఘన వారసత్వాన్ని నిలుపుకోవటం ఒక చారిత్రక అవసరం. వ్యాస రచనకు ఉత్సాహాన్ని నింపిన సావనీర్ కన్వీనర్ బట్ట మోహనరావు గారికి నా ధన్యవాదాలు.

# HAVINYA COLLECTIONS



సిల్క్ సారీస్ | డైలీ వేర్ సారీస్ | డ్రెస్ మెటీరియల్స్ | లెగ్గిన్స్ | ఇన్నర్ వేర్స్

## అతివలు మెచ్చే అందమైన వస్త్రాలకు

**మా కలెక్షన్స్**

వెడ్డింగ్ పట్టు సారీస్ | పోచంపల్లి సారీస్ | బనారస్ ఫ్యాన్సీ సారీస్
వర్క్ సారీస్ | ప్యూర్ సిల్క్ సారీస్ | హ్యాండ్లూమ్ సారీస్
(గద్వాల్, వెంకటగిరి & వేటపాలెం)
డిజైనర్ సారీస్ | కాటలాగ్ శారీస్ | సింథటిక్ సారీస్
రెడీ మేడ్ కుర్తిస్ | లెహంగాస్ | క్రాప్ టాప్స్ | లాంగ్ ఫ్రాక్స్ | స్ట్రెయిట్ కట్ సూట్స్
అనార్కలి మోడల్స్ | లెగ్గిన్స్ & దుప్పటాస్ | నైట్ సూట్స్ | నైటీస్
మరియు హౌసీరీ & ఫ్యాబ్రిక్ లభించును.






ఇ.నెం. 7-1-301/6/51, షాప్ నెం. 2, బి.కె. గూడ,
సనత్ నగర్, హైదరాబాద్ - 500 038.

ఎన్. గంగాధర్ రావు, వేటపాలెం @ మొబైల్ : 8919228308, 9573727375

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో.....



వేటపాలెం పరిసర ప్రాంత ప్రజలు చదువుకుంటే విజ్ఞానం వస్తుందని,
విజ్ఞానం ద్వారా చైతన్యం అభివృద్ధి జరుగుతుందని,
సేవాభావంతో విద్యాసంస్థలను స్థాపించి, ఇక్కడ ప్రజలకు
ఉద్యోగాలు, పరిశ్రమలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు అందేలా చేసిన
అమరజీవి రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారికి
విప్లవ అభినందనాలతో....

**ఊటుకూరి వెంకటేశ్వర్లు,** మాజీ సర్పంచ్, కొత్తపేట

ప్రొప్రయిటర్ :



Cell : 9849106141, 7036443946, 9959001620

**శ్రీ వెంకటేశ్వర**
**బ్రాయిలర్ చికెన్ సెంటర్**

సంపత్ నగర్, కొత్తపేట, చీరాల.




హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును.

మావద్ద తాజా బ్రాయిలర్ కోడిమాంసం లభించును.
అన్ని రకముల ఫంక్షన్లకు ఆర్డర్లపై తక్కువ ధరకు సప్లయ్ చేయబడును.

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో.....



ప్రొ॥ **పలావ్ శ్రీను** సెల్ : 9885208844

# గాయత్రి ఫ్యామిలీ రెస్టారెంట్

**వెజ్ & నాన్ వెజ్ A/c.**

**గాయత్రి బిర్యానీ పాయింట్**

**బైపాస్ జంక్షన్, వేటపాలెం.**

బిర్యానీస్, స్నాక్స్, తందూరి, పుల్కా, రోటీస్ & భోజనం మా ప్రత్యేకత

డోర్ డెలివరీ సదుపాయం కలదు.






# దివ్య స్మృతులతో...



వైద్యరత్న పండిట్
**కీ॥శే॥ డా॥ దివి గోపాలాచార్యులు గారు,**
మద్రాసు



ప్రాణాచార్య, ప్రొఫెసర్
**కీ॥శే॥ డా॥ దివి రంగాచార్యులు గారు,**
గుంటూరు



భిషగ్రత్న, ఆయుర్వేద ప్రవీణ
**కీ॥శే॥ డా॥ దివి వెంకటరమణాచార్యులుగారు,**
వేటపాలెం.




Dr. DSR CHAKRAVARTHY, M.D. Ayur.

**SUDHAPANI NURSING HOME**

Railway Station Road, VETAPALEM-523 187, Bapatla Dist., A.P.
Cell : **9848714516, 9043959093**


శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో...



నాసిక కోటేశ్వరరావు (కోటి)



నాసిక వినయ్ సాయి కళ్యాణ్
నాసిక కోటేశ్వరరావు (కోటి)

వేటపాలెం బండ్ల బాపయ్య విద్యాసంస్థలు శతాబ్ది ఉత్సవాలను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఆ స్కూల్‌లో చదివిన నేను ఉపాధ్యాయుల యెడల గౌరవభావంతో వినయ విధేయతలతో మెలిగాను. నేను చదివింది తక్కువే అయినా చదువుతో పాటు సంస్కారాన్ని కూడా ఉపాధ్యాయులు నేర్పారు. నాకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులందరికీ

**ఇవే నా శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు.**

**నాసిక కోటేశ్వరరావు (కోటి)**

పూర్వ విద్యార్థి 6వ తరగతి 1982-83
**చేనేత వస్త్ర వ్యాపారి, దేశాయిపేట.**
సెల్ : 9959131780

## శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



**ప్రత్తి చంద్రశేఖర్,** B.Com., Ex. M.P.T.C. Member

అఖిల భారత కొణిజేటి రోశయ్య అభిమాన సంఘం అధ్యక్షులు గారితో హయ్యర్ సెకండరీ స్కూల్ బ్యాచ్ 1964-70

ఊట్ల వెంకటేశ్వర్లు, నున్నా మస్తాన్‌రావు, సయ్యద్ సుభాన్, యస్.యస్.యస్. మూర్తి, పల్లపోలు శంకరరావు, దేవన మల్లేశ్వరరావు, గుత్తి నాగేశ్వరరావు, శరణం సాయిబాబు, వి.వి.యస్.యన్. గుప్త, కొత్త వీరరాఘవస్వామి, పి.వి. నాగేశ్వరరావు గార్లు



వేటపాలెం బండ్ల బాపయ్య విద్యాసంస్థల సెక్రటరీ & కరస్పాండెంట్

**శ్రీ బండ్ల శరత్‌బాబు** గారితో

**H.S.S.C. 1970 Batch** విద్యార్థులు



అఖిల భారత కొణిజేటి రోశయ్య అభిమాన సంఘం అధ్యక్షులు

**ప్రత్తి చంద్రశేఖర్,** B.Com., Ex. M.P.T.C. Member

గారితో **H.S.S.C. 1970 Batch** విద్యార్థులు



# శతవసంతాల విద్యాసంస్థకు శతసహస్ర అభినందనలు

డా॥ సజ్జా మోహనరావు,
విశ్రాంత ఆచార్యులు, తెలుగు శాఖ,
ఆంధ్ర విశ్వవిద్యాలయం

విద్యగురించి ప్రాచీన గ్రంథాల్లో అనేకవిధాలుగా కొనియాడబడింది. భారతదేశంలో అనాదిగా విద్యను పరమ పవిత్రంగా భావించి గురుకులాల్లో నేర్పేవారు. తమ విజ్ఞానాన్ని శిష్యులకు బోధించటమే తప్ప ప్రతిగా వారినుండి గురువులు ఏమీ ఆశించేవారు కాదు. అలాంటి గురువుల వద్ద విద్య నేర్చుకొన్నవారు జగత్ప్రసిద్ధు లయ్యారు. ఆకాలంలో భారతదేశం విద్యానిలయంగా ఉండేది. బౌద్ధ యుగంలో దేశవిదేశాలనుండి విద్యార్థులు వచ్చి విద్యనభ్యసించేవారనటం చారిత్రక సత్యమే గదా!

భారతదేశంలో ఆంగ్లేయుల పాలన ప్రారంభమైన తర్వాత విద్యావ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. అతిసామాన్యులకు కూడా చదువుకొనే అవకాశాలు లభించాయి. తద్వారా ఎందరో విద్యావంతులయ్యారు. వారు సమాజానికి, దేశానికి కీర్తిప్రతిష్ఠలను కల్గించారు. ఆ పరిస్థితుల వలన అందరిలో చదువుకోవాలనే తృష్ణ పెరిగింది.

అదే కాలంలో ఉన్నతమైన ఆలోచనలుగల మహానుభావులు, సామాజిక చైతన్యం గలవారు ప్రజలకు ఏదో ఒకవిధంగా సేవచేయాలనే తలంపుతో ముందుకు వచ్చారు. అలాంటివారిలో కొందరు దేవాలయాలు నిర్మించి దైవభక్తిని పెంపొందిస్తే, మరికొందరు గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిలో పఠనాసక్తిని పెంపొందింపచేసారు. ముందు చూపుగల మరికొందరు విద్యాలయాలు ఏర్పాటు చేసి మానవుల్లో జ్ఞానాభివృద్ధికి దోహదపడ్డారు. అన్నిటికంటే విద్యవలననే మనిషిలో విజ్ఞానం పెరిగి, అది సామాజిక మార్పులకు ఆలవాల మవుతుందని గుర్తించారు. కుల-మత-ప్రాంతాలకతీతంగా విద్యనందించే అవకాశం కల్పించారు. తమ సంపాదనలో సింహభాగాన్ని విద్యాలయాల అభివృద్ధికోసం వెచ్చించారు.

ఆకాలంలో భారతదేశంలో అతి తక్కువ సంఖ్యలో విద్యాసంస్థలుండేవి. ఇక వేటపాలెం లాంటి ప్రాంతాల గురించి చెప్పనవసరం లేదు. దేశ స్వాతంత్ర్యానికి ముందు రాజులు, జమీందారులు మొదలైన ఉన్నతులు మాత్రమే విద్యాసంస్థలను ఏర్పాటు చేశారు. దూరప్రాంతాలకు వెళ్ళి చదువుకోలేని బడుగు-బలహీనవర్గాలవారు చదువుకోవాలనే ఆశ ఉన్నా ఏమీ చేయలేని పరిస్థితులుండేవి. అలాంటి ప్రాంతాల్లో వేటపాలెం ఒకటి. వంద సంవత్సరాల క్రితం ఆ చుట్టుప్రక్కల గ్రామాల్లో విద్యాసంస్థలు లేవు. అక్కడి పల్లెటూళ్ళు ఎలాంటి సౌకర్యాలు లేక, అభివృద్ధికి నోచుకోక అతి దీనస్థితిలో ఉండేవి. అక్కడి ప్రజల్లో ఎక్కువ శాతం వృత్తిపనులు చేసుకొనేవారే. వారిలో అధికసంఖ్యాకులు చేనేతవృత్తి ఆధారంగా బ్రతికేవారు.

వేటపాలెం, దాని చుట్టుప్రక్కల గ్రామాల్లోని వారంతా కష్టజీవులు. అలాంటి కుటుంబాలలోని పిల్లలందరు బాగా చదువుకొని గొప్ప విద్యావంతులు కావాలనే సదుద్దేశంతో దేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే మహాత్ముల ఆలోచనలకు తోడు, పెద్దలు, పండితుల వలన విన్నది, కన్నది గ్రహించి వంద సంవత్సరాల క్రితం విద్యాసంస్థను ఏర్పాటు చేసి, వారి ఉదార హృదయాన్ని, సేవాభావాన్ని చాటుకున్నారు శ్రీయుతులు బండ్ల బాపయ్యగారు. అందుకే వారు రావుబహద్దూర్ అని కొనియాడబడ్డారు. ఆ విద్యాసంస్థ కాలక్రమేణ ఇంతింతై వటుడింతయై యన్నట్లు డిగ్రీ కళాశాల స్థాయికి అభివృద్ధి చెంది ఎందరికో విజ్ఞానాన్ని ప్రసాదించింది, ఇప్పటికీ ప్రసాదిస్తూ ఉంది కూడా.

విద్య మానవుని అన్ని కార్యాలకు మూలమని శాస్త్రకారులు ఏనాడో చెప్పారు.

“విద్యాదదాతి వినయం, వినయాత్ యాతి పాత్రతామ్ ।
పాత్ర్వాత్ ధనమాప్నోతి ధనాద్ధర్మం తతస్సుఖమ్ ॥

దీనినే తెలుగు సాహిత్యంలో ఈ విధంగా వివరించారు.

“విద్యయొసగును వినయంబు, వినయమునను
బడయుఁ బాత్రత; పాత్రతవలన ధనము
ధనము వలనను ధర్మంబు; దానివలన
నైహికాముష్మిక సుఖంబులందు నరుడు.”

విద్య వినయాన్ని ఇస్తుంది. మనిషికి వినయముంటే అన్నిటికి అర్హత సంపాదిస్తాడు. ఆ వినయం వలన ధనం, దానివలన ధర్మం, ఆ ధర్మంవలన ఇహ–పరలోక సౌఖ్యాలు పొందగలుగుతాడు. అన్నిటికి మూలమైన ఆ విద్యవలన మనిషి మనీషిగా తయారవుతాడు.

విద్యను గురించి ప్రాచీనకాలంలోని పండితులు ఎంతగానో కొనియాడారు. “విద్యా ధనం సర్వధన ప్రధానమ్” అంటే అన్ని సంపదలలోకెల్లా విద్యాసంపద ఎంతో ఉత్తమోత్తమమైందని భావం. మిగిలిన సంపదలు నాశనం కావచ్చు. దొంగిలించబడవచ్చు. ఇతరుల స్వాధీనం కావచ్చు. కాని విద్యాధనాన్ని ఎవరూ దొంగిలించలేరు, స్వాధీనం చేసుకోలేరు, పైగా అది నాశనం కాదు. అంతేగాక, విద్యా దానాత్ పుణ్యతమం నాస్తిరాజన్ కర్మలోకే” అని కీర్తించారు. పుణ్యం కోసం అనేక దానాలు, పుణ్యకార్యాలు చేస్తుంటారు. కాని అన్ని పుణ్యకార్యాలు, దానాల్లోకెల్లా విద్యాదానమనేది ఎంతో గొప్పదని తెలియజేయబడింది.

ఇంకా–

“విద్వత్త్వంచ నృపత్వంచ నైవతుల్యం కదాచన ।
స్వదేశే పూజ్యతే రాజా! విద్వాన్ సర్వత్ర పూజ్యతే ॥

అని కూడా చెప్పబడింది. అనగా రాజు – విద్యావంతుడు ఎప్పటికి సమానులు కారు. కారణం రాజు తన రాజ్యంలో మాత్రమే పూజింపబడతాడు. అదే విద్యావంతుడు తన ప్రజ్ఞాపాటవాలతో ప్రపంచమంతటా గౌరవింపబడతాడు అని చాటిచెప్పారు.

ఇన్ని విధాలుగా విద్య గురించి ప్రాచీనులచేత మహోన్నతమైందిగా చెప్పిన విషయాలన్నీ తెలుసుకున్న బండ్ల బాపయ్యగారు తమ విద్యాసంస్థకు సంబంధించిన చిహ్నంలో “విద్యారత్నం మహాధనమ్” అనే సూక్తిని ఏర్పాటు చేసి ఉంటారు. ఆ సూక్తికి న్యాయం జరిగినట్లు, అక్కడ చదివిన ఎందరో విద్యార్థులు దేశ విదేశాల్లో కీర్తిప్రతిష్ఠలు పొందుతున్నారంటే ఆ మహనీయుని సేవాదృక్పథానికి నిలువెత్తు నిదర్శనమేనని చెప్పవచ్చు. అది అక్కడ చదివే విద్యార్థులకు ఒక వేదవాక్కుగా పనిచేసిందని గ్రహించాలి.

ఇక్కడ విద్యాసంస్థకు ప్రత్యక్ష సంబంధం లేకున్నా, విద్యార్థులకు మిక్కిలి ఉపయోగపడిన రెండిటిని గూర్చి ప్రస్తావించవలసిన అవసరముంది. అందులో ఒకటి ప్రముఖ గ్రంథాలయంగా పేరుగాంచిన వేటపాలెంలోని “సారస్వతనికేతనం”. గ్రంథాలయాలు సామాజిక చైతన్యానికి ప్రతిబింబాలుగా ఉంటాయని మహాత్మాగాంధీ ఎలుగెత్తి చాటారు. వారి ప్రోద్బలంతో భారతదేశం నలుమూలలా అనేక సంస్థలు, వ్యక్తులు ఉదారంగా ముందుకువచ్చి గ్రంథాలయాలు స్థాపించారు. తత్ఫలితంగా వేటపాలెంలో ‘సారస్వతనికేతనం’ పేరుతో గ్రంథాలయం స్థాపించబడింది. అది ఆంధ్రా ప్రాంతంలో ప్రముఖ గ్రంథాలయాల్లో ఒకటిగా అభివృద్ధి చెందింది. ఆ గ్రంథాలయం బండ్ల బాపయ్య విద్యాసంస్థకు అతి సమీపంలో ఉండటంవలన, అక్కడ చదివే విద్యార్థులకు అదొక జ్ఞానప్రదాయినిగా అప్పటినుండి

ఇప్పటివరకు ఉపయోగపడుతున్నది. ఆ గ్రంథాలయాన్ని ఉపయోగించుకుంటున్న విద్యార్థులకు, పసిడికి పరిమళం అబ్బినట్లు వారిని విజ్ఞానపథంలో నడపటానికి విద్యాసంస్థతోపాటు ఇదికూడా ఎంతగానో సహకరిస్తోంది.

రెండవది శ్రీయుత గొల్లపూడి రాధాకృష్ణయ్యగారి హాస్టలు. ముందే చెప్పినట్లు వేటపాలెం చుట్టుప్రక్కల గ్రామాలన్నీ బడుగు–బలహీన వర్గాల వారు కాబట్టి రెండు పూటలా కడుపునిండా తినే స్థోమత లేని కుటుంబాల నుండి వచ్చే విద్యార్థులకు కనీసం ఒక్కపూట అయినా మంచి భోజనం కడుపునిండా పెట్టాలనే సదాశయంతో గొల్లపూడి రాధాకృష్ణయ్య గారు బండ్ల బాపయ్య స్కూలుకు అనుబంధంగా ఉండేటట్లు మధ్యాహ్నభోజనం కోసం హాస్టలు ఏర్పాటు చేసారు. ఆ హాస్టలులో తిన్నవారు మనం ఇంటివద్ద ఇలాంటి భోజనం రోజూ చేయలేమని అనుకొనేటంత అద్భుతమైన భోజనం పెట్టేవారు. అదీ ఉచితంగా. ఆవిధంగా భోజనం తిని చదివిన వారిలో నేను ఒకడిగా అనుభూతితో హృదయంలోనుంచి వచ్చిన స్పందనగా చెబుతున్నాను. 'అన్నదాతా సుఖీభవా' అనేది అప్పటి వరకు పుస్తకాల్లోనో, పెద్దలు చెబుతుంటేనో వినేవాళ్ళం. దానిని స్వయంగా అనుభవించి, ఆస్వాదించిన తర్వాత 'అన్నదాతా సుఖీభవా' అంటే అక్షరాలా రాధాకృష్ణయ్య గారేనని మేము తలంచేవారం. ఇప్పటికీ వారి మనవడు శ్రీ సీతారాంగారు అదే పద్ధతిలో కొనసాగిస్తూ, తాతగారి అడుగుజాడల్లో దానిని నడపటం ఎంతో అభినందనీయం.

నేను అదే విద్యాసంస్థలో 1965–70 సంవత్సరాల మధ్య చదివాను. ఆరోజుల్లో మాకు బోధించిన గురువులు ఒక్కొక్కరు ఒక్కో సబ్జక్టులో ఎంతో ప్రతిభావంతులు బోధనను పరమ పవిత్రంగా భావించి చెప్పేవారు. ఆనాటి ఉద్యోగస్తుల జీతాలు అంతంతమాత్రమే. అయినా వారి దృష్టి ఎల్లప్పుడూ ఉత్తమబోధనవైపు మాత్రమే ఉండేది. అలాంటి ఉపాధ్యాయుల వద్ద చదివి, మాలాంటివారెందరో మంచి స్థాయిని అందుకున్నారు. రావుబహద్దూర్ బండ్ల బాపయ్య గారి ఉన్నతాశయాల మీది గౌరవం వలననే ఆనాటి ఉపాధ్యాయులు తమ వృత్తిని పరమపవిత్రంగా భావించి కొనసాగించారు. అందుకే ఆ విద్యాసంస్థ ఆ చుట్టుప్రక్కల జిల్లాల్లోకెల్లా గొప్ప పేరుప్రఖ్యాతులు పొందింది. ఎందరికో చదువుకొనే అవకాశం కల్పించింది. ఇలాంటి విద్యాసంస్థ ఇంకా అనేక శతవసంతాలు జరుపుకోవాలని స్వర్గీయ రావుబహద్దూర్ బండ్ల బాపయ్య గారి ఆశయాలను, వారి కలలను సాకారం చేయాలని మనసా, వాచా, కర్మణా కోరుకుంటున్నాను.

'శుభం భూయాత్'



## పేదల డాక్టర్ గా ప్రత్యేక గుర్తింపు

### కీ॥శే॥ డా॥ సజ్జా చంద్రమౌళి గారు

బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో చదువుకున్నారు. మంచి మార్కులు సాధించి, వైద్య విద్యను అభ్యసించి గోల్డ్ మెడల్‌ను కూడా సాధించారు. పేదల డాక్టర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. 2 మార్లు చీరాల ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేశారు. డా॥ సజ్జా చంద్రమౌళి–మల్లికాంబ ఛారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి చీరాల, వేటపాలెం మండలాలలో ఉన్న హైస్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించినవారికి నగదు బహుమతులను కూడా అందించి సేవాతత్పరునిగా మంచి పేరును సంపాదించుకున్నారు.



# ఇంటికాడ గొడవ - ఆపై చెట్నీతో సమరం

**వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి,**
**పూర్వ విద్యార్థి, 7th ఫారమ్ (12వ తరగతి)**
**(1968-69)**

మేము చదువుకునే రోజులలో బడి గంట కొట్టడం మొదలైతే ఇంటి తలుపులు తీసుకొని బయలుదేరేవారం. పవిత్రమైన దేవాలయం వంటి విద్యాలయానికి క్రమం తప్పకుండా వచ్చేవారం. ఇంటి వద్ద గొడవ జరిగితే స్కూల్ ఎదురుగా వున్న రెండు తాత్కాలిక టిఫిన్ సెంటర్లపై దాడి చేసేవారం. అదేదో రాళ్ళతోనో, కర్రలతోనో దాడి చేయడం అనుకునేరు. ఇడ్లీ, దోసెలు తీసుకొని మూడింతలు చట్నీ తినేవారం. రావూరిపేట, వేటపాలెం కు చెందిన రాముడు, చలమయ్య లు నడిపే తాత్కాలిక టిఫిన్ సెంటర్లపై ఈ ప్రభావం పడేది. అక్కడున్న మా మిత్రులందరూ ఆ విద్యార్థి ఇంటికాడ గొడవ జరిగితే వచ్చి ఇక్కడ టిఫిన్ చేస్తున్నాడనే భావన స్పష్టంగా కన్పించేది. ఆరోజుల్లో అదొక వింతగా, విశేషంగా చెప్పుకునేవారం. అంతే కాకుండా నవరసాలు మేళవించిన విధంగా వెంకటప్పయ్య అనే చిరు కార్మికుడు ముంతకింద పప్పు తయారు చేసేవాడు. అక్కడ కూడా ఎక్కువ మంది విద్యార్థులు లొట్టలేసుకుంటూ తిని సంతృప్తి కరమైన సంతోషాన్ని అనుభవించేవారు.

ఇక విద్యా విషయానికి వస్తే మా మిత్రులు డా॥ రామానుజం, బండ్ల శరత్‌బాబు, వేణుగోపాల్, బందా శాయి, ఆలపాటి లక్ష్మీనారాయణ (ట్యాగ్‌లైన్ కింగ్) తదితర మిత్రులతో ఎంతో అన్యోన్యంగా, కలివిడిగా, కలిసిమెలిసి ఉండటమే కాకుండా విద్యా విషయాలపై ఎప్పటికప్పుడు చర్చించుకోవడం జరిగేది. అప్పుడు నేవీ ఆఫీసర్‌గా ఎ.వి.యల్. నరసింహారావు గారు, ఆర్మీ ఆఫీసర్‌గా మేకల బాలసుబ్రహ్మణ్యం గార్లు పనిచేశారు. నేవీలో చేరిన వారికి, ఆర్మీలో చేరిన వారికి అల్పాహారం ఇచ్చేవారు. నేవీలో అయినా ఆర్మీలో అయినా చేరినవారు యూనిఫారమ్, బూట్లు వేసుకొని గ్రామ రహదారులలో నడుస్తుంటే ఒక హుందాగా భావించేవారు. 7Th ఫారమ్ చదివే రోజులలో మొట్టమొదటి సారిగా స్కూల్‌లో ఆడపిల్లలను చేర్చుకోవడం జరిగింది. తోటకూర లక్ష్మీ, వేదవతి, పార్వతీ పరిమళ, శారదాంబ, సుజాత తదితరులు మాతో పాటు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. అప్పటి ప్రధానోపాధ్యాయులు నాసిక మల్లికార్జునరావు గారు ఎంతో హుందాగా, క్రమశిక్షణగా పాఠశాల విధి నిర్వహణలో ఒక రోల్ మోడల్‌గా నిలిచారని చెప్పడం నిజంగా మాకెంతో గర్వకారణంగా వుంది. తుమ్మల సీతారామయ్యగారు బెత్తం పట్టుకొని బయటికి వచ్చారంటే ఎక్కడకక్కడ విద్యార్థులు తరగతి గదులలోకి వెళ్ళడంతో పాటు అన్ని చోట్ల నిశ్శబ్దం తాండవించేది. అంత అంకిత భావంతో విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ నేర్పి కీర్తిశేషులైన ఉపాధ్యాయులకు శిరస్సు వంచి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. గంజాం సత్యనారాయణ, బందా వీరయ్య, పింజ సోమశేఖరరావు, పరమాత్ముని నరసింహారావు, అచ్యుతుని శేషగిరిరావు, కడెం వెంకటసుబ్బారావు, చిన్ని శంకరయ్య, దగ్గుబాటి బాలకృష్ణమూర్తి, ఆర్. రాధాకృష్ణమూర్తి, కోడూరి రంగనాయకులు తదితర ఉపాధ్యాయులు బోధించిన విద్యా బోధనల ఫలితంగా మేము ఈరోజు ఉన్నత స్థితికి చేరామని చెప్పుకోవడం ఎంతో గర్వకారణంగా ఉంది.

బండ్ల బాపయ్య విద్యాసంస్థలు స్థాపించిన కీ॥శే॥ రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారికి, వారి కుమారులు కీర్తిశేషులైన వెంకటేశ్వరరావు, విశ్వనాథరావు, చినబాపయ్య గార్లకు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. ఈ వ్యాస రచనకు ప్రోత్సహించిన సావనీర్ కన్వీనర్ బట్ట మోహనరావు గారికి నా కృతజ్ఞతలు.



# చేనేత మగ్గం నుండి విదేశాల వరకు

**పింజల బాలచంద్రరావు,**

**పూర్వ విద్యార్థి**

మేము భరతమాత ముద్దుబిడ్డలం. నేడు బాపట్ల జిల్లా, వేటపాలెం మా స్వగ్రామం. చేనేత కుటుంబానికి చెందిన వాడను. మా ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలకు జీవనోపాదిగా చేనేత, జీడిపప్పు, అగర్‌బత్తి, బీడి వంటి కుటీర పరిశ్రమలు ఉన్నాయి. మా పరిసర ప్రాంతాలలో దాదాపు 5 వేల చేనేత మగ్గాలు ఉన్నట్లు అంచనా. 1921లో బండ్ల బాపయ్యశెట్టి గారు విశాలమైన క్రీడా ప్రాంగణంతో పాటు స్కూలు ను స్థాపించారు. హయ్యర్ సెకండరీ స్కూల్‌లో చదవడానికి ప్రవేశ పరీక్ష వ్రాసి ఉత్తీర్ణుడయ్యాను. 6వ తరగతి ఎ సెక్షన్‌లో చేరడం జరిగింది. మా సెక్షన్‌లో 40 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు సరిపడా టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఈరోజు తలుచుకుంటే గొప్ప విశ్వవిద్యాలయంలో చదివిన అనుభూతి కలుగుతుంది. క్లాసు రూములలో కూర్చుంటే గాలి వెలుతురు తగిలి ఎటువంటి అనారోగ్యానికి గురి కాకుండా ఉండేవారం. 7వ తరగతి ఎ సెక్షన్‌లో అప్పటి క్లాస్ టీచర్‌గా గంజా సత్యనారాయణగారు, తెలుగు టీచర్‌గా పింజల సోమశేఖరరావు గారు, సోషల్ టీచర్‌గా బద్రిరాజుగారు, సైన్స్ టీచర్‌గా కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి గారు, మాథ్స్ టీచర్‌గా జాగాబత్తుని వెంకటేశ్వర్లుగారు (పెద్ద జడ్.వి.), మాన్యుల్ టీచర్‌గా మేకల బాలసుబ్రహ్మణ్యం గారు విద్యాబోధన చేశారు. ఆ సమయంలో క్లాస్ టీచర్ గంజాం సత్యనారాయణ గారు చెప్పిన మాటలు నా చెవులలో మారుమ్రోగుతూనే వుంటాయి. ఎ సెక్షన్‌లో నెంబర్ 1 పాసయితే అందరూ పాసయినట్లేనని చెప్పేవారు. ఆ మాటలు నిజం చేస్తూ అందరం పాసయ్యాం. 8వ తరగతిలో కూడా ఎ సెక్షన్ విద్యార్థులు అందరం పాసయ్యాము. స్కూల్ ఎదురుగా వున్న చిన్న దుకాణాలలో ఖాశిం ముద్దలు, రాములు ఇడ్లీ తరచూ కొనుక్కొని తినేవాళ్ళం.


9వ తరగతి చదివే రోజులలో కూడా ఎ సెక్షన్‌లో ఉన్నవాళ్ల అందరం పాసయ్యాం. సజ్జా రమణమూర్తి, సజ్జా ప్రభాకరరావు ఇంటివద్ద గ్రూప్ స్టడీస్ చేసేవాళ్ళం. 10వ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ సమయంలో ఉపాధ్యాయులు అందరూ పట్టుబట్టి బాగా చదివించారు. తుమ్మల సీతారామమూర్తి గారు ప్రిన్సిపాల్ గా ఉన్న సమయంలో చాలా స్ట్రిక్ట్‌గా ఉండేవారు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా స్కూల్ లోపలికి విద్యార్థులైనా, ఉపాధ్యాయులైనా ఎవరినీ అడుగు పెట్టనిచ్చేవారు కాదు. అప్పటికే గేట్ లాక్ చేయించేవారు.

ఆరోజులలో కరెంటు లేదు. మేము దీపపు బుడ్డి పెట్టుకొని చదివేవాళ్ళం. నా మిత్రుడు కర్ల ప్రభాకరరావు ఇంటికి దీపపు బుడ్డి తీసుకొని వెళ్ళి చదివేవాడ్ని. అనంతరం నా తల్లిదండ్రులు చేనేత మగ్గం నుండి లేచి వచ్చి నన్ను ఇంటికి తీసుకొని వెళ్ళేవారు. ఆరోజులలో తల్లిదండ్రులు అంత గొప్పగా హుందాగా వుండేవారు.

రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో ఉన్న మాకు అందుబాటులో ఉండేలా బండ్ల బాపయ్య హైయర్ సెకండరీ స్కూల్‌లో అభ్యసించే భాగ్యం దక్కడం నా జీవితాన్నే మలుపు తిప్పింది. 1969లో హైయ్యర్ సెకండరీ స్కూల్‌ను జూనియర్ కాలేజీగా మార్పు చెందిన రోజులు ఇప్పటికీ గుర్తుకొస్తున్నాయి. జూనియర్ కాలేజీగా మారిన తరువాత విద్యార్థులలో పోటీతత్వం బాగా పెరిగింది. అందుకు అనుగుణంగా జూనియర్ కాలేజి యాజమాన్యం వారు అధ్యాపకులను నియమించి విద్యార్థుల జీవితాలలో విద్యాకాంతులను ప్రసరింపజేశారు. 1972-73 లో ఇంటర్ ఎం.పి.సి. ఫస్ట్ ఇయర్‌లో చేరాను. ఆ సమయంలో ఇంగ్లీషును లొల్లా శ్రీరామమూర్తి గారు, రాఘవేంద్రరావుగారు తెలుగునూ, ఫిజిక్స్ ఎ.వి.యల్. నరసింహారావు గారు, కెమిస్ట్రీ కె. ప్రమీలాదేవి గారు బోధించారు. 1974-75లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదివాను. అప్పుడు లెక్కలను చిట్లా కోటేశ్వరరావు గారు ఎంతో చక్కగా అందరికీ

అర్థమయ్యేలా విద్యాబోధన చేశారు. 1974లో కళాశాల ఆవరణలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఆ ఎగ్జిబిషన్‌కు ప్రతిరోజు వేలాదిమందిగా వచ్చి తిలకించారు. ఆ ఎగ్జిబిషన్‌లో కళాశాల వారు ప్రదర్శించిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జై ఆంధ్రా ఉద్యమం పుణ్యమా అని ఒక సంవత్సరం వృధా అయిపోయింది. అనంతరం జిల్లా స్థాయి క్రీడా పోటీలు కందుకూరులో నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, బాట్‌మింటన్ తదితర ఆటలలో ప్రథమ స్థానం పొంది ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ను కైవసం చేసుకున్నాం. ఆ తరువాత మేము కళాశాలకు వస్తున్నామని తెలిసి ఎడ్లబండిపై ఊరేగింపు నిర్వహించి ఘన స్వాగతం పలికారు. ఆ విషయాలను తలచుకుంటే నా మనస్సు ఎంతో ఉల్లాసభరితంగా మారుతుంది. నేను 1982లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డులో జూనియర్ ఇంజనీర్‌గా జాయిన్ అయ్యాను. 2017లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విజయవాడలో పదవీ విరమణ చేశాను. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసే సమయంలో మిత్రులందరినీ కలుపుకొని వేటపాలెం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను స్థాపించి 30 సంవత్సరాలు అధ్యక్షునిగా పనిచేసి ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి అందరి అభిమానాలను పొందాను. నా మిత్రులు, హితులు అయిన పింజల శివనాగేశ్వరరావు ఇంటర్ చదివి 1982లో యు.పి.యస్.సి. ద్వారా ఇంజనీరు సర్వీసులో చేరిన మొదటి వ్యక్తిగా నిలిచాడు. అలాగే బొడ్డు వెంకట సుబ్బారావు 1976 లో ఇంటర్‌లో స్టేట్ 3వ ర్యాంకు సాధించడం కళాశాలకు ఎంతో గర్వకారణం. పెద్దలు ఎ.వి.యల్. మాస్టారు గారి కుమారుడు ఎ.యస్. మూర్తి సత్యం కంప్యూటర్స్ సి.ఇ.ఓ. గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టడం కూడా కళాశాల ఔన్నత్యాన్ని ద్విగుణీకృతం చేసింది. వేటపాలెం పరిసర ప్రాంతాలలో ఎక్కువ మంది చేనేతలు ఉన్నారు. చేనేత మగ్గం నుండి ప్రారంభించిన జీవితాలు చివరకు విదేశాలకు వెళ్ళి స్థిరపడే స్థాయికి చేరాయి. రావుసాహెబ్ బండ్ల బాపయ్యగారి అకుంఠిత దీక్షాదక్షతతో స్థాపించిన బండ్ల బాపయ్య విద్యాసంస్థల గొప్పదనమే ఇందుకు నిదర్శనం.

1969లో మే నెలలో గాలీ వాన వచ్చింది. అంత పెద్ద గాలీ వానలో కూడా బండ్ల బాపయ్య హైస్కూల్‌కు ఏమాత్రం డామేజి కాలేదు. ఆనాడు కట్టిన నిర్మాణం చాలా అమోఘం, అద్భుతం, పటిష్టం. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ వారి ఆధ్వర్యంలో ఆనాటి ఆనువంశిక అధ్యక్షులు బండ్ల వెంకటేశ్వరరావు గారు చేపట్టిన నిర్మాణం చాలా గొప్పది. ఈ సందర్భంగా శతాబ్ది ఉత్సవాలకు జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించింది.



## ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వైద్యులు

బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో వికసించిన కుసుమమే

### డా॥ సజ్జా లోకేశ్వరరావు గారు

నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హృదయ శస్త్రచికిత్సా వైద్య నిపుణులుగా పేరుగాంచారు. అమెరికాలోని ప్రొఫెసర్ డెంటన్ ఎ కూలీ వద్ద శిక్షణ తీసుకొని శస్త్ర చికిత్సలలో సాటిలేని మేటి వానిగా ఎదిగారు.

గుండె ఆపరేషన్లు (బైపాస్ సర్జరీ) చేయడంలో 99.99 శాతం సక్సస్ రేటును సాధించి ప్రజల హృదయాంతరాళాల్లో వైద్యో నారాయణో హరిః అనే మాటను నిజం చేశారు.









# ఈశ్వరి ఫ్లోర్ మిల్ వారి

## శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు !





## ప్రొప్రయిటర్ : శ్రీ సజ్జా శివశంకరరావు ధ॥ ఈశ్వరమ్మ

## మా వద్ద అన్ని రకముల పచ్చళ్ళు మరియు కారాలు లభించును.

- తొడిమలు తీసిన పొడి కారం
- కొబ్బరి కారం
- ఇడ్లీ కారం (నల్ల కారం)
- మసాలా కారం (కూర కారం)
- అన్ని రకాల పప్పుల కారం
- గరం మసాలా
- రసం పొడి
- మునగాకు కారం
- కంది పొడి కారం
- పుదీనా కారం
- పల్లీల కారం
- వెల్లుల్లి కారం
- కొత్తిమీర కారం
- సాంబార్ పొడి
- గోంగూర పచ్చడి
- అల్లం పచ్చడి
- కాకరకాయ పచ్చడి
- టమాటా పచ్చడి
- మామిడికాయ పచ్చడి
- పసుపు
- సున్ని పిండి

ఆర్డర్ల కోసం సంప్రదించండి

**14-169, దేశాయిపేట, వేటపాలెం మండలం, బాపట్ల జిల్లా - 523 187.**

ఫోన్ నెంబర్ : +91 9866684093

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో...



# హృదయ వెల్ఫేర్ అసోసియేషన్, వేటపాలెం

స్థాపితం : 2009 రిజిష్టర్డు నెం. 272

## బి.బి.హెచ్. జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



**శ్రీ దంతం రామ్మోహనరావు,**
**శ్రీమతి చౌడేశ్వరి దంపతులు**

రిటైర్డు డిప్యూటీ మేనేజర్,
ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్, హైదరాబాద్.
పూర్వ విద్యార్థి - 1969-76 (6th to Inter)

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....




**శిరాం గోవర్ధన్‌రావు కుటుంబ సభ్యులు**

జీడిపప్పు వ్యాపారవేత్త, వేటపాలెం.
Cell : 9246467452
Mail : govardhansiram@gmail.com
పూర్వ విద్యార్థి - 1970-77 (6th to Inter)



శ్రీ విద్యా గణపతి స్వామివారు

# శ్రీ విద్యాగణపతి దేవాలయం

## వేటపాలెం

బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళశాల ఎదుట

శ్లో॥ సర్వ విఘ్న హన్త్రే దేవా । సర్వ విద్యా ప్రదాయకా ॥
మనో స్థైర్యం బుద్ధిర్బలం । దేహ దారుఢ్యంచ దదాతుమే ॥

శ్రీ విద్యాగణపతయే సతతం నమామి

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బండ్ల బాపయ్య విద్యా సంస్థలకు
శ్రీ విద్యా గణపతి దేవాలయ కమిటీ వారి అభినందనలు, శుభాకాంక్షలు



శ్రీ విద్యా గణపతి దేవాలయం

**విద్యా గణపతి దేవాలయ ఆవిర్భావం :** మార్చి 15, 1926న వేటపాలెంలోని కొందరు భక్తులు కలసి శ్రీ బాల భక్త భజన నాటక సమాజాన్ని ఏర్పాటు చేశారు. దీనిఆశయం ప్రజలలో సాంస్కృతిక,ఆధ్యాత్మిక, సామాజికవికాసం కలిగించడం. భజనలు,నాటకాది సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలలో మానసిక ఆనందం, మనశ్శాంతిని ఈ సమాజం కలిగించింది. ప్రతి సం॥ము వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యకలాపాలకు హిందూ సాంప్రదాయానుగుణంగా శాశ్వతత్త్వం కలిగించడానికి, ప్రజలను భక్తి ప్రపూర్ణులుగా తీర్చిదిద్దడానికి వ్యవస్థాపకుల వారసులు మరియు సంఘ సభ్యులు కలిసి ఒక దేవాలయాన్ని నిర్మించాలని సంకల్పించారు. ఆ సంకల్పానికి రూపకల్పనే ఈ **శ్రీ విద్యా గణపతి దేవాలయం.** ఈ దేవాలయంలో వేదోక్త ప్రకారంగా పూజాది కార్యక్రమాలు నిరంతరం నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. పర్వదినాల్లో అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహింపబడుతూ భక్తులకు ఆనందాన్ని ప్రసాదిస్తున్నాయి.

దివంగత శ్రీ బొడ్డు చెంచునాదం, శ్రీమతి వెంకటసుబ్బమ్మ పుణ్య దంపతుల కుమారులు ఆలయానికి భూరి విరాళాలతో పాటు భూమిని సమకూర్చారు. ప్రస్తుతం శ్రీ పొన్నూరి సదాశివరావు నియమనిష్ఠలతో, సదాచార సంపన్నులై శాస్త్రోక్తంగా పూజాదికార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వివరములకు :

**శ్రీ బొడ్డు శివప్రసాదరావు,** అధ్యక్షులు, సెల్ : 91+9704636236, వేటపాలెం, బాపట్ల జిల్లా.

## శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో...



**1990 - 95 VI to X Class Batch**

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



ఒక్క సారి దర్శించండి – తరించండి

శ్రీ మహాగణపతి, శ్రీ కుమారస్వామి సహిత

శ్రీ చౌడేశ్వరీ చంద్రశేఖర సమన్విత

# శ్రీచక్రాలయం

సాయీ నగర్, 3వ లైను, నల్లపాడు రోడ్, గుంటూరు, ఏ.పి.





శ్రీ వశిష్ఠ ఆశ్రమ పీఠాధిపతులు,
శ్రీశ్రీశ్రీ ప్రణవానందగిరి స్వామి వారి
శుభ ఆశీస్సులతో....

కారంచేడు శ్రీ వశిష్ఠ ఆశ్రమ ఉత్తర పీఠాధిపతులు,
గుంటూరు శ్రీచక్రాలయ సర్వాధికార ప్రతినిధి,
ఇంటర్నేషనల్ శారదాపీఠం వ్యవస్థాపకులు, అధిపతి

## శ్రీశ్రీశ్రీ విశ్వంభరానందగిరి స్వామివారు

శ్రీ వశిష్ఠ హరేరామ జపయజ్ఞాశ్రమము,
యజ్ఞశాలపేట, కారంచేడు, బాపట్ల జిల్లా.
శ్రీమత్ చౌడేశ్వరి చంద్రశేఖర సమన్విత శ్రీచక్రాలయము,
సాయినగర్, నల్లపాడు రోడ్, గుంటూరు.
Cell : 81420 99899



శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



మరపురాని పుణ్య పురుషుడు

## కీ॥శే॥ కుర్మా నాగభూషణం గారు

దేవాంగపురి, చీరాల మండలం, బాపట్ల జిల్లా.

సూక్ష్మ పరిశీలనాదృష్టితో
అనంతమైన విషయ పరిజ్ఞానాన్ని ఆర్జించిన జ్ఞాని,
పుస్తకాలు సైతం చెప్పని మానవత్వాన్ని మనసులోను,
మానవ తత్వాన్ని మస్తిష్కంలోను సమపాళ్ళలో ఇముడ్చుకున్న విజ్ఞాని,
అహంకారం తోను, ఆడంబరాలతోను ఏదీ సాధ్య కాదని,
ఆత్మ పరిశీలన ద్వారా మాత్రమే సాధ్యమని చెప్పిన యోగి,
తిరుమల–తిరుపతి దేవస్థాన ఆస్థాన పండితునికే గురువైన
బ్రహ్మశ్రీ కుర్మా వెంకట సుబ్బయ్య సిద్ధాంతి గారి వారసునిగా,
జన్మస్థలమైన పెడన పరిసర ప్రాంతాలలో
నిర్వహించిన అనేక సత్కార్యములలో
దేవాంగ జాతి సంస్కృతీ సాంప్రదాయాలను
మేళవించి అఖిల భారత దేవాంగ మహాసభల సాక్షిగా
దేవాంగ కులరత్న బిరుదుకే సార్థకత చేకూర్చిన
సాత్వికుడు, నిగర్వి, నిరాడంబరునికి
హృదయపూర్వక స్మృత్యంజలి ఘటిస్తూ......

ఇట్లు, కుమారుడు

**కుర్మా రాహుల్జీ**

పూర్వవిద్యార్థి - 1980-82
(ఇంటర్ M.P.C.)
8465914616





# ఈనాటి బాలలే రేపటి పౌరులు

కొల్లిపర సీతారామయ్య,
పూర్వ విద్యార్థి
Retd. Executive Engineer, Central PWD

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురు దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవేనమః

మన బండ్ల బాపయ్య విద్యా సంస్థలు రావుసాహెబ్ శ్రీ బండ్ల బాపయ్యశెట్టి గారు ఎంతో దూర దృష్టితో, ఆరోజులలో కుగ్రామమైన వేటపాలెంలో విద్యాసంస్థలు స్థాపించినారు. చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల వారికి ఎంతగానో ఉపయోగపడినది. పక్క గ్రామాల నుంచి వచ్చే పేద విద్యార్థుల కోసమని శ్రీ గొల్లపూడి రాధాకృష్ణయ్య గారు మధ్యాహ్న భోజన హాస్టలు పెట్టి, వారికి ఉచితంగా సంతృప్తికరమైన భోజనాన్ని అందించారు. వారి తదనంతరం వారి కుమారుడు శ్రీ గొల్లపూడి శీతారాం గారు కొన సాగిస్తున్నారు. ఇంత ఘనచరిత్ర గల ఈ విద్యా సంస్థ శతసంవత్సర సంబరాలు జరుపు కోవడము చాలా మహదానందకరమైన విషయము. ఈ విద్యా సంస్థలో విద్యార్థిని అవడము నా కెంతో సంతోషంగాను, గర్వంగాను ఉన్నది. మన భారతీయ సంస్కృతిలో గురువుకు ఎంతో ఉన్నత స్థానం కల్పించ బడినది. గురువు విద్యాదానంతో పాటు, శిష్యులను తీర్చిదిద్ది, వారిని ఉన్నతమైన పౌరులుగా, దేశాన్ని పరిపాలించ గల శక్తియుక్తులను కూడా ప్రసాదిస్తారు. వారియొక్క ప్రయత్నాలను, వారు మనకు బోధించిన విషయాలను, మనం బాగా అర్థం చేసుకుని జీవితంలో సాఫీగా ముందుకు సాగడం మనవంతు కదా?

ఈ విషయంలో శ్రీ సత్యసాయి బాబా వారు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని చెప్పియున్నారు. The end of education is character అని అన్నారు. కేవలం జీవనోపాధికే కాకుండా మంచి విలువలతో కూడిన మనషిగా తయారవ్వాలని అన్నారు.

విలువలు అంటే ఏమిటి? మంచి ఆశయాలతో, తోటి వారికి సహాయం చేయడం, వారిని ప్రేమతో చూడడం, సేవాభావం కలిగి వుండటం లాంటి సద్గుణాలను అలవరచు కోవడం. ఎంత కష్టమైన విషయాన్నైనా, మనం సాధన చేసినప్పుడు తప్పకుండా మనము సాధించగలుగుతాము. ఈ సాధన కూడా ఏమంత కష్టమైన పని కాదు. దీనికి కావలసిందల్లా పట్టుదల, గట్టి నమ్మకం, మనం సాధించగలమన్న ఆశావహ ధృక్పదం.

మన చరిత్రలో కూడా మనకు ఎన్నో ఉదాహరణలు వున్నాయి. ధృవుడు, ప్రహ్లాదుడు, వాల్మీకి, ఏకలవ్యుడు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది వున్నారు. పురాణాలలోనే కాదు, నేటి ప్రపంచంలో కూడా ఈ కోవలో ప్రసిద్ధికెక్కిన వారు చాలా మంది ఉన్నారు. ఉదాహరణకు మహాత్మాగాంధీ, రాజేంద్రప్రసాద్, శివాజీ, ప్రకాశం పంతులు, అల్లూరి సీతారామరాజు, సర్దార్ వల్లభాయి పటేల్ ఇలా చాలా మంది వున్నారు.


వాళ్ళని స్ఫూర్తిగా, తీసుకుని, మనం కూడా వారి అడుగు జాడలలో నడిచి సమాజానికి మంచి చేకూర్చే విలువైన పనులు ఎన్నో చేయవచ్చు. దీనికి మనకు దేహ బలం, మనో బలం రెండు చాలా అవసరము.

దేహ బలానికి వ్యాయామాలు చాలా ముఖ్యము. అలాగనే మనోబలాన్ని పెంచడానికి ధ్యానములు చాలా ఉపయోగపడతాయి. ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, మన శరీరంలో వెన్నెముక, ఊపిరితిత్తులు చాల ముఖ్యమైన భాగాలు. వెన్నెముక లోనే రక్తప్రసరణ చేసే నాళాలన్నీ ఉన్నాయని మనందరికీ తెలిసిన విషయమే.

వ్యాయామం, ప్రాణాయామం నేర్పే గురువులు కూడా వెన్నెముకను నిటారుగా ఉంచుకోవాలని చెప్పడం మనందరికి సుస్పష్టంగా తెలిసిన విషయమే. అలా వెన్నెముక నిటారుగా వుండటం వలన మనశరీరంలో రక్త ప్రసరణ సాఫీగా, మెరుగ్గా జరుగుతుంది. రక్తప్రసరణ బాగా జరిగినప్పుడు మన శరీరంలోని మలినాలు సమర్ధవంతంగా బయటకు పంప బడతాయి. మన రక్తం ఎంతో శుభ్రంగా వుంటేనే కదా, మలినాలు కూడా అంత సమర్థవంతంగా బయటకు పోవడానికి వీలవుతుంది. రక్తం ఊపిరితిత్తులలో ప్రాణవాయువును గ్రహించి తాను శుభ్రపడి తన పనిని సమర్థవంతంగా చేయగలుగుతుంది. సాధారణంగా ఊపిరితిత్తుల నిండా, అంటే వంద శాతం మనం గాలి తీసుకోము. కాబట్టి అంతే మోతాదులో రక్తం శుభ్రపడి దాని పని కూడా అదే నిష్పత్తిలో చేస్తుంది. ఈ పని మెరుగ్గా జరగాలంటే ప్రాణాయామాలు చాలా బాగా ఉపయోగపడతాయి.

సాధారణంగా వెన్నెముకను ఎక్కువ సమయం నిటారుగా వుంచుకోలేము. ఇప్పుడు వెన్నెముక నిటారుగా వుంచుకుని ధ్యానం కాని ప్రాణాయామం చేసుకునే ఒక సులభమైన పద్ధతి వివరిస్తాను. కుర్చీలో కూర్చుని, పాదములు నేలమీద పూర్తిగా ఆనించాలి. ఈస్థితిలో మన వెన్నెముక మన ప్రమేయం లేకుండానే నిటారుగా వస్తుంది. ఇప్పుడు భుజములు కొద్దిగా వెనక్కి పెట్టుకుని ప్రశాంతంగా ధ్యానం లేదా ప్రాణాయామాలు కూడా చేసుకోవచ్చు. ఇది చాలా సులభమైనదే కదా? దీనిని చక్కగా సాధన చేసి ఎంతో విలువైన ఫలితాలను సునాయాసంగా సాధిద్దాము. మనం గట్టి సంకల్పం చేసుకున్నట్లైతే తప్పకుండా ఏ పనినైనా ఎంతో సులభంగా సాధించగలుగుతాము. మన పెద్దలు కూడా చెబుతుంటారు, వజ్ర సంకల్పం అని. అంటే వజ్రం ఎంత గట్టిగా వుంటుందో అంత గట్టి సంకల్పం అని. అంత గట్టి సంకల్పం తీసుకున్నప్పుడు స్వర్గంలో తథాస్తు దేవతల ఆశీర్వచనాలు కూడా ఆ సంకల్పానికి పుష్కలంగా దక్కుతాయి. మన ప్రయత్నం నిజాయితీగా మొదలు పెట్టి, ఒక్క అడుగు ముందుకు వేసినప్పుడు, అందరూ మనకు తప్పకుండా సహకరించి ముందుకు వెళ్ళడానికి సహాయ పడతారు. భగవంతుడు కూడా మనకు తప్పకుండా విజయం చేకూరుస్తాడు. కాబట్టి ఆలస్యం చేయకుండా సంకల్పం తీసుకుని ఈ నాటి బాలలే రేపటి పౌరులు అనే విషయం నిజం చేద్దాము.

మన పాఠశాలలో ఇది వరకు పనిచేసిన సిబ్బంది, గురువులు, విద్యార్థులు, ప్రస్తుతం వున్న సిబ్బంది, గురువులు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులందరి మీదా ఆ సత్యసాయి బాబా వారి బంగారు ఆశీస్సులు మెండుగా, దండిగా వర్షించి, అంతా మంచి జరగాలని, మరియు ఆయన మనందరికి, మంచి ఆరోగ్యం, ఆనందం, శాంతి, భోగ భాగ్యాలను ప్రసాదించి కాపాడాలని సదా ప్రార్థిస్తున్నాను.



## జాతీయ క్రీడాకారునికి జేజేలు

### శ్రీ ముప్పన వీరభద్రబాబూరావు గారు

మన కళాశాల విద్యార్థి. జాతీయ స్థాయిలో బాల్‌బాల్‌మింట్ క్రీడాకారునిగా పలు పతకాలను సాధించి వేటపాలెం కళాశాల వైభవాన్ని దశదిశలా వ్యాపింపజేశారు. 2010లో స్టార్ ఆఫ్ ఇండియా అవార్డును కూడా అందుకున్నారు. 4 సార్లు జూనియర్ నేషనల్స్‌లో, 13 సార్లు సీనియర్ నేషనల్స్‌లో, 4 సార్లు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీలో పాల్గొని బంగారు పతకాలు సాధించారు.

35 సార్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌ను సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. 1982లో బాంబే నేషనల్ సర్టిఫికెట్‌ను వారి తాతగారు, జాతీయ బాట్‌మింటన్ క్రీడాకారుడు, బండ్ల బాపయ్య విద్యాసంస్థల ఆనువంశిక అధ్యక్షులైన బండ్ల వెంకటేశ్వరరావు గారి నుండి అందుకున్నారు.



# గుర్తుకొస్తున్నాయి

**చిలంకూరి వెంకట సత్య సూర్య ప్రకాష్,**
పూర్వ విద్యార్థి
1984 Inter 1st Rank Holder

బండ్ల బాపయ్య విద్యాసంస్థలు అని మనస్సులో తలుచుకోగానే, నాకు 1977 సం॥లో మొదటిసారి స్కూల్ ప్రాంగణంలోనికి మా నాన్నచేతిని పట్టుకొని ప్రిన్సిపాల్ రూమ్‌లో P.N.R. గారిని కలవడం, చిన్న Z.V. గారితో 6వ తరగతి admission form నింపడం నడుస్తున్న చిత్రంలాగానే ఉంది తప్పితే, ఒక జ్ఞాపకంలాగా లేదు. శరభయ్య మాస్టారుగారు లెక్కలు నేర్పడం, దగ్గుబాటి బాలకృష్ణమూర్తి మాస్టారు (పిడుగు), శంకరయ్య మాస్టారు, రావూరి దుర్గాప్రసాద్‌శర్మ (పూజారి మాస్టారు), హిందీ మేడం సూర్యకుమారి గారు, క్రాఫ్ట్ మాస్టారు రామస్వామి చౌదరి గారు, గుంటూరు రామలింగ ప్రసాదరావు మాస్టారు (G.R.V.P.), మేకల బాలసుబ్రహ్మణ్యం మాస్టారు (M.B.S.), కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి మాస్టారు (K.S.N.) గార్లు చెప్పిన పాఠాలన్నీ తీపిగుర్తులే.

Intermediate కి వస్తే, A.V.L. నరసింహారావుగారు, చిట్లా కోటేశ్వరరావుగారు, Chemistry మేడం కరణం ప్రమీలాదేవిగారు, బందా రాఘవేంద్రరావు గారు, లొల్లా శ్రీరామమూర్తి గారు బోధించిన క్లాసులన్నీ తీసి జ్ఞాపకాలే. ప్రతీ సంవత్సరం ఏదో ఒక ర్యాంకు, ఏదో ఒక పోటీలో బహుమతి, ప్రతి వార్షికోత్సవంలో Prize అందుకోవడం, మా అమ్మ నాన్న, కుటుంబసభ్యుల ఆనందం అన్నీ నాకు జీవితాంతం తీపిగుర్తులే.

ఇక్కడ చదువులు నేర్పిన విధానం కన్నా, విలువలతో కూడిన జీవితం గడపాలని నేర్పిన విధానం అన్నిటికన్నా ముఖ్యమైన పాఠం. తెలుగు మాస్టారు గారు నేర్పారో, సంస్కృతం మాస్టారు గారు చెప్పారో ఈ క్రింది శ్లోకం నన్ను పూర్తిగా ప్రభావితం చేసింది.

న చోరహార్యం, న చ రాజ్యహార్యం
న భాతృభాజ్యం, న చ భారకారి ।
వ్యయే కృతే వర్ధతే, నిత్య విద్యాదాన
సర్వధన ప్రధానమ్ ॥

తాత్పర్యం : ఏ దొంగ దొంగిలించలేనిది, ఏ రాజూ బలవంతముగా తీసుకోలేనిది, అన్నదమ్ములు భాగం పంచమని అడగలేనిది, ఏమాత్రం బరువు లేకుండా మోసుకు వెళ్ళగలిగేది, పంచేకొలది పెరిగేదే విద్య. అన్ని ధనములలోకెల్లా ప్రధానమైన సంపద.

Neither thief can steal it nor the king can confiscate it.
It cannot be divided amongst brothers and it is
not heavy to carry either.

It increase the more you share it, hence,
"Knowledge" is the most important wealth of all.

ఈ ఒక్క శ్లోకం చాలు, ఒక విద్యార్థి సంపదలలోకెల్లా ప్రధానమైనది విద్యాసంపద అని గ్రహించడానికి. గ్రహించిన ప్రతి విద్యార్థి జీవితాంతం విద్యాసంపదను ప్రోగు చేసుకొనేలా motivate అవ్వటానికి. ఇలాంటి జీవనవిధానాన్ని తెలియచెప్పిన, ప్రతిరోజూ జీవితాంతం కార్యోన్ముడిగా చేసిన బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతదినోత్సవ పండుగ, నా పండుగ, నాలాంటి వేలాది మంది విద్యార్థులకు పెద్ద పండుగ.

అందరు గురువులకు, పూర్వ విద్యార్థులకు, విద్యార్థులకు శత వసంతోత్సవ పండుగ శుభాకాంక్షలు.



# మృగయాపురి ముఖచిత్రం

**డా॥ సత్రం మల్లేశ్వరరావు,** M.A., PhD.,
**కో-ఛైర్మన్, శతాబ్ది ఉత్సవాల కమిటి**

వేటపాలెం వేయి వైవిధ్యాల వ్యక్తుల సమ్మేళనం
అణువణువు పులకించే ఆత్మీయ మకరందం
కళ్ళ కెమెరా దాచిన మనోహర దృశ్య కావ్యం
మది నిండిన మరపురాని మధుర జ్ఞాపకం

నాడు ఇక్కడ రాజులు మృగాలను వేటాడారట
నేడు ఇక్కడ ప్రజలు అజ్ఞానాన్ని వేటాడుతున్నారు
వివిధ వృత్తులకు ఆలవాలం – పవిత్ర ప్రవృత్తులకు ఆకరం
కర్మయోగుల కళాక్షేత్రం – జ్ఞానయోగుల ధర్మక్షేత్రం

ప్రపంచ పటంలో ఈ గ్రామం ఒక చిన్న బిందువు
జ్ఞాన ప్రపంచానికి ఈ గ్రామం ఒక పెద్ద సింధువు
విజ్ఞులకు, రసజ్ఞులకు, కవులకు, కళాకారులకు కాణాచి
విలువల వలువలు కట్టిన మంచితనాల మగువ మా గ్రామం

ఇసుక తెన్నెలు, నీటి చలమలు, సరివి తోపులు, మొగలి పొదలు
మా గ్రామ తీరాన మనసు దోచే మనోహర దృశ్యాలు
బంతి, చేమంతి, మల్లి, సంపంగీ, రోజా, కనకాంబరం, మరువం
మా నేల తల్లి అందాలు విరబూసిన విరుల తోటలు

రత్నాలు, రవసెల్లాలు రాశులుబోసి అమ్మి
దేశవిదేశాలతో అపార వ్యాపారం నెరపిన రేవు పట్టణం
మోటుపల్లి మా గ్రామ తీరానికి మనోహర రంగవల్లి
అరుణోదయ అంద చందాలతో, అలలతో అలరారే
అల సముద్ర రాజు మాతూరుపు దిక్కును సాకు మారాజు
లలిత కళారాధనలో వెలిగే అఖండ జ్యోతిగా
వారాశి ఒడిలో ఒదిగే శాంతి కపోతం మా గ్రామం

ఇచ్చట ఊటుకూరి వెంకట సుబ్బరాయశ్రేష్టి సారస్వత నికేతనం
సరస్వతీ దేవి తన విజ్ఞానం నిక్షిప్తం చేసిన పుస్తక భాండాగారం
గాంధీ తాత తన చేతికర్రను చిహ్నంగా ఉంచిందీ ఇక్కడే
ఇచ్చట బండ్ల బాపయ్య విద్యాసంస్థలు
మేధావులను తీర్చిదిద్దిన జ్ఞాన కేంద్రం
ఇచ్చట గొల్లపూడి రాధాకృష్ణయ్య ఉచిత భోజన వసతి గృహం
అన్నపూర్ణాదేవి స్వగృహం

ఇక్కడే మా డీవి, పృథ్వీ, శ్రీరాములు ఎందరో మరెందరో
ఇక్కడే నరాలశెట్టి రవి రాగాలకు ప్రాణం పోసిన గాన కళా బ్రహ్మలు
ఇక్కడే మహాకవి బండ్ల, విద్వాన్ పింజల, కవిరాజు కడెం,
కట్టా అచ్చయ్య ఎందరో మరెందరో
మంచి కవితలు పండించిన మహాకవి బ్రహ్మలు
ఇక్కడే సజ్జా, బండారు కస్తూరి, సోడెం ఎందరో మరెందరో
ప్రజలకై ప్రాణాలర్పించిన అరుణోద్యమ భాస్కరులు
ఇచ్చట ప్రత్తిపాటి, పింజల, మాచర్ల ఎందరో మరెందరో
చేనేత ఉద్యమాలకు చెరగని చిరునామాలు

విజీకె, లొల్లా, పలగాని, మేళ్ళచెరువు ఎందరో మరెందరో
ఆరు దశాబ్దాల లలిత కళా సమితికి ఆదిమూలం వీరే
నాగానందం, స్వామిగుప్త, బాబూ నాయన ఎందరో మరెందరో
ఆధ్యాత్మిక జ్ఞానానికి ఆద్యులు, పరిపూర్ణం తెలిసిన ప్రాజ్ఞులు

జింఖానా, ఆది మేటి క్రీడా యోధుల ఉత్పత్తికి కార్ఖానా
చెడుగుడు, చదరంగం, బ్యాట్మెంటన్, క్యారమ్ క్రీడలకిది కేంద్రం
కర్రసాము, కత్తిసాము, బాక్సింగ్, బరాటా, కుస్తీ, కుంగ్‌ఫూలు
వీధి వీధిన వెలసిన వ్యాయామ శాలలతో యుద్ధ కళలు నేర్పిన వీర భూమి
కులుకు, కోలాటాలు, భక్తిరస భజనలు, నవరస నాటకాలు
కళల సంస్కృతికి మా ఊరు కన్నభూమి, కళాసరస్వతి నివాసం ఉన్నభూమి

రోటరీ, రోటరాక్ట్, ఇన్నర్‌వీల్, ప్రోబస్ అన్నీ అంతర్జాతీయ సంస్థలే
స్నేహం, సేవ, సమభావ స్ఫూర్తితో సభ్యులను నడిపించు సేవాసంస్థలు
మా బాణం బీడీలకు వేటపాలెం ఒక కేంద్రం
పేద ప్రజల ఉపాధికి, పరమ పెన్నిధి ఈ ఫ్యాక్టరీ

బట్ట వారి ఆయుర్వేదం పక్షవాతానికి ఆది పాశుపతాస్త్రం
గ్రంథాలయ రథసారధి, అడుసుమల్లి అమరుడతడు
పేదలకు దేవుడయ్య, పల్లపోలు సాంబయ్య
హనిమన్ జయంతులు, సాహితీ సదస్సులు, రాఘవేంద్రుని ఆస్తులు
వీరనారి వెంకాయమ్మ, పేదల ఉద్యమాలే పెను ఊపిరి ఆమెకు
కొయ్య బొమ్మలకు కోటి కాంతులద్దిన మేటి శిల్పి మా చంద్రారెడ్డి
ఘర్మజలానికి కరీదు కట్టే షరాబు మా షరీఫన్న ప్రజా గాయకుడు

ప్రజల నాలుకలపై రుచుల సంతకం చేసిన
మా వేటపాలెం జీడిపప్పు ఏనాడో ప్రపంచంలో ప్రసిద్ధి చెందింది
దారాలకు రంగులద్ది, మగ్గంతో మంత్రించి
సీతా"కోక" చిలుకల్ని భూగోళం చుట్టిన
నైపుణ్యపు ఊపిరులు, మా గ్రామ నేతన్నలు
భూమి కంచంలో భోజన పదార్థాలు వడ్డించే అమ్మతనాలు
నాగలి పట్టిన బలరాములు మా గ్రామ రైతన్నలు
సురలోకానికి సువాసనలు వెదజల్లే సాంబ్రాణి వత్తుల ఉత్పత్తి కేంద్రం

శాంతిని ప్రబోధించి, సౌభ్రాతృత్వం నూరిపోసింది
మాటలకు పదును పెట్టింది, మనుగడకు మార్గం చూపించింది
మనిషి తనం నేర్పించింది, మనసుకు మంచితనం అద్దింది
త్యాగం నేర్పించింది, దేశభక్తి ప్రబోధించింది

అమ్మానాన్న, అత్తామామ, అక్కాబావ, అన్నాచెల్లి, తాతబామ్మ
ఏ నానోట విన్నా స్వచ్ఛమైన మాటల మల్లెలే, ఆత్మీయమరందాలే
అమరికలు లేని ఆత్మీయులు, అహంకారం లేని నిరాడంబరులు
ప్రేమకు నిర్వచనాలు, చెలిమికి చిహ్నాలు, మాపల్లె పట్టు జనాలు

మాకు "ఫైవ్‌స్టార్ చాక్లెట్లు" ఇచ్చే అమ్మానాన్నలు లేరానాడు
జామకాయ, నిమ్మకాయ, అత్తికాయ, శనక్కాయ,
కలేక్కాయ, నేరేడుకాయ, ముంజకాయ, రేగికాయ, వాక్కాయ
ఇవే మాకు, దేవుడమ్మ ఇచ్చిన పది నక్షత్రాల పోషకాహారాలు

పేదరికం చెట్టుకు పుట్టిన పిల్ల కొమ్మలు మా బాల్యాలు
చద్దన్నం తిని, చెప్పుల్లేని కాళ్ళతో బడికి నడిపించింది మా బాల్యం
పేదరికం హస్తాలతో చిక్కి శల్యమైన మా పెద్దల చరిత్రలు
మా హృదయాన్ని హత్తుకున్న అలనాటి చెరగని జ్ఞాపకాలు

పట్టు పటం మీద, ప్రకృతి అందాలు చిత్రించే చేనేత శ్రామికన్న
కనకాన్ని కాల్చి, కమ్రాభరణాలు సృష్టించే, కంసాలి కార్మికన్న
మట్టి ముద్దను, కమనీయ కుంభాలుగా మలిచే, కుశాగ్రబుద్ధి కుమ్మరన్న
కొలిమి నిప్పులోన, కఠిన అయస్సును కాల్చి, కొడవళ్ళు చేసేటి కమ్మరన్న
దారు శిల్పాలతో ద్వార బంధాలు చేసేటి, వరకళా శిల్పి వడ్రంగియన్న
మృత జంతు చర్మాన్ని అమృత కళా పాటవంతో చెప్పులు కుట్టే చర్మకారన్న
వెదురు బొంగులను వైనంగ చీల్చి, మేలిమి తడికలల్లు మేదరన్న
క్షౌరకర్మతో పాటు, మధుర మంగళ వాద్యాలు వాయించు మంగలన్న
మురికి బట్టలను కూడా మల్లెవలె ఉతికేటి, చల్లని మనసున్న చాకలన్న
ఇసుక తిన్నెలలోన కుసుమతతి పంటకు, కాయాన్ని కరిగించు కష్టజీవి
ఏరోజుకారోజు కష్టించి చమటోడ్చు కూలినాలీ జనులు

మా గ్రామ ఉత్పత్తికి మూల విరాట్టులు, సంపత్తికి సర్వశక్తులు
కాయం కరిగించే, స్వేదం చిందించే, కళలు పండించే
సహస్ర వృత్తుల శ్రమైక జీవులు, శ్రమ జీవన సౌందర్యాలు

మతాలు వేరైనా, ఇక్కడ మనుషులందరొక్కటే
కులాలు వేరైనా, ఇక్కడ కలిసి ఒకటైన జీవనమే
గుడిలో వేదమంత్రాలు, మసీదులో నమాజులు, చర్చిలో ప్రార్థనలు
చిత్తకాంతికి చిరునామాలు, సత్యమార్గానికి సోపానాలు
విద్యాలయాలు విజ్ఞాన భాస్కరులై, అజ్ఞాన తిమిరాన్ని తరిమికొడుతున్నాయి
స్వచ్ఛమైన మనసుల నుండి అచ్చమైన ప్రేమ కిరణాలు ప్రకాశిస్తున్నాయి

ప్రేమ మా మట్టికి గుణం, ప్రతిభ మా మట్టికి వరం
గాలి ధర్మాన్ని శ్వాసిస్తుంది, నీటిని ధ్యానిస్తుంది
ఈ పురిటి గడ్డపై పుట్టిన ఎందరో ముద్దు బిడ్డలు
భరత మాత భాగ్య విధాతలై, భాసిల్లుతున్నారు.
విశ్వం నలుమూలల, విజయకేతనాలు ఎగురవేస్తున్నారు

మా మాతృభూమి, మహనీయుల పుణ్యభూమి
మా మాతృభూమి, శ్రమ జీవుల కర్మభూమి
మా మాతృభూమి, మేధావుల ధన్యభూమి
జయహో మాతృభూమి, జయహో మృగయాపురి.





# మాటలకందని భావాలు అక్షర రూపంలో

**నన్నపనేని సునీల్ కుమార్,** M.Sc., Physics
పూర్వ విద్యార్థి, బి.బి.హెచ్. జూనియర్ కాలేజి,
అకడమిక్ డీన్, నారాయణ విద్యాసంస్థలు, గుంటూరు, విజయవాడ, మంగళగిరి, తెనాలి.

ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా ఉత్కృష్ఠమైనది. మళ్ళీ తిరిగిరాని, మరువలేని, మరుపురాని ఎన్నో జ్ఞాపకాలను అనుభూతులను మనకందించిన దశ. ఈ దశలోనే మనిషి తన భవిష్యత్ లక్ష్యాల నిర్ణయాలకు అంకురార్పణ జరుగుతుంది. ఈ దశలో తనపై ఉపాధ్యాయులు, స్నేహితుల ప్రభావం ఎంతో ఉంటుంది.

నా ప్రాథమిక విద్య మా ఇంగ్లీషు మాస్టారు పింజల సాంబశివరావు గారు వేటపాలెంలో మొట్టమొదటగా స్థాపించిన ప్రవీణ్ ట్యుటోరియల్స్‌లో సాగింది. ఆయన చేతుల మీదుగానే నాకు అక్షరాభ్యాసం జరిగింది. ప్రాథమిక దశలోనే ఆంగ్ల విద్యపై పట్టు సాధించాలని ఆయన ఎంతగానో కృషి చేసేవారు. కొంతకాలనికి ఆయన బండ్ల బాపయ్య స్కూల్‌లో టీచర్‌గా చేరడంతో నేను నా మిత్ర బృందం అందరం బాపయ్య స్కూల్‌లో చేరడం జరిగింది.

ప్రతి విద్యార్థికి హైస్కూల్ స్థాయిని చేరుకున్నపుడు శారీరక మానసిక మార్పులు ఎన్నో కలుగుతాయి. ఇది ఎంతో కీలకమైన దశ. ఈ దశలోనే వ్యక్తిత్వ వికాసం మొదలౌతుంది. జీవితంలో ముఖ్యులైనటువంటి ప్రతిఒక్కరిని పరిశీలించడం, వారిని అనుసరించడం, అనుకరించడం మొదలౌతుంది. ఎన్నో ప్రాథమిక అంశాలు జీవితంలో చెరగని ముద్రలుగా మిగిలిపోతాయి. అప్పట్లో తెలుగు మాస్టార్ ఆర్.డి. ప్రసాద్‌శర్మ గారు (పూజారి మాస్టారు) మాట్లాడుతుంటే క్లాసులో పిల్లలు ఆయన బోధనాశైలికి ఎంతో ఆనందించేవారు. తెలుగు మాస్టారు చంద్రమౌళిగారు చెప్తూ వుంటే చాలా నిశ్శబ్దంగా వినేవారు. ఆయన విద్యార్థుల దస్తూరి విషయంలోనూ, క్రమశిక్షణ విషయంలోనూ చాలా శ్రద్ధ చూపేవారు. నా చిన్నతనంలో నేనూ మా చెల్లెలు సునీత వారింటికి తరచూ వెళుతూవుండేవారము. మా ఇద్దరికీ ఆయన చక్కగా దోశలు వేయించి పెట్టేవారు. అయనను అట్లు మామయ్య అనే పేరుతో పిలిచేవారము. ఇప్పటికీ మా చెల్లెలు ఆయన గుర్తుకు వస్తే అట్లు మామయ్య ఎలా వున్నారు అని అడుగుతూ వుంటుంది. బట్ట మోహనరావు గారు కూడా మాకు తెలుగు భాష బోధించేవారు. ఆయన ఆలోచనా విధానం చాలా అడ్వాన్స్‌గా వుండేది. టీచింగ్‌లో ఎంతో ప్లానింగ్ ఉండేది. ఏ వారం సిలబస్ ఆ వారం పూర్తిచేసుకోవడం, యూనిట్ పరీక్షలు గానీ, అర్ధ సంవత్సర పరీక్షలు గానీ వచ్చినపుడు అందరికంటే ముందుగా ఆయన సిలబస్ పూర్తి చేసేవారు. ఆయన సబ్జెక్టు ప్రిపరేషన్ కూడా చాలా చక్కగా జరిగేది. ఎక్కువ మందికి సమాన స్థాయిలో మార్కులు వచ్చేవి. త్వరపడి ఎవరిని మనసు నొప్పించేవారు కాదు. ఎటువంటి విషయమైనా ఒక్క మాటలో చెప్పేవారు. దేనినీ తెగేవరకూ లాగేవారు కాదు. అటు ఎన్.సి.సి. నావీ విభాగంలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఇప్పటి కార్పోరేట్ ఎడ్యుకేషన్‌లో జరుగుతున్నటువంటి స్టడీ ప్లానింగ్ వలె అప్పట్లోనే ఆయన ప్లానింగ్ విధానం అలా ఉండేది. 75 వసంతాల సావనీర్ రూపకల్పనలో కన్వీనర్‌గా వ్యవహరించి బండ్ల బాపయ్య విద్యాసంస్థల ఖ్యాతిని అందులో నిక్షిప్తం చేసి ప్రపంచానికి తెలియజేసిన ఘనత మోహన్‌రావు గారిదే. ఆయన దీనికి ఎంతో ఓర్పు, సునిశిత బుద్ధితో వ్యవహరించి సావనీర్‌ను కూర్పు చేయడాన్ని స్పూర్తిగా తీసుకొని నేను కూడా కొన్ని పుస్తకాలను కూర్పు, సంకలనం చేయడం జరిగింది.

బుద్ధి శరభ ప్రసాదరావు మాస్టారు చింతామణి నాటకంలో సుబ్బిశెట్టి చాలా బాగా రక్తి కట్టించేవారు. వారి రెండో అబ్బాయి రవిశంకర్ నాకు మంచి మిత్రుడు. తెనాలి, చీరాల, ఒంగోలు వంటి అనేక ప్రాంతాలలో ఆయన ప్రదర్శనలు చూడటానికి వెళ్ళేవారం. ఆయన స్పూర్తితో నేను హరిశ్చంద్ర పద్యాలు నేర్చుకోవడం జరిగింది.

రాగయుక్తంగా ఎలా పాడాలో ఆయన మెళుకువలు చెప్పేవారు. కోపం ప్రదర్శించడానికి ఒక రాగం, దుఃఖం ప్రదర్శించడానికి ఒక రాగం, నిదురపుచ్చటానికి ఒక రాగం, సరసల్లాపాలకు మరో రాగం ఇలా నవరసాలు పండించడానికి, సమయ సందర్భాలను బట్టి రాగాలను ఎంచుకొంటారు. ఒక్కొక్క రాగానికి ఒక్కో విశిష్టత ఉంటుందని వివరించేవారు.

గుంటూరు రామలింగ వరప్రసాదరావు (జి.ఆర్.వి.పి.) గారు, మేకల బాలసుబ్రహ్మణ్యం (యం.బి.యస్.) గారు, పింజల సాంబశివరావు గారు అప్పట్లో హైస్కూల్ స్థాయిలో ట్యూషన్ చెప్పేవారు. వారి మధ్య పోటీ ఎంత తీవ్రతరంగా వుండేదంటే మా విద్యార్థికే 10వ తరగతిలో ఫస్ట్ మార్కు రావాలని ఎంతో పోటీ పడేవారు. ఆ పోటీతత్వం వల్లనే అప్పటి విద్యార్థులు ఎన్నో అద్భుత విజయాలను సాధించారు. "స్పర్ధయా వర్ధతే విద్యా" .... అనే మాటకు నిదర్శనం వీరయ్యారు. ఇదేవిధంగా బాలాబత్తుని వీరభద్రయ్య (బి.వి.బి.) గారు, ఊట్ల వెంకట సుబ్బారావు (వి.వి.యస్.ఆర్.) గారు కూడా ఇలానే పోటీ పడి విద్యార్థులకు మార్కులు తెప్పించేవారు.

దేవన పూర్ణచంద్రరావు మాస్టారు చక్కని చిరునవ్వుతో ఉదాహరణలతో వివరిస్తూ, పటాలను బొమ్మలను చూపిస్తూ పిల్లలను ఆకట్టుకొనే విధంగా బోధించడం ఆయన సొంతం. విజువలైజ్డ్ బోధనావిధానం ద్వారా విద్యార్థులు చక్కగా పాఠం వినేటట్లు చేసుకోవడం నేను ఆయన వద్ద నేర్చుకున్నాను.

నేను 6, 7 తరగతులు మా తాతగారి ఊరు కావూరులో చదవడం, అక్కడ హిందీ టీచర్ లేకపోవడం వలన నాకు కనీసం హిందీలో అక్షరాలు వ్రాయడం కూడా రాలేదు. నా పరిస్థితి గమనించిన మన హిందీ టీచర్ సూర్యకుమారి గారు 8వ తరగతిలో తన ఇంటికి పిలిపించుకొని అక్షరాలు నేర్పడమే కాకుండా నాకు మంచి మార్కులు పెరిగే విధంగానూ చివరకు హిందీలో కవితలు వ్రాసేటట్లు, పాటలు కూడా పాడేంతగా తీర్చిదిద్దారు. హిందీ మాస్టారు పింజల ప్రసాద్ గారు కూడా హిందీ సులువుగా నేర్చుకోవచ్చని ధైర్యం చెప్పేవారు. ఆయనతోపాటు అప్పుడు చేరినటువంటి దక్షిణామూర్తి గారు, బాలసుబ్రహ్మణ్యం గారు, వీరభద్రయ్య గారు, ఏసుదాసు గారు విద్యార్థులతో చాలా సన్నిహితంగా మెలిగేవారు.

టీచర్లతో ఇలా సన్నిహితంగా మెలిగిన నాకు ఇంటర్మీడియట్‌లో చేరినపుడు తెలుగు రాఘవేంద్రరావు గారి క్లాసులో ఒక్కరోజు మాత్రమే ఉండగలిగాను. చాలా భయం వేసింది. వెంటనే అప్పటి ప్రిన్సిపాల్ పింజల నాగేశ్వరరావుగారి దగ్గరకు వెళ్ళి సలహా అడిగాను. ఆయన పెద్దగా నవ్వారు. ఈ మధ్య నువ్వు హిందీలో బాగా ఇష్టం చూపిస్తున్నావు, పైగా హిందీ రంగనాయకులు గారిని పెదనాన్న అని చెప్పుకుంటున్నావు, చక్కగా హిందీ నేర్చుకో అంటూ హిందీ క్లాసులోకి మార్చారు. ఓసారి కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ జరుగుతుంటే ఆ సమయంలో నేను గ్రౌండ్‌లో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌కి అంపైరింగ్ చేస్తున్నాను. అప్పటి లాబ్ అటెండరు సుబ్బారావు గారిని నన్ను గ్రౌండ్ నుండి తీసుకురమ్మని కెమిస్ట్రీ మేడమ్ ప్రమీలాదేవి గారు పంపించారు. ఆట మధ్యలో నేను రాను అంటూ ఆయనను పంపించేశాను. ఆ తరువాత మేడమ్ గారు నన్ను ప్రిన్సిపాల్ గారి వద్దకు తీసుకువెళ్ళి ప్రాక్టికల్స్ జరుగుతుంటే వీడు గ్రౌండ్‌లో వున్నాడు అని చెప్పారు. అప్పుడు కూడా ఆయన పెద్దగా నవ్వుతూ వాడిని అంపైర్‌గా నేనే సెలెక్టు చేశాను. ఈ మ్యాచ్‌లు పూర్తి అయ్యేవరకు వాడిని వదిలేయండి అంటూ నాకు సపోర్టింగ్ గా మాట్లాడారు. ఆ తరువాత కెమిస్ట్రీ మేడమ్‌గారు నీవు ఆటలకు తప్ప దేనికీ పనికిరావు అంటూ బాధపడ్డారు. కారణం వాళ్ళబ్బాయి పేరు నా పేరు ఒకటే కావడం. ఎన్నో సందర్భాలలో ఈ విషయం అనేవారు. నీవు కూడా నా పిల్లలతో సమానం ఒక మంచి పౌరునిగా ఎదిగితే నాకు సంతోషం అనేవారు. నా నిర్లక్ష్యం వలన చివరకు నేను కెమిస్ట్రీ ఫెయిలయ్యాను. రిజల్టు వచ్చిన రోజు గ్రౌండ్‌లో ఉండగా జడ్.వి. అంకుల్ వచ్చి, నీవు కెమిస్ట్రీ పెయిల్ అయ్యావు తెలుసా? అన్నారు. నాకు వీడు ఫెయిల్ అవుతాడు అని ముందే తెలుసు అని మేడమ్ కూడా అన్నారు.

ఈ సందర్భంలో నా మిత్రులు గురించి ఒక మాట చెప్పాలి. నేను, బైనా నందకుమార్, డి.వి.ఆర్. నాగరాజు, లలితబాబు, ఊట్ల వెంకటేశ్వర్లు, సురేంద్ర, రహికిరణ్, రామకృష్ణ మొదలైన వారు బాగా సన్నిహితంగా వుండేవారం. నాకు మాథ్స్ చిట్లా కోటేశ్వరరావు అంకుల్ వలన, ఫిజిక్స్ ఎ.వి.యల్. నరసింహారావు తాతయ్య గారి వలన, లెక్కలు ఫిజిక్స్ బాగా నేర్చుకోగలిగాను. అందువలన నేను నందకుమార్‌కు, కిరణ్‌కు చక్కగా ఎక్స్‌ప్లైన్ చేయగలిగేవాడిని. నేను కెమిస్ట్రీ ఫెయిల్ అవడంతో నందకుమార్ నాకు కెమిస్ట్రీలో ముఖ్యమైన ప్రశ్నలకు సమాధానాలు ఎక్స్‌ప్లైన్ చేసి నేను కెమిస్ట్రీ పాస్ అవ్వడంలో ఎంతో తోడ్పాటునందించారు. ఈ విషయాన్ని నేను నా విద్యార్థులకు ఏదోఒక సందర్భంలో ఇప్పటికీ చెబుతూనే వుంటాను. "A Friendship of those who serves is the foundation of our progress".... అన్న మాటకు నా స్నేహితులే నిదర్శనం. మనం చేసే స్నేహం మన అభివృద్ధికి పునాది వేసే విధంగా వుండాలంటూ నేను మా విద్యార్థులకు చెప్పడం జరుగుతుంటుంది. నేను చదివింది ఎం.పి.సి. గ్రూప్ అయినా జువాలజీ శంకర్‌రావు పెదనాన్న, బోటనీ భుజంగరావు అంకుల్ తో మరియు వారి అబ్బాయి రవికిరణ్‌తో ఇప్పటికీ నా స్నేహం కొనసాగుతూనే వుంది.

దగ్గుబాటి బాలకృష్ణమూర్తి గారు (పిడుగు మాస్టారు) మా అమ్మను చెల్లెమ్మా ఎలా వున్నావు అంటూ అప్పుడప్పుడు వచ్చి పలకరించి వెళ్లేవారు. మా అమ్మ బాధపడుతూ వుంటే ఓదార్చి ధైర్యం చెప్పేవారు. డి.బి.కె. మామయ్య వచ్చిన ప్రతిసారి నాకు బాధ్యతను గుర్తు చేసే విధంగా మాట్లాడేవారు. మన కాలేజీకి సంబంధం లేకపోయినా కెమిస్ట్రీ మేడమ్ గారి భర్త గోపాల్‌రావు అంకుల్ కూడా ఫిజిక్స్ టీచింగ్‌లో మెళుకువలు, ప్రాక్టికల్స్ చేయించే విధానం ఎంతో ఓపిగ్గా నేర్పేవారు. ఎకనమిక్స్ మేడం నాగమాంబ గారు, బోధనా వృత్తిని ఎంచుకున్నందుకు నన్ను ఎంతో అభినందించేవారు.

ఆర్.వి.శేషగిరిరావు (ఆర్.వి.యస్.ఆర్.) అంకుల్ ఇంటర్‌లో ఇంగ్లీషు చెప్పడమే కాకుండా నాగానందం గారితో, పలగాని వెంకటేశ్వరరెడ్డి గారితో, బాలకృష్ణ గారితో కలసి క్రీడా నిర్వహణలో పాలు పంచుకునేవారు. ఆ సందర్భంలో ఆర్.వి.యస్.ఆర్. గారు నా బౌలింగ్ శైలిని చూసి ఆరోజు సాయంత్రం వాళ్ళ ఇంటికి తీసుకొని వెళ్ళి కొన్ని పుస్తకాలు నాకు చూపించారు. అందులో నేను వేస్తునటువంటి లెగ్ స్పిన్ తో పాటు గూగ్లీ ఎలా వేయాలి? అదేవిధంగా ప్రముఖ క్రికెటర్ల విశేషాలు నాకు తెలియజేసే ప్రయత్నం చేశారు. ఆయన ఇంటి ముందు లైబ్రరీ వుందనేకన్న ఆయనే ఒక లైబ్రరీ అని తెలిసింది. జ్ఞానాన్ని పెంచుకోవడంలో పుస్తకాల పాత్ర ఎంత ఉంటుందో ఆయన్ని చూసే నేర్చుకున్నాను.

మా నాన్నగారు నన్నపనేని రామస్వామి చౌదరి (క్రాఫ్ట్ టీచర్) గారు ఈ విద్యా సంస్థలో బహుకాలం ఉపాధ్యాయులుగా పనిచేశారు. ఖాళీ సమయంలో మగ్గంపై నవ్వారు చేయించడంతో పాటు అదనపు పీరియడ్లకు వెళ్ళే సమయంలో తోట పని చేయించడంలో ఆయన చాలా దిట్ట. కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినప్పుడు విద్యార్థులకు నేర్పించి ప్రదర్శింపజేసేవారు. డిసిప్లిన్ విషయంలో బహు కరకుగా వుండేవారు.

నా చదువు పూర్తి అయిన తరువాత మొట్టమొదట ఇంగ్లీషు లెక్చరర్ లొల్లా శ్రీరామమూర్తి తాతయ్య గారు బాపట్లలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న కాలేజిలో ఆయన వద్ద పనిచేసే అవకాశం వచ్చింది. ఆయన్ని అనుసరిస్తూ అకడమిక్స్ పై అవగాహన పెంచుకోగలిగాను.

బండ్ల బాపయ్య విద్యాసంస్థ అనే దేవాలయంలో దేవుళ్ళ వంటి ఇందరు ఉపాధ్యాయులు, అధ్యాపకులతో నా జ్ఞాపకాలు మరువలేనివి. నా ప్రతి మాటలోను, బోర్డుపై వ్రాసే ప్రతి అక్షరంలోను, కాగితాలపై వ్రాసే ప్రతి రాతలోను వారి ప్రభావం ప్రతిబింబిస్తూనే వుంటుంది. నా యీ భావాలకు అక్షర రూపాన్ని అందించే అవకాశం ఇచ్చిన సావనీర్ కమిటీ వారికి నా కృతజ్ఞతలు.

# నేటి విద్యార్థి

పులి పాపయ్య
4వ పారము విద్యార్థి - 1951 - 52

సూర్యకిరణములు సోకుచుండగ నిద్ర
మంచాన కాఫి సేవించువారు
గురువు తెల్పిన మాట గురుతించకయు చెడు
సీనిమా చర్చలు జేయువారు
స్కూలుకు బొమ్మన్న సోదరు నెదిరించి
పొరుగూళ్లకు షికారు పోవువారు
ఎప్పుడు శెలవులు నేతెంచునో యంచు
ఎదురు చూపులతోడ బెదరువారు

గురువు చెప్పిన గద్యము గుర్తులేక
ప్రశ్నవేసిన తోడనే పలుకలేక
పోతపోసినట్టి ప్రతిమ రీతి నిలచి
బరుగుచుండు విద్యార్థి. సోమరి తనాన.

బూటు సూటులు వేసి బుట్టక్రాపుల దువ్వి
బయలుదేరి బడికి బాగుగాను
బీడీలు, సిగరెట్లు పీల్చిన చెరువన్న
సిగ్గు, భయము విసర్జించి వారు
ఆరోగ్యమున కెంతొ హానియన్న వినక
ఫేషను సిగరెట్లు బీల్చువారు
గురువు కోపించిన గ్రూపుతో గురువుకు
భరతము గుట్టుగ పట్టువారు

భక్తిలేక చదువుపై విరక్తిఁ బూని,
దానిని గ్రహించక పరధ్యానమునను
పిచ్చివాడని గురువును పిల్చు వారు
పాప పంకాన పడరె యిప్పగిది నున్న.

# కర్షకా

శీరాం సుబ్బరామ గుప్త
6వ పారము విద్యార్థి - 1951 - 52

కూటికి పేదనైన, జనకోటికి గొప్పవు గాకపోయినన్
నీటుగ సూటులం దొడుగనేరక యున్నను, పల్వురందు, బా
హాటముగా ప్రగల్భముల వాడగనేరక యున్న, నెన్నియో
కోటుల మానవుల్ బ్రతుక కూడును పెట్టెదవీవు కర్షకా!

కలుషములేదు చిత్తమున, కాలము వ్యర్థముసేయ నెప్పుడున్
పలుకవు మారుమాట, ధనవంతులు నిన్నెదిరించి కొట్టినన్,
అలుక వహింపనేరవు, దయారసమున్ జిలికింప గల్గుటన్,
ఫలము నొకింత గోరక, భవత్కృషి సల్పెదవౌర! కర్షకా!

ధనమును గోరి భూపతులు ధర్మము దప్పిన దప్పవచ్చు, పే
రనలము చల్లనై తనమహత్వము బాసిన బాయవచ్చు, నీ
వనిశము ధర్మమార్గమున యానముసల్పుచు వాసిగాంచి శో
భనకరమైన సేద్యమును వర్ధిలజేసెదవయ్య! కర్షకా!

పగలు రాతిరియనక
పలుగు పారయుబూని
బోరుమను వానలో
కారుటెండలలోన
వణికించు చలిలోన
అణగి పోవుదువా! కర్షకా!

న్యాయంబు వీడక
కాయకష్టము చేసి
పంట వరులకిచ్చి
ఇంట తినుటకు లేక
కష్టాలు పడుటకే
సృష్టింప బడితివా! కర్షకా!

తొలకరీ వస్తుంది
తొలిపాట పాడంగ
మేలుకో కర్షకా
కోలుకో కర్షకా!



# గతమెంతో ఘనం

**నాసిక భవానీ వర శివాజీ,** B.Sc., B.Ed., M.A., M.Li.Sc.,
**పూర్వ విద్యార్థి, బి.బి.హెచ్. డిగ్రీ కాలేజ (1997-2000)**

మన బండ్ల బాపయ్య విద్యా సంస్థలు స్థాపించి నూరేండ్లు పూర్తయిన సందర్భంగా గత కాలపు జ్ఞాపకాలను నెమరువేసుకొనేందుకు నాకు అవకాశం లభించింది. గతమెంతో ఘనంగా ఉన్నదని స్పష్టంగా నాకు బోధపడింది. అది 1997వ సంవత్సరం, మొదట డిగ్రీ కళాశాలకు వెళుతున్న రోజులవి. నాకు బాగా గుర్తుంది. మా అక్కయ్య అంటుండేవారు కాలేజీ విద్య అంటే మాటలు కాదు, ఎంతో చదవాలి, బాగా కష్టపడి చదవాలి, అన్నింటా రాణించాలి అని పలికిన మాటలు గుర్తుకు వచ్చాయి. కాలేజీలో అడుగుపెట్టిన మొదటిరోజు బి.యస్‌సి. కంప్యూటర్ సీటు కొరకు దరఖాస్తు చేస్తుంటే కొంచం భయం వేసింది. అయినా గాని సాహసం చేసి బి.యస్‌సి. కంప్యూటర్ కోర్సుకు దరఖాస్తు చేసుకున్నాను. ఆరోజులో బి.యస్‌సి. కంప్యూటర్ కోర్సు సీటంటే ఇంజనీరింగ్ సీటు కంటే కష్టం. నాకు రెండవ మెరిట్ లిస్ట్‌లో నాకు సీటు లభించింది. డిగ్రీ కాలేజీలో సీటు రాగానే ఎంతో ఉత్సాహంతో కొత్త సైకిల్ కొనుగోలు చేశాను. నా మిత్రుడు గుత్తి కోటేశ్వరరావుతో కలిసి సైకిల్‌పై వెళ్ళేవాళ్ళం. ఆరోజుల్లో మా సోదరుడు బొడ్డు రవికుమార్ నాకు ఎంతో చేదోడుగా వుండి నాకు పూర్తి సహకారాన్ని అందించాడు. దానికి తోడు మా అమ్మ నాసిక పార్వతి అన్ని విధాలా చదువుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించింది.

ఆనాటి స్టాటిస్టిక్ అధ్యాపకులు విజయభాస్కర్‌రెడ్డి గారి బోధనా విధానం నాకు ఎంతో ఉపయోగపడింది. డిగ్రీ సెకండ్ ఇయర్ నందు ఆంగ్ల సబ్జక్టు బోధించినపుడు ఆనాటి ఇంగ్లీషు మాస్టారు పమిడయ్య గారు చెప్పిన పాఠాల ద్వారా నేను ఎంతో నేర్చుకున్నాను. ఇంకా కంప్యూటర్ లెక్చరర్ అనీల్ కుమార్ గారు వివిధ ప్రోగ్రామింగ్ నమూనాలతో సమూలంగా వివరించేవారు. మన కాలేజీ సీనియర్ అకౌంటెంట్ గుత్తి శివకుమార్ గారు మా ఇంటి పరిసరాలలో ఉండటం వలన అతని గైడెన్స్ నాకు ఎంతగానో ఉపకరించింది. ఆరోజుల్లోనే ఆఫీస్ స్టాఫ్ సానం జానకిరామయ్య గారి ద్వారా ప్రభుత్వం అందించే ఉపకార వేతనం అందుకోవడం మరువలేనిది.

మరో ముఖ్య విషయం ఏమిటంటే మాకు హిస్టరీ, సైన్స్ & సివిలైజేషన్ సబ్జక్టులకు సంబంధించిన విషయాల గూర్చి మా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సత్రం మల్లేశ్వరరావు గారు విపులంగా బోధన చేసినారు. దాంతో పాసయితే చాలు అనుకునే మాకు అంతకంటే ఎక్కువ మార్కులు తెచ్చుకొనే అవకాశం లభించింది. కంప్యూటర్ డిగ్రీ విద్యలో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగలిగాను. ఇది ఒక మధుర జ్ఞాపకం.

ఆ కాలేజీలో నేర్చుకున్న విద్యార్జనతో ప్రస్తుతం నేను గ్రంథ పాలకునిగా ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ నందు 20 వసంతాలుగా సేవలందిస్తున్నాను. దీనికి తోడు 2005 సంవత్సరం నుండి స్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా మా అల్లుడు శ్రీ బట్ట రవివర్మ గారిని సంస్థ అధ్యక్షులుగా, మరియు సెక్రటరీగా నేను ఉండి 6 నుండి 14 సంవత్సరాల విద్యార్థులకు విద్యను అందించడం, కోవిడ్ సమయంలో మా వంతు సహాయంగా చీరాల పరిసర ప్రాంత ప్రజలకు నిత్యావసర వస్తువులు, మందుల పంపిణీ, పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించుచున్నాము. ప్రతిష్ఠాత్మకమైన మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ వారిచే తమిళనాడు హైయర్ ఎడ్యుకేషన్ మినిష్టర్ డా॥ కె. పొన్నుమూడి గారిచే జాతీయ ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త 2022 పురస్కారం అందుకోవడం నా జీవితంలో మరపురాని, మరువలేని సంఘటన.

బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆ కాలేజీ నేర్పిన సంస్కృతితో నా జీవనాన్ని మెరుగైన రీతిలో గడుపుతున్నందులకు గర్వపడుతూ కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.



# మన బడి మరింత గొప్ప... ఎందుకంటే

బుద్ధి యజ్ఞమూర్తి, పూర్వ విద్యార్థి
సినీ జర్నలిస్ట్, హైదరాబాద్.

ఎవరి బడి వారికి గొప్ప. మన బడి మనకు గొప్ప.. కాదు కాదు.. ఒకింత ఎక్కువ గొప్ప. అందుకే కదా ఇప్పుడు మనం శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటోంది! ఎన్ని బడులకు, ఎంతమంది ఆ బడి విద్యార్థులకు ఆ భాగ్యం దక్కుతుంది! అందుకే మన బడి మరింత గొప్ప! మన బడి చరిత్ర మనం చెప్పుకోవాల్సిన అగత్యం ఇప్పుడు లేదు. మన బడిలో చదువుకున్న వందల, వేలాది మంది విజయ గాథలే ఆ చరిత్రను చెప్తాయి, చెప్తుంటాయి. కెరీర్‌లో ఉన్నత స్థాయికి వెళ్లడమొక్కటే విజయం అని అర్థం కాదు, మనుషులుగా ఎంత ఉన్నతులయ్యారనేదే అసలైన విజయం అంటే. ఆ పరంగా చూసుకుంటే బండ్ల బాపయ్య విద్యా సంస్థల్లో చదువుకున్న ఎంతో మంది తమ తమ జీవితాల్లో అత్యున్నత స్థాయిని చేరుకున్నారు. ఆ బడిలో చదువు చెప్పిన ఉపాధ్యాయుల చలవే అదంతా! వాళ్లల్లో ఎక్కువమంది అతి సాధారణ జీవితం గడిపినవాళ్లే, తక్కువ జీతాలతోనే ఉన్నత ప్రమాణాల్లో చదువు చెప్పిన వాళ్లే!!

నేను ఇవాళ ఒక జర్నలిస్ట్‌గా, అందునా అగ్రగణ్యులైన తెలుగు సినిమా జర్నలిస్టుల్లో ఒకడిగా, ఒక కథారచయితగా, వ్యాసకర్తగా, ఇంటర్వ్యూయర్‌గా రాణిస్తున్నానంటే, పేరు తెచ్చుకున్నానంటే.. అందులో ప్రధాన పాత్ర మనబడిలో చదువులు చెప్పిన మాస్టార్లదేననీ, దాంతో పాటు మన ఊరికే తలమానికంగా వెలుగొందుతున్న సారస్వత నికేతనం గ్రంథాలయానిదేనని గర్వంగా చెప్పుకుంటాను. అలా అని ఒకటో క్లాస్ నుంచి ఐదో క్లాస్ దాకా ఆణుమల్లిపేటలోని ఎయిడెట్ ఎలిమెంటరీ స్కూలులో నాతో అక్షరాలు దిద్దించిన మాస్టార్లనీ, చదువు చెప్పిన టీచర్లనీ ఏమాత్రం తక్కువ చెయ్యను. వాళ్లు నాలో అక్షర బీజాలు నాటి, గట్టి పునాది వేస్తే, ఆ పునాదిపైన మాతృభాష తెలుగు అంటే నాకు అమితమైన అనురక్తిని కలిగించనవాళ్లూ, అక్షరాలతో ఎలా ప్రయోగాలు చెయ్యాలో నేర్పినవాళ్లూ, సాహిత్యంపై నాకు అభిరుచిని కలిగించినవాళ్లూ, మనబడిలోని మాస్టార్లే అనేది నిర్వివాదం.

ఆరో క్లాస్ నుంచి పదో క్లాస్ దాకా మన బడిలో గడిపిన రోజుల్లో ఎన్నో అనుభవాలు నా జ్ఞాపకాల దొంతర్లలో పదిలం. అవి చేదు, తీపిల సమ్మేళనం. కాకపోతే చేదువి అత్యల్పం, తీపివి అనల్పం. ఆణుమల్లిపేట, బుద్ధివారి వీధి నుంచి రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఉండే బీబీహెచ్ జూనియర్ కాలేజీకి గొల్లపూడి రాధాకృష్ణయ్య శ్రేష్టి మధ్యాహ్న భోజనం హాస్టల్ మీదుగా భుజాన పుస్తకాల సంచీ మోసుకుంటూ, ఎక్కువగా పరిగెత్తుకుంటూ, అప్పుడప్పుడూ నడచుకుంటూ వెళ్లడం కూడా ఓ హుషారైన అనుభూతే.

ఎలిమెంటరీ స్కూలులో నా బ్యాచ్‌లో టాప్ 3లో నేనొకడ్ని. మనబడిలోకి వచ్చాక ఆరు, ఏడు తరగతుల వరకు నేనో సాధారణ విద్యార్థిని. ఎందుకంటే, వేటపాలెం పరిసరాల్లోని ఎన్నో ఎలిమెంటరీ స్కూళ్ల నుంచి వచ్చిన విద్యార్థులు 120 మందికి పైగా ఉండేవాళ్లు కదా. అంతదాకా నేను తోపుని అనుకున్న నా కళ్లు తెరుచుకున్నాయి. చదువులో నన్ను మించిన తోపులు చాలామంది తారసపడ్డారు. దాంతో నా గర్వం అణిగింది. నాకు పెదనాన్న వరస అయ్యే జడ్.వి. సుబ్బారావు (పెద్ద జడ్.వి.) మాస్టారు నేను ఏడో క్లాస్‌లో ఉన్నప్పుడే నాతో శ్రీశ్రీ 'మహాప్రస్థానం' చదివించడం నా జీవితంలో పెద్ద మలుపుకు కారణమనుకుంటాను. అప్పుడు ఆ కవిత్వం నాకు అర్థం కాకపోతే, అర్థమయ్యేలా ఆయన చెప్పారు. ఆ రోజుల్లోనే ఆయన నన్ను సారస్వత నికేతనంలో సభ్యుడిగా చేర్పించారు. దానికి డబ్బులు కూడా ఆయనే కట్టారు. అదిగో.. అట్లా సాహిత్యంతో నా సహవాసం మొదలైంది. ఒకవైపు సారస్వత నికేతనంలోని పుస్తకాలనే కాదు, మన స్కూలు లైబ్రరీలోని పుస్తకాలను ఎక్కువగా చదివిన, ఉపయోగించుకున్న హైస్కూల్ విద్యార్థిని నేనేననుకుంటాను. అట్లా మన లైబ్రేరియన్ సజ్జా గురుమూర్తి గారికి ఆ రోజుల్లోనే సుపరిచితుడ్ని అయ్యాను.

ఎనిమిదో క్లాస్‌లో మొట్టమొదటి సారిగా నా ఉనికి మాస్టార్లకూ, నా బ్యాచ్‌మేట్స్‌కూ తెలిసి వచ్చింది. మాది 'న్యూ కరిక్యులమ్' బ్యాచ్. సైన్స్ సబ్జెక్ట్ చెప్పడం మాస్టార్లకూ చాలా క్లిష్టమైన వ్యవహారంగా ఉండేది. వాళ్లకు కూడా ఆయా సబ్జెక్టుల్లో స్కూలు యాజమాన్యం ట్రైనింగ్ ఇప్పించిన రోజులవి. ఎనిమిదో క్లాస్ క్వార్టర్లీ ఎగ్జామ్స్‌లో సైన్స్ ఎగ్జామ్‌ను కేవలం నేచురల్ సైన్స్‌కు పరిమితం చేశారు. రిజల్ట్స్ వచ్చాయి. వి.వి. సుబ్బారావు మాస్టారు క్లాస్ రూమ్‌లో ఎగ్జామ్ పేపర్లు ఇస్తూ, మార్కులు కూడా పైకే చెప్తున్నారు. నా వంతు వచ్చింది. బుద్ధి యజ్ఞమూర్తి, 98 మార్క్స్ అని చెప్పి, నన్ను పిలిచారు. నేను ఆయన దృష్టిలో పడిన మొట్టమొదటి సందర్భం అదే. నా పేపర్‌ను చేత్తో పట్టుకొని, అందులోని మార్కులు అందరికీ కనిపించేట్లు చూపించి, "ఇంత మంచి మార్కులు రావడమే కాదు, వీడి రైటింగ్ కూడా చూడండి.. అక్షరాలు ఎంత ముచ్చటగా ఉన్నాయో!" అని మెచ్చుకున్నారు. ఎవరి ఛాతీ మాత్రం గర్వంతో ఉప్పొంగదు! నేనూ అంతే. ఇప్పటికీ ఆ మధుర జ్ఞాపకం ఇంకా పచ్చిగా నా హృదయంలో అలాగే పదిలంగా ఉంది.

కడెం వెంకట సుబ్బారావు మాస్టారు పానుగంటి లక్ష్మీనరసింహారావు విరచిత 'సాక్షి' వ్యాసాల పాఠంను చెప్పే విధానానికి తెలుగు కంటే గొప్ప భాష ఏదీ లేదని అనిపించింది. ఉత్తరం రాస్తే ఒక్క ముక్క కూడా ఇంగ్లిష్ లేకుండా రాయాలనే గట్టి అభిప్రాయానికి వచ్చేశాను. అట్లా ఉండేది మన మహోన్నత ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే తీరు. ఆ తర్వాత తొమ్మిది, పదో తరగతుల్లో బాలచంద్రమౌళి మాస్టారు చెప్పిన తీరూ అంతే. ఐదు, ఆరు తరగతుల్లో బాలకృష్ణమూర్తి, నాగేంద్రరావు, ప్రసాద్ తదితర మాస్టార్లు, ఎనిమిది నుంచి పదో తరగతుల్లో జీపీఆర్, పింజల సాంబశివరావు, మేకల బాలసుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, బట్ట మోహనరావు వంటి మాస్టార్లు, సూర్యకుమారి లాంటి టీచర్ మాకు పాఠాలు చెప్పారు. దక్షిణామూర్తి, పలగాని మాస్టార్లు మాచేత డ్రిల్లు చేయించారు. ప్రతిభ ఆధారంగా టెన్త్ క్లాస్‌లో నన్ను క్లాస్ లీడర్‌ని చేయడం ఇంకో తీపి జ్ఞాపకం. మాస్టార్ల చేత బెత్తం దెబ్బలు తిన్న అనుభవాలు మాత్రం ఎంత నెమరు వేసుకున్నా నాకు గుర్తు రావట్లేదు.

ఇక నా సహాధ్యాయులతో ఎన్నెన్ని జ్ఞాపకాలో! మన స్కూల్ గ్రౌండ్‌లో ఎన్ని రకాల ఆటలు.. కబడ్డీ నుంచి క్రికెట్ దాకా.. చెవ్వాట నుంచి బ్యాడ్మింటన్ దాకా.. ఆడేవాళ్లమనీ! కబడ్డీలో ఎన్నిసార్లు మోకాళ్లకు దెబ్బలు తగిలాయో! అయినా తగ్గేదేలే అన్నట్లు అట్లాగే ఆడటం!! తొమ్మిది, పదో తరగతుల్లో ఐదారుగురం చదువులో తెగ పోటీపడేవాళ్లం.. కానీ వాళ్లంతా నాకు సన్నిహిత మిత్రులు.. ఆ స్నేహం ఇప్పటికీ అంతకు మించిన గాఢత్వంతో కొనసాగుతూ ఉంది. వాళ్లనే కాదు.. అప్పుడు హైస్కూల్లో చదువు విషయంలో అంతగా రాణించకపోయిన వాళు కూడా ఆ తర్వాత చదువు విలువ తెలుసుకొని రాణించారు, తమకంటూ మంచి కెరీర్‌ను పొందారు. ఇప్పుడు చూస్తే.. ఎవరో కొద్దిమంది తప్ప మిగతా వాళ్లంతా స్నేహితులుగా అనుబంధాన్ని నిలుపుకుంటూ వస్తున్నారు. మా బ్యాచ్‌కు 'మిత్రాస్ 1985' (టెన్త్ క్లాస్ పూర్తయిన సంవత్సరం) అనే పేరు పెట్టుకున్నామంటే.. అది మన బడిలో చదువుకున్న జ్ఞాపకంగానే కదా!

నేను 1985లోనే స్కూలు నుంచి వచ్చేసినా, ఇన్నేళ్ల తర్వాత కూడా నా మాస్టార్లు ఎక్కడ కనిపించినా నేను నమస్కారం చెప్తే గుర్తుపట్టి ఆత్మీయంగా పలకరించడం ఎంత హాయిగా ఉంటుంది మనసుకి! మాస్టార్లే కాదు, అటెండర్లుగా సేవలు అందించిన వారిదీ అదే ఆప్యాయత! అనుబంధాలు అంటే ఇవే కదా! ఇవాళ సొంతం కుటుంబ సభ్యుల మధ్యే ఆ అనుబంధాలు పలుచనైపోతుండటం తలచుకుంటే దుఃఖం కమ్ముకొస్తుంటుంది. ఇవాళ మాకు చదువులు చెప్పిన ఆ గురువుల్లో కొంతమంది లేరు, ఇద్దరు ముగ్గురు నా స్నేహితులూ లేరు. కానీ నా జ్ఞాపకాల్లో వారున్నారు, ఎప్పటికీ ఉంటారు. ఇక మన బడి.. బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీ సంగతి ప్రత్యేకంగా చెప్పాలా! గుడి లాంటి ఆ బడి శతాబ్ది ఉత్సవాల్లో నా స్నేహితులతో కలిసి పాల్గొనాలనీ, నాకు చదువులు చెప్పిన ఆనాటి గురువులనీ, ఇప్పటి విద్యార్థులకు పాఠాలు చెప్తున్న నేటి టీచర్లనీ, అప్పటి నాన్ టీచింగ్ స్టాఫ్‌నీ, నా సీనియర్లనీ, సూపర్ సీనియర్లనీ, నా జూనియర్లనీ, సబ్ జూనియర్లనీ కలుసుకోవాలనీ, వీలైనంత మందితో మాట్లాడాలనీ, ఆ కాలపు జ్ఞాపకాలను పంచుకోవాలనీ ఆరాటంతో, ఆత్రుతతో.. వర్ణింపనలవి కాని భావోద్వేగంతో ఎదురు చూస్తున్నా!!



# పుణ్య పురుషునికి గీతాంజలి

**ఉమ్మిటి దక్షిణామూర్తి,** B.Sc.,B.Ed.,
Incharge H.M.

శత వసంత శోభితం ఈ విద్యాలయం
బండ్ల బాపయ నిర్మితం ఈ దేవాలయం
విద్యా సుమ గంధాలు వెల్లి విరియు స్థావరం
సకల జనావళికిది అక్షరాల సుమవనం

పరతంత్ర దాస్యంలో బతుకులీడ్చు కాలంలో
విద్యార్జన కొరకు నిచట బడులు లేని తరుణంలో
విజ్ఞాన జ్యోతులను వెలిగించ తలచినంత
ఈ దివ్య క్షేత్రాన విద్యాలయముదయించె

రెక్కాడినగాని డొక్కాడని బడుగులకు
రోగాల పాలబడిన వైద్యసేవ లేనివాడు
జన ప్రాణ రక్షణే పరమావధిగా నెంచ
బండ్ల ఆదెమ్మ పేర వెలసెను వైద్యాలయం

మనసులోని ఆవేదన దైవానికి నివేదించ
కష్టాలను బాపుమని ఆ దేవుని ప్రార్థించ
మనశ్శాంతి లేక ఆ సర్వేశుని శరణు కోర
పునర్మించె కాశీ విశ్వనాథ ఆలయం

సకల సద్గుణాల సంపన్నులు బాపయా
దానధర్మాల సాటి వేరెవరూ లేరయా
సత్కీర్తి నొంది రావుసాహెబు బండ్ల బాపయ
పూర్ణ పురుషుడై పుణ్యలోకాల కేగెనయా



# బండ్ల బాపయ్య విద్యా వనాలు – విజ్ఞాన సౌగంధాలు

**చుండూరి వెంకటేశ్వర్లు,**
సెకండరీ గ్రేడ్ టీచర్, రామానగర్, వేటపాలెం.

సీ॥ ఏ మేటి యౌన్నత్య మిచ్చోట జ్ఞాన సౌ
గంధాల జల్లుచూ ఖ్యాతికెక్కె
ఏ సహృదయుని దాతృత్వంబుతో నిట
విద్యా వనములు పుష్పించుచుండె
ఏ మహనీయుని దృక్కోణమిచ్చోట
విజ్ఞాన దీప్తుల వెల్వరించె
ఏ దివ్య తేజస్వి యౌదార్య నిరతితో
నిట శారదాంబ నివశించుచుండె

తే॥ అట్టి సద్గుణ సంపత్తి నణువణువున
నింపుకొని బండ్ల బాపయ్య పెంపుమీర
వేటపాలెంబున జనించి, విద్య గరప
నిమ్ముగా సంస్థలను స్థాపనమ్ము చేసె

తే॥ బండ్ల విజ్ఞాన ధామంబు ప్రబలుచుండి
గొల్లపూడి అక్షయ పాత్ర కుప్పరించి
ఊటుకూరి గ్రంథాలయ మొలయుచుండ
వేటపాలెంబు నాకమై వెలుగుచుండె

సీ॥ సందడించిరి బృహస్పతులిట శిశులకు
జ్ఞానోపదేశంబు నందజేసి
అలరించిరిచట ద్రోణాచార్యులెందరో
విజయులెందరినో యావిష్కరించి
దీపించిరిచట సాందీపులెందరొ బల
రామకృష్ణులను గల్పనముసేసి
భాసిల్లిరెందరో భాను సమానులై
గురువర్యులిచ్చోట యెరుక బంచి

తే॥ పరిగణన సేయ నిదియగు వాణియిల్లు
ఛాత్రులకు యోగ్యమైన విజ్ఞానమంద
జేయుచు దినదినము విలసిల్లుచు నిది
శ్రేష్ఠమౌ పౌరుల నొసంగు చెన్నగుబడి.

సీ॥ అంచిత జ్ఞానంబుఁ బంచి సహృదయుల
నునువు పరచిన విద్యాలయమిది
సృజన శీలుర వినిర్మించి విశిష్టమౌ
వ్యక్తుల నిడిన విద్యాలయమిది
పరమోన్నతమయిన ప్రాజ్ఞులనిచ్చి మ
హత్తు వెరపిన విద్యాలయమిది
విఖ్యాతికెక్కిన విద్వజ్జనుల దీర్చి
యశము గైకొనిన విద్యాలయమిది

తే॥ ఇచట విద్య నేర్చి వివిధ వృత్తులందు
కౌశలము ప్రదర్శించుచు గణుతికెక్కి
ఈ కళాశాల విభవంబు వృద్ధి పరచి
తనరుచున్నారు మేటి రత్నమ్ములగుచు

తే॥ శత వసంతోత్సవంబును జరుపుకొనుచు
శత సహస్ర పద్మాలతో నతిశయించు
సరసులో వాణి కూర్చుండు సరణి పాఠ
శాల దీపించుచుండె బ్రాశస్త్యముగను





# నేటి ఎన్.సి.సి. క్యాడెట్లే రేపటి సైనికులు

Lt. **బండ్ల బాపయ్యశెట్టి,**
N.C.C. Officer,
B.B.H. Jr. College.

హమ్ సబ్ భారతీయ హై... హమ్ సబ్ భారతీయ హై... అప్‌నీ మంజిల్ ఏక్ హై...! అంటూ సాగే ఎన్.సి.సి. గీతంలాగే యువతను క్రమశిక్షణతో కూడిన బాధ్యతాయుతమైన పౌరులుగా నరనరాన దేశభక్తి నిండిన భావి సైనికులుగా తీర్చిదిద్దుతుంది. నేషనల్ క్యాడెట్ కారప్స్ (N.C.C.) దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను చేర్చుకుని, మిలటరీకి ఏమాత్రం తీసిపోని విధంగా కఠోర శిక్షణ ఇస్తుంది. త్రివిధ దళాల మాదిరిగానే ఇందులోనూ నేవీ, వాయు, సైనిక విభాగాలు ఉంటాయి. పాఠశాలస్థాయిలో జూనియర్ డివిజన్ గాను, కళాశాల స్థాయిలో సీనియర్ డివిజన్‌గా ఉంటుంది. N.C.C. యొక్క నినాదము “ఐక్యత మరియు క్రమశిక్షణ”. N.C.C. లో చేరడం వల్ల ధైర్యం, తెగువ, నాయకత్వపు లక్షణాలు, శారీరక దారుఢ్యము, మానసికంగా ఆత్మస్థైర్యము, సమయస్ఫూర్తి, కలుపుగోలుతనం మొదలైన లక్షణాలు విద్యార్థులకు అలవడతాయి. N.C.C. లో జూనియర్ డివిజన్ అనగా హైస్కూల్ విద్యార్థులకు ‘A’ సర్టిఫికెట్, కళాశాల స్థాయి అనగా సీనియర్ డివిజన్ వారికి 'B, C' సర్టిఫికెట్స్ వస్తాయి. ఈ సర్టిఫికెట్స్ వున్నవారికి EAMCET, NEET లాంటి పోటీ పరిక్షల యందు ప్రత్యేక రిజర్వేషన్ కలదు. అలానే ఉద్యోగావకాశాలలో కూడా ప్రత్యేక ప్రాధాన్యత వుంటుంది.

మన కళాశాల హైస్కూల్ జూనియర్ విభాగంలో N.C.C. ఆర్మీ ట్రూప్ మొదటగా 1950లోను, నేవీ ట్రూప్ 1960 లోను ప్రారంభించారు. ఆర్మీ A.N.O.s గా మొదట M. బాలసుబ్రహ్మణ్యం గారు, తరువాత P. ప్రసాద్ గారు, అలానే నేవీ A.N.O.s గా A.V.N. నరసింహారావు గారు, B. నాగానందం గారు, B. మోహన్‌రావు గారు, N. ఏసుదాసు గారు అంకిత భావంతో పనిచేశారు.

నేను 1996వ సంవత్సరంలో కళాశాల విభాగంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా చేరినాను. ఆ సమయంలో హైస్కూల్ విభాగములో ఆర్మీ ఆఫీసర్ అయిన P. ప్రసాద్ గారు, నేవీ ఆఫీసర్‌గా N. ఏసుదాసు గారు విద్యార్థులకు ఇచ్చే శిక్షణ, చేసే సేవా కార్యక్రమాలను చూసి, నేను స్ఫూర్తిని పొందాను. అంతేగాక, ఒకసారి హైస్కూల్‌లోని N.C.C. విద్యార్థులు ఇంటర్‌లో కూడా N.C.C. కొరకై వేరే ప్రాంత కాలేజీలో చేరుతున్నారు. అప్పుడు నాకు “మన కాలేజీలోనే N.C.C. సీనియర్ డివిజన్ ప్రారంభిస్తే, ఆ విద్యార్థులు మన కళాశాలలోనే చేరుతారు కదా!” అనే ఆలోచన వచ్చింది.

ఆనాటి కళాశాల సెక్రటరీ గారైన B. చినబాపయ్య గారి ప్రోత్సాహంతో, P. ప్రసాద్ గారు, N. ఏసుదాసు గార్ల సలహాలు, సూచనలతో నేను మన కళాశాలలో ఆర్మీ సీనియర్ డివిజన్ ప్రారంభించుటకై 23(A)BN N.C.C. చీరాల వారి అనుమతి తీసుకున్నాను.

మన కళాశాలలో ది.29-08-2009న ఆర్మీ సీనియర్ డివిజన్‌ను ఆనాటి సెక్రటరీ & కరస్పాండెంట్ గారైన B. చినబాపయ్య గారి సువర్ణహస్తాలతో ప్రారంభించడమైనది. ఆనాటి కళాశాల ప్రిన్సిపల్ గారైన K. భ్రమరాంబ దేవి గారు, P. ప్రసాద్ గారు, K. ఏసుదాసు గారు మరియు తోటి స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు. అప్పటినుండి నేను N.C.C. కేర్‌టేకర్‌గా వ్యవహరించాను.

నేను 2011 సం॥లో మహారాష్ట్రలోని నాగపూర్ యందు కఠినమైన మిలటరీ శిక్షణ పొంది, ఆర్మీ N.C.C. సీనియర్ విభాగానికి ఆఫీసర్ అయ్యాను.

అప్పటినుండి కళాశాల స్థాయి N.C.C. క్యాడెట్స్‌కు ఆయుధ శిక్షణ, డ్రిల్, మ్యాప్ రీడింగ్, షూటింగ్, ఫిట్‌నెస్ క్యాడెట్స్ జాతీయస్థాయిలో క్యాంపులకు హాజరయ్యి బంగారు పతకాలు సాధించి, మన కళాశాల కీర్తిప్రతిష్ఠలు ఇనుమడింపచేశారు.


మన క్యాడెట్స్ వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనుట జరిగింది. అందులో నవంబర్ 8, 2012లో స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో వున్న అనాధ సంక్షేమ సంస్థలో వున్న వృద్ధులకు N.C.C. క్యాడెట్‌చే అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేశారు. డిసెంబర్ 5, 2012 న మన కళాశాలలో N.C.C. క్యాడెట్స్ చే రక్తదాన శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ శిబిరములో 50 మంది క్యాడెట్స్ రక్తదానము చేశారు. 2017 సం॥లో నీలకంఠపురంలోని అనాధ వృద్ధులకు భోజనము, పండ్లు మన క్యాడెట్స్ ఇచ్చినారు. ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 5న 'వరల్డ్ కోస్టల్ క్లీనింగ్ డే' సందర్భంగా మన కళాశాల క్యాడెట్స్ సముద్ర తీర వ్యర్థాలను శుభ్రం చేస్తున్నారు. పర్యావరణ రక్షణకై మొక్కలు నాటడం, క్లీన్ అండ్ గ్రీన్ చేయడం, ప్లాస్టిక్ నిరోధించుటకై ప్రజల్లో అవగాహన కల్పించారు. అలానే పల్స్‌పోలియో కార్యక్రమంలో తమవంతు సేవలను మన N.C.C. క్యాడెట్స్ అందించారు.

మన P.M. నరేంద్రమోడీ గారి పిలుపు మేరకు 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' లో భాగంగా N.C.C. క్యాడెట్స్ చే జాతీయ జెండాలను చేబూని, నగర వీధులలో పెద్ద ర్యాలీ నిర్వహించాము.

2015వ సంవత్సరములో 67వ జాతీయ N.C.C. దినోత్సవ వేడుకల్లో గ్రూప్ కమాండర్ కల్నల్ B. హరికృష్ణ నాయుడు గారి చేతులమీదుగా నేను "బెస్ట్ N.C.C. ఆఫీసర్ అవార్డ్"ను పొందాను.

పై కార్యక్రమాలు నిర్వహించుటకై సహకారము అందించిన కళాశాల సెక్రటరీ B. చినబాపయ్య గార్కి, B. శరత్ బాబు గార్కి, అలానే ప్రిన్సిపాల్స్ K. భ్రమరాంబదేవి గార్కి, P. బాలసుబ్రహ్మణ్యం గార్కి, N.C.C. క్యాడెట్స్ తల్లిదండ్రులకు నా కృతజ్ఞతలు.



వన మహోత్సవ సందర్భంగా
బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీలో
మొక్కలు నాటుతున్న పాలకవర్గ సభ్యులు
గుత్తి హేరంబరావు గారు,
పాల్గొన్న ఎన్.సి.సి. ఆఫీసర్లు బట్ట
మోహనరావు,
మేకల బాలసుబ్రహ్మణ్యం,
క్యాడెట్లు.



ఎన్.సి.సి డే లో పాల్గొన హెడ్‌మాస్టర్ నాసిక మల్లికార్జునరావు,
వీరయ్య, రాధాకృష్ణమూర్తి, నరసింహారావు, పలగాని, వెంకట సుబ్బారావు



ఎన్.సి.సి. డే పెరేడ్ ను పరిశీలిస్తున్న కరస్పాండెంట్ బండ్ల చినబాపయ్య
ఆఫీసర్లు మోహన్‌రావు, బాలసుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉపాధ్యక్షులు ఏకాంబరేశ్వరబాబు, సహాయ కార్యదర్శి
బండ్ల భాస్కరరావు గారినిఎన్.సి.సి. ఆఫీసర్లు సభాస్థలికి తీసుకువెళుతన్న దృశ్యం




ఎన్.సి.సి. డే సందర్భంగా ఉప్పుతో ఎన్.సి.సి. ఎంబ్లమ్ ను
ప్రదర్శించిన క్యాడెట్స్



2021 ఎన్.సి.సి. డ్రిల్ ప్రాక్టీస్ చేయిస్తున్న ఎన్.సి.సి. ఆఫీసర్
Lt. బండ్ల బాపయ్యశెట్టి గారు



బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో
ఎన్.సి.సి. ఆఫీసర్లుగా పనిచేసిన ఉపాధ్యాయులు



కొచ్చిన్‌లో ఎన్.సి.సి. నేవీ ఆఫీసర్‌గా శిక్షణ పొందిన ఫిజిక్స్ అధ్యాపకులు ఎ.వి.యల్. నరసింహారావు గారు



2009-10 బాలుర సెంట్రల్ జోన్ ఆటల పోటీలు ప్రారంభిస్తున్న సెక్రటరీ & కరస్పాండెంట్ బండ్ల చినబాపయ్య గారు



2009-10 బాలుర సెంట్రల్ జోన్ ఆటల పోటీలలో ఆల్‌రౌండ్ చాంపియన్ అందిస్తున్న బండ్ల చినబాపయ్య గారు



2009-10 బాలుర సెంట్రల్ జోన్ ఆటల పోటీలలో కబడ్డీ విన్నర్స్ షీల్డ్ అందిస్తున్న కమిటీ అధ్యక్షులు Rtd. Lt. Col. బండ్ల అంకయ్య గారు



2009-10 బాలుర సెంట్రల్ జోన్ ఆటల పోటీలకు భూరి విరాళం యిచ్చి సహకరించిన శ్రీ ఆమంచి శ్రీనివాసరావు గారిని సన్మానిస్తున్న దృశ్యం



2006-7 ప్రకాశం జిల్లా బాలుర ఆటల పోటీలలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థులకు షీల్డును అందిస్తున్న పాలకవర్గం.



2006 అంతర్జాతీయ కబడ్డీ పోటీలలో పాల్గొన్న పూర్వవిద్యార్థి ఆర్. నాగలక్ష్మి గారిని సన్మానిస్తున్న పాలకవర్గం.



2006-7 నాగార్జున యూనివర్శిటీ అథ్లెటిక్ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఆనాటి పాలక వర్గం., ప్రిన్సిపాల్.



హైస్కూల్ స్థాయి జోనల్ విభాగంలో షటిల్ పోటీలలో ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకున్న సురేష్‌కు పాలకవర్గం వారు షీల్డ్ బహూకరిస్తున్న దృశ్యం.

# బి.బి.హెచ్. కళాశాల క్రీడా రంగ ఛాయాచిత్రములు



యూనివర్శిటీ స్థాయిలో ఎథ్లెటిక్స్‌లో విజేతలైన విద్యార్థులతో
విద్యాసంస్థల కమిటీ కార్యదర్శి శ్రీ బండ్ల చినబాపయ్యశెట్టి తదితరులు




ఎ.యన్.యు. స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో ఇంటర్ జోనల్ కో-ఆర్డినేషన్ మీటింగ్‌లో
మాట్లాడుచున్న కళాశాల ఉపాధ్యక్షులు కోడూరి ఏకాంబరేశ్వరబాబు



పవర్‌లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన మీరావలిని
అభినందిస్తున్న కమిటీ కార్యదర్శి శ్రీ బండ్ల శరత్‌బాబు



ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ చెస్ టీమ్ పోటీలలో
రెండవ స్థానం సాధించిన విద్యార్థులతో మేనేజర్ జడ్.వి. నిరంజన్



ఆల్ ఇండియా యూనివర్శిటీ బాట్మింటన్ టీమ్‌కు తొలిసారిగా
నామినేట్ చేయబడి కోచ్ కమ్ మేనేజర్‌గా వ్యవహరించిన జడ్.వి. నిరంజన్



క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రధమ స్థానం పొందిన విద్యార్థులతో
పాలకవర్గం



యు.జి.సి. వారు అందజేసిన ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన జిమ్



కళాశాలలో ఉన్న షటిల్ ఇండోర్ స్టేడియమ్



శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....
మా తల్లిదండ్రులు
కీ॥శే॥ ప్రత్తి మల్లికార్జునరావు,
వెంకట సుబ్బమ్మ గార్లు
పూర్వ విద్యార్థి - 1930
మా గురుదేవులు
సద్గురు శ్రీశ్రీశ్రీ లలితానంద
సరస్వతీ స్వామి
మా బాబాయి-చిన్నమ్మలు
కీ॥శే॥ ప్రత్తి సుబ్బారావు,
కామాక్షమ్మ గార్లు
వార్ల దివ్య ఆశీస్సులతో....
శ్రీ ప్రత్తి చంద్రశేఖర్, B.Com., Ex. M.P.T.C. Member శ్రీమతి వెంకట భారతి దంపతులతో
అల్లుడు-కుమార్తె వూటుకూరి మధుసూదనరావు, C.A., - శ్రీవాసవి, B.E., Pilani (U.S.A.)
మనుమలు అభినవ్, సాకేత్,
కుమారుడు-కోడలు ప్రత్తి శ్రీగౌరీష్, B.Tech., - వెంకట అనూష, B.Tech., M.B.A.,
మనుమడు జయవిహాన్
Issued by PCS



# వ్యాయామ విద్య - సాధించిన విజయాలు

**పింజల వెంకటేశ్వరరావు,**
Grade I P.E.T.
B.B.H. Jr. College.

వేటపాలెం బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజి, హైస్కూలు విభాగము నందు వ్యాయామ విద్యకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయుడు (PET) శ్రీ పింజల వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యములో 2009 సం॥ నుండి 2020 సం॥ వరకు జరిగిన జోనల్ ఆటల పోటీల విజయాలు.

2009-2010వ సం॥లో Z.P.H.S. పందిళ్ళపల్లి నందు జరిగిన జోనల్ ఆటల పోటీలలో పాల్గొని మొత్తం 54 పాయింట్లు సాధించి ద్వితీయ ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. మరియు సెంట్రల్ జోన్ ఆటల పోటీలలో పాల్గొని 15 పాయింట్లు సాధించింది.

ది.5-9-2010వ సం॥లో మన హైస్కూలు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ పింజల వెంకటేశ్వరరావు గారికి ప్రకాశం జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు ఇవ్వడం జరిగింది. 100 సం॥ల హైస్కూలు చరిత్రలో Physical Education Department నందు అవార్డు రావడం అనేది మన బండ్ల బాపయ్య సంస్థలకే గర్వకారణం అని చెప్పవచ్చు.

2010-2011వ సం॥లో NR & PM హైస్కూలు, చీరాలలో జరిగిన జోనల్ పోటీలలో పాల్గొని 50 పాయింట్లు సాధించి, జోనల్ ఆటల పోటీలలో విజయం సాధించారు.

2011-2012వ సం॥లో Z.P.H.S. ఈపురుపాలెంలో జరిగిన జోనల్ పోటీలలో పాల్గొని మొత్తం 83 పాయింట్లు సాధించి ఆల్ రౌండ్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు.

2012-2013వ సం॥లో ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన జోనల్ పోటీలలో పాల్గొని 74 పాయింట్లను సాధించి ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌ను విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

2013-2014వ సం॥లో బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజి నందు జరిగిన జోనల్ ఆటల పోటీలకు ప్రిన్సిపాల్, జోనల్ ప్రెసిడెంటు అయిన శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం, జోనల్ సెక్రటరీ శ్రీ పింజల వెంకటేశ్వరరావు సారధ్యంలో జోనల్ చరిత్రలోనే అత్యధికంగా 104 పాయింట్లు సాధించి All Round Championship ను క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. అలాగే సీనియర్ విభాగంలో మన విద్యార్థి K. అయ్యప్ప "Individual Championship ను సాధించాడు.

2014-2015వ సం॥లో N.J.A.H.S., బోస్‌నగర్, చీరాలలో జరిగిన జోనల్ పోటీలలో విద్యార్థులు పాల్గొన్న మన హైస్కూలు విద్యార్థి D.మరియారెడ్డి Junior Individual Championship సాధించాడు.

2015-2016వ సం॥ K.G.M.G. హైస్కూలు, చీరాలలో జరిగిన జోనల్ పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు.

2016-2017వ సం॥ ఈపూరుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన జోనల్ పోటీలలో క్రీడాకారులు పాల్గొని 72 పాయింట్లు సాధించి All Round Championship కైవసం చేసుకున్నారు.

2019-2020వ సం॥లో ఈపురుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరిగిన జోనల్ పోటీలలో పాల్గొని 59 పాయింట్లు సాధించి ద్వితీయ ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ ను సాధించారు.

పైన తెలిపిన విజయాలకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.



# బి.బి.హెచ్. క్రీడలకు పుట్టినిల్లు

**బండ్ల బాపయ్యశెట్టి,** B.A., M.PEd.,
Physical Directer,
B.B.H. Jr. College.

"ఆరోగ్యమే మహాభాగ్యం" అంటారు పెద్దలు. అలాంటి ఆరోగ్యాన్ని ప్రసాదించే దివ్య ఔషధమే 'వ్యాయామం'. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం వలన మన శరీర వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుంది. ఆరోగ్యమే కాకుండా, శారీరక అందాన్ని ఇనుమడింపజేయుట ద్వారా ఆత్మవిశ్వాసాన్ని కలుగజేస్తుంది.

కళాశాల వ్యవస్థాపకులు "రావుసాహెబ్ కీ॥శే॥ బండ్ల బాపయ్యశెట్టి గారి కుమారులు కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు గారు (దొరగారు) మరియు కీ॥శే॥ బండ్ల చినబాపయ్య గారు బాల్ బాడ్మింటన్ క్రీడలలో మంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారులు. ఆంధ్రప్రదేశ్ బాల్ బాడ్మింటన్ సంఘానికి బండ్ల వెంకటేశ్వరరావు గారు 10 సంవత్సరాలు, బండ్ల చిన బాపయ్య గారు తరువాతి 4 సంవత్సరాలు ఉపాధ్యక్షులుగా తమ విశేష సేవలు అందించారు. అంతేకాకుండా వీరిద్దరు జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొన్నారు. ఈ క్రీడ యొక్క అభివృద్ధికై వీరిద్దరూ తమ స్వంత ధనమును, శ్రమను వెచ్చించారు. అనేక మంది క్రీడాకారులను తయారు చేశారు.

మన బండ్ల బాపయ్య విద్యాసంస్థలు వీరి స్ఫూర్తితో వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, ఎందరో క్రీడాకారులను తయారుచేయుటలో విశేష కృషి చేస్తూ ఉంది. ఇందుకోసం కృషిచేసిన వారిలో మిడిల్ స్కూల్ దగ్గరి నుండి నేటివరకు శ్రీ అంజయ్యనాయుడుగారు, శ్రీ లతీఫ్ గారు, శ్రీ K.C.H. కేశవరావు గారు, బాపిరెడ్డి రామారావు గారు, మున్నా నాగేశ్వరరావు గారు, ఐనాల సత్యం గారు (N.D.S. ఇన్‌స్ట్రక్టర్), పింజల దక్షిణామూర్తి గారు, బొద్దు నాగానందం గారు, సజ్జా బాల క్రిష్ణమూర్తి గారు, పింజల వెంకటేశ్వరరావు గార్లు వున్నారు.

నేను 1996వ సంవత్సరంలో మన జూనియర్ కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా చేరినాను. ఆ సమయంలో కళాశాల కరస్పాండెంట్ గారైన శ్రీ బండ్ల చినబాపయ్య గారు అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ నాకు ఇస్తూ, "క్రీడల పరంగా మన కళాశాల పేరు, ప్రతిష్ఠలను ఇనుమడింపచేయాలి" అని చెప్పారు. వారి మాట ప్రకారమే నేను ప్రకాశం జిల్లా జూనియర్ కళాశాలల బాలుర ఆటల పోటీల యందు 1996 సంవత్సరము నుండి 2011 వరకు వరుసగా 15 సంవత్సరాలు జిల్లాస్థాయిలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ ను సాధించుటకై నావంతు విశేషముగా కృషిచేశాను.

అనేక మంది మన కళాశాల క్రీడాకారులు తమ ప్రతిభను కనబరచి, వివిధ క్రీడా విభాగాలలో రాష్ట్రస్థాయి మరియు జాతీయ స్థాయిలో ఎంపిక అయ్యారు. జాతీయ స్థాయిలో అనేక క్రీడాకారులు పతకాలు సాధించారు.

మన కళాశాల పూర్వ విద్యార్థిని R. నాగలక్ష్మి 2006 సంవత్సరంలో శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ కబడ్డీ పోటీలలో పాల్గొనుట మన కళాశాలకు గర్వకారణము.

ప్రకాశం జిల్లా జూనియర్ కళాశాలల బాలుర సెంట్రల్ జోన్ 2009వ సంవత్సరములో మన కళాశాల యందు నిర్వహించుట జరిగినది. 5 రోజులపాటు ఈ పోటీలను దిగ్విజయముగా నిర్వహించాము. 5 రోజులపాటు టిఫిన్ అందించిన శ్రీ ఆమంచి శ్రీనివాసరావు (స్వాములు) గారికి మా ధన్యవాదములు. ఈ క్రీడలలో పాల్గొన్న వారందరికీ, అలానే ఈ కార్యక్రమానికి ధనరూపంలో, సేవరూపంలో సహాయం చేసిన దాతలకు మరియు తోటి స్టాఫ్‌కు నా ధన్యవాదాలు.


ఈ పోటీలలో కబడ్డీ, హేండ్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నీకాయిట్ ఆటలలో మన కళాశాల క్రీడాకారులు ప్రథమస్థానంలో నిలిచారు. అలానే అథ్లెటిక్స్‌లో విశేష ప్రతిభ కనబరచి, ఆల్‌రౌండర్ ఛాంపియన్‌షిప్ సాధించారు.

2019వ సంవత్సరములో ప్రకాశం జిల్లా జూనియర్ కళాశాలల బాలికల సెంట్రల్ జోన్ ఆటల పోటీలను మన కళాశాల యందు నిర్వహించుట జరిగినది. ఈ పోటీలయందు కూడా కబడ్డీ మరియు అథ్లెటిక్స్ యందు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ క్రీడలను 3 రోజులపాటు విజయవంతంగా నిర్వహించుట జరిగినది. నిరతాన్నదాత శ్రీ గొల్లపూడి సీతారాం గారు ఈ పోటీలలో పాల్గొన్న వారందరికీ అల్పాహారము అందించారు. ఈ కార్యక్రమ నిర్వహణకై సహాయము అందించిన వారందరికీ నా ధన్యవాదములు.

ఇప్పటివరకు నాకు సహాయ సహకారములు అందించిన ప్రెసిడెంట్ Lt. Col (Rtd) B. అంకయ్య గార్కి, సెక్రటరీ & కరస్పాండెంట్‌గా పనిచేసిన బండ్ల చినబాపయ్య గార్కి, కర్న లక్ష్మణరావు గార్కి, బండ్ల శరత్‌బాబు గార్కి మరియు ప్రిన్సిపాల్స్ గా పనిచేసిన తోట శంకరరావు గార్కి, K. భ్రమరాంబ దేవి గార్కి, P. బాలసుబ్రహ్మణ్యం గార్కి మరియు తోటి స్టాఫ్‌కు నా హృదయపూర్వక ధన్యవాదములు.




1997-98 తాళ్ళూరు సెంట్రల్ జోన్‌లో
ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌ను సాధించిన విద్యార్థులు, పాలకవర్గం.



2006-07 లో నాగార్జున యూనివర్శిటీ స్థాయిలో ఎథ్లెటిక్ ఛాంపియన్ గా గోల్డ్ మెడల్ సాధించిన బి. శ్రీనివాసరెడ్డి.



# నేను - నా స్కూలు - నా అనుభవాలు

**బట్ట మోహనరావు,** M.A., M.Phil.,
సావనీర్ కమిటీ కన్వీనర్
బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటి ఆనువంశిక సభ్యులు

విద్యారత్నమ్ – మహాధనమ్ అనే సూక్తికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచేవి వేటపాలెం బండ్ల బాపయ్య విద్యాసంస్థలు. ఆ సంస్థలలో 1983 ఆగష్టు 14వ తేదీన గ్రేడ్–2 తెలుగు పండిట్‌గా ఉద్యోగంలో చేరడం జరిగింది. 30 సంవత్సరాల 5 నెలలు పనిచేసి బి.ఇడి., అసిస్టెంట్‌గా 2013 డిసెంబరు 31వ తేదీన పదవీవిరమణ చేశాను. నేను ఉద్యోగంలో చేరిన సమయంలో ప్రిన్సిపాల్‌గా పింజల నాగేశ్వరరావు గారు పనిచేసేవారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు క్లాసులకు ఏవిధంగా హాజరగుచున్నారు, ఏవిధంగా బోధిస్తున్నారు అనే విషయాలను పరిశీలించేవారు. వారికి ఆంగ్లంలో, తెలుగులో మంచి పట్టున్నది. క్లాసు జరిగే సమయంలో వచ్చి ఏ పాఠం బోధిస్తున్నది తెలుసుకొని అందుకు సంబంధించిన విషయాలను తెలియజేస్తూ విద్యార్థులను ఉత్తేజపరిచేవారు. ఆయా సందర్భాలలో ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా వుంటేనే రాణించగలరని చెప్పడం జరిగింది.

నేను చేరిన తొలి నాళ్ళలో సీనియర్ ఉపాధ్యాయులు చిన్ని శంకరయ్య (పెద్ద జడ్.వి.), కొమ్మిరెడ్డి సూర్యనారాయణ, లొల్లా శ్రీరామమూర్తి, ఆర్. రాధాకృష్ణమూర్తి, బొడ్డు నాగానందం, పలగాని వెంకటేశ్వరరెడ్డి, పింజల దక్షిణామూర్తి, ఎ.వి.యల్. నరసింహారావు, కరణం వెంకట సుబ్బారావు, దగ్గుబాటి బాలకృష్ణమూర్తి, దోగుపర్తి బాలచంద్రమౌళి, సజ్జా బాలకృష్ణమూర్తి, కె.సి. భుజంగరావు, చిట్లా కోటేశ్వరరావు, రామస్వామిచౌదరి, జి.ఆర్.వి. ప్రసాదరావు, కరణం ప్రమీలాదేవి, ఊటుకూరి సూర్యకుమారి తదితరులు స్టాఫ్ రూమ్‌నకు వచ్చినప్పుడు గౌరవ సూచికంగా నిలబడి వారికి ఉచిత ఆసనాన్ని చూపించడం జరిగేది. వారు చూపించిన బాటలోనే చివరివరకు నేను ప్రయాణం చేయడం జరిగింది. కామర్స్ లెక్చరర్ కరణం వెంకట సుబ్బారావు గారు ప్రతిరోజు రన్నింగ్ కామెంట్రీ బోర్డుమీద వ్రాసి మాకు ఉత్సాహాన్ని కలిగించేవారు. అంతేకాకుండా గంట గంటకు కనీసం గ్లాసు మంచినీళ్ళు అయినా త్రాగాలని చెప్పేవారు. ప్రత్యక్షంగా వారి ద్వారా తెలుసుకొని ఆ బాటలోనే ప్రయాణించేందుకు శాయశక్తులా కృషిచేశాను. బొడ్డు నాగానందం గారు, పింజల సాంబశివరావు గారు, నేను ప్రతిరోజు ఉదయం 2వ పీరియడ్ ఖాళీగా ఉండటంతో క్రీడా మైదానంలో ఉన్న వేపచెట్టు క్రింద కూర్చొని లోకాభిరామాయణం గురించి చెప్పుకోవడం జరిగేది. ఆ సమయంలో నిత్యం వేపచిగుళ్లు తినడం అలవాటు చేసుకున్నాం. ఉద్యోగ విరమణ అయ్యేంత వరకు బి.పి., షుగర్ల కు దూరంగా ఉన్నానని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. నందం మాస్టారు చెప్పిన ఒక మాట ఎప్పుడూ నా చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటుంది. అదేమిటంటే మనకు కాని వ్యక్తుల గురించి ఎప్పుడూ చెప్పవద్దు, ఆ విషయంలో ఆయనను అనుసరించి కొంతవరకు నా జీవిత గమ్యాన్ని మార్చుకున్నాను. ఆయన పరమపదించినా నా జీవితం కాలం ఆ విషయాన్ని తూచా తప్పకుండా పాటిస్తూనే వున్నాను.

వయస్సుతో పనిలేకుండా ఉపాధ్యాయులతో గానీ, అధ్యాపకులతో గానీ ఎంతో స్నేహభావంతో మెలిగామని చెప్పడం నాకు ఎంతో ఆనందాన్ని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగించింది. ఉపాధ్యాయులు పింజల రామలింగేశ్వరరావు, వి.వి. సుబ్బారావు, పింజల ప్రసాద్, బుద్ధి వీరభద్రయ్య, ఉమ్మిటి దక్షిణామూర్తి, ఫిజికల్ డైరెక్టర్ బండ్ల బాపయ్యశెట్టి, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు సత్రం మల్లేశ్వరరావు గార్లు ఎప్పుడు కనపడినా అన్నా బాగున్నావా అని ఆప్యాయంగా పలకరించుకోవడం ఆనవాయితీగా మారింది. నేటికీ అదేవిధంగా వ్యవహరిస్తూనే వున్నాం.

తెలుగు అధ్యాపకులు బందా రాఘవేంద్రరావు గారు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా వున్న సమయంలో సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లినపుడు నీవే వెళ్ళి ఆ సమస్యను పరిష్కరించి ఏ విషయం నాకు తెలియజేయాలని ఆదేశించేవారు. అది ఒక రకంగా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలిచింది.

నేను 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు తెలుగును బోధించడం జరిగింది. నేను వ్రాసే లిపి అంత అందంగా ఉండేది కాదు. ఆ విషయంలో నా సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు దోగుపర్తి బాలచంద్రమౌళి అందమైన అక్షరాలకు కేర్ అడ్రస్‌గా నిలిచే వారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని 6, 7 తరగతులలో విద్యార్థులకు జంట రూళ్ళ పుస్తకాలు పెట్టి ఇంకు పెన్నుతో అక్షరాలు వ్రాయించి కొంతమేరకు సఫలీకృతుడనయ్యాను. బాలాబత్తుని వీర భద్రయ్య మాస్టారు కుమారుడు బాలాజీ తెలుగులో అందంగా అక్షరాలు వ్రాయడం జరిగింది. నేటికీ ఆ విద్యార్థి నా మనసులో గుర్తుండిపోయాడు. నేను చెప్పిన తెలుగు పాఠాలు, తెలుగు భాషపై ఉన్న మక్కువతో కొంతమంది బి.ఏ., తెలుగు చదివి బి.ఇడి. పూర్తిచేసినవారు కూడా ఉండటం నాకు మిక్కిలి ఆనందాన్ని కలిగించింది. వారిలో ఒకరు బుద్ధి భాస్కరరావు తెలుగు టీచర్‌గా పనిచేస్తున్నారు.

ఇక నాన్ టీచింగ్ స్టాఫ్ విషయంలో జాగాబత్తుని వెంకటేశ్వరరావు (చిన్న జడ్.వి.) గారు నాకు ఎప్పుడూ తగిన సలహాలు, సూచనలు ఇచ్చేవారు. నా పేరులో వున్న మూడక్షరాలను గుర్తించి "బమోరా" అని ముద్దుగా పిలిచి తనకు తెలుగు భాష పట్ల వున్న మమకారాన్ని చాటిచెప్పేవారు. లైబ్రేరియన్ సజ్జా గురుమూర్తి గారు, నాన్ టీచింగ్‌లో చల్లా వాసుదేవరావు, యర్రవరపు సుబ్బారావు గార్లు కూడా ఎంతో అనుకూలంగా ఉండి అన్ని విషయాలకు అండగా ఉండేవారు.

ఇకపోతే సంస్కృత ఉపాధ్యాయులు ఎం.పి. ఆంజనేయులుకు నాకు మధ్య ఒకానొక సందర్భంలో చిరు కలహం చోటు చేసుకుంది. అప్పటి ప్రిన్సిపాల్ తోట శంకరరావు గారు చాలా చాకచక్యంగా వ్యవహరించి తన సమయస్ఫూర్తిని చాటుకున్నారు. జనరల్ తెలుగులో 100 మార్కులు పేపరు ఉండగా అవి రెండు విభాగాలు చేసి మొదటి పేపరు 50 మార్కులు, రెండవ పేపరు 50 మార్కులుగా ఉండేవి. కాంపోజిట్ తెలుగులో 80 మార్కులకు తెలుగు ఉండగా 20 మార్కులకు సంస్కృతం పేపరు ఉండేది. ఎక్కువ శాతం మంది ఎ సెక్షన్‌లో సంస్కృత విద్యార్థులు ఉండటం పరిపాటి. అయితే ఎ సెక్షన్‌కు సంబంధించి కొంతమంది విద్యార్థులు తెలుగు, కొంతమంది విద్యార్థులు సంస్కృతం నేర్చుకొనేవారు. దాంతో కొన్ని పీరియడ్లు సంస్కృతం, మరికొన్ని పీరియడ్లు తెలుగు వారికి ఉండేవి. సంస్కృతం ఉన్న సమయంలో తెలుగు 2 విద్యార్థులకు ఉపవాచకం బోధించడం, కాంపోజిట్ తెలుగు వారికి లేని పాఠాలు చెప్పడం జరిగేవి. కాంపోజిట్ తెలుగు విద్యార్థులకు ఉపవాచకం ఉండదు. తెలుగు వాచకంలోనే కొన్ని పాఠాలకు మినహాయింపు ఉంటుంది. దానికి బదులుగా సంస్కృతం నేర్చుకునేవారు. కాంపోజిట్ చదివే విద్యార్థులు తెలివి గలవారు అనే అపోహ కూడా ఉంది. అంతే కాకుండా కాంపోజిట్ తెలుగు విద్యార్థులకు ఎక్కువ మార్కులు వచ్చే అవకాశం మెండుగా ఉంటుంది. ఈ సందర్భంలో సంస్కృత ఉపాధ్యాయులు ఎం.పి. ఆంజనేయులుకు నాకు చిన్న వివాదం నెలకొంది. సగం మంది సంస్కృతం సగం మంది తెలుగు విద్యార్థులు ఉండటం వలన పీరియడ్ల విషయంలో కొంత వివాదం కూడా చోటు చేసుకొనేది. ఆ విషయం ఆనాటి ప్రిన్సిపాల్ కీ॥శే॥ తోట శంకరరావు గారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఆ విషయాన్ని విద్యార్థులతో స్వయంగా మాట్లాడి ఎ సెక్షన్ విద్యార్థులంతా సంస్కృతం నేర్చుకునే విధంగా ప్రిన్సిపాల్ చేయడం జరిగింది. దాంతో విద్యార్థులలో ఉత్సాహం, ఎక్కువ మార్కులు సాధించే అవకాశం లభించడం జరిగింది. నేను 10వ తరగతి తెలుగు బోధించే సమయంలో ఒక విద్యార్థికి 100కు 99 మార్కులు సాధించి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. నేను, సంస్కృతం ఉపాధ్యాయులు ఎం.పి. ఆంజనేయులు చాలా కాలం విలేకరులుగా పనిచేశాం. వారి దస్తూరి

చాలా అందంగా ఉండేది. మేమిద్దరం అన్నదమ్ముల్లా కలిసి అన్ని విషయాలు చర్చించుకునేవారం. నేను నందం మాస్టారు తరువాత ఎన్.సి.సి. ఆఫీసర్‌గా కొన్ని సంవత్సరాలు పనిచేశాను. నా ట్రైనింగ్ 90 రోజుల పాటు కొచ్చిన్‌లో చేయడం జరిగింది. ఆ సమయంలో ఎన్.సి.సి. వారు నిర్వహించిన ట్రైనింగ్ పరీక్షలలో 3వ ర్యాంకు సాధించాను. ఆ తరువాత ఎంతో మంది ఎన్.సి.సి., నేవీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి "ఎ సర్టిఫికేట్ల" ద్వారా వివిధ గ్రూపుల్లో సీట్లు వచ్చేలా చేశాను.

నేను పదవీ విరమణ చేసిన పిదప నా స్థానంలో అన్‌ఎయిడ్ ఉపాధ్యారాలుగా చేరిన విజయలక్ష్మీ గారు తెలుగు బోధిస్తూ ఉన్నారు. ఆమె కూడా ఎంతో ఓర్పుగా నేర్పుగా పాఠాలు చెబుతూ విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టగల మంచి నేర్పరి.

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గత కాలపు జ్ఞాపకాలను ఒకసారి నెమరువేసుకొనే అవకాశం కల్పించిన శతాబ్ది ఉత్సవ కమిటీ వారికి నా ధన్యవాదములు.

## శ్రీ గురుభ్యోనమః



## కీ॥శే॥ డాక్టర్ ఎన్.డి.వి. ప్రసాదరావు గారు

కీ॥శే॥ డాక్టర్ ఎన్.డి.వి. ప్రసాదరావు గారు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు.
దేశాయిపేట గ్రామ వాసి అయిన ఆయన బండ్ల బాపయ్య హిందూ హైస్కూల్‌లో 1953 లో యస్.యస్.యల్.సి. చదివారు.
కష్టపడే మనస్థత్వం కలిగిన ఆయన ఆంధ్రా యూనివర్శిటీలో ఇంగ్లీషు భాషలో పి.హెచ్‌డి. కూడా చేశారు.
వివిధ ప్రభుత్వ కళాశాలల్లో 37 సంవత్సరాలు పనిచేశారు. ఇంగ్లీషు గ్రామరుకు ఆయన ఎన్‌సైక్లోపీడియా.
A Practical English Cours for College Students అనే పుస్తకంతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు
గ్రామర్ టెక్ట్స్ బుక్‌ను కూడా రచించారు. అంతే కాకుండా Wren and Martin Grammer పుస్తకాన్ని
రీవైజ్ చేయడంతో స్టాండర్డ్ ఇంగ్లీష్ గ్రామర్ బుక్ గా గుర్తింపు పొందింది.



# రావుసాహెబ్ గారికి షట్పద సమర్పణం

ఆలపాటి లక్ష్మీనారాయణ, టాగ్‌లైన్ కింగ్
పూర్వ విద్యార్థి

1) వేటపాలెమందు మేటిగా వెలుగుచు
తరతరాల నుండి తరళముగను
బహుళ విద్యలొసగు "బండ్ల బాపయ్యా" కు
ఆలపాటి నతులు వేలు వేలు

2) జ్ఞాన భిక్షలొసగి జనుల శ్రేయస్సుకై
స్థాపనంబు చేసె స్థావరంబు
విద్యలిచట నుండి విశ్వవ్యాప్తములాయె
ఆలపాటి నతులు వేలు వేలు

3) సకల విద్యలందు సర్వ కళల యందు
ఆరితేర జేసి అఖిల జనుల
దేశ దేశములను తేజరిల్లగ జేసె
ఆలపాటి నతులు వేలు వేలు

4) వరప్రసాదులైన గురుదేవులిచ్చట
వెలుగు బాట చూపి పలువురికిని
సతత ధ్యాన – యోగ్య స్మరణీయులాయిరి
ఆలపాటి నతులు వేలు వేలు

5) తార–చంద్ర–రవులు ధర వెల్గు వరకును
తరగబోదు యశము చెరగబోదు
విద్యరత్నమల్లె వెల్గులీనుచు నుండు
ఆలపాటి నతులు వేలు వేలు

6) నాటి ప్రాభవమ్ము నవస్ఫూర్తిమంతమై
మరువలేని రీతి మరలి వచ్చి
బండ్ల బాపయార్యు ప్రభలు విభవించాలి
ఆలపాటి నతులు వేలు వేలు




# ఐదు తరాల ఆయుర్వేదం

**డాక్టర్ భట్ట బదరీనాథ్,** M.D. (Ay.) D.Ac, Panchakarma
పూర్వ విద్యార్థి 10వ తరగతి 1978 – 79

ఐదు తరాల నుండి వేటపాలెం పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలను వీరమ్మ నర్సింగ్ హోమ్ అందిస్తుంది. మొదటి తరం భట్ట మల్లయ్య నుండి ఐదవ తరం భట్ట బదరీనాథ్ వరకు ఆయుర్వేద వైద్యం ద్వారా సేవలను అందిస్తున్నారు. శాస్త్రీయ పరికరాలు అందుబాటులో రోజుల్లో కృషి, అనుభవం మెళుకువలతో ఆయుర్వేద శాస్త్రాన్ని మథించి, వీలైనంతగా కుదించి, మొండి జబ్బులను సైతం అవలీలగా తగ్గించి, రోగికి అలవోకగా ఉపశమనం కలిగించిన ఘనత భట్ట వంశస్తులదే. జబ్బు లక్షణాలను రోగి ద్వారా తెలుసుకొని కేవలం నాడి, నాలుక, కళ్ళు, గోర్లు పరీక్షించి జబ్బును నిర్ధారించి సరైన మోతాదులో సరైన మందును ఉపయోగించి సరియైన సమయానికి ఆ జబ్బును తగ్గించడంలో అందె వేసిన చెయ్యి వీరిది. దీర్ఘకాలిక వ్యాధులకు ఎంతో నైపుణ్యంతో సేవలు అందిస్తున్నారు. వాటిలో ఒకటైన పక్షవాత నివారణ కొరకు దేశం నలుమూలల నుండి రోగులు ఈ ఆసుపత్రికి రావడం విశేషం. ఇంతటి క్లిష్టమైన, కష్టతరమైన, ప్రాణాంతకమైన పక్షవాత వ్యాధిని "సింగిల్ డోస్" తో తగ్గించి రోగికి పునర్జన్మను ప్రసాదించడం ఈ ఆసుపత్రి ప్రత్యేకత.

మా కుటుంబ సభ్యులలో ఎక్కువమంది బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో చదువుకున్నవారే. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, హైస్కూల్ జరిగే సమయంలో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు అత్యవసర సేవలు అందించడంలో కూడా ఈ ఆసుపత్రి వైద్యులు ఎల్లప్పుడు ముందే వుంటారు. విద్యార్థులకు పూర్తిగా ఉచిత వైద్యమందించేవారు. గతంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు మెడికల్ చెకప్‌లు కూడా చేసేవారు. మా నాన్న గారు డా॥ భట్ట వీరప్రసాదరావు గారు బండ్ల బాపయ్య విద్యా సంస్థలకు సెక్రటరీ & కరస్పాండెంట్‌గా సేవలు అందించారు. వారు కరస్పాండెంట్‌గా ఉన్న సమయంలోనే బి.బి.హెచ్ డిగ్రీ కళాశాల ఏర్పాటయ్యింది.

శతాబ్ది ఉత్సవాలకు విచ్చేస్తున్న అందరికీ మా స్వాగత సుమాంజలులు.



## ఆనంద భాష్పాలు రాలాల్సిందే

ఆంధ్రా తాన్‌సేన్, కలియుగ హరిశ్చంద్ర బిరుదాంకితులు

**డి.వి. సుబ్బారావు గారు**

నటించిన సత్యహరిశ్చంద్ర నాటకాన్ని చూసిన మనసున్న మనుషులందరూ ఆనంద భాష్పాలు రాల్చాల్సిందే.

వేటపాలెం బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో 7వ తరగతి వరకు చదివి లలిత కళల పట్ల ఆసక్తి కలిగి రంగస్థలం వైపు మొగ్గు చూపారు. కొన్ని వేల ప్రదర్శనలు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో హరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్రను వేశారు. వేటపాలెం అంటేనే గుర్తుకువచ్చే వ్యక్తులలో వీరు ఒకరు. రంగస్థలం ద్వారా పేరును నిలబెట్టిన వ్యక్తిగా డి.వి. సుబ్బారావు గారు పది కాలాలపాటు అందరికీ గుర్తుండి పోయారు.



# విద్యార్థులు - ఆరోగ్యము - పర్యావరణము

**యస్.ఎ. ఖాదర్ సాహెబ్, పూర్వ విద్యార్థి**
రిటైర్డు జాయింట్ డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, ఏ.పి.

ప్రాథమిక స్థితి నుండి అంచెలంచెలుగా విద్యార్థులు ఎదిగి సమాజానికి అన్ని రంగాలలో సేవలందించుట కొరకు విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనది. విద్యార్థులు ఆరోగ్యకరంగా ఎదిగినపుడే వారికి మంచి విద్యాబుద్ధులు, దేహదారుఢ్యము మరియు ఆరోగ్యము ఉన్నప్పుడు మాత్రమే మంచి సమాజము నిర్మించుట సాధ్యపడుతుంది. ప్రస్తుత పరిస్థితులు ఊహలకు భిన్నంగా ఉండుటను మనం అనుభవిస్తూ వున్నాము.

ఈ పరిస్థితులకు ముఖ్య కారకులము మనమే అనుటలో అతిశయోక్తి లేదు. మనము ఆచరిస్తున్న ప్రతి ఆచరణ సృష్టి విరుద్దముగానే జరుగుతున్నాయి. దీని పర్యావసానము అడుగడుగునా కాలుష్యపు కోరలు అలుముకొని ప్రప్రథమముగా చిన్నారులు, విద్యార్థులపై ప్రభావం చూపడమే కాక ప్రతి మనిషి ఆరోగ్య సమస్యలతో సతమతమౌతున్న పరిస్థితులు నిత్యమూ చూస్తూనేవున్నాము. కాలుష్యమనే పదానికి అర్థం ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే స్థితిని కల్పించుటలో ప్రభుత్వ బాధ్యత కూడా ఉన్నదని అనుటలో అతిశయోక్తి లేదు.

అసలు కాలుష్యము ఎలా ఉద్భవిస్తున్నది, దాని పుట్టుక ఎక్కడ, కాలుష్యములోని రకాలు, ఏ కాలుష్యము ఎలాంటి పరిస్థితులకు కారణభూతమవుతున్నది, కాలుష్య కారకులెవరు అనే విషయాలు ప్రతి ఒక్కరూ పాఠశాల దశ నుండి తెలుసుకోవలసిన బాధ్యత మన అందరిపై ముఖ్యముగా ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులపైన ఎంతైనా వున్నది. ముఖ్యంగా విద్యార్థి లోకానికి ప్రాథమిక దశ నుండి పైన ఉదహరించిన విషయాలపై క్లుప్తముగా బోధించుట ద్వారా భవిష్యత్తులో ఈ విషపూరితమైన కాలుష్యాన్ని నివారించుటయే కాక దాని బారి నుండి వెలువడే సమస్త రుగ్మతల నుండి విముక్తి పొందడానికి వీలవుతుంది.

ప్రధానంగా కాలుష్యాలు ఎన్ని రకాలు, ఎలా ఉద్భవిస్తాయి, వాటికి గల కారణాలు, బాధ్యత, నివారించు వ్యవస్థలు మొదలగు వాటి గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నది. 1) వాయు కాలుష్యము, 2) నీటి కాలుష్యము, 3) భూమి కాలుష్యము, 4) భూగర్భ జలాల కాలుష్యము, 5) పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థాల కాలుష్యము, 6) ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాల కాలుష్యము, 7) ఇండ్ల నుండి ప్రమాదకర వస్తువుల కాలుష్యము, 8) వైద్య శాలల నుండి వెలువడే కాలుష్యము, 9) మురుగు నీటి నుండి వెలువడే కాలుష్యము, 10) భవన నిర్మాణ వ్యర్థాల కాలుష్యము మొదలైనవి.

పైన వివరించిన అనేక రకాల కాలుష్యాలను నివారించేందుకు అవసరమైన పద్ధతులను పరిశీలించి, పరిశోధించి భారత ప్రభుత్వము ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ రూల్స్ 2000 ను ప్రతిపాదించి వాటిని అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు, పరిశ్రమలకు ఆదేశాలు రెండు శతాబ్దాల క్రితమే ఆదేశించబడియున్నది. అయినప్పటికీ పర్యావరణమును కాపాడటంలో సరైన శ్రద్ధ అన్ని స్థాయిలలో కొరవడటం వలన ఫలితాలు మృగ్యమై సమాజము వివిధ రకాల రుగ్మతలకు లోనై అనారోగ్య సమస్యలను ఎదుర్కొనుచున్నది.

కావున పాఠశాల స్థాయి నుండి డిగ్రీ స్థాయి వరకు కాలుష్య కారకాలు వాటిని గుర్తించుట, నివారించుట ద్వారా సమాజానికి కలుగుచున్న ఉపయోగాలు ఫలితాలు మొదలగు విషయాల గురించి విపులంగా విశదీకరించుట ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు మరియు అధికారులు, సిబ్బంది తమ కర్తవ్యాలను నిర్వర్తించే విధంగా తీర్చి దిద్దుట ద్వారా మనమంతా అనారోగ్య సమస్యలను పారద్రోలి ఉన్నతమైన విధానంలో సమాజాన్ని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది.




# నేను నా గురువులు

**కర్న దిలీప్,**
**పూర్వ విద్యార్థి**

మా స్వగ్రామం పందిళ్ళపల్లి. నా తల్లిదండ్రులు కర్న తులసీనాగమ్మ, బాలగంగాధరరావు గార్లు. ప్రతి ఒక్కరి జీవితాన్ని ప్రభావితులను చేయగలిగినవారు ఒక్క గురువులు మాత్రమే. అది నూటికి నూరు పాళ్ళు నిజం. చదువుకునే వయసు వచ్చిన తరువాత తల్లిదండ్రులు స్కూలుకు పంపడం జరుగుతుంది. విద్యార్థులను జాతి రత్నాలుగా మలచగలిగిన శిల్పులు ఉపాధ్యాయులు. గురువుల యొక్క విద్యాబోధన వలన ఎంతో మంది ప్రభావితులౌతారు. నేను బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో 8, 9 తరగతులు చదివాను. నన్ను ప్రభావితులను చేసిన గురువర్యులు నాసిక మల్లికార్జునరావు గారు, గంజాం సత్యనారాయణగారు, అబ్బరాజు పూర్ణచంద్రరావు గారు, అచ్యుతుని వెంకటరావు గారు, అచ్యుతుని శేషగిరిరావు గారు, లొల్లా శ్రీరామమూర్తి గారు, ఎ.వి.యల్. నరసింహారావు గారు, బండ్ల సుబ్రహ్మణ్యం గారు, బందా రాఘవేంద్రరావు గారు, ఆర్. రాధాకృష్ణమూర్తి గారు, పలగాని వెంకటేశ్వర్లుగారు. వీరందరూ బాపయ్య గారి విద్యాసంస్థలకు రత్నాల వంటి వారు. విద్యార్థులను బాగా తీర్చిదిద్దడం వలననే నేను కూడా ఈ స్థాయికి ఎదగగలిగాను. ఇంగ్లీషు మాస్టారు లొల్లా శ్రీరామమూర్తి గారు చెప్పిన ఆలీవర్ ట్విస్ట్ బోధించిన విధం తలచుకుంటే ఒక సినిమాలా వుంటుంది. బందా రాఘవేంద్రరావు గారు తెలుగు భాషను బోధిస్తుంటే ఆ భాషపై ఎక్కువ అభిమానం కలిగేది. అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఈ విద్యాలయం శతాబ్ది ఉత్సవాలు జరుపుకునే సందర్భంలో ఒక్కసారి ఉపాధ్యాయులను మననం చేసుకోవడం ఎంతో అదృష్టం.

విద్యాసంస్థల కమిటీ వారికి, శతాబ్ది ఉత్సవాల నిర్వహణా కమిటీ వారికి నా ప్రత్యేక ధన్యవాదములు.



**జూనియర్ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా ఉపాధ్యాయ బృందం ప్రదర్శించిన నాటిక "పగ", ఈ చిత్రంలో శ్రీ జడ్. వెంకటేశ్వరరావుగారు (చిన్న జడ్.వి), శ్రీ ఎ.వి.యల్. నరసింహారావు గారు, శ్రీ లొల్లా శ్రీరామమూర్తి గారు ఉన్నారు.**

# విద్యా నిధులు - ఇంటర్మీడియట్ తరగతులు

| విద్యా నిధి | దాత | బహుమతి వివరము |
|---|---|---|
| 1. పాటిబండ్ల శ్రీమన్నారాయణ మెమోరియల్ ఫండ్ | శ్రీ పాటిబండ్ల వీరరాఘవయ్య చౌదరి | ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రథమ, ద్వితీయ స్థానములు |
| 2. కట్టా నారాయణస్వామి మెమోరియల్ ఫండ్ | శ్రీ కట్టా గోపాలస్వామి | ఇంటర్ ద్వితీయ సం॥ ప్రతి 4 గ్రూపులో ప్రథమ స్థానము |
| 3. బట్ట ముత్యాలమ్మ మెమోరియల్ స్కాలర్‌షిప్ | శ్రీ కర్న లక్ష్మణరావు | ఇంటర్ ద్వితీయ సం॥ సైన్సు గ్రూపులో ప్రథమ స్థానము |
| 4. కొల్లూరు సునీల్ కృష్ణ ఫండ్ | శ్రీమతి కె. ప్రమీలాదేవి | ఇంటర్ ప్రథమ, ద్వితీయ సం॥లలో Bi.P.C. ప్రథమ స్థానము |
| 5. పన్నెం సాంబశివరావు మెమోరియల్ ఫండ్ | శ్రీ పన్నెం మల్లికార్జునయ్య | ఇంటర్ ద్వితీయ సం॥ Bi.P.C. ప్రథమ స్థానము |
| 6. కొల్లిపర మహలక్ష్మమ్మ మెమోరియల్ ఫండ్ | కీ॥శే॥ K.S.J. చక్రవర్తి | ఇంటర్ ద్వితీయ సం॥ విద్యార్థినులలో ప్రథమ స్థానము |
| 7. యెనిశెట్టి పేరయ్యశ్రేష్టి, కమలవల్లీ తాయారమ్మ ఎడ్యుకేషనల్ ఫండ్ | కీ॥శే॥ యెనిశెట్టి కమలవల్లీ తాయారమ్మ | ఇంటర్ ప్రథమ సం॥ విద్యార్థినులలో ప్రథమ స్థానము |
| 8. కర్న వీరభద్రరావు మెమోరియల్ ఫండ్ | శ్రీ కర్న లక్ష్మణరావు | ఇంటర్ ద్వితీయ సం॥ ఆర్ట్స్ గ్రూప్‌లో ప్రథమ స్థానము |
| 9. వూటుకూరి సూర్యనారాయణ & తులశమ్మ ఫండ్ | కీ॥శే॥ వూటుకూరి సూర్యనారాయణ | ఇంటర్ ద్వితీయ సం॥ వైశ్య విద్యార్థినులలో ప్రథమ స్థానము |
| 10. పసుమర్తి వీరాంజనేయులు మెమోరియల్ ఫండ్ | శ్రీ P. రాధాకృష్ణమూర్తి&సాంబశివశాస్త్రి | ఇంటర్ ప్రథమ సం॥ బ్రాహ్మణ విద్యార్థులలో ప్రథమ స్థానము |
| 11. లొల్లా విశ్వనాథం మెమోరియల్ ఫండ్ | శ్రీ లొల్లా శ్రీరామమూర్తి | ఇంటర్ ప్రథమ సం॥లలో తెలుగులో ప్రథమ స్థానము |
| 12. శ్రీమతి లొల్లా వెంకటసుబ్బమ్మ మెమోరియల్ ఫండ్ | శ్రీ లొల్లా శ్రీరామమూర్తి | ఇంటర్ ప్రథమ సం॥ ఇంగ్లీషులో ప్రథమ స్థానము |
| 13. లొల్లా శ్రీరామమూర్తి ఫండ్ | శ్రీ లొల్లా శ్రీరామమూర్తి | ఇంటర్ ద్వితీయ సం॥ ఇంగ్లీషులో ప్రథమ స్థానము |
| 14. శీరాం లక్ష్మీ వెంకటేశ్వర ఛారిటీస్ | కీ॥శే॥ శీరాం వెంకటేశ్వర్లు | ఇంటర్ ద్వితీయ సం॥ తెలుగులో ప్రథమ, ద్వితీయ స్థానములు |
| 15. డా॥ కర్న రాజశేషగిరిరావు మెమోరియల్ ఫండ్ | శ్రీ పింజల అహోబలేశ్వరరావు | ఇంటర్ ద్వితీయ సం॥ తెలుగులో ప్రథమ స్థానము |
| 16. అచ్యుతుని భుజంగరావు మెమోరియల్ ఫండ్ | శ్రీ A.V.L. నరసింహారావు | ఇంటర్ ప్రథమ,ద్వితీయ సం॥లలో భౌతికశాస్త్రంలో ప్రథమస్థానం |
| 17. కొమ్మిరెడ్డి. రంగనాయకమ్మ మెమోరియల్ ఫండ్ | శ్రీ K.S.N. మూర్తి | ఇంటర్ ప్రథమ సం॥ C.E.C.లో ప్రథమస్థానం పొందిన విద్యార్థినికి |
| 18. కొమ్మిరెడ్డి వెంకటసుబ్బారావు మెమోరియల్ ఫండ్ | శ్రీ K.S.N. మూర్తి | ఇంటర్ ద్వితీయ సం॥ ఇంగ్లీషులో ప్రథమ స్థానము |
| 19. కొసనం త్రిపురాంతకం మెమోరియల్ ఫండ్ | కుమారి కొసనం నాగమాంబ | ఇంటర్ ప్రథమ,ద్వితీయ సం॥లలో అర్థ శాస్త్రంలో ప్రథమస్థానం |


| విద్యా నిధి | దాత | బహుమతి వివరము |
|---|---|---|
| 20. బీరక నాగయ్య & బీరక చెంచయ్య మెమోరియల్ ఫండ్ | శ్రీమతి కె. భ్రమరాంబదేవి | ఇంటర్ ప్రథమ,ద్వితీయ సం॥లలో పౌర శాస్త్రంలో ప్రథమస్థానం |
| 21. పింజల నాగలింగం మెమోరియల్ ఫండ్ | శ్రీ P.B.L. మూర్తి | ఇంటం దేవాంగ్ బీద విద్యార్థులకు |
| 22. కోకా కృష్ణవేణి & కోకా వీరరాఘవమ్మ మెమోరియల్ ఫండ్ | శ్రీ అంజన్ కోకా | ఇంటర్ బీద వెలమ విద్యార్థులకు |
| 23. చిలంకూరి శ్రీరాములు ఫండ్ | శ్రీ చిలంకూరి శ్రీరాములు | ఆంగ్ల వ్యాసరచన, వక్తృత్వాలలో ప్రథమ స్థానము |
| 24. సారస్వత నికేతనం మహిళా మండలి ఫండ్ | సారస్వత నికేతనం మహిళా మండలి | తెలుగు వ్యాసరచనలో ప్రథమ, స్థానము విద్యార్థిని |
| 25. కర్న సుబ్బారావు మెమోరియల్ ఫండ్ | శ్రీ కర్న లక్ష్మణరావు | ఉత్తమ క్రీడాకారుడు |
| 26. పాలవెల్లి శారదాగుప్త ఫండ్ | శ్రీ పి. రవీంద్రనాథ్ | ఇంటర్ ద్వితీయ సం॥ 4 గ్రూపులలో ప్రథమ స్థానం (విద్యార్థినులకు) |
| 27. బండ్ల సుబ్రహ్మణ్యం కవి గారి మెమోరియల్ ఫండ్ | శ్రీ B.N.V. ప్రసాదరావు | ఇంటర్ ప్రథమ, ద్వితీయ సం॥లలో తెలుగు ప్రథమ స్థానము |
| 28. శ్రీ A.V.L. నరసింహారావు ఎడ్యుకేషనల్ ఫండ్ | శ్రీ అచ్యుతుని శ్రీనివాసమూర్తి | ఇంటర్ ప్రథమ, ద్వితీయ సం॥లలో<br>తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ లలో ప్రథమ స్థానములు |
| 29. జింఖానా క్లబ్, వేటపాలెం. | జింఖానా క్లబ్, వేటపాలెం. | ఇంటర్ ద్వితీయ సం॥ లో ప్రథమ స్థానము |
| 30. పింజల సులోచన మెమోరియల్ ఫండ్ | శ్రీ పింజల వీర విజయ్‌బాబు | ఇంటర్ ప్రథమ సం॥M.P.C.లో ప్రథమస్థానము |
| 31. నాయని సూర్యప్రసాద్ మెమోరియల్ ఫండ్ | శ్రీ నాయని సుబ్బారావు | డిగ్రీ, ఇంటర్, హైస్కూలు లల్లో చదువుచున్న వెలమ విద్యార్థులకు |
| 32. బట్ట జ్యోతి మెమోరియల్ ఫండ్ | శ్రీ బట్ట తులసీ శ్రీనివాసరావు | ఇంటర్ ప్రథమ, ద్వితీయ సం॥లలో కెమిస్ట్రీలో ప్రథమ స్థానములు |
| 33. శ్రీరామచంద్రుల వాణీ ప్రసాదశాస్త్రి, శ్రీమతి విజయలక్ష్మీ ఫండ్ | శ్రీరామచంద్రుల వాణీ ప్రసాదశాస్త్రి | ఇంటర్ బెస్ట్ స్టుడెంట్ |
| 34. ప్రతాప రామమోహనరావు & ఆదిశేషమ్మ మెమోరియల్ ఫండ్ | శ్రీ ప్రతాప సీతారామాంజనేయశాస్త్రి | ఇంటర్ ప్రథమ సం॥ సైన్సు & ఆర్ట్స్ గ్రూపులలో<br>ప్రథమ స్థానం పొందిన విద్యార్థినులకు |
| 35. కీ॥శే॥ బండ్ల వెంకటేశ్వరరావు మెమోరియల్ ఫండ్ | శ్రీ పింజల వీరవిజయబాబు | ఇంటర్ బాల్‌బాడ్మింటన్ లో ఉత్తమ క్రీడాకారులకు (ట్రోఫి) |
| 36. కీ॥శే॥ గుత్తి సీతామహాలక్ష్మి & మల్లిఖార్జునరావు మెమో॥ ఫండ్ | శ్రీమతి పింజల సాంబశివరావు,హైమావతి | ఇంటర్ ద్వితీయ సంవత్సరములో ప్రథమ స్థానము |
| | | |
| | | |

# విద్యా నిధులు - హైస్కూల్ తరగతులు

| విద్యా నిధి | దాత | బహుమతి వివరము |
|---|---|---|
| 1. సజ్జా కోటమ్మ మెమోరియల్ ఫండ్ | డా॥ సజ్జా చంద్రమౌళి | S.S.C. ప్రథమ, ద్వితీయ స్థానములు |
| 2. వూటుకూరి లక్ష్మీసునీల మెమోరియల్ ఫండ్ | శ్రీ వూటుకూరి కాశీ విశ్వనాధం | S.S.C. ప్రథమస్థానము |
| 3. కర్న అచ్చమ్మ మెమోరియల్ ఫండ్ | శ్రీ కర్న లక్ష్మణరావు | S.S.C. ప్రథమస్థానము |
| 4. కర్న ప్రమీల మెమోరియల్ ఫండ్ | శ్రీ కర్న లక్ష్మణరావు | 7వ తరగతి పథమస్థానము |
| 5. మాదిరెడ్డి రాఘవయ్య& వెంకటసుబ్బారావు మెమోరియల్ ఫండ్ | శ్రీ మాదిరెడ్డి వీరభద్రరావు | 7వ తరగతి పథమస్థానము |
| 6. కోడూరి తాయారమ్మ మెమోరియల్ ఫండ్ | శ్రీ కోడూరి సత్యనారాయణరావు | 7వ తరగతి పథమ, ద్వితీయ స్థానములు |
| 7. అచ్చుతుని గోవిందరావు మెమోరియల్ ఫండ్ | శ్రీమతి అచ్చుతుని కామేశ్వరమ్మ | 7వ, 10వ తరగతులు సంస్కృతం ప్రథమస్థానము |
| 8. వూటుకూరి రామసీతమ్మ & శేషయ్య మెమోరియల్ ఫండ్ | శ్రీమతి వూటుకూరి సూర్యకుమారి | 7వ, 10వ తరగతులలో హిందీ ప్రథమ స్థానము |
| 9. పంగులూరి వెంకటసుబ్బారావు & సీతారావమ్మ మెమోరియల్ ఫండ్ | డా॥ బూదరాజు రాధాకృష్ణ | 8వ తరగతి తెలుగులో ప్రథమ స్థానము పొందిన విద్యార్థి & విద్యార్థిని |
| 10. ఎ. సత్యమూర్తి & ఎ. సుబ్బమ్మ ఫండ్ | శ్రీ ఎ. సత్యమూర్తి | 10వ తరగతిలో బీద విద్యార్థులకు |
| 11. పింజల నాగలింగం మెమోరియల్ ఫండ్ | శ్రీ పి.బి.యల్. మూర్తి | దేవాంగ బీద విద్యార్థులకు |
| 12. నాయని వెంకటేశ్వరరావు మెమోరియల్ ఫండ్ | శ్రీ నాయని శేషగిరిరావు | వెలమ బీద విద్యార్థులకు |
| 13. చిలంకూరి సూర్యనారాయణ & వెంకటలక్ష్మమ్మ ఫండ్ | శ్రీ చిలంకూరి శ్రీరాములు | 6 నుండి 10 తరగతులకు పుట్‌బాల్ ఆటలో విన్నర్స్‌కు, రన్నర్స్‌కు |
| 14. బి. శాయికృష్ణ చైతన్య మెమోరియల్ ఫండ్ | శ్రీ బి. నాగమారుతీ శర్మ | ఏడవ తరగతిలో ప్రథమ స్థానము |
| 15. జింఖానా క్లబ్ ఎడ్యుకేషనల్ ఫండ్ | జింఖానా క్లబ్, వేటపాలెం వారు | 10వ తరగతిలో ప్రథమ స్థానము |
| 16. కొండపల్లి స్థానక నిరంజన్‌బాబు ఎడ్యుకేషనల్ ఫండ్ | కొండపల్లి స్థానక నిరంజన్‌బాబు | 7, 10 తరగతులలో సంస్కృతంలో ప్రథమ స్థానము |
| 17. పింజల దక్షిణామూర్తి మెమోరియల్ ఫండ్ | పింజల వీర విజయబాబు | ఉత్తమ క్రీడాకారుడు |
| 18. కీ॥శే॥ బూసం పన్నగభూషణం మెమోరియల్ ఫండ్ | బూసం వేంకటేశ్వరరావు, బూసం శ్యాంప్రసాద్, బూసం విజయభాస్కర్ కుమార్ | 10వ తరగతిలో ప్రథమ స్థానము |

| విద్యా నిధి | దాత | బహుమతి వివరము |
|---|---|---|
| 19. బండారు వెంకట సుబ్బారావు మెమోరియల్ ఫండ్ | బండారు మల్లిఖార్జునరావు | ఫైన్ ఆర్ట్స్, కల్చరల్ ఆక్టివిటీస్ |
| 20. పింజల వెంకటేశ్వర్లు మెమోరియల్ ఫండ్ | పింజల భానుమతి | 10వ తరగతి లెక్కలులో ప్రధమ స్థానము |
| 21. మున్నంగి ఇస్రాయేలు ఎమేల్యమ్మ ఫండ్ | మున్నంగి అరుణ్‌కుమార్ | సాంస్కృతిక కార్యక్రమాలలో చక్కని ప్రావీణ్యత ప్రదర్శించినవారికి |
| 22. బట్ట జ్యోతి మెమోరియల్ ఫండ్ | బట్ట తులసీ శ్రీనివాసరావు | 7, 10 తరగతులు సైన్సులో ప్రధమ స్థానములు |
| 23. దోగుపర్తి నాగరాజు మెమోరియల్ ఫండ్ | దోగుపర్తి వెంకయ్య | దేవాంగ విద్యార్థులలో SSC లో ప్రధమ స్థానము పొందినవారికి |
| 24. శీరాం చంద్రశేఖరరావు ఫండ్ | కీ॥శే॥ శీరాం చంద్రశేఖరరావు | 6 నుండి 9 తరగతుల వరకు ప్రధమ స్థానములు |
| 25. పింజల దక్షిణామూర్తి మెమోరియల్ ఫండ్ | పింజల వీర విజయబాబు | హైస్కూల్ బాల్‌బాట్‌మెంటన్ ఉత్తమ క్రీడాకారుడు (ట్రోఫీ) |


## మన పూర్వ విద్యార్థులు ఖ్యాతి గాంచిన అద్భుత కళాకారులు



వేటపాలెం బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో చదువుకొని, తన గాత్రంతో ప్రత్యేక గుర్తింపు పొంది, టీవి, సినీ రంగంలో ప్రవేశించి సుస్థిరమైన స్థానాన్ని సంపాదించిన ఏకైక వ్యక్తి

### ప్రత్తిపాటి అజయ్ ఘోష్ గారు

వారే కాదు, వారి పిల్లలను కూడా ఈ విద్యా సంస్థలలో చదివించారు. వారు కూడా ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారు. ఇటు టి.వి., సినీ రంగాలలో ప్రతినాయకుడుగా ప్రతిచోట జేజేలు అందుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందారు.



బండ్ల బాపయ్య విద్యా సంస్థలలో చదువుకొని నాటక రంగంలో అడుగు పెట్టి చెక్కుచెదరని దృఢ సంకల్పంతో తన తాత సీనియర్ డి.వి. సుబ్బారావుగారి అడుగుజాడలలో నడిచిన వ్యక్తి

### జూనియర్ డి.వి. సుబ్బారావు గారు

ఏ వూరు వెళ్ళినా, ఎక్కడికి వెళ్ళినా తన గాత్ర మాధుర్యంతో ప్రేక్షకులను సమ్మోహితులను చేయగల శక్తి జూనియర్ డి.వి. సొంతం. డి.వి. కాటిసీనులో నటిస్తుంటే ప్రేక్షకులు కన్నీటి పర్యంతం వారి వంతు.



# RECENT DEVELOPMENTS AND FUTURE PLANS BANDLA BAPAIAH VIDYA SAMSTHALU - VETAPALEM

Lt. Col. (Rtd.) **Bandla Ankaiah,**
President,
Bandla Bapaiah Vidya Samsthala Committee

**INTRODUCTION**

The needs of students and their parents are EVER changing and it is the responsibility of the Management to understand their needs and take appropriate actions to meet them. Many corporate schools started using digital technology in education sector. President and the Management committee took necessary steps to collaborate with National and International Foundations to take up digital education and STEM activities at Bandla Bapaiah Hindu Junior College since 2018. The President Bandla Ankaiah with support from Management team, Alumni and Corporate (CSR Funds), had taken up several initiatives, and these are discussed in the subsequent paragraphs. He had also prepared a Road Map along with Alumni through Zoom sessions from India and USA with guidance from Professor Subhash Rastogi. The future plans are also discussed at the end of this article.

## RECENT DEVELOPMENTS - AGASTYA INTERNATIONAL FOUNDATION

We collaborated with Agastya International Foundation (AIF) and established the following labs: Agastya Science Lab (2020), Agastya Maths Lab (2022), Lab on Bike (2022).



These are run by Agastya Trained teacher and teacher from B.B.H.High School. We have established Agastya Science Centre on 28 Feb 2020 to teach science through experiments with several Teaching Learning Materials and models. This was supplied by Agastya International Foundation, Kuppam/ Bangalore. This facility is also accessible to nearby primary schools and High Schools. We can expect a big boost to learning of science subjects. The cost of this project is Rs. 10 Lakhs, which could be raised mainly with support of President's family members, and our Alumni from India and USA, and some retired Army Officers.



This Science Lab enhances science knowledge through hands on learning. This gives experiential learning opportunities. Science fairs are regularly organised and various stalls are managed by students and students from nearby Primary Schools and High Schools are also visiting regularly and parents are also invited during science fairs. The students are developing curiosity, creativity and inquisitiveness. We thank Sri Sai Chandra Sekhar, CEO, Agastya International Foundation, Bangalore for his continuous support.

## PRATHAM FOUNDATION (2018)

We collaborated with Pratham Foundation and established a computer lab with a trained teacher from Pratham Foundation. This facility has helped our students to acquire digital literacy. Pratham Foundation has provided text books for students of class 6 to 10. We thank Dr. Sunita Burra, Program Director, National Leadership Member, Pratham Education Foundation.

## COMPUTER LAB FOR JUNIOR COLLEGE

We established a separate computer lab exclusively for Intermediate students with 22 computers. This project was taken up with financial support from M/s Netcracker Technology Solutions (I) Pvt. Ltd. Hyderabad.

## DIGITAL CLASS ROOMS



We have established 6 digital class rooms during 2018 with financial support of Ms Bandla Naga Syamala (Sr. Director, META-Face book), daughter of President Bandla Ankaiah. However, we have now upgraded the technology and established 2 digital classrooms with 3D, Digital Board (Smart T.V. Based) with improved features during 2022. This facility is very useful to improve teaching and learning processes and teacher and students are experiencing better learning outcomes. These are sponsored by Sri Z. Venkateswara Rao (1979 10th Class) and 10 students of 1980 10th class 1980-82 intermediate batch.





## STEM LAB

We have established a STEM Lab with financial support from AAkash Foundation of New Jersy, USA, sponsored by Sri Dontamsetty Mahesh, Ms D Vanisree, Ms D Manjusree and Aakasapu Vijay Sekhar.

## VIRTUAL CLASS ROOMS



We have established 2 virtual class rooms. One for High school and one for Junior College. This is enabling us to connect with Faculty or any specialist from anywhere in India or abroad. President and other Management Team members are also using this facility for interacting with students and teachers. This project was taken up with financial support from M/s Netcracker Technology Solutions (I) Pvt. Ltd. Hyderabad.

## FUTURE PLANS - YOGA TRAINING



We have plans to provide yoga coaching for boys and girls so that they gain robust physical and mental health. We will also provide awareness on cultural heritage and spiritual growth. The aim of this program shall be to guide the students to understand and respect Human Values and to become a good human.











## ARTS AND CRAFTS

As part of New Education Policy (NEP) 2020, we will establish Handloom craft centre, wood craft centre and clay craft centre and organic farming. We have initiated discussions with the faculty to train the students and with the suppliers of equipment for the workshops.

## TRAINING CENTRE FOR MILITARY RECRUITMENT

We made plans to run a training centre for Military recruitment for both boys and girls. Government of India has opened up opportunities for girls after 12th class to join in corps of Military police.

Our training centre will have a fitness trainer (retired Person) and teachers to coach the students to appear in written entrance examination. We hope to provide an opportunity for employment after 12th class.

The training centre will be operative with financial support from a Registered Foundation, i.e. **"CHILAMKURI RANGANAYAKAMMA & SREERAMULU FOUNDATION"** and therefore the training will be provided free of cost. The fitness trainer will also help our NCC cadets to perform better in all aspects. We would like to express our gratitude to Smt Chilamkuri Maruthi Kumari & Sri Chilamkuri Venkata Satya Surya Prakash.

## VOCATIONAL AND SKILL DEVELOPMENT PROGRAMS

We intend to start 2 year vocational courses at Intermediate level in Graphics and Animation and Computer Sciences from academic year 2023-24. The students are eligible to take up job or B Tech courses by completing bridge course with MPC group subjects.

## FUTURE COLLABORATIONS - UNITED WAY HYDERABAD (UWH)

UWH is an organization that connects corporate donors with NGOs after thorough scrutiny of the NGO. We are pleased to inform that UWH has empanelled "BANDLA BAPAIAH VIDYA SAMSTHALA COMMITTEE" with them. We will be eligible for CSR funds from Hyderabad based reputed corporate companies in the near future.

## ABHYASA VIDYALAYA VIJAYAWADA

Abhyasa Vidyalaya is based at Vijayawada and their curriculum is based on Finland Education System and are ready to collaborate with us from next academic year ie.,2022-23.

## CONCLUSION

Bandla Bapaiah Vidya Samsthala Committee is grateful to all Alumni, donors, Foundations and mentors for their unconditional love and compassion. We thank Professor Subhash Rastogi and Sri AS Murthy for guiding the Management and Alumni in preparation of Road Map for sustainability and growth of "BANDLA BAPAIAH VIDYA SAMSTHALA COMMITTEE" for another 100 years. Implementing the Road Map is a challenging task and we have confidence to implement successfully with the support of our passionate Alumni. Bandla Bapaiah Vidya Samsthala Committee and Bandla Bapaiah Vidya Samsthala Centenary Celebrations Committee convey their sincere gratitude to all Alumni for their overwhelming response.


Bandla Bapaiah Vidya Samsthala Committee will be on constant look out for ways and means for sustainability and growth for future generations with an aim to provide affordable and high quality education.

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....

# SUDHAPANI NURSING HOME

Railway Station Road, VETAPALEM-523 187, Bapatla Dist., A.P.

Cell : 9848714516, 9043959093



Dr. DSR Chakravarthy, M.D. Ayur.



Smt. D. Krishna Kumari,



Sri Rukmini, M.Pharmacy.



Dr. D. Pavan Chakra Pani, M.D. Ayur.. PG.DOC

## BANDLA BAPAIAH VIDYA SAMSTHALA CENTENARY CELEBRATIONS

**With Best Compliments from Late Chunduri Subba Rao Garu and Late Chunduri Subbamma Garu**



**Chunduri Venkateswara Rao (Swamy)**
**B.A.,L.Cer.Engineer**
**Smt . Adi Lakshmi**

**Old Student (1967 – 1974)**
**VI<sup>th</sup> Class to XII<sup>th</sup> Class**



**Chunduri Sai Prasanth**
**Smt. Sowjanya**
**Chi. Amrutha Aaradhya**
**Chi. Aashvi**

**SAI PRASANTH TOWERS**
**Gopuram Road, Puttaparthi – 515134**
**Puttaparthi Dist, Andhra Pradesh**
**Cell- 9441445882, 9573240024**



**Chunduri Srinivasasai**
**Smt. Shamili**
**Chi. Cherith Sai**




**శ్రీ నూతక్కి ఏసుదాసు,** (రిటైర్డ్ హెచ్.ఎమ్.)

**శ్రీమతి సుజాత,**

కుమారుడు : **రాకేష్,** కోడలు : **అనిత,** మనుమరాలు : **క్యూటీ**

కుమార్తె : **రవళి,** అల్లుడు : **గుంటూరి నిస్సీ ప్రణీత్**

మనవడు : **నిస్సీ అష్విక్,** మనవరాలు : **టియ**

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....



**BUDDABATHUNI MASTAN RAO**

Director,

SHATHAKSHI AGRO CHEMICALS AND PRODUCTS PVT. LTD,

HYDERABAD.

RAMA NAGAR, VETAPALEM.

OLD STUDENT : INTERMEDIATE - 1979

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....



ప్రఖ్యాత ఆంగ్ల వ్యాకరణ రచయిత :

**కీ॥శే॥ డాక్టర్ N.D.V. ప్రసాదరావు గారు**

రిటైర్డు గవర్నమెంట్ కాలేజి ప్రిన్సిపాల్

పూర్వ విద్యార్థి – దేశాయిపేట.

భార్య : **శ్రీమతి జయలక్ష్మి**

కుమారులు :

**నార్నె కోటేశ్వరరావు, మురళీమోహనరావు**

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....



**పొన్నూరి శ్రీనివాస గుప్తా**

మాజీ ఉప సర్పంచ్, వేటపాలెం.

పూర్వ విద్యార్థి


10వ తరగతి 1976-77

**శ్రీనివాస జనరల్ స్టోర్స్ & కూల్ డ్రింక్స్**

గొల్లపూడి వారి వీధి, వేటపాలెం.

సెల్ : 74168 72345

With best Compliments from



**BODDU MALLIKARJUNA BABU,**

S/o. Venkata Subba Rao,

NAYUNIPALLI,VETAPALEM.

INTERMEDIATE :

1976-78 BATCH



# బండ్ల బాపయ్య డిగ్రీ కళాశాల క్రీడా దుంధుభి

**జడ్.వి. నిరంజన్, పూర్వ విద్యార్థి**
**రిటైర్డ్ ప్రిన్సిపాల్, బి.బి.హెచ్ డిగ్రీ కళాశాల.**

బండ్ల బాపయ్య హిందూ కళాశాలలో కీ॥శే॥ ప్రగడ కోటయ్య గారి ఎం.పి. నిధులతో షటిల్ బాట్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మాణం జరిగింది. 1985–86 సంవత్సరం నుంచి కోకో లో ఎయన్యు టీమ్‌లో మన కళాశాల విద్యార్థులు ఎంపికై ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీలో పాల్గొన్నారు. అలాగే కళాశాల ఆవరణలో సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా జిమ్ ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు తద్వారా అథెలిటిక్ విభాగంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ స్థాయిలో విశేష ప్రావీణ్యం చూపిస్తూ ప్రతి సంవత్సరం గోల్డ్ మెడల్స్ సాధిస్తూ వచ్చారు. అదేవిధంగా క్రాస్ కంట్రీలో కూడా ప్రతిభ చూపిస్తూ ఛాంపియన్‌షిప్‌ను కూడా సాధించారు.

కళాశాలలో ఎ.యన్.యు. బాల్‌బాట్‌మింటన్, క్రాస్ కంట్రీ, వాలీ బాల్, షటిల్ బాట్‌మింటన్, క్రికెట్ టోర్నమెంట్స్ జరిపి యూనివర్శిటీ సెలక్షన్స్ ట్రైల్స్ కూడా నిర్వహించడం జరిగింది. కోచింగ్ క్యాంప్ కూడా జరిపి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్స్‌లో కూడా విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా మన కళాశాల విద్యార్థులు ఆంధ్రా లయోలా కాలేజీ, సిద్దార్ధ కాలేజి, యస్.ఆర్.ఆర్. & సి.వి.ఆర్. గవర్నమెంట్ కాలేజీ, ఎ.సి. కాలేజీ, హిందూ కాలేజీ వార్లతో పోటీలో నిలబడి ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అథెలటిక్ ఛాంపియన్‌షిప్ ను 1995–96లో సాధించారు. అథెలెటిక్స్ తదితర ఆటలో 8 సంవత్సరాల పాటు గోల్డ్ మెడల్‌ను సాధించడం జరిగింది. అదే విధంగా పోల్ వాల్ట్‌లో కూడా 6 సంవత్సరాల పాటు వరుసగా మెడల్స్ సాధించడంతో పాటు యూనివర్శిటీ అథెలటిక్ స్థాయిలో ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ ను కూడా 6 సార్లు కైవసం చేసుకోవడం జరిగింది.

యూనివర్శిటీ స్థాయిలో ఎం.వి. సుబ్బారావు, టి. వెంకయ్య, అంకిరెడ్డి, బి. బ్రహ్మయ్య, డి. శివశంకరరావు, కె. నరసింహులు, డి. శేఖర్‌బాబు, ఎమ్.సి.హెచ్. లక్ష్మీనారాయణ, నరహరి, ఎమ్. అనీల్‌కుమార్, జి. హరిబాబు లు విశేష నైపుణ్యం కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. 2006 లో జరిగిన ఎ.యన్.యు. అథెలెటిక్ మీట్‌లో మన కళాశాల విద్యార్థి బి. శ్రీనివాసరెడ్డి ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ సాధించడంతో పాటు డెత్‌లాన్ ఈవెంట్‌లో ఎ.యన్.యు. మీట్ రికార్డు సాధించారు. ఈ రికార్డు ఇప్పటివరకూ ఎవ్వరూ అధిగమించలేదు. కళాశాల విజయాలను గుర్తించిన యు.జి.సి. వారు 10 లక్షల రూపాయల విలువ చేసే జిమ్‌ను మంజూరు చేయడం విద్యార్థుల క్రీడా నైపుణ్యానికి ఒక నిదర్శనం.

యు.జి.సి. వారు గ్రౌండ్ చాలా పెద్దదిగా ఉందని 400 మీటర్ల ట్రాక్, క్రికెట్ ఫీల్డ్ కూడా మంజూరు చేశారు. మాజీ శాసన సభ్యులు శ్రీ ఆమంచి కృష్ణమోహన్ గారి సహకారంతో 10 రోజుల్లో పుట్టమట్టి వేసి క్రీడా స్థలాన్ని లెవల్ చేయడం జరిగింది. తద్వారా ఎ.యన్.యు. క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా ఎన్నోసార్లు క్రీడా స్థలంలో జరిపి కళాశాల క్రీడా ప్రగతి పథంలో నడిపేందుకు నావంతు ప్రయత్నం చేశాను. యు.జి.సి. గ్రాంట్స్ కోసం నాళం రాములు గారి కుమారుడు సుబ్బారావు ఆర్కిటెక్చర్‌గా పనిచేసి పూర్తి సహాయసహకారాలు అందజేశారు.

100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బి.బి.హెచ్. డిగ్రీ కళాశాలలో చదివి ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగిన మా విద్యార్థులందరికి ఇవే నా శుభాకాంక్షలు, ఆశీస్సులు.

శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ వారికి, శతాబ్ది ఉత్సవాల నిర్వహణా కమిటీ వారికి, సావనీర్ కమిటీ కన్వీనర్ బట్ట మోహనరావు గారికి నా ప్రత్యేక ధన్యవాదములు.



# సంసర్గ వ్యవస్థలు
# COMMUNICATION SYSTEMS

**పి. బాలసుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్,**
**బి.బి.హెచ్. జూనియర్ కాలేజి, వేటపాలెం.**

ఈ సృష్టిలో ప్రతి ప్రాణి తన అవసరాలను తెలుపటానికి సమాచారాన్ని ఒక చోట నుంచి మరొక చోటుకు ఒకరి నుంచి మరొకరికి చేరవేస్తూనే వుంటాయి. అప్పుడే పుట్టిన బిడ్డ పాలకోసం (తన ఆకలిని తీర్చుకోవటానికి) కెవ్వున గుక్కపెట్టి ఏడుస్తాడు. రానున్న ఉపద్రవాన్ని పక్షులు చెట్లపై నుంచి ఎగిరిపోతూ రెక్కలను విపరీతమైన శబ్దం చేస్తూ ఎగిరిపోతాయి. విచిత్రమైన ధ్వనులు చేస్తాయి.

మనిషి బుద్ధి జీవి కనుక ... వయస్సుతో పెరిగి భాషను నేర్చుకున్నాడు. ఆ తర్వాత రోజుల్లో తన భావాలను సుదూర ప్రాంతాలకు చేరవేయడానికి 1876లో A. గ్రహం బెల్ టెలిఫోన్ ను కనుగొన్నాడు. అంతకంటే ముందు 1853లో F.B. మోర్స్ టెలిగ్రాఫ్ ను ఆవిష్కరించాడు. దీనితో డాట్, డాష్ అనే సంకేతాలతో సంక్షిప్త సందేశాలను తపాలాశాఖ ద్వారా వేగంగా పంపేవారు. తర్వాత 1895లో నిస్తంత్రీ విధానంలో సమాచారాన్ని పంపడానికి J.C. Bose గారు మరియు G. మార్కొని కనుగొన్నారు. దీని ఫలితమే రేడియో ఆవిష్కరణ. 1936లో టెలివిజన్ ను జాన్ లోగిబైర్డ్ కనుగొని B.B.C. ద్వారా తొలి T.V. ప్రసారం చేశాడు. ఆ తర్వాత 1955లో FAX విధానంలో సమాచారాన్ని చేరవేసే ప్రక్రియను ప్రారంభించారు. అమెరికా రక్షణ శాఖ 1968లో ఒక కంప్యూటర్ నుంచి మరొక కంప్యూటర్‌కు సమాచారాన్ని ARPANET ద్వారా మొదటి Internet ప్రసారం చేసింది. ఇలాంటి సంప్రదాయ సంసర్గ వ్యవస్థల లోని లోపాలను సవరించి గుణాత్మకంగా సమాచారాన్ని స్పష్టంగా వేగంగా తక్కువ ఖర్చుతో చేరవేయటానికి Fiber Optics System (దృశాతంతు వ్యవస్థ) ను 1975లో బెల్ ప్రయోగశాల అందుబాటులోకి తెచ్చింది.

1989–91 మధ్య కాలంలో టిమ్ బెర్ నెర్స్–లీ, వరల్డ్ వైడ్ వెబ్ WWW ను కనుగొన్నాడు. ఇది సంవత్సరం పొడవునా 24 గంటలూ అనంతమైన సమాచారాన్ని అందించే విజ్ఞాన సర్వస్వంగా భావించవచ్చు.

1970–80 మధ్య కాలంలో Mobile Telephony లేదా సెల్యులార్ ఫోన్స్ లేదా సెల్ ఫోన్లు వచ్చాయి. వీటి వాడకం నేడు ఎంతగా విస్తరించినదో అందరికి తెలిసిందే. అయితే ప్రారంభంలో వీటిని వాడటానికి ఉపయోగించిన బ్యాండ్ విడ్త్ (Band Width) చాలా తక్కువ. వీటిని 1G, 2G, 3G, 4G నేడు 5G కి త్వరలో రాబోతున్నాం. ఇక్కడ G అంటే Generation (తరం).

ఈ 5G ప్రసారాలు శక్తివంతంగా వేగంగా తక్కువ సమయంలో ఎంత పెద్ద మొత్తంలోని సమాచారాన్ని అయినా వినియోగదారునికి క్షణాల్లో Download & Upload చేయగలుగుతుంది. దీని వల్ల మనిషి మేధస్సు మరింత పదునెక్కి ఇంకా క్రొత్త ఆవిష్కరణలు చేయగలడు. 2022 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన Alain Aspect, John Clauser మరియు Anton Zeilinger.

వీరు కనుగొన్న ఫోటాన్స్ అన్యోన్య చర్యా ఫలితాలు సమాచార వ్యవస్థలో రక్షణ వ్యవస్థగా పని చేస్తాయని మన సమాచారం మరింత భద్రంగా నిక్షిప్తమౌతుందని భావిస్తున్నారు. ఇది రాబోయే కాలంలో Banking, Online Payment Systerm లో ఎంతో రక్షణను వినియోగదారునికి ఇస్తుందని భావిస్తున్నారు. దీనితో దేశరక్షణ సమాచారం సురక్షితంగా ఉంటుంది. వ్యక్తి రక్షణ కూడా భద్రమని భావిద్దాం....



# శత వసంతాల విద్యాసేవలో బాపయ్యగారి విద్యాసంస్థలు

సత్రం మల్లేశ్వరరావు,
రిటైర్డు ప్రిన్సిపాల్, బండ్ల బాపయ్య హిందూ కాలేజి, వేటపాలెం

'రావుసాహెబ్' బాపయ్యశెట్టి గారిలో ఉన్న విశిష్ఠ సేవాగుణాలు రెండు 1) వ్యాపార దక్షత 2) ఉదారతత్వం. అందుకే వారు అంతర్జాతీయ వ్యాపార దక్షులై విశేష ధనాన్ని ఆర్జించి, అటు ధర్మక్షేత్రంలోను, ఇటు విద్యారంగంలోనూ చిరస్థాయిగా నిలిచే ఘనమైన పనులు చేసిన ఘనులు. సహస్ర వృత్తులకు ఆలవాలం వేటపాలెం. చేనేత మొదలైన చేతి వృత్తులకు ఆలవాలం వేటపాలెం. అందుకే ఇక్కడ ఉన్న ప్రజలలో అధిక భాగం దారిద్ర్యరేఖకు దిగువ నున్న వారే. పేదరికం పిల్లల అభివృద్ధికి ప్రతిబంధకమయింది. సమాజ వికాసానికి విద్య ప్రాణ వాయువు వంటిదని 1921లోనే గమనించిన దార్శనికులు బాపయ్యగారు. అందుకే 1921లో "బండ్ల బాపయ్య హిందూ మిడిల్ స్కూల్" పేరుతో ఒక విద్యా సంస్థను స్థాపించి జ్ఞాన జ్యోతిని వెలిగించారు.

రూపాయిని అందరూ పెంచుతారు. కొందరే ఆ రూపాయిని పదితరాలకు పంచుతారు. తాము సంపాదించిన దానిలో కొంత సామాజిక ప్రయోజనానికి ఉపకరించాలన్న ఉద్దేశ్యంతో విద్యపై వెచ్చించిన పలువు వదాన్యులు అన్‌ఎయిడెడ్ వ్యవస్థలు, ట్రస్టులు ఏర్పాటు చేశారు. భూములను దానం చేసి ఆస్తులను ట్రస్టు క్రిందకు తెచ్చి విద్యా సంస్థలను నెలకొల్పారు. ఈ సంస్థలు నేడు తమ మదుపరికి యశస్సును, చదువరికి ఉషస్సును ఏకకాలంలో సముపార్జించిపెడుతున్నాయి. అటువంటి ఉషోదయదృష్టితో శతాబ్దపు క్రితమే విద్యాసంస్థలు ప్రారంభించిన మాన్యులు రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టిగారు. వేటపాలెంలో ఆయన 1921 నవంబరులో నెలకొల్పిన బండ్ల బాపయ్య విద్యాసంస్థలు నూరేళ్ళు పూర్తి చేసుకున్నాయి. వేటపాలెం వెలుపలి గ్రామాల విద్యార్థులకు భోజన వసతి కల్పిస్తున్న గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్ఠి హాస్టల్, వేటపాలెం లైబ్రరీ ఈ విద్యాసంస్థలకు అదనపు ఆకర్షణలు.

విద్య పెరిగితే సమాజం కూడా పెరుగుతుందనే మాట బాపయ్య విద్యాసంస్థల చరిత్ర చూస్తే అక్షర సత్యమనిపిస్తుంది. ఆయన సేవారంగంలోకి రాక ముందరి సమాజ, సాంఘిక, నైసర్గిక పరిస్థితులు కడు దీనం. ఇసుక దిబ్బలు, పండని మెట్ట భూములు, ఎడతెగని దారి దోపిడీలు, మూలపడ్డ నౌకా వ్యాపారం, విడువని కరువులు, కూలినేత, అర్థాకలి బ్రతుకులతో నిండిన సమాజంలో బాపయ్య కళ్ళు తెరిచాడు. పుట్టుకతో ఆయన ఆగర్భ శ్రీమంతుడు కాదు. అయితే బ్రిటీషిండియాలో చేనేత వస్త్ర వ్యాపారానికి ఉన్న గిరాకీని, విదేశీ వర్తక అవకాశాలను గ్రహించిన ముందుచూపే మూలధనమైంది. ఆ రోజుల్లో మన నేత నాణ్యత తెలిసిన చాలా ఆసియా దేశాలు ఇక్కడ మగ్గాలపై తయారైన ఉత్పత్తులను ఓడల్లో తరలించుకునిపోయేవి. మద్రాస్‌లో ఈ లావాదేవీల కోసం కమీషన్ ఏజంట్లు ఉండేవారు. వారు చేనేతకు పేరుపడ్డ వేటపాలెం, పందిళ్ళపల్లి తదితర గ్రామాలకు వచ్చి, అక్కడ తయారైన వస్త్రాల బేళ్ళను లెక్కకట్టి తీసుకెళ్ళేవారు. కొత్త ఆర్డర్లు చెప్పి అడ్వాన్సు ఇచ్చివెళ్ళేవారు. ఈ క్రమంలో షావుకార్ల వ్యవస్థ బలపడింది. నేత గ్రామాల నుంచి ఆర్డరు మీద పెద్ద ఎత్తున బట్టలు షావుకార్లు నేయించేవారు. ఆర్డరుపై నేతగాళ్ళు నేస్తే, అడ్వాను తీసుకున్న షావుకారు వాటిని సేకరిస్తే, మద్రాస్ ఏజెంటు వచ్చి మిగతా డబ్బు కట్టి ఆ ఉత్పత్తులను తీసుకెళితే, మద్రాసు నుంచి అవి సింగపూర్, శ్రీలంక, మలేషియా చేరుకునేవి. నేత గ్రామాల్లో ఒకటైన పందిళ్ళపల్లిలో పేద కుటుంబంలో పుట్టి, పిల్లలు లేని ముసలి షావుకారు దంపతులకు బండ్ల బాపయ్య దత్తు పోయేనాటికి ఇదీ పరిస్థితి. ఇన్ని అంచలలో విస్తరించిన విదేశీ వస్త్ర విపణిని బాపయ్య సరళతరం చేశారు. మద్రాసులో కార్యాలయం పెట్టారు. ఆసియా దేశ వ్యాపారులతో ఆర్డర్లు తెచ్చి వ్యాపారాన్ని కొనసాగించి లాభాల పరుగు పెట్టించారు. 1920 నాటికి మద్రాసులోని అతికొద్ది మంది శ్రీమంతులలో బండ్ల బాపయ్య ఒకరు. సింగపూరులో ప్యాలెస్‌ను, శ్రీలంకలో సొంత గోదాములు కట్టించారు. మద్రాసులో గవర్నర్ గిరికి తగ్గని ఆధునిక, ఖరీదైన రాజభవనాలలో నివశించారు. మద్రాస్ గవర్నర్ వెల్లింగ్‌టన్ జన్మదినం నాడు ఆయనకు వజ్రాలు పొదిగి పుష్పాన్ని బహుమతిగా అందించారు. 1922లో వేల్స్ యువరాజు సమక్షంలో ఆయనకు రావుసాహెబ్ బిరుదు ప్రదానం జరిగింది.

తన కుటుంబంలో వరుసగా విషాదాలు చోటుచేసుకోవడంతో మద్రాసు వ్యాపారాలు అక్కడి మేనేజర్లు బంధువులకు వదిలేసి స్వగ్రామమైన వేటపాలెం చేరుకున్నారు. తాను చదువుకునేందుకు చీరాల – బాపట్ల వరకు వెళ్ళిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని మిత్రులు స్థానికులతో చర్చించి బండ్ల బాపయ్య హిందూ మాధ్యమిక పాఠశాలకు శ్రీకారం చుట్టారు. 5 1/2 ఎకరాలు కేటాయించి రు.15,000/–ల మూలధనం ఏర్పాటుచేసి వేటపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో విద్యాలయ నిర్మాణం ప్రారంభించారు. 1921 జూన్‌లో ప్రారంభించి నవంబరు నాటికి నిర్మాణం పూర్తి చేశారు. ఆ తరువాత ఆరేళ్ళకు 1928 డిసెంబర్ 11 న బాపయ్య మరణించారు.

అనంతర కాలంలో ఆయన కుమారులు బండ్ల వెంకటేశ్వరరావుగారు, బండ్ల విశ్వనాథరావు గారు, బండ్ల చినబాపయ్యగారితో పాటు వివిధ హోదాలలో అనేకమంది కలసి సమిష్టిగా బాపయ్య విద్యాసంస్థలను విస్తరింపజేశారు. అలాగే నేటి తరంలో బాపయ్య గారి మనుమలు Lt.Col.(Rtd.) బండ్ల అంకయ్య, బండ్ల భాస్కర్‌రావు, బండ్ల శరత్‌బాబు గార్లు కమిటీ సభ్యులతో కలిసి విద్యాసంస్థల అభివృద్ధికి విశేష సేవలందిస్తున్నారు. అంచెలంచెలుగా విద్యాసంస్థలు ఎదిగి డిగ్రీ కళాశాలగా 1981 నాటికి అభివృద్ధి చెందాయి. ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు నిబద్ధత, అంకిత భావంతో విద్యార్థులను విజ్ఞాన శిల్పాలుగా మలచిన జ్ఞాన శిల్పులు. బండ్ల బాపయ్య అకుంఠిత దీక్షాదక్షతతో ప్రారంభించిన విద్యాసంస్థలు దినదిన ప్రవర్ధమానమయ్యాయి. ఇందుకు కారణం బాపయ్యగారి దాతృత్వం, సత్‌సంకల్పం, యాజమాన్యం కృషి, గురువుల చిత్తశుద్ధి, సేవా ప్రవృత్తియే. అందుకే ఇక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాంతరాలలో ఉన్నతోన్నత స్థానాలు పొంది విద్యాసంస్థల కీర్తిప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారు.

2022 నవంబరు 5,6 తేదీలలో జరిగే శతాబ్ది ఉత్సవాలు బండ్లబాపయ్య విద్యాసంస్థల శతవసంతాల విజయ సంకేతమై మరో నూరు సంవత్సరాల విజయానికి నాంది కాగలదని కాంక్షిస్తూ... ఆకాంక్షిస్తూ... శుభాకాంక్షలు



## బొట్టు పెట్టుకోకుంటే బెత్తానికి పని

**నాసిక నీలకంఠం, పూర్వ విద్యార్థి**

విద్యార్థులు ఉన్నత స్థితికి రావాలని, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పాఠాలు చెప్పడంతో పాటు చిన్నతనం నుండే భక్తి భావాన్ని పెంపొందించేలా తగు చర్యలు తీసుకునేవారు. 1947వ సం॥లో మిడిల్ స్కూల్‌లో 1st ఫామ్‌లో చేరాను. ఆగష్టు 15వ తేదీన విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ పురవీధులలో జాతీయ జెండాలు చేపట్టి స్వాతంత్ర్య శంఖారావాన్ని పూరిస్తూ ఊరేగింపు నిర్వహించాము. ఆ సన్నివేశాన్ని తలుచుకున్నప్పుడల్లా ఒళ్ళంతా స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నింపే విధంగా ఉంటుంది. ఆ రోజుల్లో ప్రధానోపాధ్యాయులుగా నాసిక మల్లికార్జునరావు గారు పనిచేశారు. వారు బెత్తం తీసుకొని వస్తున్నారంటే అన్ని క్లాసులలోనూ నిశ్శబ్దం తాండవించేది. వారంటే భయపడని విద్యార్థి ఉండరు. ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారనేది క్రమం తప్పకుండా పర్యవేక్షించేవారు. 3rd ఫామ్‌లో రామ్మూర్తి పంతులు గారు హిస్టరీ బోధించేవారు. పున్నయ్య మాస్టారులో ఒక విశేషమైన గుణం ఉంది. ముఖాన బొట్టు పెట్టుకోకుండా స్కూల్‌కు వస్తే బెత్తంతో కొట్టేవారు. SSLC పరీక్షలలో అచ్యుతుని శేషగిరిరావు గారు, అచ్యుతుని వెంకట్రావు గారు పరీక్షలను పర్యవేక్షించేవారు. లెక్కల పేపరులో ఒక ప్రశ్నను తప్పుగా ఇచ్చారు. ఆ విషయం ఉపాధ్యాయులకు చెప్పడంతో వారు తప్పు అయితే తప్పు అని వ్రాయాలని సూచించారు. ఈ విషయం నాకు ఇప్పటికీ గుర్తుండిపోయింది.

1952వ సం॥ము తరువాత పూర్వ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం సమావేశాన్ని నిర్వహించేవాళ్ళం. ఆనాటి స్నేహితులు గుత్తి మల్లికార్జునరావు, బండారు గురవయ్య, బండారు వెంకటేశ్వర్లు, అయిలా వెంకటేశ్వర్లు, బీరక భాస్కరరావు, సజ్జా రాజమౌళి, వేమూరి హనుమయ్య, ముద్దన మల్లయ్య, బూసం నాగేశ్వరరావు, గుత్తి వీరాస్వామి, బండ్ల కోటేశ్వరరావు తదితరులతో స్నేహభావాన్ని కొనసాగిస్తున్నాను. బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో చదివిన వారందరూ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కలవడం ఒక అపూర్వ కలయిక.



# జింఖానా క్లబ్‌తో నా అనుబంధం

**ముప్పన వీరభద్ర బాబూరావు, పూర్వ విద్యార్థి**

నా పేరు ముప్పన వీరభద్రబాబూరావు. 1977లో 7వ తరగతిలో చేరాను. 1982లో ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. మా తాతగారు శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు (దొర) గారు బాల్‌బాట్మింటన్ గేమ్‌ను 1978వ సంవత్సరము నుండి నాకు నేర్పించారు. వారే నా మొదటి గురువు. ఆ తరువాత కాలేజీ పిఇటీలు పలగాని వెంకటేశ్వరరెడ్డి, పింజల దక్షిణామూర్తి, బొద్దు నాగానందం గార్లు మరింతగా ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు ఎం.పి. ఆంజనేయులు, ఎ.వి.యల్. నరసింహారావు, ఆర్.వి. శేషగిరిరావు, సజ్జా గురుమూర్తి గార్లతో కలసి ప్రాక్టీస్ చేస్తూ బాట్మింటన్ ఆటలో మెరుగైన ఫలితాలను సాధించాను. ఆరోజుల్లో బి.బి.హెచ్. జూనియర్ కాలేజీలో ప్రాక్టీస్ ఒక ఎత్తైతే, జింఖానా క్లబ్ గ్రౌండ్ నన్ను ఉత్తమ క్రీడాకారునిగా తీర్చిదిద్దింది. ప్రతిరోజు సాయంత్రం స్కూలు అవ్వగానే రైల్వే స్టేషన్ దగ్గరలో గల జింఖానా క్లబ్‌లో ప్రాక్టీస్ చేసేవారం. మరీ ఆదివారం అయితే ఉదయం గం.6-00 ల నుండి సాయంత్రం గం.6-00 ల వరకు నిరంతరంగా ప్రాక్టీస్ జరిగేది. జిల్లాలోని ఒంగోలు, చీరాల తదితర ప్రాంతాల నుండి అనేకమంది క్రీడాకారులు వచ్చి తర్ఫీదు పొందేవారు. ముఖ్యంగా మన వేటపాలెం ప్లేయర్స్‌కు చీరాల, ఒంగోలు తదితర ప్లేయర్స్‌తో మ్యాచ్‌స్ జరిగేవి. ఒక టోర్నమెంట్ జరిగే విధంగా మాచ్‌లు జరిగేవి.

మన వేటపాలెం ప్లేయర్‌లో మా చిన తాతగారైన చినబాపయ్యశెట్టి గారితో ఎదురుగా ఆడాలంటే నాకు చాలా భయం. వారు కొట్టే షాట్స్ కు డిఫెన్స్ ఆడాలంటే చాలా కష్టం. సర్వశ్రీ వీరయ్య, సజ్జా మోహనరావు, డాక్టర్ కోటాచార్యులు, నూర్ అహ్మద్, యస్.బి.ఐ. మూర్తి, రాజగోపాల్, శాస్త్రి, జాన్ అహ్మద్, బి.ఇ. ఆదినారాయణ ఇలా అనేకమంది సీనియర్ ప్లేయర్స్‌తో ప్రాక్టీస్ చేయడం జరిగింది. అలాగే జిల్లాలో గల స్టార్ ప్లేయర్స్ భావన్నారాయణ, బలరామ్, నిస్సార్, రసూల్ తదితర ఆటగాళ్ళు ప్రతి ఆదివారం రావడం వలన వారితో కలిసి ప్రాక్టీస్ చేయడంతో నా ఆట బాగా పరిపక్వత సాధించింది. అలాగే నా సహచరులు నాగరాజు, పూర్ణచంద్రరావు, మున్నీర్ లతో కలిసి అనేక టోర్నమెంట్స్ ఆడటం జరిగింది. స్కూల్ జోన్, సెంట్రల్ జోన్ మీట్‌లలో బి.బి.హెచ్. జూనియర్ కాలేజీదే ఛాంపియన్‌షిప్. మాకు తిరుగులేదు.

నేషనల్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ టీమ్‌కు జూనియర్ విభాగానికి 4 సార్లు, సీనియర్ విభాగానికి 13 సార్లు, సౌత్‌జోన్ ఛాంపియన్‌షిప్‌కు 9 సార్లు ఆడటం జరిగింది. 2010లో నంద్యాలలో జరిగిన సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో మన ఆంధ్రప్రదేశ్ టీమ్ 40 సంవత్సరాల తరువాత గోల్డ్‌మెడల్ సాధించడం జరిగింది. ఇదే సంవత్సరం నా ప్రతిభను గుర్తించి బాల్‌బాట్‌మింటన్ ఫెడరేషన్ వారు నాకు స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు ఇచ్చి సత్కరించారు. ఇది నా జీవితంలో మరచిపోలేని సంఘటన. ఇవే కాక మూడువందల పైచిలుకు ప్రైవేట్ ఆల్ ఇండియా, స్టేట్ లెవల్ టోర్నమెంట్స్ ఆడటం జరిగింది. మా తాతగారు బండ్ల వెంకటేశ్వరరావు (దొర) గారి ప్రోత్సాహం, ఆశీర్వాదం, బి.బి.హెచ్. జూనియర్ కాలేజి స్టాఫ్, జింఖానా క్లబ్‌లో ఆడే సీనియర్స్ ప్లేయర్స్‌తో ప్రాక్టీసు, మంచి సహచరులతో టోర్నమెంట్స్ ఆడటం వలన నేను మంచి క్రీడాకారునిగా కీర్తి గడించాను.

ఏది ఏమైనా నాకు గేమ్ నేర్చుకోవడానికి అంకురార్పణ చేసింది మా తాతగారు బండ్ల వెంకటేశ్వరరావుగారు. నన్ను ఉత్తమ ప్లేయర్‌గా తీర్చిదిద్దింది బి.బి.హెచ్. జూనియర్ కాలేజి, జింఖానా క్లబ్ అనడంలో ఎటువంటి సందేహం లేదు.

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ముద్రిస్తున్న సావనీర్‌లో నా ఈ చిరు వ్యాసాన్ని అందంగా మలచిన సావనీర్ కన్వీనర్ బట్ట మోహనరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు



# ఎన్నో తరాలకు దార్శనీకుడు బండ్ల బాపయ్యశెట్టి గారు

**చుండూరి వెంకట రమణారావు, పూర్వ విద్యార్థి**
**బండ్ల బాపయ్య విద్యా సంస్థల ఆనువంశిక సభ్యులు**

రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు స్థాపించిన విద్యాసంస్థలు నేటికి వంద సంవత్సరాల చరిత్రకు గుర్తుగా నిలిచాయి. ఎన్నో తరాలకు దార్శనికునిగా నిలిచిన వ్యక్తి బాపయ్య గారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న రోజుల్లో కనీస వసతుల కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో విద్యయొక్క నిజమైన విలువను గుర్తించిన వ్యక్తి రావుసాహెబ్. ఒక్క మాటలోనో, ఒక్క వాక్యంలోనో, ఒక పేజీలోనో, ఒక పుస్తకంలోనో చెప్పలేని గొప్ప చరిత్ర వారిది. బాపయ్యగారు వారి వారసులు ఆనాటి నుండి నేటి వరకు నిరంతర పరిశ్రమ చేస్తూనే విద్యా సంస్థలను సజావుగా కొనసాగిస్తున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే నిరుపేదలైన విద్యార్థులకు గొల్లపూడి రాధాకృష్ణయ్యశ్రేష్టి గారి ఉచిత మధ్యాహ్న భోజనం ఎంతగానో ఉపయోగపడింది. ఎంతో మంది పేద విద్యార్థుల ఆకలిని తీర్చింది. విద్యపై మరింత శ్రద్ధపెట్టి ఎంతోమందిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేసింది.

మిడిల్ స్కూల్‌గా ప్రారంభమైన ఈ విద్యాసంస్థలు జూనియర్ కాలేజీగా, డిగ్రీ కాలేజీగా అంచెలంచెలుగా ఎదిగింది. విద్యా వృక్షం కొమ్మలను విస్తరించుకొని ఎందరికో నీడనిచ్చి మధుర ఫలాలను అందించింది. విద్యారత్నమ్ మహాధనమ్ అనే నినాదంతో ఎన్నో తరాల వారికి తరగని నిధిని అందించిందని చెప్పడం ఏమాత్రం సందేహం లేదు. ఆ విద్యాసంస్థలలో చదువుకున్న వారు ఉద్యోగస్తులుగా, వ్యాపారస్తులుగా, శాస్త్రవేత్తలుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా సర్వతోముఖాభివృద్ధి చెందారు.

విద్యతో పాటు క్రీడల పట్ల కూడా హైస్కూల్ స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు తగిన తర్ఫీదును అందించి ఎన్నోసార్లు జిల్లా స్థాయిలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లు సాధించడం జరిగింది. ఆరోగ్యంతో పాటు స్పోర్ట్స్ కోటాలో చాలామంది ఉద్యోగాలు సంపాదించారు. గ్రామంలో ఎక్కువమంది దినసరి కూలీలపై ఆధారపడి జీవించేవారే. అటువంటి పరిస్థితులనన్నింటినీ ఎదుర్కొని ఈనాడు బండ్ల బాపయ్య విద్యాసంస్థల నిస్వార్థ సేవతో ఎంతోమంది ఉన్నత స్థానాలను అధిరోహించారు. నా సహచర మిత్రులు అధ్యాపకులుగా, శాస్త్రవేత్తలుగా, ఐ.టి. నిపుణులుగా ఎదిగారంటే అది బండ్ల బాపయ్య విద్యాసంస్థల గొప్పదనమే.

హైస్కూల్‌లో చదివే రోజులలో ఉపాధ్యాయులు సర్వశ్రీ బట్ట మోహనరావు, దేవన పూర్ణచంద్రరావు, జి.ఆర్.వి. ప్రసాదరావు, వి.వి. సుబ్బారావు, బాలాబత్తుని వీరభద్రయ్య, మేకల బాలసుబ్రహ్మణ్యం, చల్లా బాలసుబ్రహ్మణ్యం తదితరుల బోధన వలన క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవడం జరిగింది. వారు వేసిన పునాది ఫలితంగా నేడు నేను పలు సామాజిక సేవ, భక్తి కార్యక్రమాలలో పాల్గొంటూ వేటపాలెం గ్రామ ప్రజలకు చేరువయ్యానని భావిస్తున్నాను. ఇది అక్షర సత్యం. వీటన్నిటికీ ప్రధానమైన కారణం నా తండ్రి చుండూరి రామకృష్ణారావు గారు చిన్నతనం నుండి ఎన్నో విషయాలలో తగిన సలహాలు, సూచనలు, ఆశీస్సులు అందించడం వల్లే సాధ్యమయ్యింది.

1990లో నా తండ్రి చుండూరి రామకృష్ణారావు గారు కమిటీ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. వారి మరణానంతరం నాకు ఆనువంశిక సభ్యత్వం ఇవ్వడం జరిగింది. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థిగానే కాకుండా ఆనువంశిక సభ్యునిగా కార్యక్రమాలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమాలలో పాల్గొన మనసున్న మహారాజులందరికీ ఇవే నా శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు.

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....



## 1993-94 X^th Class Batch

శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....





**Dr. M.Ch.V. PRASADA RAO,** M.B.B.S., M.D.,
CONSULTANT PATHOLOGIST,
BHARAT DIAGNOSTIC CENTER, RAJAMAHENDRAVARAM
OLD STUDENT VI CLASS -XII CLASS 1958-1965
WIFE :
**Smt. M. HEMAVATHI,** B.Sc.,



SON :
**Dr. M. INDRA NEIL,** MBBS, DNB.
CONSULTANT RADIOLOGIST,



DAUGHTER -IN-LAW :
**Dr. M. SUDHA RANI,** BDS
CONSULTANT DENTAL SURGEON



GRANDSON :
**M. DINESH SRIKAR**

## శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....



**Palagani Venkateswara Reddy** (late)
Retd. P.E.T.
B.B.H. Jr. College, Vetapalem.

**Sons:**

**Palagani Kishore Reddy** (late)

**Palagani Ramana Reddy**
(GM Water works secunderabad)

**Daughters :**

**Palagani Rajyalakshmi**
(Retd Gazetted Office Manager Animal Husbandry)

**Palagani Sandhya Rani**
( Retd Post master Nacharam)

**Palagani Sasikala**
(Retd Science Teacher)

మన బండ్ల బాపయ్య విద్యా సంస్థల శతాబ్ది ఉత్సవాలకు
హార్దిక శుభాకాంక్షలు తెలియజేయువారు...

**1971-1972 పదవ తరగతి మరియు**

**1972-1974 ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులు**

మరియు

**విశ్వకళాభారతి సౌజన్యంతో..**

(మా బ్యాచ్‌మేట్స్ 1969లో కొన్ని నాటక ప్రదర్శనలిచ్చారు,
తదుపరి కాలంలో ఈ బేనర్‌పై నాటికలు, ఏకపాత్రాభినయాలు, మిమిక్రీ
మరియు పాటల పోటీలు నిర్వహింపబడ్డాయి మన వేటపాలెంలో ఆ రోజులలో...)



శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో...
అనాథ వృద్ధ శరణాలయం
నీలకంఠపురం, దేశాయిపేట, వేటపాలెం మం., బాపట్ల జిల్లా.
స్థాపితం : 1995 - సెల్ : 9849977764
శ్రీ సత్రం మల్లేశ్వరరావు గారు
వ్యవస్థాపకులు మరియు శాశ్వత కన్వీనర్
శ్రీ గుత్తి విశ్వేశ్వరరావు గారు
అధ్యక్షులు, అనాథ వృద్ధ శరణాలయం
శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో...
శ్రీ కొసనం సుధాకర్, M.A., PGDA, విజయలక్ష్మి దంపతులు
Dy. Secretary, Board of Intermediate Education A.P. (Retd)
కుమారి కొసనం నాగమాంబ గారు
సహాయ కార్యదర్శి,
బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ
వేటపాలెం.
కుమారుడు-కోడలు
శ్రీ కొసనం నాగచైతన్య, B.Tech., M.B.A.,
చంద్రరేఖ దంపతులు
మనుమలు
ఈశాన్ విక్రమ్
దేవార్జున

# OUR STATE LEVEL BEST TEACHER AWARDEES BY GOVT. OF A.P.



## Dr. Satram Malleswara Rao,

Principal, B.B.H. Degree College
is receiving State Level Best Teacher Award
from Hon'ble Minister Sri A. Madhava Reddy
on 5-9-1995



## Sri A. Naga Veera Bhadrachary,

Principal, B.B.H. Degree College
is receiving State Level Best Teacher Award
from Hon'ble Chief Minister of A.P. Sri N. Chnadrababu Nayudu
on 5-9-2001



## Sri Neelakantam Venkateswarlu,

Ex. Principal, B.B.H. Degree College
is receiving State Level Best Teacher Award
from Hon'ble Chief Minister of A.P. Sri N. Chnadrababu Nayudu
on 5-9-2014


శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలతో....

Cell : 7901058018



కీ॥శే॥ దంతం హృషీకేశ్వరరావు,
వేదశీలకుమారి గార్ల ఆశీస్సులతో....

కుషాల్
# న్యూరో కేర్ సెంటర్

కొత్త కాలువ బ్రిడ్జి దగ్గర, బైపాస్ జంక్షన్, రావూరిపేట, వేటపాలెం.

ఓ.పి. టైమింగ్స్ :
సోమవారం నుండి శుక్రవారం వరకు రోజు
ఉ॥ 10-00 ల నుండి మ॥ 2-00 ల వరకు
సా॥ 4-00 ల నుండి రాత్రి 8-00 ల వరకు
శనివారం ఉ॥ 10-00 ల నుండి మ॥ 12-00 ల వరకు
ఆదివారం శెలవు



డా॥ డి. పాపరాజ మూర్తి
బ్రెయిన్ & స్పయిన్ సర్జన్

యం.బి.బి.యస్ - గుంటూరు మెడికల్ కాలేజి 92 బ్యాచ్
డియన్‌బి న్యూరో సర్జరి ట్రైనింగ్ - యంటిహెచ్, కొచ్చిన్, 2000-2005
బ్రెయిన్ & స్పయిన్ సర్జన్ - అపోలో హాస్పిటల్, ఢాకా, 2005-2007
బ్రెయిన్ & స్పయిన్ సర్జన్ - బి.జి.యస్. గ్లోబల్ హాస్పిటల్, బెంగుళూరు, 2008-2011
బ్రెయిన్ & స్పయిన్ డివిజన్ ఇన్‌చార్జ్ - ఆర్.యల్. బాలప్ప హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్, కోలార్, 2012-2016
ఫౌండర్ & మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ కుషాల్ న్యూరో కేర్ సెంటర్, 2016 నుంచి



# మహాదాత

**పేరిశెట్ల శివకుమార్,**
మైపాడు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మగ్గం గుంటకే అంకితమైన జాతికి అక్షరం రుచి చూపించాడు.
పంట పొలాలకి, పైరు కాలువలకు పరిమితమైన మనుషులకు పలక బలపం పట్టించాడు.
సముద్రంతో సరిపెట్టుకున్న జాలరి బతుకుల్ని చదువుల గుడి మెట్లింకించాడు.

వేటపాలెం మండల జన జీవనానికి వేగుచుక్క తానై
బహుజనుణ్ణి బడికి దూరం చేసిన అంటరాని కాలంలో
ఏకరూప విద్యాదానంతో వందేళ్ళకు ముందే చదువుని సామాన్యుని దోసిట నింపిన దార్శనికుడు.
"రావుసాహెబ్ బండ్ల  బాపయ్యశెట్టి గారు అపర విద్యా దానకర్ణుడే !

చేనేత కుటుంబంలో పుట్టి చెయ్యెత్తి జైకొట్టదగిన రీతిలో
దేవాంగుడి సత్తా దేశ విదేశీ వస్త్ర వ్యాపారంలో చాటిన
సాటిలేని మేటి ఘనాపాటి బండ్ల బాపయ్యశెట్టి గారు.

సంపాదన కన్నా దాతృత్వమే ఎక్కువ చేసిన "దేవాంగ శిబిచక్రవర్తి" ఈయన.
మర్రి విత్తనంలా మొదలై మహావృక్షంలా వ్యాపించిన విద్యాసంస్థలు
విద్యాధనాన్ని మహాధనంగా పంచుతూ తమ ఉనికిని ఉన్నతిని చాటుతున్నాయి.

చోరులకు దొరకని సంపదేదో ఆయనకు తెలుసు !
అగ్నికి ఆహుతవ్వని ఆస్తేదో ఆయనకు తెలుసు !
నీటిలో తడవనిది కలకాలం నిలిచేది తెలుసుకున్న మహర్షి కనుకనే
ఈ వందేళ్ళ పండుగ ముందడుగుగా సాగుతోంది.

పేదింటి అనారోగ్యాన్ని పారద్రోలాలని ఆసుపత్రికి అంకురార్పణ చేశాడు
ప్రజలందరికి పాలన అందివ్వాలని మండల కార్యాలయానికి పురుడు పోశాడు
సంస్కారం సాంప్రదాయం కలకాలం నిలవాలని గుడి గోపురాలను పోషించాడు
తరాలతరబడి ఈ పరంపర కొనసాగాలని కట్టుదిట్టమైన చట్టబద్ధత కల్పించాడు.

కొడుకుల కృషితో మనవళ్ళ దక్షతతో
నాటికీ నేటికీ ఏనాటికీ కొనసాగే సరస్వతీ కొలువులు
శ్రీ బండ్ల బాపయ్య గారి విద్యా సంస్థలు.

# పరోపకారము

కొడకడ్ల శెల్వపిళ్ళాచార్యులు
4వ పారము విద్యార్థి 1951 - 52

పరోపకారమననేమి?

పరులనగా నాత్మకంటె నితరులు, ఉపకారమనగా సహాయమని భావము. పరోపకారమన నితరుల కుపకార మొనరించుట, మరియు ఆపత్సమయమునందు పరులకు ధనసహాయమునుగాని, శరీరసహాయమునుగాని చేయుటను గూడ పరోపకారమందురు.

మనుజునకు బరోపకార మనునది యమూల్యమైన యాభరణము. మన మొకరికి నుపకారము జేసినయెడల వారు మఱొకపుడు మన కుపకారము జేయుదురు. పరోపకార స్వభావము వలన శరణుఁ బొందినవారల రక్షించుట మొదలగు మంచిగుణము అలవడును. మంచిగుణము లలవడినందున పేరు దిగంతముల వరకు వ్యాపించును. మంచి యశస్వియగును. ఎచట కేగినను మనల గౌరవింతురు. శిబి, దధీచి, భీష్ముఁడు, బుద్ధుఁడు, మేఘవాహనుఁడు, ధర్మరాజు, భీముఁడు, అర్జునుఁడు, నకులుఁడు, సహదేవుఁడు, రామాదులవలె వారి కీర్తి చతుర్దశ భువనములలో వ్యాపించును. పరులకు మనముపకారము జేసినచో వారలకు మన యందు మిక్కుటమగు ప్రేమ కలుగును. ఆబాల గోపాలము మనలను గొనియాడుదురు. మన పూర్వులు క్రిందిపద్యమునం దుపకారమునకు బ్రాధాన్యమును నుడివిరి.

"ఉపకారికి నుపకారము
విపరీతము కాదుసేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక చేయుఁవాడు నేర్పరి సుమతీ."

ఈ పైనఁ బరోపకారము చేయువానికి నుత్తమ గుణము లలవడునని చెప్పబడియున్నది. పరోపకార గుణము గొప్ప జ్ఞానికే కలుగునుగాని, ఇతరులకు రానేరదు. ఇట్టి గుణము గల్గినవానికి నుత్తమ గుణము అలవడుట ఎంతయు నతిశయోక్తి కానేరదు. వీటి కంతయు కారణభూతమైనది పరోపకారమే. అది లేనిచో నెంతఁ జదివినను ప్రయోజనము లేదు. పరోపకారము వలన కలిగిన పుణ్యము నూఱు యజ్ఞములచేత గూడ కలుగదు. పరోపకారము జేయని మనుజునియొక్క బ్రతుకు నిష్ప్రయోజనము. జంతువులు బ్రతికియును, చచ్చియును మన కుపకారము చేయుచున్నవి. ఇతరుల మేలు కొఱకు చెట్లు పండుచున్నవి. నదులు ప్రవహించు చున్నవి. ధేనువులు పాలిచ్చుచున్నవి. మనుజునకు పరోపకారము శరీరమునకు పూసికొన్న సుగంధము వంటిది. చెట్లకు మనము జలము పోసి పెంచిన యెడల అవి తిరిగి మనకు ఫలములు, ఆహారపదార్థములు నిచ్చుచున్నవి. మేఘములు పరోపకారము కొఱకై వర్షించి పైరులను వృద్ధి చేయుచున్నవి. ఈయన్నిటిని మనమే భక్షించు చున్నాము. కాని యివి మేఘముల కేవిధముగను ఉపయోగించుటలేదు గదా! "పరోపకారార్థ మిదం శరీరమ్" అను నార్యోక్తియె యీవిషయమును ఘంటాఘోషముగ చాటుచున్నది. ఇది యుపకారవిధానములలో దానము ఒకటి గదా!

"చేతులకుఁ దొడవుఁ దానము
భూతలనాథునకుఁ దొడవు బొంకమి ధరలో
నీతియె తొడవెవ్వారికి
నాఁతికి మానంబు తొడవు నయముగ సుమతీ"

అది లేనిచో నందఱు గఠిన మనస్కుడని నాకొందురు. దయాహీనుఁడందురు. ఎచట కేగినను గౌరవించరు. కాబట్టి పరోపకారము ప్రతిమానవునకు విద్యుక్తధర్మము.

# తెలుఁగు లిపి

అబ్బరాజు సూర్యనారాయణ
ఫస్ట్ గ్రేడ్ తెలుగు పండితులు (1952)

మానవుని జీవితావసరములలో భాష అత్యంత ముఖ్యమైనది. ఒక జాతి తన భాష ననాదరించుచున్నదన ఆ జాతి యధఃపతితమై పోవుచున్నదనియు, నామరూపములు లేకుండ నశింపనున్నదనియు చెప్పవలయును. సంస్కృతి యంతయు భాషమీద ఆధారపడియున్నది. వివిధ జాతులవారు వివిధ భాషలను వాడుట ప్రత్యక్షముగ గన్పట్టుచునేయున్నది. ఆంధ్రుల భాష ఆంధ్రము, తెలుగు లేక తెనుఁగు.

భాషించునది భాషయని సామాన్యార్థము. అనగా వాగ్రూపక శబ్దకాలమును భాష యందురు. వాగ్రూపముననే గాక హృదయసీమను భావప్రపంచమున ప్రసరించునదియు భాషయే. నోరు విప్పకయే డెందమున నవరసభరిత నానాలంకార సంశోభిత మృదుల భావగుంపిత మాధుర్యలహరీ సంపూరిత కవితావిశేషమును గల్పించవచ్చును. అట్టిది మౌనభాషయనిగాని, మూకభాషయనిగాని యనవచ్చును. మాటలాడకయే సంజ్ఞలతో మనము కొన్ని పనులు ముగించుకొనుచున్నాము. అది సంజ్ఞ భాష. పశు పక్షి కీటకాదులును తమ హృదయ వికారముల ధ్వని రూపముల వెల్లడించుచున్నవి. అది అవ్యక్త భాష. ఒక్క మానవునకే తన భావ పరంపరలను వాగ్రూపమున ఇతరులకు సుబోధమగునటుల నుచ్చరింపగల శక్తిగలదు. అట్టి శక్తిని దుర్వినియోగపరచు మానిసి పశువునకు దోబుట్టువు.

"దేశ భాషలందు దెనుఁగు లెస్స" అను విషయం ఆంధ్రులేగాక యనాంధ్ర భారతీయులును, విదేశీయులు నెఱింగిన విషయమే. వర్ణోచ్చారణ మాంధ్రుడు చేసినంత విస్పష్టముగ మరొకడు సేయజాలడు. అందుల కాంధ్రవర్ణ సమామ్నాయము నందుగల వివిధ ధ్వనులకు సంబంధించిన యక్కరముల పలుకుబడియే కారణము. సంస్కృతమును పూర్తిగా జీర్ణము చేసికొని ద్రావిడ భాషలతో నెయ్యము వదలక తియ్యము ప్రచరించునదగుటచే నాంధ్రభాషయందన్ని స్వరముల ధ్వనులకును గతి గలదు.

క్షణక్షణమునకు కాలము మార్పు చెందుచున్నది. మానవుల ఆహారములు, ఆచారములు, భావములు పరివర్తన మొందుచున్నవి. వీనినిబట్టి మానవేంద్రియ సన్నివేశమునందును. వ్యాపార కరణమునందును వ్యత్యస్తము గాన్పించుచున్నది. వాగింద్రియ వ్యాపారమున నీ భేదమెక్కువగా కన్పించుచున్నది. పూర్వోచ్చారణములు కొన్ని తారుమారైనవి. నూతనోచ్చారణములు పొడసూపినవి. దేశాంతర ప్రజా సమ్మేళనము వలన విదేశీయ భాషాస్వరోచ్చారణ అందరితోపాటు ఆంధ్రులకును అవసరమైనది. అందువలన నేటి యాంధ్ర వర్ణ సమామ్నాయమున కొన్ని ధ్వనులుచ్చరింప వీలుగాక రాకున్నవి.

భాష జీవముగలది. అది సచేతనము. మానవునితో పాటు అదియు సంతతము మార్పు చెందుచునే యుండును. ఎల్లకాలము భాష ఒకే తీరున నుండవలయునని నియమింప నెవ్వరి తరము గాదు. కావ్య ఫలము విశ్వశ్రేయమైనను అయ్యదియు కాలమును బట్టి యుండును. నన్నయకు పూర్వమందు గల భాష, భారత రచనాకాలము నాటి భాష, ప్రబంధముగ భాష, నేటి భాష క్రమముగా జూచుకొనుచు వచ్చిన భాషా చైతన్యము స్పష్టమగుచుండును.

# ఆగష్టు 15

బాపనపల్లి సుబ్రహ్మణ్యం,
పూర్వ విద్యార్థి - 6వ ఫారము - 1954

"అమ్మో! బాధ"... కుక్కిమంచంలో బడి మూలుగుచున్నాడు కృష్ణుడు. స్వరమెక్కడనుండియో వచ్చుచున్నది. చిల్లులుపడిన చొక్కా, రోడ్డుమీద దుమ్ముకొట్టి కావురాయి రంగు కమ్మిన ఒదులుఆటి పైజమా; ఇది కృష్ణుని వేషము. మొగము పీకుకొని పోయినది. గడ్డము బాగుగా నెదిగి "బూచి" యున్నట్లున్నాఁడు. లొట్టలుపడి యెక్కడో మిణుకు మిణుకనుచున్న కన్నులు. ఆ కన్నులలో నెన్ని దుఃఖసముద్రాలు గర్భితాలైయున్నవో! పైకిమాత్రము వాని ఛాయగా రెండు నీటిబొట్లు వెలికివచ్చినవి. "అమ్మో! యీ బాధ పడలేనే. చచ్చిననే సుఖ" మనుచు కన్నులలో దిరుగుచున్న ఈ రెండు నీటిబొట్లు క్రిందికి రాల్చినాడు కృష్ణుడు. వాని స్థానమును మఱల రెండు అశ్రుబిందువు లాక్రమించినవి.

"ఛీ ఛీ! అట్లనెదవేమయ్యా! నీవు పోయిన ఈ కూనలగతి యేమికావలె?" నని కొంచెము మందలించినది వాని భార్య లచ్చి. అతని మంచముప్రక్క కూర్చుండి కాళ్లు పిసుకుచు -

కృష్ణుడా యూరిలో దాదాపు 25 సంవత్సరాలనుండి రిక్షాలాగుచు బ్రతుకుచున్నాడు. ప్రతిరోజు ఉదయముననే లేచుట, రిక్షా తీసికొనిపోయి మనుష్యులను - తన తోడి మానవులను - తన తెక్కలబలము నుపయోగించి

మోసికొనిపోవుట, సాయంత్రమున కర్ధరూపాయి డబ్బులతో నింటికి తిరిగివచ్చుట. ఇట్లు తన కండరాలను కరిగించుకొని తోడి మానవులను మోసి తన శక్తినంతయు నుపయోగించి సోదరమానవులకు సుఖము కూర్చుచుండును. ఇఁక బీదవానికష్టాలు తెలియనిదేమున్నది?

ఆనాటికి మూడు రోజులనుండి యింటెల్లపాదు పస్తు. పాపము! కష్టాలలో కష్టాలు. ఆపదలలో ఆపదలు కృష్ణునకు. మూడురోజులక్రిత మొక పెద్దమనిషిని వదిలిపెట్టి వచ్చుచుండ దారిలో నొక కారు అకస్మాత్తుగ రిక్షాకు వచ్చి తగిలినది. రిక్షా ఒకప్రక్క, కృష్ణుడొకప్రక్క పడినారు. కృష్ణునకు బలమైన గాయాలు తగిలినవి? రిక్షా ముక్కలు ముక్కలైనది. అదృష్టవశాత్తు రిక్షాలో ఎవ్వరు లేరుగాని, పైగా కారులోనున్నవారు కారు ఆగిపోయినందుల కతనిని కొట్టిరి. మూగిన అచటి జనము కూడ ఆ ధనవంతులవైపే మాట్లాడినారుకాని కృష్ణునివైపు మాటాడిన పాపాన పోయినవాఁడొక్కఁడును లేఁడు.

లోకము ధనవంతునే భూషించును. గౌరవించును. ధనము లేనివానిని కుక్కకన్న హీనముగా చూచును. షాహుకారుగారి కారు సొట్ట కన్పించినది. లోకుల కన్నులకు ముక్కలు ముక్కలైన కూలివాని రిక్షా కనబడలేదు. బలమైన గాయాలతో క్రింద మూలుగుచున్న కృష్ణుడు కనబడలేదు!... దానికీ సానుభూతి చూపినపాపాన పోయినవారు లేరు. షాహుకారునకు నచ్చజెప్పి బండినెక్కించినారు పెద్దమనుష్యులు. సరదాగా షికార్లు కొట్టుటకు బ్లాకుమార్కెట్టులో సంపాదించి వేలుపోసి కొన్న కారునకు పడిన సొట్ట కనిపించినది లోకమునకు! బ్రదుకుదెరువు కోసము ఆలుబిడ్డల జీవనోపాధికి సాధనముగా కొన్నట్టి ముక్కలు చెక్కలైన రిక్షా కనిపించలేదీ లోకమునకు! ఇది లోకము.

కృష్ణుడు లేచి విరిగిన డొక్క యీడ్చుకొనుచు నిల్లు చేరుకున్నాడు. పెండ్లము లచ్చి కృష్ణునిజూచి కడుపు చెఱువగునట్లేడ్చినది. చిన్నవాడు "నాన్నా! యెవరు కొట్టా"రని అమాయకముగా ప్రశ్నించాడు. పాపము! పిల్లవాని జూచినంత కృష్ణునకు కనులవెంట నీరు కారినది. తాను ఆ దెబ్బతో మంచముపట్టిన ఈ కూనల నెవరు పోషింపఁగలుగుదు"రను సమస్యతో... లచ్చి కృష్ణుని గాయములను పొంతకుండలోనున్న వేడినీటితో గడిగి గుడ్డపీలికలతో కట్లు కట్టినది. కృష్ణునకు పరిచర్యలుచేయుచు లచ్చి ఆరోజు యజమానుని యింటికి పోలేదు.

మూడవరోజు దెబ్బతగిలి కృష్ణునకు. ఈ మూడురోజులలో గాయాలు బాగుగ పెరిగి చాల బాధపెట్టుచున్నవి. వీనితోనే కృష్ణుడు బ్రతుకు అంతము చేసికోవలసివచ్చునేమోయని భయముగా నున్నది. పాపమతనికి జ్వరము తీవ్రముగానే యున్నది.

ఆనాఁడే ఆగష్టు 15. స్వాతంత్ర్యదినము. జనమంతయు సంతోషముగానున్నారు. చాలావఱకు టీ పార్టీలు, వనభోజనాలు, ఉపన్యాసాలు, ఉత్సవాలు, ఊరేగింపులు, కుక్కిమంచములో మూలుగుచున్న కృష్ణునకు మంచముప్రక్కక కూర్చుండియున్న లచ్చికి ఇదంతా యేమి తెలియును? ఊరంతా కళకళలు. కృష్ణు నింటిలో పెళపెళలు. గ్రామమంతా శోభ. కృష్ణునింట్లో క్షోభ. ఊరంతా ఉత్సవాలు, కృష్ణునింట్లో ఉపవాసాలు.

'పెద్దవాఁడేడే?' అన్నాడు కృష్ణుడు జ్వరతీవ్రతలో. "బజారుకు వెళ్లినాడు. ఏవైనా నాల్గు డబ్బుల కూలి తెచ్చుటకు. చిన్నవాడు 'బువ్వ! బువ్వ' అని ఏడుస్తున్నా"డని లచ్చి చెప్పి ముఖమునకు గుడ్డ అడ్డము పెట్టుకొన్నది. కృష్ణుని కన్నులలో దాగియున్న దుఃఖసముద్రము పొంగినది. నీరు వెల్లువలై ప్రవహించినది. కృష్ణుని బ్రదుకు నిరర్థక మనిపించినది.

ఇంతలో పెద్దవాడు ఏడ్చుచు వచ్చెను. ఒడలంత దుమ్ము, జుట్టు రేగియున్నది. లచ్చి 'ఏమీ యీ యవతార!" మని యడిగినది.

కూలి యెక్కడ దొఱకలేదమ్మా. ఇవ్వేళ స్వాతంత్ర్యము పండుగంట. పెద్దబాబు లందఱు ఫలాహారాలు తినుచుండ చూడబోయితిని. ఎవరో ఒక మనిషి బయటికి వచ్చి వాకిట నిలబడియున్న నన్ను చూచి పొమ్మన్నాడు. "నా కేదైన పెట్టించండిబాబూ?" అన్నాను. "లేదు పోరా" యని బెదిరించినాడు. నేను పోకపోయినంత కూలివానిచే రోడ్డుపై పడుదాక నెట్టించినాడమ్మా! యని యేడ్చుచు చెప్పినాడు పెద్దవాడు.

తల్లి భోరున ఏడ్చినది. కృష్ణుడు కన్నులు తేలవేయసాగినాడు. లచ్చి చూచి ఆదుర్దా పడినది. మంచినీరు ఈయమని సంజ్ఞ చేసినాడు కృష్ణుడు. లచ్చి మంచినీళ్లు ఇచ్చినది. "పెద్దవాడేడీ" అన్నాడు కృష్ణుడు. పెద్దవాడు 'ఏమినాన్నా'యని కృష్ణుని చేయి పట్టుకొన్నాడు. కృష్ణుని నేత్రాలకు అశ్రువు లడ్డుపడినవి. లోకము నొకసారి మననము చేసికొన్నాడో యేమో! కృష్ణుడొక నవ్వు నవ్వి కన్నులు మూసినాడు. అంతే... మఱల తెఱువలేదు.

పిల్లలు జెల్లలందఱు బావురుమన్నారు. ఆగష్టు 15వ తేది గడచిపోయినది.



# ఆత్మీయతకు ఆలవాలం బండ్ల బాపయ్య విద్యాలయం

యస్.బి.యస్. శర్మ, పూర్వ విద్యార్థి

బండ్ల బాపయ్య విద్యా సంస్థల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నా మనసులోని భావాలను పంచుకుంటున్నాను. ఆరోజుల్లో వేటపాలెంలో రెండే థియేటర్లు ఉండేవి. సంవత్సరం పొడవునా తెలుగు సినిమాలే తప్ప హిందీ సినిమాలు వచ్చేవి కావు. సరస్వతీ థియేటర్‌లో ఎన్ ఈవినింగ్ ఇన్ ప్యారిస్ చిత్రం ప్రదర్శిస్తున్నారు. యాజమాన్యం వారు విద్యార్థులందరికీ ప్యారిస్ నగరం చూపించడం ఎడ్యుకేటివ్‌గా ఉంటుందన్న సదుద్దేశ్యంతో విభిన్న బృందాలుగా ఏర్పాటు చేసి స్కూలు నుండి థియేటర్ వరకు క్యూలో నడిపించుకుంటూ తీసుకువెళ్ళి ఉచితంగా సినిమా చూపించడం జరిగింది. ఆరోజుల్లో సినిమాకు వెళ్ళడం ఒక పండుగ. దానికి తోడు ఉచితంగా చూసే అవకాశం రావడమనేది ఇంకా పెద్దపండుగ. ఆ సినిమా చూసిన రెండు వారాల వరకూ హీరో షమ్మీకపూర్ నటనను ఎడతెగకుండా అనుకరిస్తూ స్కూల్, ఇంట్లో ఎంజాయ్ చేస్తూ పెద్దవారి చేత ప్రశంసలతో కూడిన మందలింపులు జరగడం ఈనాటికీ మరచిపోలేని సంఘటన.

పూర్వ విద్యార్థులకు ఆనాటి అనుభవాలు సంతోషకరమైనవి, బాధకలిగించేవి అనే తేడా లేకుండా నేడు గుర్తు తెచ్చుకుంటుంటే అన్నీ మధురానుభూతులే కలుగజేస్తాయి. చదువులో టీచర్ల నుండి మెప్పు పొందటం ఒక తీయని జ్ఞాపకమైతే, విద్యార్థులు ఆశించిన విజయం సాధించలేకపోవడం కూడా మధుర స్మృతులలో చేరిపోవడం గొప్ప విశేషం. మనం పుట్టి పెరిగిన ఇంట్లో మన కుటుంబ సభ్యులకు మనకు మధ్య ఉన్నట్లుగా రక్త సంబంధం స్కూల్లోని టీచర్లతో, క్లాస్‌మేట్స్‌తో ఉండకపోవచ్చు, కానీ స్కూలు ప్రాంగణంలోని ప్రతి అణువు మనల్ని ఎంతో ఆత్మీయంగా పలకరిస్తుంది. పిల్లల్ని బడికి రావాలని ప్రతిరోజూ కోరుతూ స్కూల్ అటెండర్ భీమవరపు బసవయ్య మ్రోగించిన ఘంటారావం ఎవరూ మరచిపోలేరు.

ఒకరోజు సాయంకాలం క్లాసులన్నీ ముగియగానే స్కూలు టీచర్లు, ఆఫీసు సిబ్బంది మొత్తం నిష్క్రమించిన తరువాత మాకు నచ్చిన ఆటలు ఆడుకోవాలన్న తపన కలిగింది. దాంతో ఐదారుగురం సువిశాలమైన క్రీడాస్థలంలో మారుమూలలకు పరుగెత్తి అక్కడే వుండిపోయి, చెమటతో తడిసి ముద్దయ్యేంతవరకు తనివితీరా ఎగిరెగిరి ఆడుకొని అలిసిపోయాం. ఇంటికి ఆలస్యంగా వస్తే మా నాన్న గారు కోప్పడతారనే భయంతో అందరికంటే ముందు నేనే బయలుదేరి స్కూలు గ్రౌండ్ దాటి వస్తుంటే మాలో చివరగా ఆట మైదానంలో మిగిలిపోయిన ఒకడు అల్లంత దూరంలో నన్ను పేరుపెట్టి పిలిచి ఒరేయ్ ఆగరా నేనూ వస్తున్నా అని అరిచాడు. సద్దుమణిగి దాదాపు నిర్మానుష్యంగా మారిపోయిన స్కూలు ప్రాంగణంలో నా ఫ్రెండ్ పిలిచిన నా పేరు గాలి తెమ్మరతో పాటు రెండు మూడు సార్లు ప్రతిధ్వనించి, నా చెవులకు సున్నితంగా సోకడం నా జన్మలో మరచిపోలేను. అదొక వర్ణనాతీతమైన అనుభూతి. లెక్కలేనన్ని తీయని జ్ఞాపకాల భాండాన్ని ప్రసాదించిన మన స్కూల్ ఋణం జన్మజన్మలకూ తీర్చుకోలేను. ఇటువంటి మధురానుభూతుల్ని వ్రాసుకుంటూ పోతే పెద్ద ఉద్గ్రంథమే తయారవుతుంది. ఇంతకంటే ఎక్కువ వివరించలేక గత కొన్ని జ్ఞాపకాల్ని  నా మనసులోనే భద్రంగా పదిలపరచుకోవాల్సి వస్తుంది.

బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ వారికి, శతాబ్ది ఉత్సవాల నిర్వహణా కమిటీ వారికి మరియు సావనీర్ కమిటీ కన్వీనర్ బట్ట మోహనరావు గారికి నా ప్రత్యేక శుభాంక్షలు తెలుపుకుంటున్నాను.



# రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి దివ్యాశీస్సులు నాకున్నాయి

**రాజు శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థి**

1985వ సం॥ములో వేటపాలెం బండ్ల బాపయ్య జూనియర్ కాలేజీలో ఇంటర్‌లో M.P.C. గ్రూప్‌లో చేరడం కోసం అప్లికేషన్ పెట్టుకున్నాను. కానీ ప్రిన్సిపాల్ పింజల నాగేశ్వరరావుగారు నాకు C.E.C. గ్రూప్‌లో సీటు ఇచ్చారు. చాలా నిరాశకు, వేదనకు గురయ్యాను. రోజూ ఉదయం బస్సులో వెళ్ళి, సాయంత్రం రైలు పట్టాల వెంబడి నడుచుకుంటూ వచ్చి ఇంటర్ పూర్తిచేశాను. ఆర్థిక లేమి కారణంగా నా చదువు అంతటితోనే ఆగిపోయింది. నిర్వేదంతో ఉన్న సమయంలో నాకు జీవనాధారంగా ప్రింటింగ్ ప్రెస్‌లో కంపోజిటర్‌గా పనిలో చేరాను. ఆ తరువవాత సొంతంగా ప్రింటింగ్ ప్రెస్‌ను పెట్టుకున్నాను.

వృత్తి పట్ల అంకిత భావంతో ఇప్పటివరకూ పనిచేసుకుంటూ వస్తున్న తరుణంలో ఆనాడు నేను పడ్డ వేదనను రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టిగారు పైనుంచి గమనించారని నా భావన. వారి సంస్థలలో పనిచేసిన మహోన్నతమైన వ్యక్తుల ద్వారా కాలేజీ ప్రింటింగ్ పనులు నాకివ్వడం జరిగింది. మొట్టమొదటగా శ్రీ సత్రం మల్లేశ్వరరావుగారి ద్వారా 2006లో "డిగ్రీ కాలేజీ సిల్వర్ జూబిలీ సావనీర్" ను చేశాను. 2007లో శ్రీ బట్ట మోహనరావుగారి ద్వారా "జూనియర్ కాలేజీ సావనీర్" ను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేశాను. వారిద్దరూ ఎందరినో నాకు పరిచయం చేశారు. తద్వారా శ్రీ వొలుకుల శివశంకరరావు గారి ద్వారా తిమ్మసముద్రంలోని "సంస్కృతం కాలేజీ సావనీర్" ను మరియు వారి షష్టిపూర్తి సందర్భంగా "ధారణావధానంపై విశిష్ట సంచిక" ను చేశాను. ఆ తరువాత శ్రీ పేరిశెట్ల వేంకటసుబ్రహ్మణ్యం గారి రచనలో మరియు శ్రీ బట్ట మోహనరావుగారి పర్యవేక్షణలో "రావుసాహెబ్ బండ్ల బాపయ్యగారి జీవిత చరిత్ర"ను చేయడం నా జీవితంలో గుర్తుండిపోయే విషయం. మరలా రీప్రింట్ కూడా చేశాను. ఆనాటినుండి బండ్ల బాపయ్య విద్యాసంస్థల ప్రింటింగ్ పనులన్నింటినీ నేను చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ప్రస్తుతం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నూరు వసంతాల చరిత్రకు ఆనవాళ్ళుగా ఇప్పుడు ఈ సావనీర్‌ను కూడా నేను చేయడం నాకు మిక్కిలి సంతోషాన్నిచ్చింది. హస్తినాపురం నుండి పందిళ్ళపల్లి వరకు గల దేవాంగ మహాజనులు, ఆర్యవైశ్యులు, అనేక సేవా సంఘాల వారు, ముఖ్యంగా జ్యోతిర్మయి దేవాంగ సమితి, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం, అనాధ వృద్ధ శరణాలయం, లలిత కళాసమితి, ఆనంద వర్ధనీ సమాజం, జాండ్రపేట శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఉత్సవ కమిటీ, ఇంకా ఇతర కళా సమాజాలు, దేవాలయాల నిర్వాహకులు, వ్యాపారులు, మా నాన్నగారి అభిమానులు నాకు పరిచయమై నాకు ప్రింటింగ్ పనులను ఇస్తూ నన్నాదరిస్తున్నారు.

రామకోటి వ్రాస్తున్న చందాన రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టిగారు అనే పదాన్ని ఇప్పటికి కొన్ని లక్షలమార్లు టైప్ చేశాను. నా జీవన పర్యంతంలో కోటిసార్లు టైప్ చేస్తానన్న ఆశ నాకుంది. స్వర్గలోకంలో వున్న రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారి దివ్యమైన ఆశీస్సులు నాకున్నాయని భావిస్తున్నాను. అందువలననే ఆనాడు నన్ను C.E.C. గ్రూప్‌లో చేర్పించి ప్రింటింగ్ రంగం వైపు నడిపించారేమో అన్న భావన నాకు కలుగుతుంది. వారి దయ వలన అత్యంత పేదరికంలో జీవిస్తున్న నా కుటుంబానికి కొంత ఊరట లభించింది. నా పిల్లలను ఉన్నత చదువులను చదివించుకుంటున్నాను. ఒక పాప సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడింది.

మా నాన్న కీ॥శే॥ రాజు చెంచారెడ్డి గారు, కీ॥శే॥ నాసిక ఫణినాదంగారి వద్ద నాటక రంగంలో శిక్షణ తీసుకొన్న తరువాత సుమారు 30 కళాసమాజాలను స్థాపించి, 200లకు పైగా పౌరాణిక, జానపద, చారిత్రాత్మక, సాంఘీక నాటకాలకు దర్శకత్వం వహించారు. ఎన్నో బాలభక్త సమాజాలకు కీర్తనలు నేర్పించారు. టెనెంట్స్ కో–ఆపరేటివ్ సొసైటీకి అధ్యక్షునిగా నిలిచి పట్టాలు లేని 84 ఎకరాల సాగు భూములలో నీళ్ళపోత ద్వారా వ్యవసాయం చేసుకుంటున్న వారికి 25 సెంట్లు చొప్పున 300 మందికి పైగా పట్టాలు ఇప్పించారు. జీవన పర్యంతం కళ, సేవాకార్యక్రమాలలో గడిపారు. తద్వారా కుటుంబం ఆర్థికంగా చితికిపోవడంతో సేవాకార్యక్రమాలు అంటేనే నాకు విరక్తి భావన ఉండేది. అలాంటి సందర్భంలో 2006, 2007 సం॥ములలో దైవీకంగా రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారు పరిచయం చేసిన శ్రీ సత్రం మల్లేశ్వరరావు, శ్రీ బట్ట మోహనరావు గార్ల ద్వారా ఎంతో మంది సాహితీవేత్తలు, సేవాసంఘాలు, ఆధ్యాత్మిక చింతనాపరులు, దేవాలయాల నిర్వాహకులు నాకు పరిచయమై నాకు ప్రింటింగ్ పనులను ఇవ్వడమే కాకుండా వీరి సాన్నిహిత్యంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడంతో పాటు నిరంతరం శైవనామం నా పెదవులపైన, నా చేతి వ్రేళ్ళ మీద నడయాడింది. ఆ స్ఫూర్తితో మా ఊరు పాతచీరాల గ్రామంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 2 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ఒక శివాలయం నిర్మించేందుకు దోహదపడి నన్ను ఆధ్యాత్మికత వైపు నడిపించింది. ప్రస్తుతం నేను ఆ శివాలయ నిర్మాణ కమిటీకి అధ్యక్షునిగా కొనసాగుచూ వున్నాను. శివాలయ నిర్మాణం డెభ్భై శాతం పూర్తి అయినది. ఇంత పెద్ద బృహత్తర కార్యానికి సారధ్యం వహించే అవకాశం నాకు దక్కింది అంటే దైవీకంగా రావుసాహెబ్ బండ్ల బాపయ్యశెట్టి గారే అన్నది నా నిశ్చయ భావన.

శతాబ్ది ఉత్సవాల సంచిక (సావనీర్) ను ముద్రించే అవకాశాన్ని కల్పించిన బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ వారికి, శతాబ్ది ఉత్సవాల నిర్వహణా కమిటీ వారికి, సావనీర్ కమిటీ కన్వీనర్ శ్రీ బట్ట మోహనరావు గారికి, నా శ్రేయోభిలాషులందరకు మనసా, వాచా, కర్మణా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



## ప్రత్తి వెంకట సుబ్బారావు గారు, M.Com.,

వ్యవస్థాపక అధ్యక్షులు, పట్టభద్రుల సంఘం, వేటపాలెం.
కార్యదర్శి, బండ్ల బాపయ్య విద్యాసంస్థల శతాబ్ది ఉత్సవాల కమిటీ

**ఆశయాలు - సేవలు :**

పర్యావరణ పరిరక్షణ,
విద్యాభివృద్ధికి, విద్యా ప్రేరణకు సహకారం,
పేద విద్యార్థులకు చేయూత
దేశ విదేశాలలో విద్యాబోధనకు సహకారం
Covid-19 సమయంలో నిరుపేదలకు సాయం

# పట్టభద్రుల సంఘం, వేటపాలెం.

Estd. : 2007 Regd. : 38/2016

అధ్యక్షులు : **ప్రత్తి వెంకట సుబ్బారావు**, M.Com.,
కార్యదర్శి : **గోలి బాలప్రసాదమూర్తి**, B.Com., M.L.

ఉపాధ్యక్షులు : **బుర్రా సాంబశివరావు**, B.A., B.Ed.,
కోశాధికారి : **సజ్జా శ్రీధర్‌రావు**, M.Com.,
సహాయ కార్యదర్శి : **యస్.వి.యల్. ప్రసాద్**, M.Com.,

వ్యవస్థాపక సభ్యులు :
గుడిమూటి శేఖర్‌బాబు, ప్రత్తి చంద్రశేఖర్, డి.వి.ఆర్. నాగరాజు,
ప్రత్తి బాలవెంకట సీతారామ అనంతలక్ష్మీ, చుండూరి నాగాంజనేయులు, రావి మస్తాన్‌రెడ్డి,
చుండూరి మురళీకృష్ణ, పెనుగొండ సత్యవాణి, ప్రత్తి శరత్‌బాబు,

గౌరవ సలహాదారులు : **మున్నా శివ ప్రసాదరావు**

శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలతో....



కీ॥శే॥ చుండూరి రామకృష్ణారావు ధ॥ కృష్ణవేణి గార్ల ఆశీస్సులతో



కు॥ చుండూరి వెంకట రమణారావు మరియు కుటుంబ సభ్యులు


విజయ రామకృష్ణ క్యాష్యూస్

సాయి రామకృష్ణ క్యాష్యూస్

వేటపాలెం-523 187, బాపట్ల జిల్లా, ఏ.పి.

Cell : 9248152116